# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారము , మార్చి 27, 2003

11వ శా. స. X స. వాల్యూం -- V నంబరు --4

శక సంవత్సరము - 1925, చైత్రం - 6

**THURSDAY, THE 27th MARCH, 2003**
**11 L.A. X S. VOL-- V No. - 4**
**6 - Chaitra , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పదవ సమావేశము )**

**గురువారము, మార్చి 27, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా సముక్షములో ఉంచిన పత్రము

7. ప్రకటన

కొన్ని బిల్లులకు సవరణలను స్వీకరించడం గురించి

8. 2003 – 2004 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. II (2) – గవర్నరు మరియు మంత్రి మండలి

అభ్యర్థన నెం. IV (4) – సాధారణ పరిపాలన, ఎన్నికలు

అభ్యర్థన నెం. XIX (19) – సమాచార, పౌర సంబంధాలు

అభ్యర్థన నెం. III (3) – న్యాయ పరిపాలన

అభ్యర్థన నెం. I (1) – రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. IX (9) – విత్త పాలన, ప్లానింగు, సర్వేలు, గణాంకాలు

(ప్రతిపాదించబడినవి)

9. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

ప్రభుత్వ భూములకు సంబంధించి ప్రభుత్వ అధికారులపై వచ్చిన ఆరోపణలపై

10. సభా కార్యక్రమము

11. ప్రభుత్వ బిల్లులు

1. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి సరుకుల ప్రవేశంపై పన్ను (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

2. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి మోటారు వాహనాల ప్రవేశంపై పన్ను (సవరణ)బిల్లు

(ఆమోదించబడినది)

12. 2003–04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXIV (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం

అభ్యర్థన నెం. XXI (21) – సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. XVIII (18) – గృహ నిర్మాణం

అభ్యర్థన నెం. XXII(22) – గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. XXIII(23) – వెనుక బడిన తరగతుల సంక్షేమం

అభ్యర్థన నెం. XXV(25) – మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమం

----------

## సభాకార్యక్రమము

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):- అమ్మా, అడ్జర్న్‌మెంట్ మోషనును ఎలవ్ చేయండి.

డా.ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- మంత్రిగారి, అధికారులు ఇన్‌వాల్వ్ అయ్యారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- ముఖ్యమంత్రి ఆఫీసు అవినీతితో కూరుకుపోయింది.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి :- మేము అక్కడికి పోతే మాకు నీతులు చెబుతారు. వారే కంచే చేను మేసినట్లు మేస్తున్నారు. అవినీతితో కూరుకుపోయారు.

MADAM SPEAKER: First Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding grabing of prime lands at Kukatpally by a Cabinet Minister and also involving assignment of crores worth of lands in and around Hyderabad by a senior IAS Officer and rampant corruption in the State has been disallowed and the second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding gifting away the Government lands for private purpose in and around Hyderabad and Ranga Reddy Districts with the involvement of Commissioner Land

Revenue and other VIPs has also been. If you can come in another form, I will definitely allow you to speak.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ఇంత అవినీతి జరిగితే కూడా మేము చూసీ చూడనట్లు ఉండాలా? ముఖ్యమంత్రి గారి కార్యాలయం అవినీతితో కూరుకుపోయింది.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి మలినం కడుక్కుంటే సరిపోతుంది. కాగిత వెంకట్రావు గారు రోజూ గట్టిగా మాట్లాడతారు. వారిని ఈ కాగితం చూడమనండి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి :- ఐఎఎస్ అధికారులు ఎకరాలకు ఎకరాలు మేస్తున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ప్రభుత్వం సూమోటు హౌస్ కమిటీ వేస్తానని చెప్పండి. ఇద్దరు ఐఎఎస్ అధికారులు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారి ఆఫీసు దీనికి కేంద్ర బిందువు అయింది. హౌస్ కమిటీ వేయమనండి.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి) :- మీరు అవినీతి గురించి మాట్లాడుతున్నారంటే ప్రజలు నవ్వుతున్నారు.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి :- అవినీతి మీద హౌస్ కమిటీ వేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. బురద కడుక్కోడానికి పనికి వస్తుంది. ఎవరు తప్పు చేశారో తెలుస్తుంది. ముఖ్యమంత్రి ఆఫీసులో అధికారి. ఇది మన రాష్ట్ర పరువుకు సంబంధించిన సమస్య.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం):- ముఖ్యమంత్రి ఆఫీసు అవినీతి మయం అయిపోయింది. దీని మీద చర్చ జరగాలి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి :- ఎట్లా సమర్థించుకుంటారు దీన్ని?

శ్రీ నోముల నర్సింహయ్య :- ఇటువంటి పరస్పర ఆరోపణలు మంచిది కాదు. వాస్తవాలు బయటకు చెప్పమనండి. బురద కడుక్కోమనండి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి :- కొంచెం మా దిక్కు చూడండమ్మా. ఇంత అన్యాయం జరుగుతూ వుంటే మీరిట్లా మాట్లాడకుండా కూర్చుంటే ఎట్లాగమ్మా? ప్రభుత్వ ఆస్తులు.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం):- ఈ పక్క నుంచి ఆ పక్కకు వెళ్లాక మీకేం కనిపించడం లేదు. మీరు చేసిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- ప్రజా ధనం కొల్లగొడుతున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మీకు మంచి పేరొస్తుందమ్మా. హౌస్ కమిటీ వేయమని డైరెక్షను ఇవ్వండి.

MADAM SPEAKER : Come in another form.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– ఇంక 3 రోజులు మాత్రమే సభ ఉందమ్మా. ఇంకెప్పుడు? మేము మాట్లాడితే రాజకీయం అంటారు. ఇద్దరు ఐఎఎస్ అధికారులున్నారిందులో.

శ్రీ కాగిత వెంకట్రావు :– ప్రతి రోజూ ఇలాగే చేస్తున్నారు. రెగ్యులర్ అజెండా తీసుకోండి అధ్యక్షా.

శ్రీ గద్దె బాబూరావు :– టైము చూడండి. కూర్చోండి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి :– ఎందుకు సమర్థిస్తారయ్యా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :– హౌస్ కమిటీ వేయడానికి ఎందుకు వెనకంజ వేస్తున్నారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– సభాసంఘం వేయమనండి. వేస్తే, డిస్కషన్ అవసరం లేదు.

ఉ 8 . 40

మేడమ్ స్పీకర్ ః డిసెలౌ చేస్తే ఇన్ఫర్మేషన్ ఎలా అడుగుతాము . నోటీసు ఇవ్వండి . ముందు ఎజెండా ఇస్యూలు డిస్కస్ చేస్తే తరువాత ఈ విషయం చూద్దాము .

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః మిమ్ములను ఒప్పించడానికి మా ప్రయత్నం చేస్తున్నాము . వైఫల్యం చెందితే కూర్చుంటాము. మైక్ ఇవ్వండి .

శ్రీ కాగిత వెంకట్రావు ః విద్యాశాఖకు సంబంధించిన మొదటి ప్రశ్న అధ్యక్షా, ముందు క్వశ్చనవర్ తీసుకోండి .

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి ః చర్చ చేయకపోయినా ఫరవాలేదు . ముందు ఈ అవినీతి గురించి చర్చించండి .

శ్రీ కాగిత వెంకట్రావుః కనీసం మేము మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః మీరు అమాయకులు కూర్చోండి . మీకు అంత సీన్ లేదు ఈ పాపంలో మీకు భాగం లేదు కూర్చోండి .

శ్రీ గద్దె బాబూరావు ః మాకు ఏదీ మాట్లాడే హక్కు లేదా ?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః హౌస్‌కమిటీ వేయమనండి . బాగా స్పందించారని ముఖ్యమంత్రిగారు మిమ్ములను మెచ్చుకుంటారు .

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్లు ఉన్నారు . అవినీతి జరిగింది . అందుకని హౌస్ కమిటీ వేస్తే న్యాయం జరుగుతుంది .

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : 40 మంది ఐఏఎస్ అధికారులు అవినీతిలో కూరుకుని పోయి ఉంటే ఆ ఫైల్ తొక్కిపెట్టారు . ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఒకరిమీద ఒకరు ఆరోపణ చేసుకుంటే దీనిపై విచారణ చేయకపోతే ఎట్లా ?

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి : 40, 50 మంది ఐ ఏఎస్ అధికారులు అవినీతిలో కూరుకుని పోయి ఉంటే, వారిని బ్లాక్‌మెయిల్ చేసి పనులు చేసుకుంటున్నారు . అవినీతి మీద హౌస్‌కమిటీ వేయండి . దీనిమీద సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించండి . ఎందుకు మాట్లాడుతారు ? మీకు దమ్ము, ధైర్యం ఉంటే విచారణ చేయిస్తామని చెప్పండి .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : సిఎం కార్యలయం అవినీతి మయం అయింది . ఈ రాష్ట్రానికి ఏమి పరిపాలన ఇస్తారు ? The fountain of corruption is in CM Office. మీకు ధైర్యం ఉంటే హౌస్‌కమిటీ వేయండి . మేడమ్, సుందరయ్యగారు ఉన్నప్పుడు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సుందరయ్యగారిని పిలిచి అడిగారు . ఏమున్నా అనుమానం ఉంటే చెప్పండి, రాజీనామా చేస్తానని అన్నారు . మేము రాజీనామా అడగడంలేదు . హౌస్‌కమిటీ వేయండి . దున్నపోతు మీద వాన కురిసినట్టే అంటున్నారు మేడమ్ మా డెప్యూటీ లీడర్ .

( అంతరాయం )

శ్రీ కాగిత వెంకట్రావు : తెలియకుండా మాట్లాడితే ఎట్లా ?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : హౌస్‌కమిటీ వేయమనండి మేడమ్, డిస్కషన్ అవసరం లేదు .

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి : అక్కడ పేదప్రజలు తిండికి లేక అల్లాడి చచ్చిపోతున్నారు .

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : ముఖ్య మంత్రిగారి ఆఫీసులో రు 58 కోట్లు పేదవారికి సంబంధించిన సొమ్ము దుర్వినియోగం అయింది . 50 మంది ఐఏఎస్, ఐపిఎస్, విజిలెన్స్ అధికారుల మీద చర్య తీసుకోకుండా ఉన్నారు . సీనియర్ ఐఏఎస్ అధికారులు ఒకరిమీద ఒకరు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అని ఆరోపణలు చేసుకుంటుంటే దయచేసి హౌస్ కమిటీ వేయండి .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఏదయినా రూల్ క్రింద డిస్కస్ చేయాలంటే దానికి ఒక పద్ధతి ఉంటుంది . నోటీసు ఇచ్చే హక్కు వారికి ఉంది ఇచ్చారు . మీరు డిసెలౌ చేశారు . వారు ఇంకా ట్రై చేసే సందర్భాలు వున్నాయి . రైయిజ్ చేస్తే తప్పకుండా ప్రభుత్వం స్యూటబుల్ రిప్లయి ఇస్తారు . దాని గురించి క్వశ్చన్ అవర్ పోగొట్టుకోవడం సందర్భం కాదు . ఈ రోజు రేపు వుంది, ఎల్లుండి అప్రాప్రియేషన్ బిల్ ఉంది . లేనిదానిని కల్పించి గవర్నమెంట్ మీద , మంత్రుల మీద బురద చల్లడం మంచి కార్యక్రమం కాదు.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : మేడమ్, మాకు మైక్ ఇవ్వరా?

మేడమ్ స్పీకర్ : ఇప్పటివరకు మంత్రిగారు ఏమి చెప్పారు ?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మైక్ ఇవ్వండి చెబుతాను .

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొకఫాంలో రండి . తప్పకుండా ఎలౌ చేస్తాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : నేను మడకసిర శాసనసభ్యుడిని . నాకు మైక్ ఇవ్వవచ్చు మేడమ్, నా కానిస్టిట్యుయెన్సీ నుండి ఇది చివరిసారి , ఎందుకంటే అది ఎస్‌సి రిజర్వుడు నియోజకవర్గంగా అవుతున్నది .

మేడమ్ స్పీకర్: మీరు ప్రాపర్ ఫాంలో రావాలి.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : సభానాయకుడు హౌస్‌లోనే వున్నారు . వారు స్పందించాలి . ఆయన కార్యాలయానికి సంబంధించింది . మంత్రులకు సంబంధించింది . ముఖ్యమంత్రిగారు మౌనంగా ఉంటే రాంగ్ ఇండికేషన్ పోతుంది . సిస్టం కొలాప్స్ అవుతుంది .

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొక ఫాంలో రండి . నేను ఎలౌ చేస్తాను . నిన్న 304 ముగించుకుంటే ఈ రోజు అవకాశం వచ్చి ఉండేది కదా . ఇప్పుడు నేను ఎలౌ చేయను.
ఉ.8.50

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సి.ఎం. గారు ఇక్కడే వున్నారు, సమాధానం చెప్పాలని రఘువీరారెడ్డిగారు అన్నారు. ఇప్పుడే చెప్పమంటే, ఏ విధంగా జరిగింది, ఏమి చేసాము అనేది చెబుతాను. లేకపోతే మీరు వారిని వేరే రూపంలో రమ్మనండి, అప్పుడు సమాధానం చెబుతాను. అదీ కాకుంటే సాంప్రదాయం కోసం జీరో అవర్‌లో రెయిజ్ చేసినా చెబుతాను.

DR.M.V.MYSURA REDDY: Let the C.M. make a Statement in Zero Hour.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నాకేమీ అభ్యంతరం లేదు. ఇప్పుడు చెప్పమంటే ఇప్పుడు చెబుతాను, జీరో అవర్‌లో చెప్పమంటే జీరో అవర్‌లో చెబుతాను.

MADAM SPEAKER: After Question Hour.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అయితే, ఆ లోపల ఒక స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ వై.రామకృష్ణుడు : జీరో అవర్‌లో చెప్పడానికి లేదు. మన ప్రొసీజర్స్ ప్రకారం బాగుండదు కనుక జీరో అవర్‌కు ముందు కాని, తరువాత కాని స్పెషల్ మెన్షన్‌లో మూవ్ చేయమనండి. We should follow some procedure.

MADAM SPEAKER: I will take a decision.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : మేము ఆల్‌రెడీ ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము కాబట్టి దాని క్రింద సమాధానం చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ : ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను ఆల్‌రెడీ డిజ్‌అలౌ చేసాను కాబట్టి ఏ విధంగా అవకాశం ఇవ్వాలి అనేదానిపై నేను ఒక నిర్ణయం తీసుకుంటాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, రామకృష్ణుడు గారు చెప్పినదానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. జీరో అవర్ అయిన తరువాత మేము స్పెషల్ మెన్షన్‌లో రెయిజ్ చేస్తాను.

మేడమ్ స్పీకర్ : ఒ.కె. నేను దానిపై ఒక నిర్ణయం తీసుకుంటాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : ఈ విషయాన్ని గురించి మేము మా పార్టీ తరపున నిన్ననే ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము.

మేడమ్ స్పీకర్ : లేదని నేను చెప్పలేదు కదా. నిన్న డిజ్-ఎలౌ చేసాను, ఈవాళా డిజ్-ఎలౌ చేసాను. ఎట్లా డిస్కస్ చేయాలి, ముఖ్యమంత్రిగారు ఎట్లా జవాబు చెప్పాలని నేను ఒక నిర్ణయం తీసుకుంటాను. Please resume your seats.

## నక్షత్రము గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

### శిక్షణ పొందని గిరిజన ఉపాధ్యాయుల నియామకం

ప్రశ్న నెం. 261 (6888)

సర్వశ్రీ కాగిత వెంకటరావు, రెడ్డి సత్యనారాయణ(మాడుగుల), పల్లె రఘునాధ రెడ్డి(నల్లమడ) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లభ్యంగా లేనట్లయితే, శిక్షణ పొందని గిరిజన ఉపాధ్యాయులను నియమించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం దగ్గర వుందా ?
ఆ) శిక్షణ పొందిన గిరిజన ఉపాధ్యాయులతోపాటుగా 10వ తరగతి ఉత్తీర్ణులైన గిరిజనులను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదవులలో నియమించే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద వున్న విషయం వాస్తవమేనా ?
ఇ) అయితే, రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో దానిని ఎపుడు అమలు చేయడం జరుగుతుంది ?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి ( శ్రీ మండవ వెంకటేశ్వర రావు ):**

(అ,ఆ,ఇ) గిరిజన ప్రాంతాలలో ఉత్తమ విద్యను సమకూర్చడానికి వీలుగా ప్రభుత్వం శిక్షణ పొందని గిరిజన ఉపాధ్యాయులను ప్రత్యేక విద్యా వాలంటీర్లుగా నియమించి, వారికి 2 సంవత్సరాల శిక్షణను ఇచ్చి, వారిని ఉపాధ్యాయులుగా నియమించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, 2541 మంది గిరిజన ఉపాధ్యాయులు ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు.

శ్రీ కాగిత వెంకట్రావు : అధ్యక్షా, పాఠశాల విద్యాశాఖా మంత్రిగారిని మీద్వారా 2, 3 విషయాలను అడుగుతాను. ఎంతమంది అన్‌ట్రైన్డ్ గిరిజన క్యాండిడేట్స్‌ను పరీక్షల ద్వారా సెలక్ట్ చేయడం జరిగింది ? అదే విధంగా వారిలో ఎంతమందిని ట్రైనింగ్‌కు పంపించడం జరిగింది ? వీరందరికీ ట్రైనింగ్ పూర్తి చేయడం ఎప్పటిలోగా అవుతుంది, టార్గెట్ ఏమైనా పెట్టడం జరిగిందా ? ఈ మూడింటికీ మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

(At this juncture, awakening voice of cell phone has been noticed from the Treasury Benches.)

MADAM SPEAKER: Will you please switch off the mobile? నర్సింహయ్య గారూ మీరు నవ్వుతున్నారు కాని, ముందు మీ సెల్‌ఫోనే మ్రోగింది.

DR.Y.S.RAJASEKHARA REDDY: Jammers are not working.

MADAM SPEAKER: Jammers are working. But the problem is with MOBITEL.

శ్రీ పై.రామకృష్ణుడు : నర్సింహయ్య గారి సెల్ ఫోన్ మ్రోగితే, I recommend that it should be handed over to MIM.

SRI ASADUDDIN OWAISI: We will take care of it.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : డి.ఎస్.సి.2002 లో నోటిఫై చేసిన మొత్తం పోస్ట్‌లు 35,960. అందులో అన్ని అర్హతలూ కలిగి జాబ్‌లో నింపబడిన వారు 22,271. అందులో ట్రైనింగ్ అర్హత లేకుండా అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్‌గా 9007 మందిని తీసుకోవడం జరిగింది. ఇంకా దీంట్లో 4,245 మంది అన్‌ట్రైన్డ్ పోస్ట్‌లు బ్యాక్‌లాగ్‌లో మిగిలిపోయాయి. గతంలో కూడా ఇదే హౌజ్‌లోను, బయటా కూడా అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్ విషయంలో ఎస్.సి, ఎస్.టి., బి.సి.లకు న్యాయం చేయాలని కోరిన సందర్భంలో వీరందరినీ తీసుకోవడం జరిగింది, ప్రభుత్వం నోటిఫై చేయడం జరిగింది. అందులో ప్రత్యేకంగా గిరిజన పోస్ట్‌లు 4460 వుండగా ట్రైన్డ్ క్యాండిడేట్స్ 1042 మంది రావడం జరిగింది. అందులోంచి అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్‌గా 2,541 మందిని గుర్తించి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. గిరిజనులలో ఇంకా 877 పోస్టులు అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్ దొరకకుండా, అప్లయ్ చేయకుండా ఈ రోజుకీ ఖాళీగా వున్నాయి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : మేడమ్ స్పీకర్, గిరిజన అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్‌ను స్పెషల్ విద్యా వాలంటీర్లగా కాకుండా జి.ఒ. 14 మినహాయింపు వారికి ఇచ్చి, స్పెషల్ టీచర్లుగా నియమించే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? రెండోది, గిరిజన అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్‌ను టీచర్లగా కాని, స్పెషల్ విద్యా వాలంటీర్లగా కాని అపాయింట్ చేసినపుడు 3 సంవత్సరాల లోపల వారు ట్రైనింగ్ పూర్తి చేసుకోవాలనే నిబంధన వుంది. ఇన్ని వేల మందికి ట్రైనింగ్ ఇవ్వడం కష్టం కాబట్టి, డైట్ కళాశాలలు లేవు కాబట్టి ఏదైనా స్పెషల్ కాంటాక్ట్ ప్రోగ్రామ్ కాని, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కాని ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? అట్లాగే డైట్ కళాశాలలను పెంచే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? టీచర్ల బోధనా సామర్థ్యం కాని, స్కిల్స్ కాని అప్‌గ్రేడ్ చేయడానికి ఏదైనా రిఫ్రెష్‌మెంట్ కోర్స్‌ను నిర్వహించే ఆలోచన ప్రభుత్వానికి వుందా ?

శ్రీ కె.సత్యనారాయణ (సంగారెడ్డి) : మేడమ్ స్పీకర్, మంత్రిగారిని మీద్వారా కొన్ని క్లారిఫికేషన్స్‌కు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. గత 2, 3 సంవత్సరాలుగా కొన్ని జిల్లాలలో గిరిజన మహిళలకు కేటాయించిన ఉపాధ్యాయ పోస్ట్‌లకు క్యాండిడెట్స్ దొరకక, ఖాళీగా వున్నాయి. అటువంటి వాటిని జనరల్ వారికి కేటాయించడం ద్వారా గిరిజనులకు అన్యాయం జరుగుతోంది.

వుమన్‌కు కేటాయించిన పోస్టులలో, వుమన్ క్యాండిడేట్స్ దొరకకపోతే అందులో అదే క్యాటగిరీకి చెందిన పురుషులను నియమించినట్లయితే ఆ క్యాటగిరీకి న్యాయం జరిగినట్లవుతుంది, లేనట్లయితే జనరల్ క్యాటగిరీకి వెళుతుంది. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. ఎందుకంటే మైనారిటీల విషయంలో ఈ రకమైన చర్య తీసుకున్నాము కాబట్టి గిరిజనులకు కూడా అదే విధంగా చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా మెదక్ జిల్లాలో గత 2, 3 సంవత్సరాలుగా ఈ పోస్టలన్నీ మిగిలిపోతున్నాయి. వాటిని ఆ రకంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి నింపాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, గిరిజన అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించిన తరువాత 1986లో ఒక జి.ఒ. ఇచ్చి, ఉట్నూరులో కాని, పాడేరులో కాని వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 24-2-2003 నాడు జి.ఒ. నెం.14 ను మన విద్యాశాఖ విడుదల చేసింది. ఎందుకంటే గిరిజన అభ్యర్థులు 4000 మంది అన్‌ట్రైన్డ్ టీచర్స్‌గా వున్నారు. ఈ జి.ఒ. ఇవ్వడం వల్ల వారందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఉట్నూరులో కాని, పాడేరులో కాని వారికి ట్రైనింగ్ ఇచ్చినట్లుగానే ఇప్పుడు కూడా వారికి ట్రైనింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. ట్రైనింగ్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిది. 1986లో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రభుత్వం ట్రైనింగ్ ఇచ్చింది. అందువల్ల 1986 లో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ.ను అమలు చేస్తున్నారా లేదా అనేది తెలపాలని కోరుతున్నాను.

శ్రీమతి హైమవతిదేవి శోభ (శృంగవరపుకోట): అధ్యక్షా, 1987 నుంచీ, అన్న ఎన్.టి.రామారావు గారు వచ్చినపుడు టెంత్ క్లాస్ పాస్ అయిన గిరిజన విద్యార్థులందరినీ అన్‌ట్రైన్డ్‌గా తీసుకుని ఫుల్ స్కేల్ ఇచ్చి, ట్రైనింగ్ ఇచ్చి, తరువాత టీచర్లుగా నియమించేవారు. లాస్ట్ ఇయర్ 2001-02లో జరిగిన డి.ఎస్.సి.లో పూర్తి స్కేల్ ఇవ్వకుండా మామూలుగా కన్‌సాలిడేటెడ్ టీచర్ల క్రింద ఇవ్వడం జరిగింది. ఏజన్సీ ప్రాంతాలలో ట్రైన్డ్, క్వాలిఫైడ్ అభ్యర్థులు దొరకకపోవడం వల్ల చాలా వేకెన్సీస్ వుండిపోతున్నాయి. అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్ ట్రైనింగ్ పొందాలంటే ఇక్కడ ఉట్నూరులో కాని, లేక మా నియోజక వర్గంలోని అరకువ్యాలీలో వున్న టి.టి.సి.ని కాని అప్‌గ్రేడ్ చేసినట్లయితే అక్కడ వున్న గిరిజన విద్యార్థులందరూ ట్రైనింగ్ పొందడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొడెం వీరయ్య (ములుగు): అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో ఉపాధ్యాయ పోస్టలు ఇప్పటి వరకూ నింపనివి ఎన్ని వున్నాయో మంత్రిగారు తెలపాలని కోరుతున్నాను. అదే విధంగా డి.ఎస్.సి.ల ద్వారా స్టేట్‌వైడ్‌గా నింపవలసిన పోస్టలను నింపకుండా అదే విధంగా వుంచడం జరిగింది. డి.ఎస్.సి. కంప్లీట్ చేయకుండా, పట్టించుకోకుండా వుండడంవల్ల ఖాళీగా వున్న పోస్టలను గురించి కూడా మంత్రిగారు తెలపాలని కోరుతున్నాను. అదే విధంగా గిరిజన ప్రాంతాలలో, గత 5, 6 సంవత్సరాల నుంచి ట్రైనింగ్ లేకుండా వున్న ఉపాధ్యాయులున్నారు. వారికి శిక్షణ ఎప్పుడిస్తారో మంత్రిగారు చెప్పాలని కూడా కోరుతున్నాను.
ఉ.9.00

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి, 24000 బ్యాక్‌లాగ్ పోస్టులు వున్నాయని నేను చెప్పడం జరిగింది. అందులో ప్రత్యేకించి ఎస్.టి.లలో ఎక్కువ ఖాళీలు వున్నాయనే మాటను అంగీకరించే, గతంలో కూడా ప్రభుత్వం వీరందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నాము. బ్యాక్‌లాగ్ పోస్టలు అన్నీ నింపాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం కూడా నోటిఫై చేయడం జరిగింది. కాని దీని మీద కొంతమంది కోర్టలకు వెళ్లడంవల్ల ట్రిబ్యునల్ దీనిని పరిశీలించి, ఆర్టికల్ 14 మరియు 16 క్రింద తారతమ్యాలు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో పరిశీలన చేసి, 28-6 నాడు ఒక ఆర్డర్‌ను ట్రిబ్యునల్ ఇవ్వడం జరిగింది.

దాంట్లో ఏదైతే అన్‌ట్రైన్డ్ క్యాండిడేట్స్‌ను తీసుకుంటున్నామో, అటువంటి వారి లిస్ట్‌ను ఆపివేయాలని, వారికి ఏ విధమైన రిక్రూట్‌మెంట్ చేయకూడదని, ఇది సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఇటువంటి ప్రాసెస్ చెల్లదని ట్రిబ్యునల్ స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం దీనిని హైకోర్ట్‌లో ఛాలెంజ్ చేయడం జరిగింది. హైకోర్ట్‌లో స్టే ఇచ్చిన మీదట ఏదైతే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందో, వీరికి ట్రైనింగ్ ఇచ్చి జాబ్స్ ఇస్తామనే మాటకు కట్టుబడి, ఈ రోజు ప్రాసెస్ చేయడం జరుగుతోంది.

అందుకనే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 1986లో ఇచ్చిన జి.ఒ.ను ఇంప్లిమెంట్ చేయలేకపోతున్నాము. గతంలో కూడా ట్రైబల్ ఏరియాలలో వున్న రిలాక్సేషన్‌ను ఏదైతే ఇచ్చామో, అటువంటి రిలాక్సేషన్ ఎడ్యుకేషన్ పరంగా సాధ్యం కాదని సుప్రీం కోర్ట్‌లో ఇచ్చిన ఆదేశాలను కూడా దృష్టిలో పెట్టుకుని, వారికి ట్రైనింగ్ కంప్లీట్ చేయాలనే ఉద్దేశ్యంతో మనం ట్రైనింగ్ ఇస్తున్నాము. గతంలో కూడా ట్రైనింగ్ గిరిజన విద్యార్థులకు ఇచ్చినపుడు డైట్‌లో వున్న సీట్లను పరిగణనలోకి తీసుకుంటే అది సాధ్యం కాలేదు. ఈ రోజుకు సుమారు 4000 అన్‌ట్రైన్డ్ పోస్ట్‌లలో రిక్రూట్ అయి, రెగ్యులరైజ్ కాకుండా వున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అటువంటి ఇబ్బందులు మళ్లీ తలెత్తకుండా ఈ రోజున దాదాపు 10000 పోస్టులను అన్‌ట్రైన్డ్ వారికి యాడ్ చేయబోతున్నాము. సుమారు 14000 పోస్ట్‌లను నింపేందుకు క్యాండిడేట్స్‌కు ట్రైనింగ్ ఇవ్వడం కష్టం కాబట్టి డైట్‌లో సీట్లు 3000 కు మించి లేవు కాబట్టి ప్రభుత్వం ఎన్.సి.డి.ఇ. వారితో మాట్లాడి, డిస్టెన్స్ మోడ్‌లో వారికి ట్రైనింగ్ ఇచ్చే ఏర్పాటు చేసి, ఈ రోజు ప్రాసెస్ చేయడం జరుగుతోంది. కోర్ట్ ఇచ్చిన ఆదేశాలకు ప్రభుత్వం కట్టుబడి ఈ విధమైన పెద్ద ప్రాసెస్‌ను, సుమారు 14000 మంది విద్యార్థులకు డైట్ సెంటర్స్‌ను ఎన్.సి.డి.ఇ. వారితో కో-ఆర్డినేట్ చేసి డిస్టెన్స్ మోడ్‌లో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది.

జూన్ నుంచి 10 నెలలలోగా వారికి పోస్టింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది. డిస్టెన్స్ మోడ్‌లో ట్రైనింగ్ ఇవ్వాలంటే, ఖచ్చితంగా ఆ క్యాండిడేట్ జాబ్ చేస్తూ వుండాలి. అటువంటి రిలాక్సేషన్‌ను ఎన్.సి.డి.ఇ. వారి నుంచి తీసుకుని విద్యార్థులకు లాభం జరగాలనే ఉద్దేశ్యంతో ప్రాసెస్ చేయడం జరుగుతోంది. ఆ ప్రక్రియ గిరిజన విద్యార్థులకు, మిగతా వారికి ఉపకరిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మేడమ్, లాస్ట్ టైమ్ ఇదే అసెంబ్లీలో మంత్రిగారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఎస్.టి.లను ఏ విధంగా అన్‌ట్రైన్డ్ టీచర్స్‌గా రిక్రూట్ చేస్తున్నారో, ఎస్.సి.లను కూడా అన్‌ట్రైన్డ్ టీచర్స్‌గా రిక్రూట్ చేయమని కోరడం జరిగింది, దానికి గవర్నమెంట్ ఒప్పుకుంది, నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. 2002 డి.ఎస్.సి.లో షెడ్యూల్డ్ క్యాస్ట్ వారిని అన్‌ట్రైన్డ్ టీచర్స్‌గా రిక్రూట్ చేసుకుంటామని నోటిఫికేషన్ ఇచ్చి, తరువాత వారికి ఆర్డర్స్ ఇచ్చేటపుడు స్పెషల్ విద్యా వాలంటీర్లుగా ఇచ్చారు. ఈ విధంగా చేయడం చాలా అన్యాయం. విద్యా వాలంటీర్లను ఆ స్కూల్ కమిటీ చైర్మన్ నియామకం చేస్తారు. You please abide by notification.

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : అధ్యక్షా, రఘువీరా రెడ్డిగారు చెప్పిన విషయానికి నేను స్పష్టం చేస్తున్నాను. ఎస్.టి.లకు చేస్తున్నట్లుగానే ఎస్.సి.లకు కూడా చేస్తామని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల మీదనే ఆ విధంగా చేయడం జరిగింది. గతంలో ఎస్.టి.లకు అపాయింట్‌మెంట్స్ ఇచ్చినా ఈ రోజుకూ రెగ్యులరైజ్ చేయలేకపోతున్నామంటే, దానికి కారణం, క్వాలిఫికేషన్స్‌ను రిలాక్స్ చేసే పవర్స్ స్టేట్ గవర్నమెంట్‌కు లేకపోవడమే. అవన్నీ దృష్టిలో పెట్టుకుని ట్రైనింగ్ ఇచ్చి అపాయింట్ చేయాలనే నిర్ణయం

తీసుకున్నాము. మేము ఏదైతే నోటిఫికేషన్‌లో చెప్పామో అదే చేయడం జరుగుతుంది. ట్రైనింగ్ ఖర్చులు వారే పెట్టుకోవాలని నోటిఫికేషన్‌లో ఇచ్చాము.

అయినప్పటికీ ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని, ఈ వర్గాల వారికి ట్రైనింగ్ ఇవ్వాలని, రిక్రూట్‌మెంట్‌లో లీగల్‌గా హర్డిల్స్ రాకూడదని హైకోర్ట్‌లో రెగ్యులర్ అపాయింట్‌మెంట్ చేయడం లేదని చెప్పాము. అందుకనే వారు మన ప్రాసెస్‌ను పర్మిట్ చేసారు. ట్రైనింగ్ ఇప్పుడు ఇస్తున్నాము. ఎప్పుడైతే వారు పాస్ అవుతారో, వారికి జాబ్ ఇస్తామని స్పష్టంగా చెబుతున్నాము. ఎవరైతే అన్‌ట్రైన్డ్‌గా సెలక్ట్ అవుతారో, ట్రైనింగ్ పూర్తి చేస్తారో, వారికి ఖచ్చితమైన జాబ్ గ్యారంటీ వుంది, ఏ విధమైన ఇబ్బందీ లేదు అని వీరిని విద్యావాలంటీర్లగా నియమించడం జరిగింది. విద్యా వాలంటీర్లంటే గ్రామ కమిటీలు చేయాలి, వారు చేస్తారా లేదా, ఇబ్బంది పెడతారని చెప్పారు.

కాని టీచర్లంటే లీగల్‌గా ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. విద్యా వాలంటీర్లంటే గ్రామాలలో రిక్రూట్ చేయాలి కాబట్టి ప్రభుత్వం డి.ఇ.ఒ.ల ఆధ్వర్యంలో స్పెషల్ విద్యా వాలంటీర్లగా అపాయింట్ చేస్తు న్నాము. వారికి ఆనరోరియం కూడా ఇస్తున్నాము, ఏ విధమైన ఇబ్బందీ లేకుండా చూస్తున్నాము.

అట్లాగే, గౌరవ సభ్యులు సత్యనారాయణ గారు చెప్పారు, మహిళలకు కేటాయించబడి ఖాళీగా వున్న పోస్ట్‌లలో పురుషులను నియమించాలని అడిగారు. ఆ విధంగా యాజ్ ఇట్ ఈజ్ చేయాలంటే రూల్స్ ప్రకారం ఇబ్బందిగా వుంది కాబట్టి దానిని పరిశీలించి వారికి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను. After completion of the training, we are giving posting orders on par with teachers.

## వ్యవసాయానికి విద్యుచ్చక్తి సరఫరాలో తగ్గుదల

ప్రశ్న నెం.262 (7172)

శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య – గౌరవనీయులైన ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) రాష్ట్రంలో 2002-03 రబీ కాలంలో వ్యవసాయానికి 9 నుండి 7 గంటలకు విద్యుత్ సరఫరాను తగ్గించిన విషయం వాస్తవమేనా ?

ఆ) దానివల్ల వ్యవసాయ ఉత్పత్తులపై కలిగే ప్రతికూల పరిణామాలు ప్రభుత్వానికి తెలుసా ?

ఇ) రైతుల నుండి వసూలు చేస్తున్న నిర్ణయించిన విద్యుత్ టారిఫ్‌లో దామాషా తగ్గింపు కొరకు ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందా, లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి ?

**ఇంధనం, బొగ్గు, బాయిలర్ల శాఖ మంత్రి ( శ్రీ కె.సుబ్బారాయుడు ):**

అ మరియు ఆ) విద్యుత్ సరఫరా కొరతవల్ల పంటలు నష్టపోకుండా చూసేందుకు గాను చాలినంత విద్యుత్ సరఫరాను లభ్యంగా వుంచడమైంది.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే, నేను అడిగింది ఒకటి, మంత్రిగారు చెప్పింది ఒకటి. నేను స్ట్రెయిట్‌గా అడిగాను. '' రాష్ట్రంలో 2002-03 రబీ కాలంలో వ్యవసాయానికి 9 నుండి 7 గంటలకు విద్యుత్ సరఫరాను తగ్గించిన విషయం వాస్తవమేనా ? '' అని అడిగాను. ఎందుకంటే, మీ సి.ఎం.డి. రేచల్ ఛటర్జీగారే చెప్పారు, 9 గంటల నుంచి 7 గంటలకు తగ్గిస్తున్నామని, 'మే' నెల నుంచి అసలే వుండదని. దానివల్ల నష్టపోయిందా లేక లాభ పడిందా అని నేను అడగడం లేదు. '' రైతుల నుండి వసూలు చేస్తున్న నిర్ణయించిన విద్యుత్ టారిఫ్‌లో దామాషా తగ్గింపు కొరకు ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందా, లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి ? '' అని అడిగాను. మీరు సభలో చెప్పలేకపోయినా, మీ సి.ఎం.డి. గారే చెబుతున్నారు.

ఉ.9.10

మీరు ఏమి చేయలేదన్నారు. ఎగ్జాంపుల్స్ చెపుతున్నాను. మంత్రి గార్కి అన్ని విషయాలు తెలిసినప్పటికీ తెలియనట్లు చెపుతున్నారు. కర్నూలు జిల్లాకి సంబంధించిన కోడుమూరు నియోజకవర్గంలోనూ, నా నియోజకవర్గంలోనూ అన్ని నియోజకవర్గాల్లోనూ 5 హెచ్..పి. మోటార్స్‌కి సంబంధించి 313 రూపాయలు నెల ట్యారిఫ్‌గా వస్తే, కస్టమర్ ఛార్జీలు కలిపి రూ. 353లు ఔతాయి. 7 హెచ్.పి.కి సంబంధించి, వెంకటేశ్వరరావు గారి దగ్గర 7.5అయితే, 594 రూపాయలు నెల ట్యారిఫ్, 40రూపాయలు కస్టమర్ ఛార్జీ చొప్పున వసూలు చేశారు. ఇదే 9గంటలకు నిర్ధేశించారు. మీరు 7 గంటల సేపే కరెంటు ఇస్తున్నారు. విద్యుత్ సరఫరా సమయం తగ్గించినందుకు, ప్రపోర్షనేట్ రేషియోలో రేటు తగ్గిస్తారా, లేక రైతులను పీక్కు తింటారా ? చెప్పండి. ఇప్పటి వరకు వ్యవసాయానికి వినియోగించిన విద్యుత్ ఎంత ? వివరంగా చెప్పండి. పంట నష్టం ఏమీ జరిగిందని అడగడం లేదు. మీరు మాకు సప్లయి చేస్తున్నదాని కంటే ఎక్కువ తీసుకొంటే ఎట్లా? గంట ఒక్కంటికి రూ.70లు పైగా తగ్గుతుంది. మీరు స్ట్రెయిట్‌గా ఆన్సర్ చెప్పాలి.

శ్రీ కె. సుబ్బరాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రైతాంగానికి ఎన్ని మిలియన్ యూనిట్ల పవర్ సప్లయి చేశారని అడగడం జరిగింది. As per ARR అయితే, గత సంవత్సరంలో 2001-02 లో 9815 మిలియన్ యూనిట్లు సప్లయి చేయాల్సి ఉండగా, 12మే 156 మిలియన్ యూనిట్స్‌ని సప్లయి చేశాము. 2002-03వ సంవత్సరంలో ఎ.ఆర్.ఆర్. ప్రకారం 9936 మిలియన్ యూనిట్స్ రైతాంగానికి సప్లయి చేయాల్సి ఉండగా, ఈ సంవత్సరం 12,302 మిలియన్ యూనిట్స్ రైతాంగానికి పవర్ సప్లయి చేసినట్లు మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 9 గంటల నుండి 7 గంటలకు తగ్గించామనే విషయం పదే పదే ప్రస్తావిస్తున్నారు. అది వాస్తవం కాదు. మేము ఇచ్చిన ట్యారిఫ్ ఆర్డర్‌లో, జనరల్‌గా ఎన్ని మిలియన్ యూనిట్స్ రైతాంగానికి సప్లయి చేస్తామో ఖచ్చితంగా నిర్దేశిస్తున్నామే తప్ప వేరే విధం కాదు. అయినప్పటికీ ఒక విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేయాలనుకొంటున్నాను. గడచిన ఫస్ట్ క్రాప్ విషయానికి వస్తే, ఫస్ట్ క్రాప్‌లో డ్రై స్పెల్ రావడం వల్ల, ఆనాడు రాష్ట్రంలో కరవు ఎక్కువగా ఉండడం వల్ల, వర్షాలు రాకపోవడం వల్ల, పంటలను కాపాడడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి, ఎక్కువగా పవర్ సప్లయి చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం, ట్రాన్స్‌కో, డిస్కమ్స్ పంటలను కాపాడడానికి పూర్తి ప్రయత్నాలు చేస్తున్నాయి. డబ్బు విషయంలో కానీ, ఎన్ని మిలియన్ యూనిట్స్ ఖర్చవుతోందని కాకుండా ఖచ్చితంగా పంటలను కాపాడేందుకు అన్ని రకాలైన చర్యలు తీసుకొంటున్నాము. భవిష్యత్తులో అలాగే ముందుకు వెళతామని మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):- అధ్యక్షా, పోయిన సంవత్సరం ఖరీఫ్ రబీ సీజనుల్లో విద్యుత్ సరఫరా తగ్గించడం వల్ల, పంట నష్టం కాలేదని అన్నారు. దీనికి సంబంధించి ఒక ఎంక్వయిరీ వేయడానికి సిద్ధంగా ఉన్నారా? నష్టపోవడం

కాదు. నష్టపోయి ఆత్మహత్యలు చేసుకోన్న రైతులు, కొన్ని వందల మందిని చూపిస్తాను. Is the Government prepared to institute an enquiry for the last two crops seasons? రెండవది, 12 వేల మిలియన్ కరెంట్ రైతులకు ఇస్తామన్నారు. ఈ కాకి లెక్కలు వినీ, వినీ చాలా ఇబ్బందిగా ఉంది. అఫీషియల్‌గా, గడచిన మూడు మాసాలుగా 9 గంటలు ఇచ్చేది 7 గంటలకు తగ్గించిన మాట అవాస్తవమా? వాస్తవమా? మిగిలిన రంగాల్లో ఇంత కోత లేకపోయినా, వ్యవసాయ రంగంలో కోత విధించడానికి కారణం, వారి దగ్గర నుండి వచ్చే ఆదాయం రెమ్యునరేటీవ్‌గా లేదన్నది వాస్తవమా? కాదా? తీవ్రమైన కరవు పరిస్థితులు ఉన్న దృష్ట్యా, రైతులు బకాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారు. మహారాష్ట్రలో రూ.800 కోట్ల కరెంటు బకాయిలను మాఫీ చేసిన మాట వాస్తవమా? కాదా? అటువంటి ఆలోచన మీరు చేస్తారా ? లేదా?

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానం చాలా అస్పష్టంగా ఉంది. వాజేడు మండలంలోని ధర్మారం, పేరూరు గ్రామాల్లో 60 మంది రైతులు ఈ సంవత్సరం ఎకరం పంట కూడా పండించలేదు. విద్యుత్ శాఖ అనుమతి వల్ల మోటార్లు పెట్టుకొన్నా, నీరు లేక పంటలు ఎండిపోయాయి. ఏటూరి నాగారంలో డీజిల్ ఆయిల్‌తో మోటార్లను నడిపి అర ఎకరం పండించుకొన్నారు. దుర్భరమైన పరిస్థితులు అక్కడ ఉన్నాయి. ప్రభుత్వం ఈ విషయాల పరిశీలన నిమిత్తం కమిటీని వేస్తుందా? విచారణ చేయడానికి మంత్రి గారు సిద్ధంగా ఉన్నారా? చెప్పాలి.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, రబీ పంట ఈ మాసం చివర వస్తుంది. వేలాది ఎకరాల్లో పళ్ల తోటలు ఉన్నాయి. వీటికి గాను నీటి సరఫరా చేయడానికి ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో ఎన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడానికి ఆలోచిస్తున్నారో మంత్రి గారు చెప్పాలి. తోటలే కాకుండా, గ్రామాల్లో మంచినీటి సరఫరా గురించి, బోర్ వెల్స్ ద్వారా ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి చేసి మంచినీటిని ఇస్తున్నాము. కరెంటు సరఫరా ఉంటేనే గ్రామాల్లో మంచినీటిని అందించడానికి అవకాశం ఉంటుంది. మీరు విద్యుత్ సరఫరాని 9 గంటలు చేస్తారా, లేక 7 గంటలు చేస్తారా? స్పష్టంగా చెప్పాలి. పంటలు ఎండిపోకుండా కరెంటు ఇచ్చామని చెప్పారు. నేను ఒక రైతుగా చెపుతున్నాను. ఎప్పుడూ, రబీ సీజనులో 15 ఎకరాలు వేసే నేను ఈ సంవత్సరం వర్షాలు రాకపోవడం వల్ల రెండున్న ఎకరాలు నాటు పెడితే ఎకరా భూమి ఎండిపోయింది. రఘువీరారెడ్డి గారు 15 ఎకరాల్లో మొక్క జొన్న వేస్తే ఎండిపోయిందని చెపుతున్నారు. మీరు మా ప్రాంతానికి వచ్చి చూడండి. తగినటువంటి కాంపెన్సేషన్ రైతులకు ఇప్పించాలని కోరుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, 2001-02 సంవత్సరానికి 9900 ఎ.ఆర్.ఆర్. ఇస్తే, 12,300 చిల్లర మిలియన్ యూనిట్స్ పవర్ సప్లయి చేశామని అన్నారు. 2002-03వ సంవత్సరానికి 9936 మిలియన్స్ ఏ.ఆర్.ఆర్‌లో ఇస్తే, 12300 మిలియన్ యూనిట్స్ అని చెప్పారు. పంటలు ఎండిపోయాయని అంటున్నాము. మంత్రి గారు పంటలు ఎండిపోకుండా రబీ సీజనులో 12 గంటల పాటు కరెంటు ఇచ్చామని చెప్పారు. గత సంవత్సరంలో వర్షాలు పడ్డప్పుడు పంటలకు అంతే మిలియన్‌యూనిట్స్ ఖర్చు అయ్యాయి. వారు చెప్పిన ప్రకారంగా ఇంత కరవు వచ్చినప్పుడు అన్నే మిలియన్ యూనిట్స్ అని చెపుతున్నారు. ఎ.ఆర్.ఆర్. అంగీకరించడానికి 9,900 మిలియన్ యూనిట్స్‌నే ఎ.ఆర్.ఆర్.లో ఎట్లా అంగీకరించారు. ఈ సంవత్సరం కరవు వచ్చింది. అంటే, ఎక్కువ విద్యుత్‌ని బావులకు వాడి ఉండాలి కదా. పంటలు నష్టపోకుండా ఉండడానికి ఎక్కువ మిలియన్ యూనిట్స్ వాడి ఉండాలి.
ఉ. 9.20

తక్కువ మిలియన్ యూనిట్స్ ఇచ్చారంటే పంటలు ఎండిపోయినట్లే కదా? చెప్పకుండానే మీరు తక్కువ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. కాబట్టి పంటకు ఏమైనా నష్టపరిహారం చెల్లిస్తారా?

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, గౌరవ రాజశేఖర రెడ్డి గారు రైతుల ఆత్మహత్యల గురించి అడిగారు. ఇది ప్రత్యేకంగా రెవెన్యూ మినిస్టరుకు సంబంధించిన ఇష్యూ. అదే విధంగా రైతులకు వచ్చేప్పటికి వాళ్లకు వచ్చే టారిఫ్ చాలా తక్కువ అంటే ఈ రోజు రమారమి యూనిట్‌కు రూ. 2.40 పైసలు ఉంటే కేవలం 31 పైసలు ఇస్తున్నారంటే మీరు వ్యవసాయ రంగానికి ఇష్టం వచ్చినట్లు కట్ చేసి దాని మూలంగా ఫైనాన్స్ రావడం లేదు అంటే రిటన్సు రావడం లేదు కాబట్టి ఆ రంగానికి తక్కువ చేస్తున్నారని చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు. టోటల్‌గా ఈ రాష్ట్ర ప్రభుత్వం , ట్రాన్స్‌కో ప్రధమ ప్రాధాన్యం అగ్రికల్చరుకు ఇవ్వడం జరుగుతోందన్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అవసరం అయితే ఇండస్ట్రియల్ సెక్టారుకు కట్ చేస్తున్నాము. డొమెస్టిక్‌కు కట్ చేస్తున్నాం తప్ప రైతాంగం విషయంలో కట్ చేయడం లేదు. వీలైనంతవరకూ ఉన్నంతలో ఫస్ట్ ప్రయారిటీ అగ్రికల్చర్‌కే ఇచ్చి రైతాంగానికి మాగ్జిమమ్ పవర్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా రాజయ్య గారు ఒకటి రెండు గ్రామాలలో పంటలు పాడైనాయని అంటున్నారు. మేము పవర్ సరఫరా రాష్ట్రం అంతటా ఇస్తున్నాం. అదే విధంగా రాజయ్య గారి నియోజక వర్గంలో కూడ చేస్తున్నాం . అక్కడ ఏమైనా గ్రౌండ్‌వాటర్ ప్రాబ్లెం ఏమైనా ఉందేమో? దానిని తప్పనిసరిగా వెరిఫై చేస్తామని తెలియజేస్తున్నాను.

చిన్నా రెడ్డి గారు రబీ పంటలు అయిన తర్వాత ఉన్న స్టాండింగ్ క్రాప్ , పండ్ల తోటలు, చెరకు వేరే ఏవైనా ఉన్నట్లైతే వాటి గురించి అడిగారు. మేము వాటిని 100 శాతం కాపాడతాము. అందులో ఎటువంటి అనుమానం లేదని మనవి చేస్తున్నాను. వారికి కూడా ఒక ఎకరంలో పంట ఎండిపోయిందని చెప్పారు. సాధారణంగా అటువంటి పరిస్థితి రావడానికి అవకాశం లేదు.

మైసూరా రెడ్డి గారు మాట్లాడుతూ ఎఆర్ఆర్ నిర్దేశించిన టార్గెట్ కన్నా ఎక్కువకు కొన్నారని అడిగారు. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. ఎఆర్ఆర్ వచ్చి పోయిన సంవత్సరం 9,015 మిలియన్ యూనిట్స్ అంటే 12,156 మిలియన్ యూనిట్స్ అన్నారు. ఈ సంవత్సరం మరి 9,936 మిలియన్ యూనిట్స్, 12,302 యూనిట్స్ పెరిగింది. అది ఏ విధంగా పెరిగిందని మీరు అడిగారు. నేను ఖచ్చితంగా చెబుతున్నాను. లాస్ట్ ఇయర్ ఈ సంవత్సరం విషయంలో కుండా ముందే మనం పంటల విషయంలో చెప్పడం జరిగింది. ఈ నాడు దేశ వ్యాప్తంగా డ్రౌట్ ఉంది అదే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా డ్రౌట్ తీవ్రంగా ఉంది. మనకు ఉన్న ప్రాజెక్టులలో ఎక్కడా నీరు లేదు. మనకు ఎక్కడా కూడా హైడల్ జెనరేషన్ సోర్సులు లేవు. మీరు ఆలోచించినట్లయితే జనవరి నుంచి ఈ ఏప్రిల్ వరకూ మనం హైడల్‌లో 3,400 యూనిట్స్ జనరేట్ చేయవలసి ఉండగా కేవలం 350 యూనిట్స్ మాత్రమే జెనరేట్ చేయడం జరిగింది. అంటే కేవలం 10 శాతం హైడల్ జెనరేట్ చేసినప్పటికీ రైతులకు ఎఫెక్టివ్‌గా పవర్ సరఫరా చేశాము. ఆ విధంగా అన్ని రకాలుగా పంటలు కాపాడటం విషయంలో ప్రభుత్వం గానీ, ట్రాన్స్‌కో గానీ ఎక్కడా వెనుకడుగు వేయలేదు. దేశ వ్యాప్తంగా అన్ని పరిస్థితులూ చుసినప్పుడు ప్రక్క రాష్ట్రాలతో కంపేర్ చేసినపుడు ఆంధ్ర రాష్ట్రం ఎఫెక్టివ్‌గా రైతాంగానికి సెకండ్ క్రాప్‌కు కూడా పవర్ సరఫరా చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, నేను అడిగింది 2001-02 సంవత్సరంలో వర్షాలు బాగా పడ్డాయి. అందువల్ల రైతులు బోర్ వెల్స్ కింద నీరు వాడుకోవడం తక్కువగా ఉంటుంది. కాబట్టి విద్యుత్ వాడకం కూడా తక్కువగానే ఉంటుంది. ఈ సంవత్సరం కరవు తీవ్రంగా ఉంది. కాబట్టి బోర్లు ఎక్కువ వాడి ఉంటారు అని వారన్నారు. నీటి వాడకానికి ఎక్కువ అవకాశం ఉంది. కాబట్టి విద్యుత్ పంపిణీ ఎక్కువ ఉండాలి. కానీ మంత్రి గారు చెప్పిన దానిలో 2001-02లో అంతే కరెంటు ఇచ్చారు. 2002-03 లో అంతే కరెంటు ఇచ్చారు అంటే తక్కువ పంపిణీ చేసినట్లు కాదా? రైతులకు సరిపడా కరెంటు పంపిణీ చేయనట్లే కదా? దానికి సమాధానం చెప్పమనండి. 12 గంటలు ఇచ్చాము. ఎక్కువ ఇచ్చాము అంటే ఎలా? లాస్ట్ ఇయర్ ఇచ్చినట్లు ఇప్పుడూ ఇచ్చారు. ఈ సంవత్సరం ఎక్కువ ఇవ్వలేదు కదా?

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, నేను మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. కరెంటు సరఫరా 7 గంటలకు తగ్గించినట్లుగా ఆ సంస్థ సిఎమ్‌డి , రేచల్ చటర్జీ గారు చెబుతున్నారు. మరి వారి మాటలకూ, ఇక్కడ మంత్రి గారి మాటలకూ ఎక్కడా పొంతన లేదు. మరి మీరు చెప్పేది కరెక్టా? లేక వారు చెప్పేది కరెక్టా? ఎవరు చెప్పేది కరెక్టు?

గ్రౌండ్ వాటర్ లేక పొలాలు ఎండిపోతున్నాయని మంత్రి గారు అంటున్నారు. అది రాష్ట్రం అంతా ఉంది. ఒక రాజయ్య గారి నియోజక వర్గమే కాదు. ఇప్పుడు మీకు ఇక్కడ అందరు సభ్యులూ ఈ విషయమే చెప్పారు. చిన్నారెడ్డి గారితో సహా, నాతో సహా అందరూ చెప్పాం. నేను అడిగేది గ్రౌండు వాటర్ లేకపోతే జనరేటర్‌తో మోటరు నడుస్తుందా? ఇంతకన్నా తప్పుడు సమాచారం ఈ సభకు మరొకటి ఉంటుందా? మేమందరం రైతు కుటుంబాల నుంచి వచ్చాం. తమరి ద్వారా మేము ఒకటే కోరుతున్నాం. తమ వాగ్దాటికి ఎనర్జీ ఉంది నాయనా, గ్రామాలలో ఎనర్జీ లేదు. దయచేసి మీరు కరెంటు సరఫరా చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి. రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. దానిని మీరు తగ్గిస్తారా లేదా? వేసవిలో మేము కరెంటు ఇవ్వలేక పోతామని రేచల్ చటర్జీగారు చెబుతున్నారు. మరి ఏమి చేయదలచుకున్నారో చెప్పండి? దయచేసి మన మంత్రి గారు ఒక విషయం చెప్పాలి. ' ఎక్కాలు చెప్పమని ఒకరిని అడిగితే ధనాధనా రెండొకట్ల రెండు అంటూ రెండు రెళ్లు నాలుగు అంటూ దబదబా రెండు అయిదుల పది వరకూ చెప్పాడట. ' తర్వాత, విడిగా అతనిని రెండు ఐదుల ఎంత అంటే 9 అని చెప్పాడట.

మేడమ్ స్పీకర్ ః- ఏమిటండీ ఇది. మీకు అవకాశం వచ్చినపుడు సప్లిమెంటరీలో అడగండి. ఇప్పుడు ఇదేమి గొడవండీ? టైం 9.30 అయింది. ఇంకా సెకండ్ క్వశ్చన్‌లోనే ఉన్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, నేను సూటిగా అడుగుతున్నాను. విద్యుత్ లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయి. మీరు మమ్ములను దబాయించకుండా చెప్పండి. పంట నష్టం ఇస్తారా లేదా? వేసవిలో తోటలకు విద్యుత్ ఇస్తారా లేదా? గ్రౌండ్ వాటర్ లేమి వల్ల కాదు పంటలు ఎండిపోయాయి. మీ విద్యుత్ కోత వల్ల పంటలు ఎండిపోయాయి. మీ ఎఆర్ఆర్ ఇప్పుడు మైసూరా రెడ్డి గారు చెప్పినట్లు మీ నిజస్వరూపం బట్టబయలు అవుతుంది. దీని కోసం ఏమి సమాధానం చెపుతారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బా రాయుడు ః- అధ్యక్షా, నేను మీ ద్వారా గౌరవ సభ్యులు నర్సింహయ్య గారికి చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈనాడు పంటలను కాపాడడానికి ఎంత సమయం పవర్ సరఫరా అవసరమో అంత సమయం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా కరెంటు ఇస్తున్నాము. ఎక్కడా రాజీ పడటం లేదు. కావాలంటే ఇండస్ట్రీస్‌కు, డొమెస్టిక్‌కూ పవర్ కట్ చేసి అయినా సరే అగ్రికల్చర్‌కు పవర్ సరఫరా చేయడం జరిగింది. అదే విధంగా పండ్ల తోటలను కాపాడటానికి చర్యలు తీసుకుంటారా అని వారడిగారు. నేను ముందుగానే ఈ విషయం చిన్నా రెడ్డి గారికి ఇచ్చిన సమాధానంలో చెప్పాను. పండ్ల తోటలకు, స్టాండింగ్ క్రాప్స్‌కు ఖచ్చితంగా కరెంటు ఇచ్చి పంటలను కాపాడతామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా విద్యుత్ వాడకం విషయంలో మైసూరా రెడ్డి గారు వేరియేషన్సు గురించి అడిగారు. పోయిన సంవత్సరం డ్రై స్పెల్ ఉండటం మూలంగా అక్కడ ఎక్కువగా కరెంటు వాడాము. ఈ సంవత్సరం కూడా ఎక్కువగా వాడటం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ విషయాలను మైసూరా రెడ్డి గారు, నర్సింహయ్య గారూ తెలుసుకోవాలి. 1983 వ సంవత్సరంలో అగ్రికల్చరులో 1500 మిలియన్ యూనిట్స్ మీ ప్రభుత్వం సప్లై చేసింది. ఈ రోజు మేము 12 వేల మిలియన్ యూనిట్స్ సరఫరా చేస్తున్నాము. అంటే మీరు సంవత్సరం అంతా కలిపి సప్లై చేసింది మేము నెలా పదిహేను రోజులలో ఇస్తున్నాము. అలాగే టారిఫ్ విషయంలో మేము ఆంధ్ర ప్రదేశ్‌లో 20 పైసలకు ఇస్తూ వుంటే వెస్ట్ బెంగాల్‌లో ఈ రోజు రూ. 1.82 పైసలు మీటర్ చార్జ్ యూనిట్‌కు

వసూలు చేస్తున్నారు. నేను ఎవరినీ వేరుగా ప్రోరోగ్ చేయడం లేదు. ఆ ఉద్దేశ్యం కాదు. రైతాంగం విషయంలో ఆంధ్ర ప్రదేశ్‌లో పంటలను కాపాడే విధంగా, ఈ నాడు గానీ, భవిష్యత్తులో గానీ రైతులకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ప్రభుత్వం, ట్రాన్స్‌కో ముందుకు వెళుతున్నాయని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.30

మేడమ్ స్పీకర్: నరసింహయ్యగారు ఒకసారి వినండి. మనం ఏమనుకున్నాము 9.30 వరకు క్వొశ్చన్ అవర్, 9.30 తరువాత సింగిల్ సప్లమెంటరీ ఇట్లా 15 నిముషములు తరువాత అంటే 9.45 తరువాత డీమ్డ్ టు బి ఆన్సర్డ్ అనుకున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నన్ను ఏమి చేయమన్నారు? ఆయన పశ్చిమ బెంగాల్ గురించి చెబుతున్నారు. లక్ష విద్యుత్ మోటార్లతో 62 శాతం అక్కడ సాగు నీరు ఇచ్చారు. ఈ రాష్ట్రంలో 22 లక్షల విద్యుత్ మోటార్లు ఉన్నాయి విద్యుత్ ఇచ్చే దానికి చచ్చిపోతున్నారు. ఆ విషయం మర్చిపోతే ఎట్లా? నూటికి 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారు. పంట ఎండిపోయింది ప్రధానంగా విద్యుత్ మీద ఆధారపడి వున్నది. తమరు మా రెస్క్యూకి రావాలమ్మా, పంటలు ఎండిపోయినందున వాటిని పరిశీలించేందుకు కమిటీ వేసేందుకు సిద్ధం అవుతున్నారా, లేదా? పంటలకు నష్టపరిహారం ఇవ్వడం, ఇవ్వకపోవడం దానిలోనే తేలిపోతుంది. దానికి సిద్ధ పడతారా లేదా చెప్పమనండి.

శ్రీ కె. సుబ్బరాయుడు:అధ్యక్షా, పవర్ సప్లయికి అన్ని రకాలుగా ఖచ్చితమైన చర్యలు తీసుకున్నాము. రైతాంగం పంట నష్టపోకూడదనే సదుద్దేశ్యంతో మన దగ్గర పవర్ సరిగా లేకపోవడంవల్ల ఇతర రాష్ట్రాల నుంచి పవర్ కొని మొదటి పంటను ఆదుకున్నాము. రెండవ పంటకు కూడా పరిశ్రమలకు, డొమెస్టిక్ కూడా కొంతమటుకు కట్ చేసి పంటలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అక్కడక్కడ ఎకరమో అర ఎకరమో చిన్న, చిన్న ప్రాబ్లమ్స్ వుండి ఏదైనా డిఫెక్టు వుంటే వుండవచ్చు అది కేవలం పవర్ సప్లయివల్లే పోయిందన్నది సరైనది కాదు. కొన్ని ప్రాంతాలలో వాటర్ లేకపోవచ్చు వేరియస్ రీజన్సు ఉండడానికి అవకాశాలు ఉన్నాయి. ఇన్ని లక్షల ఎకరాల్లో ఎక్కడన్నా ఎకరమో, అరఎకరమో ఏదో అయిందని దానిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా ఎంత డబ్బు అయినా, ఎన్ని వేల మిలియన్ యూనిట్లు అయినాసరే కొని పవర్ సరఫరా చేసేదానికి పంటను కాపాడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, మంత్రిగారిని ఎన్ని సార్లు అడిగినా తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. చాలా స్పెసిఫిక్‌గా పోయిన ఖరీఫ్, రబీలో కాని మీరు సరఫరా చేస్తామన్న 9 గంటలకు విద్యుత్ సరఫరా చేయకపోవడంవల్ల పంటలు ఎండిపోయి రైతులు నష్టపోవడమే కాదు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకొనేందుకు మీ ఇష్టం వచ్చిన ఎంక్వైరీ వేయిస్తారా? మేము హౌస్ కమిటి కూడా అడగడం లేదు, ఒక సీనియర్ ఆఫీసర్ చేత ఎంక్వైరీ వేయించండి. అన్ని జిల్లాలో ఎంక్వైరీ కమిటీని వెళ్లమనండి. లేదా సుబ్బారాయుడు మాతోబాటు వచ్చినా కూడా మాకు అభ్యంతరం లేదు. వారు ఇష్టం వచ్చిన జిల్లాకు మేము రావడానికి సిద్ధంగా ఉన్నాము. కాకి లెక్కలు చెబుతున్నారు, ఇంతకుముందు కంటే నెంబర్ ఆఫ్ యూనిట్స్ ఎక్కువ సరఫరా చేస్తున్నాము అనేది ఇంత కంటే సత్యదూరమైన మాటలేదు. పోయిన సంవత్సరం 12 వేల మిలియన్ల యూనిట్స్ సరఫరా చేశారు, ఈ సంవత్సరం కూడా 12 వేల మిలియన్ల యూనిట్స్, పోయిన సంవత్సరం దండిగా వర్షాలు పడినా 12 వేల మిలియన్ యూనిట్స్ సరఫరా చేసినప్పుడు ఈ సంవత్సరం తీవ్రమైన కరవు వచ్చినప్పుడు వర్షాలు చాలా తగ్గిపోయినప్పుడు కూడా ఇదే 12 వేల మిలియన్ యూనిట్స్ సరఫరా వుంటే ఆయన జవాబులోనే ఒప్పుకుంటున్నారు. కావలసిన విద్యుత్ సరఫరా చేయలేకపోయారు. ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 13 గంటలు కరెంటు ఇస్తే ఇదే ముఖ్యమంత్రిగారు అప్పుడు ప్రతిపక్ష పార్టీలో వుండి 18 గంటలు కావాలన్న విషయం వాస్తవం అవునా కాదా చాలా స్పెసిఫిక్‌గా జవాబు చెప్పండి.

ఈరోజు పరిశ్రమలకు విద్యుత్ కోత విధించి వ్యవసాయానికి ఇచ్చారా? వ్యవసాయానికి కోత విధించి పరిశ్రమలకు ఇస్తున్నారు. పరిశ్రమలకు ఎక్కడ కోత విధించారో చెప్పమనండి. పరిశ్రమలకు as on today there is no power cut to industries. I take a challenge. There is absolutely no power cut. వ్యవసాయానికి 9 గంటల నుంచి 7 గంటలు చేశారు. 7 గంటలు కూడా సక్రమంగా రావడం లేదు. ఏప్రిల్ మొదటి నుంచి వ్యవసాయానికి అసలు కరెంటు ఇవ్వమంటున్నారు. ఏప్రిల్ ఒకట తారీఖు నుంచి కరెంటు ఇచ్చే కార్యక్రమం వుందా? లేదా? తోటలకు, త్రాగే నీరుకు కరెంటు ఇస్తారా? లేదా? ఈ రోజు మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి రైతాంగానికి 800 కోట్ల రూపాయలు విద్యుత్ బకాయిలు మాఫీ చేసింది. ఆ విషయం మీకు తెలుసా , లేదా? అదే కార్యక్రమం మీరు చేస్తారా? లేదా? చాలా స్పెసిఫిక్‌గా కేవలం 4 క్వొశ్చన్స్ అడిగాము చాలా స్పెసిఫిక్‌గా జవాబు చెప్పమనండి.

శ్రీ కె.సుబ్బారాయుడు:అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. అంత ఆందోళన చేసేంత అవసరం లేదు. అన్ని రకాలుగా కూడా సరైనటువంటి......................

(అంతరాయం)

రెండవ పంట అయిన తరువాత ఉన్నటువంటి పండ్ల తోటల విషయంలో స్టాడింగ్ క్రాప్స్ విషయంలో ఖచ్చితంగా పవర్ ఇచ్చి ఆదుకుంటాము అందులో అనుమానం లేదు. మహారాష్ట్రలో 800 కోట్ల రూపాయలు మాఫీ చేశారు, మీరు చేస్తారా అని అడిగారు. మహారాష్ట్రలో యూనిట్‌కి రూపాయి వసూలు చేస్తున్నారు. మనం యూనిట్‌కి 20 పైసలు వసూలు చేస్తున్నాము. ఆ వేరియేషన్ను మీరు చూడాలి, రైతాంగానికి 100 యూనిట్ లోపల వుంటే డొమెస్టిక్‌గా కాని కరవును దృష్టిలో పెట్టుకొని 142 కోట్ల రూపాయలు సర్‌చార్జీని రద్దు చేశామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇతర రాష్ట్రాలకంటే లోయస్టు టారిఫ్‌లో పవర్ సప్లయి చేస్తున్నాము. మిగిలిన రాష్ట్రాలలో 3, 5 గంటలు పవర్ ఇస్తున్నారు. మనం కావలసిన గంటలు ఖచ్చితంగా ఇచ్చి పంటలను కాపాడుతున్నాము. కనుక దీని విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మొదటి పంట విషయంలో అగస్టు, సెప్టెంబరు నెలలో 12 గంటలు విద్యుత్ సరఫరా చేశాము. ముందు వర్షాలు పడి తరువాత డ్రై స్పెల్ ఉండడం మూలంగా ఎక్కువ పంటలు పెట్టడం జరిగింది. ఎక్కువ పంటలుపెట్టడం మూలంగా వర్షాలు అసలు పడకపోవడం మూలంగా ఇచ్చిన కరెంటు సరఫరా సరిపోనటువంటి పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు 12 గంటలు ఇవ్వమని ఆదేశించడం వెంటనే 12 గంటలతోబాటు డ్రైస్పెల్ సమయాన పవర్ సప్లయి చేసి మొదటి పంటను కాపాడి సెకండ్ క్రాపులో అన్ని విధాల పరిశ్రమలు వాటికి కొన్నికొన్ని సమయాలల్లో పూర్తిగా ఇండస్ట్రీస్‌కు కట్ వుందని నేను అనడం లేదు. అవసరమైన సమయాల్లో వ్యవసాయానికి ఇబ్బంది వస్తునప్పుడు ఇండస్ట్రీస్‌కు కట్‌చేసి వ్యవసాయానికి ఇచ్చాము. డొమెస్టిక్ కట్ చేసి వ్యవసాయానికి ఇచ్చాము తప్పా, వ్యవసాయానికి కట్‌చేసి ఇండస్ట్రీస్‌కు, డొమెస్టిక్‌కు ప్రభుత్వ పరంగా ఏనాడు పవర్ సప్లయి చేయలేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.9.40

సంవత్సరానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామో చెప్పాలంటే చాలా టైమ్ పడుతుంది. రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటున్నాము. ఫస్ట్ క్రాప్‌లో, సెకండ్ క్రాప్‌లో కూడా రైతాంగాన్ని ఆదుకున్నాము. భవిష్యత్తులో కూడా వారి పంటను కాపాడే విధంగా చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వారు చెప్పిన దానినే చెబుతున్నారు. మేము చెప్పింది తప్పంటున్నారు. వాస్తవాల గురించి చెప్పడం లేదు. 1983లో హెచ్‌పి రు.25లు ఉంటే, ఇప్పుడు ఐదు హెచ్‌పి కి రు.356లు అయింది. అది వారి

గొప్పతనమా? ఆ రోజు 12 గంటలు కరెంటు ఇస్తే ఇప్పుడు ఏడు గంటలో, మూడు గంటలో కరెంటు ఇవ్వడం గొప్పతనమా? ఫెయిల్యూర్స్ చూడడానికి, ఎండిపోయిన పంటలను చూడడానికి కమిటీ వేయమంటే , వేయడానికి సిద్ధ పడడం లేదు. తక్కువ కరెంటు ఇచ్చినందుకు తక్కువ ఛార్జి తీసుకోమంటే సిద్ధ పడడం లేదు. రైతులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వ సమాధానం రైతులకు , ప్రజానీకానికి వ్యతిరేకంగా ఉన్నందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః గవర్నమెంట్ కరెంటు ఇస్తామంటే పోయిన ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతాంగం పైర్లు వేసుకున్నారు. కాని మీరు కరెంటు ఇవ్వకపోయేసరికి పైర్లు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించుకోకుండా , ఏ మాత్రం స్పందన లేని ప్రభుత్వ చర్యకు నిరసనగా, జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు కాని, ఎంక్వైరీ కాని వేయడానికి ప్రభుత్వం సిద్ధ పడకపోవడానికి నిరసనగా , కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదమూడు గంటలు కరెంటు ఇస్తే మీరు తొమ్మిది గంటలు కరెంటు ఇస్తామన్నారు. ఇప్పుడు అఫిషియల్‌గా ఏడు గంటలు కరెంటు ఇస్తామని చెప్పడానికి కూడా ధైర్యం లేని పద్ధతికి నిరసనగా , కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇండస్ట్రీస్‌కు, డొమెస్టిక్‌కు కరెంట్ కట్ చేసి రైతాంగాన్ని ఆదుకున్నాము. కాని ఇప్పుడు మిగిలిన వాళ్లందరికి సక్రమంగా కరెంట్ సప్లై చేసి రైతాంగానికి కట్ చేస్తున్న దానికి నిరసనగా, మహారాష్ట్ర లో ఎక్కువ కరువు లేకున్నా అక్కడి ప్రభుత్వం రైతుల బకాయిలు రు.800కోట్లు రద్దు చేస్తే, మన దగ్గర కరువు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ రైతుల బకాయిలను రద్దు చేయమని కోరినా చేయని దానికి నిరసనగా కాంగ్రెసు పార్టీ శాసనసభా పక్షం వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, మహారాష్ట్రలో రు.800కోట్లు రద్దు చేసిందని చెబుతున్నారు. టారిఫ్ విషయంలో వారు యూనిట్‌కు రూపాయి వసూలు చేస్తుంటే , మనం ఇరవై పైసలు వసూలు చేస్తున్నాము. మనం 1995-96లో రు.1259కోట్లు, 1996-97లో రు.850కోట్లు, 1997-98లో రు.1255కోట్లు , 1998-99లో రు. 2549కోట్లు, 1999-2000లో రు.2670కోట్లు , 2000-01లో రు.2719కోట్లు , 2001-02లో రు.2457కోట్లు , 2002-03లో రు.1500కోట్లు సబ్సిడీ ఇచ్చాము. 1995 నుండి ఇప్పటి వరకు మొత్తం రు.16వేల కోట్లు అగ్రికల్చర్‌కు సబ్సిడీ ఇచ్చాము. భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చోట ఎక్కడైనా ఇంత సబ్సిడీ ఇచ్చారా? రైతాంగానికి పవర్ సప్లై చేసి పంటలను కాపాడుతూ ఉంటే ఈ విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం? ఫస్ట్ క్రాప్‌లో , సెకండ్ క్రాప్‌లో ఎఫెక్టివ్‌గా పవర్ సప్లై చేసి పంటలను కాపాడాము. ఇప్పుడు కూడా అలాగే చేస్తామని తెలియ చేస్తున్నాము.

## బనగానపల్లి సామాజిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుల చట్ట విరుద్ధ కార్యకలాపాలు

ప్రశ్న నెం. 263 (6578)

సర్వశ్రీ డా. ఎం .వి.మైసూరా రెడ్డి, టి.జీవన్ రెడ్డి(జగిత్యాల), కె.పి. కొండారెడ్డి (మార్కాపూర్), ఎస్.చంద్ర శేఖర్(పాలేర్) – గౌరవనీయులైన ఆరోగ్య , వైద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ)కర్నూలు జిల్లాలోని వైద్య విధాన పరిషత్తు నడుపుతున్న బనగానపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న డాక్టర్లు ప్రయివేటు ఆసుపత్రులకు ఔషధాలను, పడకలను, ఇతర సామాగ్రిని విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ)అయితే, అట్టి అక్రమ కార్యకలాపాలకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి

**ఆరోగ్య శాఖామంత్రి ( డా.కోడెల శివప్రసాదరావు):**

అ) లేదండీ.
ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా , మంత్రిగారు వాస్తవానికి దూరంగా సమాధానం చెప్పారు. వైద్య విధాన పరిషత్‌కు సంబంధించిన మంచాలు, పరుపులు , మందులు, ఐవి ఫ్లూయిడ్స్ ప్రయివేటు ఆసుపత్రులలో ఉన్నట్టుగా తేది. 15-12-2002న పత్రికలలో వచ్చిన ఫోటో లు నా దగ్గర ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో వైద్యుల మీద సీనియర్ అధికారిని పంపించి చర్య తీసుకుంటారా? ప్రతి చోటా మందులు ప్రయివేటుగా పంపించి మరల వారే వాడుకుంటున్నారు. శాసన సభ్యులను ఫైర్మ న్‌గా పెట్టారు. వారికి ప్రతిరోజూ కాపలా ఉండలేము. ఇంటిలో దొంగలను ఈశ్వరుడు అయినా పట్టలేడు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

డా.కోడెల శివ ప్రసాదరావుః అధ్యక్షా, బనగాన పల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గురించి డిసెంబర్‌లో పత్రికలలో వచ్చిన వార్తలు నా దగ్గర కూడా ఉన్నాయి. దాని పైన డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్‌ను పంపించి సర్‌ప్రైజ్ విజిట్స్ చేశారు. పేపరులో వచ్చిన వార్తలు వాస్తవం కాదు. అదే విధంగా ఏరియా హాస్పిటల్‌కు అడ్వయిజరీ కమిటీ ఉంది. దానిలో స్థానిక శాసన సభ్యుడు, అఫీషియల్స్, నాన్ అఫిషియల్స్ సభ్యులుగా ఉంటారు. ఎప్పటికప్పుడు వారంతా హెల్త్ సెంటర్స్ పని తీరును సమీక్ష చేస్తున్నారు. వారు ఈ విషయమై సమీక్ష చేసి ఇది వాస్తవం కాదని చెప్పారు. మందులు, పరుపులు, మంచాలు, ఐవి ఫ్లూయిడ్స్ ప్రయివేటు క్లినిక్స్‌లో లేవు. సివిల్ సర్జన్ డా.రమేష్ బాబు గారికి ప్రయివేటు క్లినిక్ ఉన్న మాట వాస్తవం . ఆవిధంగా నడపవద్దని ఛార్జ్ మెమో ఇవ్వడం జరిగింది. పత్రికలలో వచ్చిన విషయం వాస్తవం కాదని, పత్రికాధిపతికి డిఫర్మేషన్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా మందులు కాని, ప్రభుత్వ ఆసుపత్రుల యొక్క పరికరాలు కాని మిస్ యూజ్ చేస్తే కఠినంగా చర్య తీసుకుంటాము. అనాథరైజ్డ్‌గా ప్రయివేటు నర్సింగ్ హోమ్ నడిపే వారి మీద చర్య తీసుకుంటామని, ప్రభుత్వం ఉపేక్షించదని తెలియ చేస్తున్నాను.
ఉ. 9.50

**పశ్చిమగోదావరి జిల్లాలో రొయ్యల ఎగుమతికి ప్రోత్సాహం**

**ప్రశ్న సంఖ్య.264(6417)**

శ్రీమతి పి. వరలక్ష్మి(విశాఖపట్నం), శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం)- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్యశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని అక్వా కల్చర్ చెరువులలో "వనామి" అనే క్రొత్తరకం రొయ్యలను పెంచుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అట్టి రకాల రొయ్యలు ఎగుమతి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయా?
ఇ) అక్వా కల్చర్ ష్రింప్ ఎగుమతులను ప్రోత్సహించేందుకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో అగ్రి ఎక్స్‌పోర్టు జోన్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్యశాఖ మంత్రి (శ్రీ ఎన్.నరసింహా రావు)ః**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అక్వా కల్చర్ ష్రింప్ ఎగుమతులను ప్రోత్సహించేందుకు 2002-2003 సంవత్సరానికి ఇండస్ట్రియల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ పథకం క్రింద భీమవరం నుండి విశాఖపట్నం జోన్‌ను అభివృద్ధి పరచాలనే ప్రతిపాదనను పరిశీలను కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది.

శ్రీమతి పి.నరలక్ష్మిః అధ్యక్షా, రొయ్యలు ఇతర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యే అవకాశాలున్నాయి. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో రొయ్యల సాగు ఎక్కువగా వుంది కాబట్టి మంత్రి గారు భీమవరం నుండి విశాఖపట్నం వరకు అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్ పెట్టేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించినందుకు చాలా సంతోషం. వనిమి రొయ్యలకు విదేశాల్లో బాగా గిరాకీ వుందని వినడం జరిగింది. ఏయే దేశాల్లో దీనికి మంచి మార్కెట్ వుందన్న విషయంపై ఏదైనా సర్వే చేయించి మన రాష్ట్రంలో కూడా వీటి సాగుకు రైతులను ప్రోత్సహిస్తారా?

శ్రీ ఎన్.నరసింహా రావు(బందరు)ః అధ్యక్షా, వనిమి రొయ్య విత్తనం ఇతర దేశాల్లో, ముఖ్యంగా దక్షిణ అమెరికా, సెంట్రల్ అమెరికాలలో దొరుకుతున్నది. దాన్ని ఇక్కడికి తీసుకురావడానికి కేంద్రం అనుమతినివ్వాలి. గతంలో కేంద్రం బి.ఎమ్.ఆర్.ఇండస్ట్రీస్, మద్రాస్ మరియు శరత్ ఇండస్ట్రీస్, నెల్లూర్ అనే రెండు హేచరీలకు కేంద్రం విధించే కొన్ని నిబంధనలను పాటిస్తామన్న షరతుతో అనుమతించడం జరిగినప్పటికీ ఆ రెండు కంపెనీలు ఆ నిబంధనలను పాటించకపోవడంతో వాటిని కేంద్రం బ్యాన్ చేసింది. అదేవిధంగా వాటికి కూడా కొన్ని జబ్బులు రావడం ద్వారా మిగతా ఆక్వా కల్చర్ కూడా దెబ్బ తింటుందన్న ఉద్దేశంతో కూడా దానిని బ్యాన్ చేయడం జరిగింది.

ఆ రెండు హేచరీలు నిబంధనలు పాటిస్తామని అంగీకరించినట్లయితే ఎంపెడాతో సంప్రదించి వాటికి అనుమతివ్వడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## కందుకూరు కె.జి.టి. రోడ్డును వేయుట

ప్రశ్న సంఖ్య**265(7314)**

శ్రీ డి. శివరాం (కందుకూరు)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రకాశం జిల్లా, కందుకూరు నియోజకవర్గంలో నాబార్డు నిధులతో కందుకూరు కె. జి.టి రోడ్డు (అందాలపురం పాలేరు గుండా) ను వేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా వుందా?
ఆ) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో వుంది?

**రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ టి.నాగేశ్వర రావు):**

అ) అవునండీ.
ఆ) ఫేజ్-III, ఆర్.ఐ.డి.ఎఫ్-8 క్రింద ప్రతిపాదనలను నాబార్డు వారికి అందజేయడం జరిగింది. నాబార్డు నుండి ఆమోదం అందిన తరువాత పనిని చేపట్టడం జరుగుతుంది.

డా.డి.శివరామ్: మేడమ్ స్పీకర్, నాలుగేళ్ల క్రితం కొన్ని రోడ్లను పంచాయతిరాజ్ నుండి ఆర్ అండ్ బీకి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అందులో భాగంగా నియోజకవర్గానికి సంబంధించి ఒకటి నుండి ఏడు వరకుగల వాటిలో సగం మాత్రమే అంటే మూడు రోడ్లున్నాయి. మంత్రి గారు వాటికి శంఖుస్థాపన చేశారు. మిగతా సగం రోడ్లు ఎనిమిది నుండి 16 వరకు నబార్డు ద్వారా చేపట్టడానికిచర్యలు తీసుకుంటామంటున్నారు. నబార్డు అంటే అన్‌డ్యూ డిలే అవుతుంది. వాటిలో సగం రోడ్లను వేసి సగం వేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులొస్తున్నాయి.అదేవిధంగా ఇంకొక రోడ్డుకయితే మెటలింగ్ చేసి వదిలేశారు. దానికి వెంటనే బీటీ సర్ఫేస్ చేయకపోతే ముందు వేసిందంతా పనికి రాకుండా పోయి దాదాపు 50, 60 లక్షలు వేస్ట్ అవుతుంది. కాబట్టి వాటిని వెంటనే వేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నా గేశ్వర రావు: అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన రోడ్ల మీద ఇప్పటికే రు.3 కోట్లతో శాంక్షన్ వుంది. మిగతా వాటిని నెక్స్ట్ బడ్జెట్‌లో పెట్టి చేస్తాము.

**గుంటూరుజిల్లా పెట్లువారిపాలెం గ్రామంలో మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను మంజూరుచేయుట**
**ప్రశ్న సంఖ్య 266(5905 జడ్)**

సర్వశ్రీ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి, పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్), ఎం . వెంకటరమణరావు(కూచినపూడి), ఎం . హనుమంతరావు (మంగళగిరి)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వం 2001, నవంబరులో పాఠశాల లేని జనవాసాల పథకం క్రింద గుంటూరు జిల్లా, నరసరావు పేట మండలంలో పెట్లువారిపాలెం గ్రామంలోని వెనుకబడిన తరగతుల కాలనీలో ఒక మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా:

ఆ) అయితే, ఇప్పటివరకు పాఠశాలను నడుపుటకు చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వర రావు)ః**

అ) అవునండీ.
ఆ) తగిన ప్రదేశం గురించి గ్రామంలో ఏకాభిప్రాయం కుదరక పోవడం వల్ల పాఠశాలను ప్రారంభించడంలో జాప్యానికి గల కారణం
.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఈ పాఠశాల ఇప్పటికైనా పని చేస్తున్నదా లేదా? చేయకపోతే పని చేసేటట్లు చర్యలు తీసుకుంటారా? అదేవిధంగా ఈ పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను ఎందుకు నియమించడం లేదు?

శ్రీ మండవ వెంకటేశ్వర రావుః అధ్యక్షా, ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనిఅన్ని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గుంటూరు జిల్లాలో 186 స్కూళ్లను ప్రారంభించడం జరిగింది. నరసరావుపేట డివిజన్‌లోని దోనేపూడిలోఒక ప్రాథమిక పాఠశాలను శాంక్షన్ చేసే సందర్భంలో దోనేపూడిలో పొరపాటున మరొక స్కూలు శాంక్షన్ చేయడంతో అది షిఫ్ట్ చేసి ఇంకొక గ్రామానికి ఇవ్వాలన్న ఉద్దేశంతో ఆ స్కూలును ఈ గ్రామానికి ఇవ్వడం జరిగింది. అయితే ఆ గ్రామంలో అప్పటికే ఒకప్రయిమరీ స్కూలు, ఒక యు.పి.స్కూలు వున్నాయని, ఆ గ్రామంలోని విద్యార్థుల సంఖ్య మొత్తం 434 కాగా అప్పటికే 386 మంది విద్యార్థులు స్కూళ్లల్లో వున్నారని, మిగిలి పోయిన 40 మంది కోసం మరొక స్కూలు ఏర్పాటు చేసినట్లయితే వున్నస్కూళ్లలో పిల్లల సంఖ్య తగ్గిపోతుందని అందువల్ల ఆ స్కూలు అవసరం లేదని ఆ గ్రామస్తులు ఒక పిటిషన్ ఇవ్వడంతో ఒకే గ్రామంలో మూడు స్కూళ్లవుతాయన్న వుద్దేశంతో ఆ పాఠశాలను ఆపడం జరిగిందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఎం.సి.హెచ్.చే పబ్లిక్ కన్వీనియెన్స్‌ల నిర్మాణం

**ప్రశ్న వరుస సంఖ్య267(7161)**

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ)హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ పురుషులు, స్త్రీలకు ప్రత్యేక ప్రవేశం గల లాబీలలో స్నానపు గదులు, మూత్రశాలలు, అద్దాలతో కూడిన వాష్‌బేసిన్లు, సబ్బులు ఉన్నట్టి 100 ప్రజా వసతులను నిర్మించేందాకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ)న్యూఢిల్లీలో వున్న మాదిరిగానే ఈ వసతులను రూపొందిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ)అయితే వాటిని ఎప్పుడు నిర్మించడం జరుగుతుంది?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి.వి.మోహన్ రెడ్డి)ః**

అ)అవునండీ.
ఆ)అవునండీ.
ఇ)ప్రభుత్వం నుండి ఆమోదం పొందిన తరువాత 100 ప్రజా వసతుల నిర్మాణాన్ని చేపట్టడమవుతుంది.

శ్రీమతి బి.శోభానాగిరెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు అన్నింటికి పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. మంత్రి గారిని కోరేదేమంటే దాదాపు 60 లక్షల జనాభా కలిగివున్న హైదరాబాదు సిటీలో ఎన్ని టాయ్‌లెట్స్ నిర్మించాలన్న ప్రతిపాదనలు మీ దగ్గరున్నాయి? ఎన్ని నిర్మించారు? అదేవిధంగా నిర్వహణ సరిగా లేక పాతబడిపోయిన వాటిని ఎన్ని గుర్తించారు? ముఖ్యంగామేము విదేశాలలో చూసిన మేరకు కమర్షియల్ కాంప్లెక్సులలో తప్పనిసరిగా టాయ్‌లెట్లు నిర్మిస్తున్నారు. ముఖ్యంగా నాకు తెలిసి మన నగరంలోని కమర్షియల్ కాంప్లెక్సులలో అటువంటి సౌకర్యాలు లేవు. అటువంటి వాటిలో కూడా ఈ పబ్లిక్ కన్వీనియన్సెస్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకునే ఆలోచన వుందా? హైదరాబాదు నగరానికి బెస్ట్ క్లీన్ సిటీ, బెస్ట్ గ్రీన్ సిటీ అని గత మూడు నాలుగు సంవత్సరాలనుండి వరుసగా అవార్డ్స్ వస్తున్నాయి కాబట్టి హైదరాబాదు సిటీలో వీటిని ఏర్పాటు చేసే విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, జంటనగరాలలో ప్రస్తుతం 300 పబ్లిక్ టాయ్‌లెట్స్ వున్నాయి. వాటిలో 34 సులభ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. అదేవిధంగా 280 మూత్రశాలలను కూడా నిర్మించడం జరిగింది. వీటికి సరియైన నీటి వసతి, డ్రయినేజీ వసతి లేనందువల్ల అవి సక్రమంగా నిర్వహించబడడం లేదు. అందువల్ల ఒక సిస్టమ్ ఆలోచించడం జరిగింది. ఢిల్లీలో 300 నుండి 400 చదరపుటడుగుల విస్తీర్ణంలో మూడు బ్లాకులలో టాయ్‌లెట్స్,యూరినల్స్, బాత్‌రూమ్స్,లాబీలతో సహా ఒక్కొక్క. దానికి దాదాపు రు.ఐదారు లక్షల ఖర్చుతో దాదాపు వంద వరకు ఆధునికంగా ఏర్పాటు చేసిన ఈ పబ్లిక్ కన్వీనియన్సెస్ సిస్టమ్‌ను చాలా చక్కగా నిర్వహించబడుతున్నదని తెలిసిన మీదట అటువంటి తరహాలో జంటనగరాలలో కూడా ఈ పబ్లిక్ కన్వీనియన్సెస్‌ను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో వాటి నిర్మాణం గురించి, నిర్వహణ గురించి స్టడీ చేయడం కోసం ఎమ్‌సీహెచ్ నుండి ఒక సీనియర్ ఆఫీసర్‌ను అక్కడికి పంపించడం జరిగింది.
ఉ.10.00

వారు స్టడీ చేసి వచ్చారు. ఈ పబ్లిక్ కన్‌వీనియన్స్ సిస్టం కు సంబంధించిన అంశాన్ని రేపు మూడవ తారీఖున మున్సిపల్ కార్పోరేషన్ జనరల్ బాడీ మీటింగులో పెడుతున్నారు. ఇప్పటివరకు నా దగ్గర వున్న సమాచారం ప్రకారం మూడు పబ్లిక్ కన్‌వీనియన్స్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలని కార్పోరేషన్ వారు నిర్ణయం తీసుకున్నారు. దాని కోసం స్థలం ఎక్కడ ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. కార్పోరేషన్ కేవలం స్థలం ఇచ్చి బిఓటి సిస్టం ద్వారా నిర్వహిస్తే ఆర్థికంగా కూడా ఇబ్బంది వుండదు. దీన్ని చక్కగా చేయాలని అనుకుంటున్నారు. ప్రైవేటు ఏజన్సీలకు ఐదు సంవత్సరాల కాలపరిమితితో ఈ సిస్టంను నిర్వహణకు ఇస్తే, బాత్‌రూములు, టాయిలెట్స్ సక్రమంగా వుంటాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆరు నెలల్లో జంట నగరాలలో కార్పోరేషన్ ద్వారా ఈ సిస్టంను ఇంట్రోడ్యూస్ చేయబోతున్నామని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఖాయిలాపడిన ప్రభుత్వరంగసంస్థల పునరుద్ధరణ

ప్రశ్న నెం.**268(7450)**

**శ్రీ కె. సత్యనారాయణ –** గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారాః

అ) ప్రభుత్వ రంగ సంస్థలైన ఆల్విన్ వాచ్, ఆల్విన్ స్కూటర్లు ఖాయిలా పడిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ పరిశ్రమలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలను చేపడుతుందా?
ఇ) అయితే, ఎప్పుడు చేపడుతుంది?

**భారీ పరిశ్రమల శాఖా మంత్రి( శ్రీ కె. విద్యాధర్ రావు):**

అ) అవునండీ
ఆ) లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. సత్యనారాయణః స్పీకర్ మేడమ్, 1974 నుంచి 1994 వరకు ఎ.పి. స్కూటర్స్ కంపెనీ మన ప్రభుత్వ రంగంలో నడిచింది. దీంట్లో 554 కార్మికులు పనిచేసే వారు. 354 మంది కార్మికులను వివిధ కంపెనీలలో డెప్యుటేషన్ మీద తీసుకున్నారు. వీళ్లను ప్రభుత్వం పర్మనెంట్ చేస్తుందా? మరో 200 మంది కార్మికులు తొమ్మిది సంవత్సరాలుగా ఈరోజు వరకు ఏ రకమైన ఉపాధి అవకాశాలు లేక రోడ్ల మీద వున్నారు. అందులో చాలా మంది చనిపోయారు కూడా. వాళ్ల కోసం ప్రభుత్వపరంగా ఏమి చేస్తున్నారు? వీళ్లకు కాంపెన్జేషన్ గాని విఆర్ఎస్ గాని ఏమీ ఇవ్వలేదు. కాబట్టి ఎప్పుడు ఇస్తారు, ఏరకంగా ఇస్తారు?

హీరోహోండా యజమాని బ్రిజ్‌మోహన్‌లాల్ ముంజాల్ తో మన ముఖ్యమంత్రిగారు, అదే విధంగా భారీ పరిశ్రమల శాఖా మంత్రిగారు మాట్లాడారని తెలిసింది. హీరోహోండా ఫ్యాక్టరీని ఎపి స్కూటర్స్ వున్న స్థలంలో పెట్టడానికి చాలా అవకాశాలున్నాయి. కోట్ల రూపాయల విలువ చేసే ఫారెన్ మిషనరీ అక్కడ వుంది. చాలా స్థలం కూడా నేషనల్ హైవే సమీపంలో వుంది. అంతేగాకుండా మంచినీరు, రోడ్లు తదితర సౌకర్యాలు కూడా అక్కడ వున్నాయి. కాబట్టి ఆ స్థలాన్ని హీరో హోండా కంపెనీకి కేటాయిస్తే బాగుంటుంది. కార్మికులు కూడా కాంపెన్జేషన్, విఆర్ఎస్ తీసుకోవడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి దాన్ని క్లియర్ చేయాలి. ఆర్ఎఫ్‌సి విషయంలో మీరు రూ. 11 కోట్లు ఇచ్చి క్లియర్ చేశారు, దీనికి కేవలం రూ. 3కోట్లు ఇస్తే క్లియర్ అవుతుంది. హీరో హోండా కంపెనీకి ఆ స్థలాన్ని కేటాయించే ప్రయత్నం చేస్తారా?

అధ్యక్షా, ఆల్విన్ వాచ్ కంపెనీ చాలా పెద్ద కంపెనీ. ప్రపంచంలోనే మంచి వాచ్‌లను తయారుచేసే సీకో కంపెనీతో దీనికి కొలాబరేషన్ వుండేది. అటువంటి కంపెనీని 1994లో బిఎఫ్ఐఆర్‌కు రెఫర్ చేసి అక్కడ పనిచేసే వారికి విఆర్ఎస్ ఇచ్చారు. మెదక్ జిల్లాలోని పటాన్‌చెరువులో ఒక యూనిట్, పెనుగొండలో రెండవ యూనిట్ వుంది. ఈరోజు వంద కోట్ల విలువైన కంపెనీ వృధాగా వుంటోంది. దాన్ని ఎప్పటిలోగా తెరిపిస్తారు? తెరిపించడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? దాన్ని తెరిస్తే ఎంప్లాయిమెంటు కల్పించడానికి అవకాశం వుంది. మంచి ఆస్తులు కలిగివున్న కంపెనీ అది. ఈరోజు కార్మికులకు సంబంధించి రూ. 50 లక్షల పి.ఎఫ్. బకాయిలున్నాయి. కంపెనీకి కోట్ల ఆస్తులున్నాయి. అదే విధంగా తయారుచేసిన వాచ్‌లు కూడా వున్నాయి, వాటిని అమ్మి కార్మికులకు సంబంధించిన రూ. 50 లక్షల పి.ఎఫ్. బకాయిలను క్లియర్ చేస్తారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఎపి స్కూటర్స్ గురించి, అందులో పనిచేసిన ఎంప్లాయిస్ యొక్క విఆర్ఎస్ గురించి, రావలసిన కాంపెన్జేషన్ గురించి మొదటి ప్రశ్న అడిగారు. విఆర్ఎస్ స్కీము రాక ముందే ఎపి స్కూటర్స్ కంపెనీని క్లోజ్ చేయడం జరిగింది. దాని వల్ల అఫీషియల్ లిక్విడేటర్‌ను అపాయింట్ చేయడం జరిగింది.

ఆయన చెప్పిన దాని ప్రకారం ఎంప్లాయిస్‌కు రావలసిన డ్యూస్ సెటిల్‌మెంటు చేసే అవకాశం వుందిగాని విఆర్ఎస్‌కు అవకాశం లేదు. తర్వాత వాళ్లు కోర్టుకు వెళ్లారు, కోర్టు కూడా వాళ్ల రిక్వెస్ట్‌ను తిరస్కరించింది. హీరో హోండా యజమానితో నెగోషియేషన్స్ చేస్తున్నారు కదా, హోరో హోండా కంపెనీని ఎపి స్కూటర్స్ స్థలంలో ఏర్పాటు చేయిస్తారా? అని అడిగారు. హోరో హోండా అధినేతను కలిసిన మాట వాస్తవమే. చర్చలు జరుగుతున్నాయి. హోరో హోండా కంపెనీని మన ఆంధ్ర రాష్ట్రంలో పెట్టాలనుకుంటే వాళ్లు వేరియస్ సైట్స్‌ను చూడడం జరుగుతుంది. ఎపి స్కూటర్స్ సైట్‌ను కూడా చూపించడం జరుగుతుంది.

అదే విధంగా ఆల్విన్ వాచ్ కంపెనీ ఫంక్షన్ కాకపోవడం, తర్వాత క్లోజ్ చేయడానికి కారణమేమంటే టెక్నాలజీ డిఫరెన్స్ వచ్చింది. ఆల్విన్ వాచ్ కంపెనీది ఆటోమేటిక్ మెకానికల్ సిస్టం . కాని ఈ నాడు మార్కెట్‌లోకి క్వార్ట్జ్ వాచ్‌లు వచ్చాయి. అవి బ్యాటరీతో ఆపరేట్ అవుతున్నాయి. గిట్టుబాటు లేక నష్టాలలో కూరుకుపోవడం వల్ల ఆల్విన్ వాచ్ కంపెనీని క్లోజ్ చేయడం జరిగింది. పిఎఫ్ డ్యూస్ గురించి చెప్పారు. ఇఎస్ఐ కి సంబంధించి రూ. 1.06 కోట్లు రికవరీ అయితే కార్మికుల రూ. 50 లక్షల పిఎఫ్ బకాయిలను క్లియర్ చేయడం జరుగుతుంది. ఆవిధంగా ఫిఎఫ్ డ్యూస్‌ను క్లియర్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

## ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌చే నిధుల సమీకరణ

ప్రశ్న నెం.**269(6815)**

**సర్వశ్రీ కె. విశ్వనాథమ్(ఉంగుటూర్), కంభంపాటి హరిబాబు, యస్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట)**- గౌరవ నీయులైన ఇంధన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక సహాయ కార్పోరేషన్ బాండ్ల ద్వారా ఆర్థిక వనరులను సమీకరించిందా?
ఆ) అయితే, వాటి వివరాలేమిటి?
ఇ) ఆ నిధుల నుండి సమీకరించిన పైకాన్ని ఏ ప్రయోజనం నిమిత్తం వినియోగించడమైంది?

**ఇంధన శాఖా మంత్రి ( శ్రీ కె. సుబ్బారాయుడు)ః**

అ) అవునండీ
ఆ)1. బాండ్లు(నగదు) ద్వారా సమీకరించిన మొత్తం రూ. 3044.23 కోట్లు 2) ఎ.పి ట్రాన్స్‌కో వివిధ సంస్థలకు పడిన బకాయిల క్రింద బాండ్లు(సర్దుబాటు) ద్వారా సమీకరించిన మొత్తం రూ. 2778.59 కోట్లు, అన్నీ కలిపి రూ.5822.82 కోట్లు.
ఇ)బాండ్ల ద్వారా సేకరించిన పైకాన్ని గృహ, వ్యవసాయ మొదలైనటువంటి వివిధ కేటగిరీల వినియోగదారులకు పంచేందుకోసం, ఆదాయ వినియోగాల అంతరాన్ని పూడ్చడం కోసం ఎపిఇఆర్‌సి అవార్డు ప్రకారం, నెలవారీ వాయిదాలలో ఎపి ట్రాన్స్‌కో/పంపిణీ కంపెనీలకు టారిఫ్ సబ్సిడీని చెల్లించడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి బదులివ్వడం జరిగింది. వినియోగ సంస్థలు సత్వర ఒత్తిడితో కూడిన నిబద్ధతావసరాలను తట్టుకునేందుకు ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నపుడు ఎపి ట్రాన్స్‌కో బకాయిల క్రింద వివిధ సంస్థలకు బాండ్ల రూపంలో ఎపి ట్రాన్స్‌కోకు ఆర్థిక మద్దతును ఇచ్చేందుకు కూడా ఈ నిధులను వినియోగించడమైంది.

శ్రీ కె. విశ్వనాథంః అధ్యక్షా, ఈ పవర్ కార్పోరేషన్ ద్వారా సమీకరించిన నిధులు ట్రాన్స్‌కో మరియు పంపిణీ కంపెనీలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడానికి ఉపయోగపడతాయని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. ముఖ్యంగా నేను మీద్వారా మంత్రిగారిని ఒక విషయాన్ని అడుగుతున్నాను. ట్రాన్స్‌కోకు ఇప్పటి వరకు ఎంత ఫైనాన్స్ చేశారు? అదే విధంగా పంపిణీ

కంపెనీలకు ఎంత ఫైనాన్స్ చేశారు? రెవెన్యూ గ్యాప్ ఫిలప్ చేయడానికి ఈ నిధులు ఉపయోగపడుతున్నాయని అంటున్నారు. అది ట్రాన్స్‌కో భరిస్తుందా? లేక పంపిణీ కంపెనీలా లేకపోతే ప్రభుత్వం భరిస్తుందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, ఎపిఎస్ఇఎఫ్‌సి బాండ్ల ద్వారా ప్రత్యేకంగా సేకరించిన 5822.82 కోట్లు ట్రాన్స్‌కో అవసరాలకు అదే విధంగా డిస్ట్రిబ్యూషన్ కంపెనీల అవసరాలకు వినియోగించడం జరుగుతుంది. దీనికి పూర్తిగా ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చి ప్రభుత్వమే దీన్ని చేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఉన్నటువంటి క్లిష్ట ఆర్థిక పరిస్థితులను అధిగమించడానికి, ఉన్నటువంటి ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్‌ను ఎఫెక్టివ్‌గా చేయడానికి, క్వాలిటీ పవర్‌ను సప్లై చేయడానికి ఈ సిస్టమ్స్‌ను ఇంప్రూవ్ చేయాలి.
ఉ.10.10

అదేవిధంగా మనం ఇచ్చే సబ్సిడీని కూడా బాండ్స్‌వారిద్వారానే సమకూర్చుకుంటున్నాము. బాండ్స్‌ద్వారా సేకరించే డబ్బులో ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా నూటికి నూరుశాతం సద్వినియోగం జరగటానికి అవసరమైన అన్ని రకాల చర్యలూ తీసుకుంటూ ముందుకుపోతున్నాము.

## బుగ్గ ఆనకట్టను అభివృద్ధిపరచుట

ప్రశ్న సంఖ్య.270 (7394)

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి)– గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటిశాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) నగరిలోని బుగ్గ ఆనకట్ట, సత్రవాడ ఆనకట్టలు 2000 ఎకరాల విస్తీర్ణాన్ని సాగుచేసేందుకు అక్కడ ఉన్న చెరువులకు నీరు అందించే మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ఆనకట్టను అభివృద్ధిపరచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిట?

**చిన్నతరహా సాగునీటిశాఖామంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):**

అ) అవునండీ.

ఆ) రూ.556.41 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టటమైనది. ఆ పనులు వివిధ దశలలో పూర్తి అవుతున్నాయి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య. సత్రవాడ ఆనకట్ట, బుగ్గ ఆనకట్టలు ఉషశ్రీ నదిపైన అంతర్‌రాష్ట్ర సరిహద్దులో, తమిళనాడు సరిహద్దులో ఉన్నాయి. మంత్రిగారు చెప్పినట్లు దీనికి రూ.556 లక్షలు శాంక్షన్ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్స్ అయ్యాయి. నాకు వచ్చిన రిపోర్ట్స్ ప్రకారం సుమారు రూ.226 లక్షల విలువైన పనులు కూడా చేశారు. ముఖ్యంగా దీనిని ఆధునీకరిస్తే 5,500 ఎకరాలకు దీనిక్రింద ఆయకట్టు వస్తుంది. నగరి నియోజకవర్గంలో 3 మండలాలలో, సత్యవేడు నియోజకవర్గంలోని 2 మండలాలలో 50 వరకు చైన్ ఆఫ్ ట్యాంక్స్ ఉన్నాయి. నీరు వదిలితే అక్కడ పుష్కలంగా ఇరిగేషన్ జరిగే అవకాశం ఉన్నది. గత ప్రభుత్వంలో మీడియం ఇరిగేషన్ మినిస్టర్‌గా సత్యారావుగారు, మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌గా శంకరరావుగారు ఉన్నప్పుడు వీరిద్దరూ అక్కడకు వచ్చి దీనిని మీడియం ఇరిగేషన్ క్రింద చేస్తే బాగుంటుందనే ప్రతిపాదన ప్రభుత్వానికి చేయటం జరిగింది.

మంత్రిగారు సమాధానమిస్తూ రూ.556.40 కోట్ల పనులు వివిధ దశల్లో పూర్తవుతున్నాయని అన్నారు. 1998లో పనులు మొదలుపెట్టి 15-5-2000తో దీనిని సమాప్తంచేశారు. అర్ధాంతరంగా పనులు నిలిపివేయటానికి కారణం ఏమిటి? చైన్ ఆఫ్ ట్యాంక్ ఆధునీకరణ, కాలువల మరమ్మత్తులు ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? దీనిపై ప్రత్యేకమైన ఇన్వెస్టిగేషన్ చేసి ఏవిధంగా నిధులు దుర్వినియోగం అయ్యాయో ప్రభుత్వం చెప్పాలి. దీనిని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా కన్వర్ట్‌చేయటానికి ప్రభుత్వంలో ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? తమిళనాడువారు కొన్ని చెక్‌డ్యామ్స్ మరియు కొన్ని నిర్మాణాలు చేస్తున్నారు. అదేమైనా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వీటికి సమాధానాలు చెప్పాలి.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: మేడమ్ స్పీకర్, చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో సత్రవాడ, బుగ్గ ఆనకట్టలు ఉషశ్రీ నదిపైన ఉన్నాయి. రూ.556.41 లక్షలకు ఆమోదం జారీచేయబడింది. ఈ ఫేసల్స్ మొత్తం 50 పనులు మొదలుపెట్టాము. వీటిల్లో 48 పనులు 85:15 రేషియోలో నీటిసంఘాలకు అప్పగించటం జరిగింది. సత్యవేడు డ్రెయిన్‌కు సంబంధించిన నగరి మండలంలోని రూ.58 లక్షల విలువైన ఒక పనికి టెండర్స్ పిలిచాము. వాటిల్లో ఇప్పటికే దాదాపు 17 పనులు పూర్తయ్యాయి. వాటి విలువ రూ.148 లక్షలు. ఇంకా 29 పనులు కంప్లిషన్ స్టేజ్‌లో ఉన్నాయి. వాటి విలువ రూ.20 లక్షలు. పై పనులన్నింటిలో ఇప్పటివరకు రూ.335 లక్షల విలువైన పనులు పూర్తికాగా, అందుకొరకు రూ.275 లక్షలు ఖర్చుచేయటం జరిగింది. అందువలన ఇప్పటివరకు 1,050 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడటం జరిగింది. పైన చెప్పిన మూడు పనులు పూర్తిచేసినట్లయితే ఇంకా సుమారు 320 ఎకరాల ఆయకట్టు కూడా స్థిరీకరించబడుతుందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: మినిస్టర్‌గారు కరెక్ట్‌గా సమాధానం చెప్పలేదు. 15-5-2000 సంవత్సరంలో పనులు ఆపేశారు. అది వాస్తవమా, కాదా? కరెక్ట్‌గా సమాధానం చెప్పాలి. వివిధ స్టేజ్‌లలో పనులు జరుగుతున్నాయనే సత్యదూరమైన మాటలు మాట్లాడితే ఎట్లా?

శ్రీ కె.ఇ. ప్రభాకర్: మేడమ్ స్పీకర్, 16-10-1998లో దీనికి పనులు ప్రారంభించటం జరిగింది. 50 పనులు తీసుకోవటం జరిగింది. దీంట్లో 48 పనులు 85:15 రేషియోలో నీటిసంఘాలకు అప్పగించాము. వాటిల్లో 17 పనులు పూర్తయ్యాయి. ఇంకా 29 పనులు పూర్తి కావస్తున్నాయి. కేవలం లైనింగ్, కాలువ పనులు మిగిలి ఉన్నాయి. 95% పనులు పూర్తయ్యాయని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. 1,050 ఎకరాలు స్థిరీకరించటం అయినది. మిగిలిన పనులు కూడా పూర్తిచేస్తే గ్యాప్ ఆయకట్టు కూడా సాగులోకి తీసుకురావటానికి వీలుంటుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: ప్రశ్న వేసింది ఎందుకు? మాకు సరైన సమాధానం రాలేదు. నేను ప్రొటెస్ట్ చెబుతాను, అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: మీ లీడర్‌ను చెప్పమనండి. It is not correct. రోజు ఈ మాదిరిగా అయితే ఎట్లా? ఒక పద్ధతి ఉండాలి కదా? ఆల్‌రెడీ ఒక అరగంట పోయింది. మరొక అరగంట కూడా పోవాలా? మినిస్టర్ ఫర్ మైనర్ ఇరిగేషన్, చెప్పండి.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: ఎన్ని పనులు పూర్తయ్యాయి, ఎన్ని కావస్తున్నాయి, ఎన్ని మిగిలి ఉన్నాయో చెప్పటం జరిగింది. మిగిలిన నాలుగు పనులు కూడా పూర్తికావలసిన అవసరం ఉంది. వీలైనంత త్వరలోనే పూర్తిచేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## నెల్లూరు పట్టణంలోని పంటకాలువలలో పూడికతీయుట

స్వల్పవ్యవధి ప్రశ్న సంఖ్య.270-ఎ (7631-ఎఫ్)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్)- గౌరవనీయులైన భారీ, మధ్యతరహాసాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) నెల్లూరు పట్టణంలోగల సాగునీటి కాలువలలోని పూడికను తొలగించటానికి ఏవైనా చర్యలు తీసుకుంటున్నారా?

ఆ) అయితే, ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

**భారీ, మధ్యతరహాసాగునీటిశాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఇదేమి సమాధానం? ఇంతకంటే అన్యాయమైన సమాధానం మరొకటి ఉండదు. చాలా అనుభవంకలవారు ఎంత బాధ్యతారహితంగా చెప్పారో చూడండి. కాలువల మరమ్మత్తులకు కుడా వరల్డ్‌బ్యాంక్‌నుండి మనం నిధులు తీసుకుంటున్నాము. నీటితీరువా సంఘాలు ఉన్నాయి. వాటిద్వారా సిల్ట్ తీసే సమస్యే లేదంటున్నారు. నెల్లూరు టౌన్‌గుండా దాదాపు 17 పెద్ద కాలువలు పోతున్నాయి. వాటినుండి చిన్న కాలువలు దాదాపు 6 వరకు పోతున్నాయి. 17 కాలువల్లో 2 కాలువలు ఎబాండన్ అయిపోయాయి. దాదాపు 41,000 ఎకరాలు వీటిద్వారా సాగవుతున్నాయి. దాదాపు 1500 ఎకరాలకు నీరు అందకుండాపోయింది. అక్కడ సేద్యం లేదు, ఇళ్లు కట్టేశారు. చాలా ఘోరమైన పరిస్థితి ఉన్నది. సరస్వతినగర్, ఎ.సి. నగర్, బాలాజీనగర్, శెట్టిగుంటరోడ్డు, కిసాన్‌నగర్, ముతుకూరు రోడ్డు మొదలైన ఏరియా అంతా వెల్ బిల్టప్ ఏరియా, బాగా పాప్యులేటెడ్ ఏరియా. వాటన్నింటికి సరైన లైనింగ్ లేదు. పురపాలకసంఘంవారు చెత్త అంతా దీంట్లోనే పోస్తున్నారు. పందులు తిరుగాడుతుండటంవల్ల అంటువ్యాధులు కూడా వచ్చే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో దాదాపు 6 అడుగుల నీరు నిలిచిపోతుంది. 1800 ఎకరాల్లో హౌస్ సైట్స్ ఉండటంవల్ల అవుట్‌లెట్ లేకుండా పోయింది. 1997, 1998, 1999 సంవత్సరాల్లో ముగ్గురు కలెక్టర్లు మారారు. వీరు సిల్ట్ తీయించిన బిల్స్ కూడా పే చేయలేదు. ఇప్పటిదాకా రైతు ఆత్మహత్యలు చూశాము. రాబోయే రోజుల్లో సాగునీటి సంఘాల అధ్యక్షుల ఆత్మహత్యలు కూడా చూస్తాము. హైకోర్ట్ కూడా ఇచ్చింది. పేమెంట్ ఎప్పటిలోగా వారికి చెల్లిస్తారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పేమెంట్ ఇస్తే చేయటానికి వారు సిద్ధంగా ఉన్నారు.

ఉ 10.20

పేమెంటు ఎప్పటిలోగా యిస్తారని నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. సాగునీటి వాళ్లకు యిస్తే తరువాత వాళ్లు చేసే దానికి సిద్ధంగా వున్నారు. దాదాపు 18 ఎకరాల స్థలంలో ఇళ్లు బిల్డప్ అయిపోతున్నవి. అవి అన్నీ కూడా 6,7 అడుగుల నీళ్లు నిలుస్తున్నాయి. వాటన్నింటికీ ఈ కాలంలో ఎ.ఐ.బి.పి. క్రింద లైనింగ్ ఏదైనా చేపడతారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్య క్షా, నెల్లూరు ట్యాంకుకు సంబంధించిన కాలువలు, నెల్లూరు పట్టణం గుండా ఆయకట్టుకు వెళుతున్నాయి. వాస్తవంగా నెల్లూరు ట్యాంకుకు 4 స్లూయిస్‌లు వున్నాయి. ఇవి బుడ్డి స్లూయిస్, కంబాల స్లూయిస్ లోలెవల్ స్లూయిస్, మేయర్ స్లూయిస్. ఈ నాలిగింటిలో కలిపి మొత్తం 21 కాలువలు వున్నాయి. దాదాపు వీటిలో చాలా కాలువలు కొత్త

కన్‌స్ట్రక్షన్స్ రావడం వల్ల, కొత్తగా కాలనీలు రావడం వల్ల, చాలావరకు ఆ కాలువలు అన్నీ కూడా డ్రైనేజీకి, మునిసిపాలిటీకి ఉపయోగపడుతున్నాయి. ఉయ్యాల, మల్లవు కాలువల క్రింద, వావిలేటిపాడు, పెంగన్న, కొత్తపల్లి ఛానల్స్ క్రింద, గండిపాలెం చెరువు క్రింద వేసుకున్న కాలువ క్రింద మాత్రమే ఆయకట్టు ఇప్పటికీ వుంది. ఇప్పటికీ వీటి క్రింద ప్రధానంగా 2,050 ఎకరాలు ఆయకట్టు వుంది. ఈ కాలువకు సంబంధించి రు.59 లక్షల ఖర్చుతో డిసిల్టేషన్ వర్క్స్ 2000 సంవత్సరము, జూలైలో మొదలుపెట్టారు. వాటికి పేమెంటు త్వరలో maximum by next month ఏప్రిల్ నెలలో, డబ్ల్యు.ఎ.యస్. వారికి కూడా పేమెంటు చేస్తామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇర్రిగేషన్ పరంగా అబన్‌డన్ చేసిన కాలువలన్నిటినీ మున్సిపాలిటీలకు ట్రాన్స్‌ఫర్ చేసి వాళ్లే డ్రైనేజీకి ఉపయోగించుకొనే విధంగా వాళ్ల కంట్రోల్‌కి ట్రాన్స్‌ఫర్ చేయాలని అనుకుంటున్నాము. ఇప్పటికీ 6 కాలువలు వున్నాయి. వీటిద్వారా ఇప్పటికీ ఆయకట్టుకు నీళ్లు యిస్తున్నాము. ఆ 6 కాలువలు మాత్రం స్ట్రెంగ్తెన్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాము.

## చెక్కర కర్మాగార ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.270-బి (7630 - ఇ)

సర్వశ్రీ / శ్రీమతి అన్నె విజయలక్ష్మి(ఉయ్యూరు), పి. సాయికల్పన(గిద్దలూరు), జి . మరియకుమారి(నిడుమాలు)- చక్కెర, ఉద్యానవనాలు శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరాః

అ) చక్కెర కర్మాగార ప్రాంతాలలో ప్రతి సంవత్సరం రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కొనుగోలు పన్ను గ్రాంటును కేటాయిస్తున్నదను విషయం వాస్తవమేనాః

ఆ) అయినచో, 2002 వరకు కృష్ణా జిల్లాకు విడుదల చేసిన మొత్తమెంత ః

ఇ) ఉయ్యూరులోని చక్కెర కర్మాగారాన్ని కలుపు రోడ్లు దుస్థితిలో ఉన్న విషయం కూడా వాస్తవమేనా?

**చక్కెర, ఉద్యానవనాల శాఖామంత్రి (శ్రీ పి. నారాయణస్వామి నాయుడు) ః**

అ) అవునండీ. అయినప్పటికీ 2001-2002 నుండి కొనుగోలు పన్నును ప్రోత్సాహకంగా చెరకు పెంపకందార్లకు ఇవ్వడం జరుగుతున్నది.

ఆ) 2002 వరకు కృష్ణా జిల్లాకు విడుదల చేసిన మొత్తం రూ.5,73,95,000.

ఇ) అవునండీ. అయినప్పటికి కొన్ని రోడ్లు మంచిస్థితిలో వున్నాయి.

శ్రీమతి అన్నే విజయలక్ష్మి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో చాలా రోడ్లకు రిలీజ్ అయిందని చెప్పారు. మా ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీకి సబ్సిడీ గ్రాంట్స్ రిలీజ్ కాలేదు. 1994-95 సంవత్సరము నుండి 2002 సంవత్సరము వరకు రూ.5,30,82,882 లు రావలసి వుంది. ఈ విషయం గతంలో బాబూరావు గారు కూడా శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. జీ.వో.యం .యస్. నెం . 346 ప్రకారం షుగర్ గ్రాంట్స్ ప్రతి సంవత్సరము పంచాయితీ రాజ్ శాఖకు 55 శాతం, ఆర్ అండ్ బి డిపార్టుమెంటుకు 35 శాతం, మునిసిపాలిటీకి 10 శాతం నిధులు కేటాయించాలి. ముఖ్యంగా ఈ నిధులు షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి తోడ్పడతాయి. కనుక ఉయ్యూరు, గుడివాడ, నిడుబ్రోలు మొదలగు ప్రాంతాలలో చెరకు ప్రధానమైన పంట. ప్రతి గ్రామం నుండి చెరకు రవాణా చేయడానికి లింక్ రోడ్లు అధ్వాన్నంగా వుండడం వల్ల, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్ల అభివృద్ధికి షుగర్ సబ్సిడీ రిలీజ్ చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి జి. మరియకుమారి : అధ్యక్షా, కృష్ణా జిల్లా నిడుబ్రోలు నియోజక వర్గం, చల్లపల్లి మండలం, లక్ష్మీపురంలో షుగర్ ఫ్యాక్టరీ వుంది. చెరకు కొనుగోలు పన్ను కోసం ప్రోత్సాహకరంగా చెరకు పెంపకందార్లకు అయితే యివ్వడం జరిగింది. చెరకు పండించిన తరువాత ఫ్యాక్టరీ వరకు తీసుకువెళ్లడానికి రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలో వున్నాయి. ఎండ్లబండ్ల మీద, ట్రాక్టర్ల మీద, లారీల మీద చెరకు తీసుకువెళుతున్నారు. ఏదైనా ఎదురు వచ్చినప్పుడు తప్పుకోలేని అధ్వాన్న స్థితిలో రోడ్లు వున్నాయి. ప్రతి సీజన్‌లో కనీసం 10,15 ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేక మంది చనిపోవడం జరుగుతున్నది. ఆర్ అండ్ బి రోడ్లు గాని, పంచాయితీ రోడ్లు గాని, మండల పరిషత్ రోడ్లు గాని, మార్కెటింగ్ రోడ్లు గాని చాలా అధ్వాన్న స్థితిలో వున్నాయి. రూ. 5,73,95,000 మాత్రం గ్రాంట్ శాంక్షన్ అయింది. కొంతైనా ఈ మార్కెట్ రోడ్లుగాని, మిగిలిన రోడ్లు గాని అభివృద్ధి చేయవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు : అధ్యక్షా, గౌరవసభ్యురాలు అడిగినటువంటి ప్రశ్నను, చక్కెర కర్మాగారాల అభివద్ధిని దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జీ.వో.యం .యస్. నెం .473, రవాణా మరియు రోడ్ల, భవనాల శాఖ, తేది 23.5.1976 ద్వారా విడుదల చేస్తూ చక్కెర కర్మాగార పరిధిలో వున్నటువంటి రోడ్ల నిర్మాణానికి చెరకు కొనుగోలు పన్ను నుండి వసూలు అయినటువంటి మొత్తం టన్ను ఒక్కింటికి రూ.5 ల చొప్పున మరియు 55:35:10 నిష్పత్తి ప్రకారం పంచాయితీ రాజ్ రోడ్లకు 55, ఆర్ అండ్ బి, భవనాల శాఖ డిపార్టుమెంటుకు 35, పురపాలక శాఖకు 10 నిష్పత్తి ప్రకారం పంచడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. అంతే కాకుండా కొనుగోలు పన్నుతో నిర్మించే రోడ్ల ఎన్నిక మరియు ప్రభుత్వం రోడ్డు పన్ను జీ.వో.నెం .346, తేది.29.5.1982, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఆయా జిల్లాలలో వున్నటువంటి కలెక్టరు గారు ఛైర్మన్‌గా వుంటారు. అదే విధంగా వాణిజ్య, పన్నుల శాఖ డిపార్టుమెంటు, సంబంధిత అధికారుల ద్వారా కలెక్టరు గారు ఛైర్మన్‌గా వుండి , మొత్తం ఈ కొనుగోలు పన్నుల ద్వారా వచ్చిన డబ్బును ఇదివరకే ఖర్చు పెట్టారు. అంతే కాకుండా ఇప్పుడు వున్నటువంటి పరిస్థితుల దృష్ట్యా చెరకు సహాయక కమీషనరు, ఉయ్యూరు వారి నివేదిక ప్రకారం కృష్ణా జిల్లాలో 1996-97 నుండి 2000-01 వరకు కేటాయించినటువంటి మొత్తం రూ.5,81,64,382 లు. 2001-02, 2002-03 సంవత్సరములో వసూలు చేయవలసినటువంటి చెరకు కొనుగోలు పన్ను ఒక్కింటికి 60 రూపాయల ప్రకారం, వసూలు చేసినటువంటి చెరకు రైతులకు ప్రోత్సాహకరంగా అందజేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రెండు సంవత్సరాలకు రోడ్ల నిర్మాణానికి కేటాయింపులు లేవు. బ్యాక్‌లాగ్ మొత్తం రూ.45 కోట్లు విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ, అవసరమైనటువంటి ప్రతిపాదనను చెరకు కమీషనర్ వారు సమర్పించినారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వ పరిశీలనలో వుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER : Question Hour is over. Now Zero Hour.

## జీరో అవర్

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, ఇది ఎనర్జీ మినిష్టరు గారికి, మార్కెటింగ్ మినిష్టరు గారికి సంబంధించినటువంటి విషయం. రాష్ట్రంలో సుమారు 5 వేల రైసు మిల్లులు వున్నాయి. ఇవి రబీ పంటలో, ఖరీఫ్ పంటలో వరిధాన్యం లేక నడిచే పరిస్థితిలో లేవు. అందువల్ల హెచ్.టి., యల్.టి . కనెక్షన్‌లు వున్న మిల్లులు నడిచినా, నడవకున్నా మినిమం కరెంటు బిల్లుల పేరిట రూ.40 వేల నుండి రూ.60 వేల వరకూ వసూలు చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయం . మిల్లులు నడిస్తేనే కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితి వుంది. అటువంటిది నడవకున్నా మినిమం కరెంటు బిల్లులు కట్టమంటున్నారు. కట్టే పరిస్థితి లేదు. కాబట్టి గౌరవ మంత్రిగారు ఈ విషయంలో తప్పనిసరిగా రైస్ ఇండస్ట్రీ మొత్తం సంక్షోభంలో పడనివిధంగా చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. అలాగే మార్కెట్ ఫీజు విషయంలో అధ్యక్షా, గతంలో ధాన్యం కొనుగోలు చేసినవాటి మీద 1% ట్యాక్స్ రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి కడుతూ వస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, బియ్యం కొనుగోలు మీద కూడా రైస్ మిల్లర్లను 1% ట్యాక్స్ కట్టమని అడుగుతున్నారు, కాని ఇప్పుడు వున్న పరిస్థితులలో కట్టే పరిస్థితి లేదు. ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకొని రూ.20 వేల కోట్లతో నడిచే అతి పెద్ద ఇండస్ట్రీ అయిన రైస్ ఇండస్ట్రీని కాపాడాలని తమరి ద్వారా మంత్రిగారిని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, తగు చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

డా.ఎమ్.ఎస్. పార్థసారథి(కదిరి): అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం చిన్న నీటి పారుదల శాఖామాత్యులకు సంబంధించినది. కదిరి నియోజక వర్గంలో బుద్దిగొప్ప మండలం, జిల్లేడుగొండ అనే వాగు పై కేవలం ఏడున్నర కోట్ల రూపాయల ఖర్చుతో ఒక ప్రాజెక్టును నిర్మాణం చేస్తే, కరవు ప్రాంతంగా వున్న ఆ ప్రాంతంలో మూడు వేల ఎకరాలు ప్రతి సంవత్సరం సాగులోకి వచ్చే అవకాశం వుంది. దీని మీద సంవత్సరాలుగా ఉద్యమాలు కూడా జరుగుతున్నాయి. అనేక సంవత్సరాలుగా నేను ప్రతి శాసనసభలో దీనిని అడుగుతున్నాను. ఈ సంవత్సరమైన ఈ ప్రాజెక్టు గురించి ఈ బడ్జెట్‌లో అయినా వస్తుంది అనుకుంటే, అది కూడా లేదు. వారు కూడా మొన్న మా ప్రాంతానికి వచ్చినప్పుడు ఆ ప్రాజెక్టును చూశారు. ఆ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా దాదాపు కాశ్మీరు ప్రాంతంలో ఉన్న విధంగా పదిహేను వందల ఎకరాలు మొత్తం సన్‌ఫ్లవర్ వేస్తే, ఆ సన్‌ఫ్లవర్ కారణంగా ఒక సంవత్సరంలో నాలుగు వందల కోట్ల రూపాయల ఆదాయం సంపాదించడం జరుగుతుంది. ఏడున్నర కోట్లతో వచ్చినటువంటి ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం కూడా ఈ యొక్క ప్రాజెక్టు నుండి మూడు నుండి నాలుగు కోట్ల రూపాయలు రైతాంగానికి ఆదాయం వచ్చేది. కాస్ట్ బెనిఫిట్ రేషియో కూడా చాలా బాగా వుంది. కాబట్టి, వెంటనే నాబార్డ్ ద్వారా దీనికి నిధులు మంజూరు చేసి ఈ కరవు ప్రాంతాన్ని ఆదుకోవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది, అలాగే డిమాండ్స్‌లో కూడా చెప్పడం జరిగింది. ఇది నాబార్డ్ పరిశీలనలో వుంది. వచ్చిన వెంటనే పరిశీలన చేస్తాము.

جناب سید سجاد- بنگلور کی ایک کمپنی جس کا نام بیٹا کمپنی ہے اس کو دو لاکھ کروشیا ٹوپیاں بنانے کا آرڈر ملا تھا- اقلیتی فائنانس کارپوریشن کی جانب سے 26 لاکھ روپیے ہینڈ لومس اور ٹکسٹائل ڈپارٹمنٹ اور سٹ ون کو دیئے گئے تاکہ وہ اقلیتی لوگوں کو یہ ٹوپیاں بنانے کی ٹریننگ دیں- ہر ایک ٹریننگ حاصل کرنے والے کو ایک سوئی اور دھاگا دیا گیا- اقلیتی فائنانس کارپوریشن کے نااہل اور ناکارکرد ایم ڈی نے یہ جھوٹا اعلان کیا کہ 800 لوگوں کو ٹریننگ دی جارہی ہے جبکہ حقیقت یہ ہے کہ صرف 200 لوگوں کو ٹریننگ دی گئی اور آج یہ ٹریننگ سنٹر سٹ ون کے دفتر پر قائم کیا گیا تھا اب وہ ویران نظر آرہا ہے یہاں پر کوئی بھی ٹریننگ حاصل کرنے کیلئے نہیں آرہا ہے- اس طرح سے 26 لاکھ روپیے غارت ہوگئے ویسے ہی آئی کیمپ کے نام پر مسٹر اروینڈ رگوڑ لاکھوں روپیے ہڑپ کرچکا ہے اور یہ بتارہا ہے کہ شہر حیدرآباد اور اضلاع میں آئی کیمپ قائم کئے گئے اسمیں بھی ایم ڈی ملوث ہے - آج اخبارات میں یہ خبر شائع ہوئی کہ 2003 - 2003 سال میں 49,463 لوگوں کو اقلیتی فائنانس کارپوریشن سے لون دیا گیا- یہ جھوٹ کا پلندہ ہے- بیروزگار نوجوان لڑکے اور لڑکیوں کے اقلیتی فائنانس کارپوریشن اور بنک کے چکر لگاتے لگاتے چپل گھس گئے ہیں-اگر یہ صحیح ہے تو اس کی ایک تفصیلی فہرست ایم ایل ایز کو دیں- ایم ڈی کے خلاف لوک ایوکتا میں انکوائری چل رہی ہے انکوائری آفیسر کا نام مدھو سودھن راؤ ہے- اس کے باوجود بھی حکومت ایک ایسے کرپٹ آفیسر کو پانچ سال مکمل کرنیکے بعد بھی برقرار رکھی ہے- منسٹر صاحب آپ نے کل اسی ایوان میں اعلان کیا تھا کہ کل ہی چار کروڑ روپیے اقلیتی فائنانس کارپوریشن کو جاری کئے گئے ہیں- میں آپ سے یہ پوچھنا چاہتا ہوں کہ کیا آپ انسان ہے یا کمپیوٹر- آج 27 مارچ ہے چار دن کے بعد نیا مالیاتی سال شروع ہونے والا ہے کیا چار کروڑ روپیے کس طرح سے خرچ کرینگے کب لوگوں کو انٹرویو کیلئے بلائینگے اور بنک والے کب لون منظور کرینگے یہ سب ایک حربہ ہے یہ چار کروڑ روپیے چار روز میں خرچ نہیں ہوسکتے لہذا یہ روپے پھر مائنارٹیز فائنانس کارپوریشن حکومت کو واپس کردیگا- آج تعلیمی سال ختم ہو رہا ہے میٹرک انٹرمیڈیٹ اور ڈگری کے امتحان ختم ہو رہے ہیں تعلیمی وظیفہ کیلئے اقلیتی فائنانس کارپوریشن کی جانب سے ایک میٹنگ آج طلب کی گئی ہے- منسٹر صاحب اب اٹھو اور کچھ کرو اور ہٹاؤ ایسے غیر کارکرد ایم ڈی کو ورنہ اقلیتی لوگوں کو نقصان ہوگا-آپ صرف وعدے کر رہے ہیں اب عمل کرکے بتائیے اگر آپ واقعی وزیر اقلیتی بہبود ہیں-

---

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. తప్పకుండా మంత్రి గారికి చెప్పి యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం సోషల్ వెల్ఫేర్ మినిస్టరు గారికి సంబంధించినది. ప్రభుత్వ పరంగా చొరవ తీసుకోవలసిన అంశం ఇది. అన్ని కులాలలో ప్రధానంగా అడుక్కు తినేవారు ఇంతకు ముందు పిచ్చుక గుంటల వారనేవారు. జి.ఒ.యం.ఎస్. నెం . 95 ఒకటి విడుదల చేసిన తరువాత వాళ్లను వంశ రాజలని అన్నారు. పేరేమా మంచి పేరు పెట్టారు కాని వాళ్ల బ్రతుకుతెరువు కోసం ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. కనీసం కార్పొరేషన్లు కూడా ఏర్పాటు చేయలేదు. కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా అయినా వీళ్ల జీవన విధానంలో మార్పు వస్తుందనుకుంటే అవి కూడా ఏర్పాటు చేయలేదు. వీళ్లు నొమాదిక్స్, వీళ్ళు అన్ని ప్రాంతాలు తిరుగుతారు, ఎక్కడా వారికి స్థిర నివాసం వుండదు. వీళ్లలో 99.5 శాతం నిరక్షరాస్యులు. వీరు ఈత ఆకులు తీసుకొచ్చి చాపలు అల్లుకుంటారు. బుట్టలు అల్లేవారిని ఎస్.టిలలో చేర్చారు. ఆ రకంగా ఏదో ఒక రకమైన గిరిజన తెగకు వీళ్లను చేర్చి తగు విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేయడం వల్ల కొంత ప్రయోజనం జరుగుతుంది. ఈ విషయాలు అనేక సార్లు చెప్పడం జరిగింది. చెంచులకు సంబంధించి ఒక కార్పొరేషన్ పెట్టారు. ఆ రకంగా ప్రత్యేకమైన కార్పొరేషన్ పెట్టి వీళ్లను ఎస్.టిల లోకి తీసుకొచ్చారు, మంచిదే. కాని, వాళ్లను ఏదో బి.సి (ఎ) గ్రూప్ అని ప్రక్కకు పడేస్తున్నారు. ఇప్పటికీ వారు అదే పనిలో తిరుగుతున్నారు, కాని ప్రయోజనం లేదు. సభ్య సమాజంలో వున్నవారిని కనీసం గుర్తించలేనటువంటి పరిస్థితి వుంది. మనం 2020 దిశగా వెళ్తున్నాము. కాబట్టి వీరి గురించి ఆలోచించి న్యాయం జరిగేలే చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి యం. మణికుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

డా.పి. మహేందర్ రెడ్డి(తాండూర్): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే విషయం మార్కెట్ శాఖామంత్రులకు సంబంధించినది. బసరాజ్ మండలం కర్నాటక బార్డర్‌లో ఉంది. 1991లో అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి గారు మార్కెట్ యార్డ్ కావాలని శంకుస్థాపన చేశారు. దాని ప్రకారం స్థానికులు స్థలం కూడా ఇచ్చారు, అది ఆగిపోయింది. ఆ లాండ్ వారు ఇచ్చారు కాని, స్టార్ట్ చేయనందు వల్ల మళ్లీ కావాలని అడుగుతున్నారు. తక్షణమే ఆ భవనం స్టార్ట్ చేసి మార్కెట్‌యార్డ్ సప్లై చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, త్వరలో చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.వి. నరసింహ రాజు(భీమవరం): అధ్యక్షా, భీమవరం పట్టణంలో 1999లో టౌన్‌షిప్ హౌజింగ్ క్రింద 2424 హౌజెస్ శాంక్షన్ చేశారు. ఇప్పటి వరకు ఒక బ్లాక్ కంప్లీట్ చేశారు. అది నాలుగు సంవత్సరాలైన పూర్తి కావడం లేదు. దానిని ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారు? ఒక బ్లాక్ కంప్లీట్ చేసి ఆపేశారు కదా, మిగతాది ఎప్పుడు ప్రారంభిస్తారు. అవి పేదవారి కోసం నిర్మించే టౌన్‌షిప్. దీనికి బ్యాంక్ గ్యారంటీ ఇస్తే లోన్ ఏర్పాటు చేస్తామన్నారు. గవర్నమెంట్ గ్యారంటీ ఇస్తే లోన్ శాంక్షన్ అవుతుంది. హౌజింగ్ మినిస్టర్ గారిని దీనికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామసుబ్బా రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, తగిన చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ యం . బుద్ధప్రసాద్(అవనిగడ్డ): అధ్యక్షా, పొట్టి శ్రీరాములు చైతన్య సంస్థ ట్రస్టీ విద్యాలయంలో తెలుగు భాషను బలోపేతం చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

ఉ.10.40

SRI R. VENKAT REDDY(Sujathanagar): I am herewith presenting the Petition signed by the Principal, Government Junior College, Gajwel, Medak district.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

A copy of the Notification issued in G.O.Ms.No.379, Revenue (Endowments.I) dt. 11-3-2003, as required under Section 153(2) of the A.P.Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

## ప్రకటన

### కొన్ని బిల్లులకు సవరణలను స్వీకరించడంగురించి

MADAM SPEAKER: I am announcing to the House that the following bills will be taken up by the Assembly in the Evening Sitting today ie., the 27th March, 2003. Amendments to the Bills will be received upto 01.30 PM today.

1) The Andhra Pradesh Tax on Entry of Goods into local areas (Amendment) Bill, 2003. (LA Bill No.6 of 2003)

2) The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into local areas (Amendment) Bill, 2003. (LA Bill No.7 of 2003)

## 2003-2004 సంవత్సరానికి వార్షిక ఆదాయవ్యయపట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన సెం. **II (2)** | – | గవర్నరు మరియు మంత్రి మండలి |
| అభ్యర్థన సెం. **IV (4)** | – | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన సెం. **XIX (19)** | – | సమాచార, పౌర సంబంధాలు |
| అభ్యర్థన సెం. **III (3)** | – | న్యాయ పరిపాలన |
| అభ్యర్థన సెం. **I (1)** | – | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన సెం. **IX (9)** | – | విత్త పాలన, ప్లానింగు, సర్వేలు, గణాంకాలు |

SRI P. ASHOK GAJAPATHI RAJU (MINISTER FOR REVENUE) (DEPUTISING THE CHIEF MINISTER): Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.9,46,03,000/- under Demand No.II(2) - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.153,12,27,000/- under Demand No.IV(4) - General Administration and Elections."

SRI S. CHANDRAMOHAN REDDY (MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS): Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.45,72,25,000/- under Demand No.XIX (19) - Information and Public Relations."

SRI P. ASHOK GAJAPATHI RAJU (MINISTER FOR REVENUE) (DEPUTISING THE MINISTER FOR LAW AND COURTS): Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.194,70,06,000/- under Demand No.III (3) - Administration of Justice."

SRI P. ASHOK GAJAPATHI RAJU (MINISTER FOR REVENUE) (DEPUTISING THE MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.30,79,73,000/- under Demand No.I (1) - State Legislature."

"That the Government be granted a sum not exceedings Rs.3836,43,11,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics."

MADAM SPEAKER: Demands Moved. Cut Motions are deemed to have been moved.

Now, Tea Break for ten minutes.

(The House then adjourned at 10.42 AM)

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

### ప్రభుత్వ భూములకు సంబంధించి ప్రభుత్వ అధికారులపై వచ్చిన ఆరోపణలపై

(సభ తిరిగి ఉదయం గం.11.03 ని.లకు సమావేశమయినది. శ్రీ యం.వి. కృష్ణారావుగారు అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేను ఓరల్ స్టేట్‌మెంట్ ఇస్తాను. సమయం తక్కువగా ఉంది, ఇంతకు ముందు రైజ్ చేశారు. ఈ ఆరు ప్రాపర్టీస్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోనివి. ఇవన్నీ ఎవాక్యుయేషన్ ప్రాపర్టీస్. ఈ రుగురు కూడా ముగ్గురు వ్యక్తులకు జి.పి.ఏ., ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఆర్.పి మలాని మరియు ఇతర ఏడుగురు వ్యక్తులు ఎస్.ఇ.పి. 3/19/2001, తేదిః 26.2.03లో ఈ సి.సి.ఎల్.ఏ, నుండి వారికి ఇవ్వడం జరిగింది. ఆ ఆరు మందికి ఇచ్చారు. ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ వచ్చేసి 148.30 ఎకరాలు, అదే విధంగా పుప్పాల్‌గూడ గ్రామం, రాజేంద్రనగర్ మండలంలో అంతా కూడా ఎవాక్యుయేషన్ ప్రాపర్టీ 1954వ సంవత్సరంలోనిది. ఈ భూమి అంతా రెగ్యులరైజేషన్ చేయడం జరిగింది In favour of occupants who are in possession for more than thirty years. అంటే 30 సంవత్సరాల నుండి ఎవరు ఉన్నారో, వారికి రెగ్యులరైజేషన్ ఇస్తూ, మార్కెట్ వాల్యూకి ఇవ్వమని ఎస్.ఇ.పి 3/183/90, తేదిః 25.9.02లో ఇచ్చారు. ఆ విధంగా ఇచ్చిన తరువాత దానిని క్యాన్సిల్ చేయకుండా నిన్న ఎస్.ఇ.పి 3/ 19 /01,తేదిః26.2.03లో ఇచ్చారు. ఈ ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ 148.30 ఎకరాలు. దీని విలువ ఎస్టిమేట్ చేస్తే దాదాపు రు.45 కోట్లు ఉంటుంది. ఆర్.పి. మలాని మరియు ఏడుగురు ఇతరులది 4.08 ఎకరాలు బంజారాహిల్స్‌లో ఉంది.

ఈ ల్యాండ్ 1993లో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌కి అంటే ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌కి హ్యాండోవర్ చేయడం జరిగింది. దాని మీద ఓరిజినల్ క్లెయిమ్‌దారుడు ఒక ముస్లిం కోర్ట్‌కి వెళ్లారు. అది కోర్ట్‌లో పెండింగ్‌లో ఉంది. సెప్టెంబరు 19న ఎస్ఇపి.19/1, తేది.26.2.3న ఇచ్చారు. ఈ స్థలం బంజారాహిల్స్‌లో మంచి సెంటర్‌లో ఉంది. ఒక గజం దాదాపు రు.10,000 నుండి రు.15,000 వరకూ ఉంటుంది. మొత్తం దాదాపు రు.20 కోట్ల నుండి రు.30 కోట్ల విలువ చేస్తుంది. మూడవ ప్రాపర్టీ మూడు ఎకరాలు, తిరుమలగిరిలో ఉంది. 1954లోనిది. ఎవాక్యుయేషన్ ప్రాపర్టీ, ఆనాడు మలాని పేరు మీద ఉంది. వారి తండ్రి తన కోసం పెట్టుకోవడం, అక్కడున్న భూమి డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చారు.అక్కడ భూమి లేదు. దాని మీద ఈనాడు మళ్లీ ఎస్.ఇ.పి.3/2/2, తేదిః24.2.03లో ఇచ్చారు. ఇది దాదాపు రు.5,000 గజం చొప్పున చూస్తే రు.7 కోట్ల విలువ ఉంటుంది. ఈ మూడు ఒకే వ్యక్తికి అంటే ఆర్.పి. మలానికి ఇచ్చారు. ఇంతకు ముందే చెప్పాను. ఒక ప్రాపర్టీ 148.30 ఎకరాలు ఇది పొప్పులగూడ గ్రామం, రాజేంద్రనగర్ మండలంలో ఉంది. రెండవ ప్రాపర్టీ అదే మలాని అండ్ సెవెన్ అదర్స్‌కి 4.08 ఎకరాలు బంజారాహిల్స్‌లోనిది కూడా ఇచ్చారు. మూడవ ప్రాపర్టీ పి.డబ్లు.డికి 1993లో ఇస్తే కోర్ట్‌లో పెండింగ్‌లో ఉంది. ఆర్.పి. మలానికి చెందిన తిరుమలగిరిలోని ప్రాపర్టీ 1954 నుండి కోర్ట్‌లో పెండింగ్‌లో ఉంది.

ఆ మూడు ఎకరాలు అక్కడ ఇవ్వడం జరిగింది. ఇవి మూడు కాకుండా లక్ష్మీనారాయణ మరియు భగవాన్‌దాస్ మకీజీ, జి.పి.ఏలు., 50 ఎకరాలకుగాను పుప్పాల్‌గూడ గ్రామంలో 1996లో అలాంట్‌మెంట్ కోసం అప్లయి చేశారు. గత 35 సంవత్సరాలుగా పొజెషన్‌లో ఉన్నారని, ఎవరయితే అలా ఉన్నారో వారికి రెగ్యులరైజ్ చేయమని కోర్ట్‌లో ఎస్.ఇ.పి. 3/103 /90,తేదిః25.9.02న అప్లికేషన్ పెట్టుకున్నారు.

ఉ.11.10

అదే మాదిరిగా ఈ రోజు మీరు చూస్తే 5 నెలల లోపల 21.2.2003 లో ఎస్ఇపి 3/104/99 క్రింద ఈ జి.పి.ఏ కి ఇచ్చారు. ఇది కూడా సుమారు రు.15 కోట్ల వర్త్ ఉంటుంది. 6 వ ప్రాపర్టీ ఇది గుర్బాక్ పరశురామ్ నవానిది. ఇతని జి.పి.ఏ సుకుమార్ రెడ్డి. ఇది కూడా చూస్తె హాట్‌నెల్లి విలేజ్, మేడ్చెల్ మండలంలో 80 ఎకరాల ల్యాండ్. సుమారు రు.16 కోట్ల విలువ ఉంటుంది. ఇది కూడా అలాట్‌మెంట్ ఆర్డర్ 1967 లో రీజినల్ సెటిల్‌మెంట్ కమీషనర్, బాంబే అలాట్ చేయడం, దాని పైన రిట్ పిటిషన్ కంప్లయింట్ ఫసదుద్దీన్‌ఖాన్ వేయడం, అవన్నీ కూడా హైకోర్టుకు పోతే స్టేటస్‌కో ఆర్డర్ ఇవ్వడం ఆ సమయంలో మళ్లీ ఎస్ఇపి 3/149/94, 26.2.2003 లో ----

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అదే కన్‌ఫ్యూజన్ ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. చాలా క్లారిటీ ఉంది. ఎక్కడైనా 1, 2 టైపింగ్‌లో తప్పులు ఉండవచ్చు కాని మైసూరా రెడ్డి గారూ కన్‌ఫ్యూజన్ లేదు. చాలా క్లారిటీ ఉంది . అది 2003 లో ఇచ్చారు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- మేము మీ అంత ఏక సంథాగ్రాహులం కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీకు ఏమైనా కన్‌ఫ్యూజన్ ఉండవచ్చు కానీ ఇక్కడ ఎవరికీ ఏమీ లేదు. మీకు ఆ కన్‌ఫ్యూజన్ అవసరం లేదు. టైప్ మిస్టేక్ ఉంటే ఉండవచ్చు.

6 వ ప్రాపర్టీ చూస్తే డి.బి. బొంబానియా అండ్ 18 అదర్స్ ఇది కూడా జి.పి.ఏ సుకుమార్ రెడ్డి 3.20 ఎకరాలు. ఉప్పల్‌కలాన్ విలేజ్‌లో ఈ ల్యాండ్ ఉంది. దీనిని కూడా ఎస్ఇపి 3/654/82, 15.1.2003 లో ఇచ్చారు. ఉప్పల్ కలాన్‌లో చూస్తే ఔటాఫ్ 19 లో 9 మంది మైనర్స్. మైనర్స్ అయినప్పుడు ఈ చట్ట ప్రకారం కన్సిడర్ చేయవలసిన అవసరం లేదు. 34 ఇ ప్రకారం వాల్యుయేషన్ రు.10 వేలు ఉంటే ఆ రోజు అది కూడా ఫైనలైజేషన్ 1954 లో రు.10 వేలు ఉంటే ఒక్కొక్కరికి రు.10 వేల వరకే ఇవ్వాలని 1954 లో చాలా క్లియర్‌గా చట్టంలో ఉంది. ల్యాండ్స్ ఇన్ ఉప్పల్ అయితే చాలా కాస్ట్లీ ల్యాండ్. అదే మాదిరిగా ఈ ల్యాండ్ పైన some other persons 1982 లో, 1988 లో కొంతమంది ల్యాండ్ ఎలాట్‌మెంట్ అడగడం ఇది అంతా సెక్రటరీ, సి.ఎస్.ఎస్ అండ్ ఎల్.ఆర్ అది చేసినప్పుడు సెక్రటరీ అక్కడ పర్మిషన్ ఇచ్చారు. అవన్ని పర్మిషన్ చెల్లవని మామూలుగా సెక్రటరీ, సి.ఎస్.ఎస్ అండ్ ఎల్.ఆర్ ఎవరైతే సి.సి.ఏ ఇప్పుడు ఉన్నారో వారు అప్పుడు సెక్రటరీ. సెక్రటరీ ఇవ్వడానికి అధికారం లేదని 1991 లో క్యాన్సిల్ చేయడం జరిగింది. దాని పైన ఛాలెంజ్ చేస్తూ హైకోర్టుకు వెళ్లి రిట్ వేశారు. ఆ రిట్ డైరెక్షన్ ప్రకారం సివిల్‌సూట్ వేశారు. ఆ ప్రకారంగా ఎస్.ఎల్.పి గవర్నమెంట్ ఫైల్ చేసింది. దానిని నవంబరు 2002 లో డిస్మిస్ చేశారు. అది మళ్లీ సివిల్ సూట్ గవర్నమెంట్ ప్లీడర్ అపీల్ చేయడం ఆ విధంగా అపీల్ చేయమన్న సందర్భంలో ఇప్పుడు ఎలాట్‌మెంట్ ఇచ్చారు. అంటే గవర్నమెంట్ ప్లీడర్ స్పష్టంగా చెప్పి సివిల్ సూట్ వేసిన తరువాత, డిస్మిస్ చేసిన తరువాత మళ్లీ అపీల్ చేయమని కూడా స్పష్టంగా ఆదేశాలు ఉన్నాయి. ఆ ఆదేశాలు ఇచ్చిన తరువాత మళ్లీ ఇది ఇచ్చారు. ఈ రోజు ఈ యొక్క evacuee property అంతా చూస్తే ఇంతకు ముందు ఒక సర్క్యులేషన్ ప్రకారం 1-5 issued by CS&LR in the year 1981. All the properties acquired by the Central Government under Section 12 of the Displaced Persons C&R Act 1954 have been transferred to the State Government in the year 1980. ఒరిజినల్‌గా ఇవన్నీ కూడా సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉండడం జరిగింది. మనం యాక్ట్ చేయడం, 1980లో స్టేట్ గవర్నమెంట్‌కుట్రాన్స్‌ఫర్ చేసి అక్కడ అవన్నీ సెటిల్ చేశారు. కొద్దిగా ప్రాపర్టీస్ ఉంటే ఆ ప్రాపర్టీస్‌ను అన్నీ రాష్ట్ర ప్రభుత్వమే సెటిల్ చేయాలని చెప్పి 1980 లో చేశారు. అదే మాదిరిగా ఒక

ప్రాపర్టీని ఏ విధంగా ఇవ్వాలని గైడ్‌లైన్స్ కూడా చెప్పి ఆ ప్రాపర్టీస్ అన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ట్రాన్స్‌ఫర్ చేశారు. అది చేసిన తరువాత మూడు ఆల్టర్నేటివ్ మెథడ్స్ ఈ డిస్పోజబుల్ ఆఫ్ ఎక్వైర్డ్ ప్రాపర్టీస్ గురించి పెట్టారు.

By allotment to displaced persons as per the verified claims. క్లెయిమ్స్ అన్నీ వెరిఫై చేసి న్యాయంగా ఉంటే ఇవ్వమని ఒకటి. By out right sale or sale by public auction. ఎవరికైనా ఇవ్వాలనుకుంటే గవర్నమెంట్ అమ్మేసి ఔట్‌రైట్ సేల్ ఇవ్వవచ్చు. లేకపోతే పబ్లిక్ ఆక్షన్ పెట్టవచ్చు or at negotiable prices in case of institutions or legal bodies. ఈ విధంగా కూడా నెగోషియేట్ చేయమని ఇన్‌స్టిట్యూట్స్, లీగల్ బాడీస్‌కు ఇవ్వమని by way of calling tenders మీరు ఇవ్వాలనుకుంటే టెండర్స్ ద్వారా ఇవ్వాలని మూడు కండిషన్స్ పెట్టారు. Properties in possession of the occupants should be offered to them at the prevailing market value. ఎవరైనా వారి అనుభవంలో ఉంటే వారికి ఇవ్వవచ్చు. ఇచ్చినప్పుడు కూడా ప్రివైలింగ్ మార్కెట్ వాల్యూ ప్రకారం ఇవ్వాలని చెప్పి ఇచ్చారు. Under the Displaced Persons Act, the Joint Collector is the Settlement Commissioner having the jurisdiction. Revisional powers of Chief Settlement Commissioner under Section 24 of the Act have been delegated to CCS&LR and Secretary to Government, Revenue Department. The Collector of the district is the Settlement Commissioner. Secretary, Revenue is the Chief Commissioner empowered to hear the appeals. స్పష్టంగా వారు చెప్పింది జాయింట్ కలక్టర్‌ని సెటిల్‌మెంట్ కమిషనర్‌గా పెట్టి సి.ఎస్.ఎస్ అండ్ ఎల్.ఆర్ ని అదే మాదిరిగా అపీల్ క్రింద సెక్రటరీ, రెవిన్యూ ని పెట్టారు. ఆ విధంగా అపీల్స్ అన్నీ కూడా క్లియర్ కావలసిన అవసరం ఉంది. ఇది కాకుండా ఈ provision of Rule 34-E క్రింద maximum area of the land allot చేసినప్పుడు ఎక్కడైనా పట్టణాలలో ల్యాండ్ ఉంటే ఎక్కడైనా రూరల్ ఏరియాలో ఉంటే అగ్రికల్చర్ ల్యాండ్ ఉంటే అది ఇవ్వమన్నారు. అంటే దీనిలో నీళ్ల ప్రికాషన్స్ తీసుకుంటూ వేల్యుబుల్ ల్యాండ్ కాకుండా ఎక్కడైనా అగ్రికల్చర్ ల్యాండ్ ఉంటే ఇవ్వమన్నారు. దీనిలో చాలా వరకు ఈయొక్క మూడు కండిషన్స్ ఆరు మందిలో మూడు వయొలేట్ అవుతాయి. ఇవన్నీ కోర్ ఏరియాలో ఉన్నాయి. బంజారా హిల్స్, ఉప్పల్‌కలాన్ కాని మిగతా అన్నీ కూడా మంచి కోర్ ఏరియాలో ఉన్నాయి. యాక్చుయల్‌గా మీరు చూస్తే సివిల్ కోర్టులో డిస్‌ప్యూట్ ఉండి ఇవి ఇవ్వ వద్దు అన్నారు.

ఉ.11.20

రూల్ 74 ఆఫ్ డిపి, సి అండ్ ఆర్ రూల్ క్రింద 9.10.55లో that any property in the rural area in respect of which a case is pending in a civil court shall not be transferred to the allottee should not be complied with అంటే అక్కడ కోర్ట్‌లో వుంటే యివ్వనద్దని అన్నారు. ఇందులో రెండు యిష్యూస్ కోర్ట్‌లో పెండింగ్‌లో వున్నాయి. సివిల్ కేస్‌లో డిస్‌ప్యూట్ వుంది. ఇది కాకుండా జాయింట్ ఫ్యామిలీస్ వుంటే అవి కూడా కన్సిడర్ చేయవద్దని కొన్ని గైడ్ లైన్స్ వున్నాయి. మైనర్స్ కాని, విడోస్ కాని, జాయింట్ ఫ్యామిలీస్ కాని, యివన్నీ వుంటే , వీటికి సంబంధించి కొన్ని గైడ్‌లైన్స్ యిచ్చారు. రూల్ 19, 19ఎ, 19బిలో ఏవిధంగా యివ్వాలి relating to the procedure for payment of compensation to joint families do not seem to have been applied. అన్నీ గైడ్‌లైన్స్ యిచ్చారు. అదేమాదిరిగా టైమ్‌లిమిట్ కూడా పెట్టారు. నేను యింతకుముందు చెప్పిన ప్రకారం జాయింట్ ఫ్యామిలీస్‌ను వయొలేట్ చేస్తూ మూడు కేసులు వున్నాయి. మూడు కేసుల్లో కూడా వయొలేట్ చేశారు. Under Rule 86, an application for compensation from any person claiming to be a successor in interest of a deceased claimant shall not be entertained unless the application is made on or before 30th April, 1959 or within 120 days of the death of the deceased claimant whichever is later. Unless the Chief Settlement Commissioner is satisfied that the applicant was prevented by sufficient cause from filing the application within the said time limit. It appears that this case ...... అన్నీ వుండే పరిస్థితి లేదు. అలాంటి మూడు కేసెస్ టైమ్ ప్రకారం , టైమ్ లిమిట్‌లోపల వేయడానికి వున్నాయి. మరొక పక్క చూసినట్లయితే 30 యియర్స్ ఆక్యుపేషన్‌లో వుండే వారికి యివ్వండని యిచ్చారు. It appears that some land had been allotted in favour of the occupants of the land who are in possession for more than 30 years on payment of market value. The same land could not have been allotted once again in favour of the present claimant. ఆవిధంగా 30 సంవత్సరాల పైన వుండే కేసులు రెండు వున్నాయి. నేను చదివిన వాటిలో 2,3,4 కేసులలో వయొలేషన్స్ వచ్చాయి.

టోటల్‌గా ఆరు ప్రాపర్టీస్ వున్నాయి. ఒక ప్రాపర్టీ విలువ రు. 45 కోట్లు, 148 ఎకరాలు, రాజేంద్రనగర్ మండల్ పప్పులగూడ. రెండవ ప్రాపర్టీ బంజారా హిల్స్‌లో వుంది. పిడబ్ల్యుడికి యిచ్చాము. 4. 08 ఎకరాలు, ఇది మొత్తం కలిసి రు. 20 కోట్ల నుండి రు. 30 కోట్లు చేస్తుంది. మూడవ ప్రాపర్టీ తిరుమలగిరిలో వుంది. 3 ఎకరాలు, రు. 7 కోట్ల విలువ చేస్తుంది. నాలుగవ ప్రాపర్టీ పప్పులగూడ విలేజ్‌లో వుంది. 50 ఎకరాలు, రు. 15 కోట్ల విలువ చేస్తుంది. ఐదవ ప్రాపర్టీ అతవేలి విలేజ్, మేడ్చల్ మండలంలోవుంది. 80 ఎకరాలు, రు. 16 కోట్ల వరకు విలువ వుంటుంది.ఆరవప్రాపర్టీ ఉప్పల్‌కలాన్‌లో వుంది. 3 ఎకరాల 60 సెంట్స్, రు. 9 కోట్ల నుండి రు. 10 కోట్ల విలువ చేస్తుంది. ఈవిధంగా డిస్‌ప్లేస్డ్ యాక్ట్ క్రింద , మనం యింతకుముందు కూడా చూశాము. ఈ ఆరు కేసులు చూసినప్పుడు ఒకటి కాని, రెండు కాని, మూడు కాని ఈ విధంగా వయొలేషన్స్ వున్నాయి. కొన్ని సివిల్ కోర్టులో వున్నాయి. కొన్ని గవర్నమెంట్‌కు యిచ్చారు. వయొలేషన్స్ క్లియర్‌గా వున్నాయి. ఈ యిన్‌ఫర్మేషన్ నా దగ్గరకు వచ్చినప్పుడు నేను, రెవిన్యూ మినిస్టర్ , లీగల్ అడ్వయిజర్ ముగ్గురం ఆలోచించాము. ముందు మేము స్టే చేసి, లీగల్ అడ్వయిజర్‌ను మొత్తం ఎగ్జామిన్ చేసి పుటప్ చేయవలసిందిగా చెప్పాము. ఆయన మొత్తం ఎగ్జామిన్ చేసి లీగల్‌గా వయొలేషన్స్ గురించి వారు చెప్పిన మీదట సియస్‌తో, రెవిన్యూ మినిస్టర్‌తో, లీగల్ అడ్వయిజర్‌తో మాట్లాడిన తరువాత నిన్న సాయంత్రం ఎసిబికి రిఫర్ చేస్తూ , సిసియల్‌ను ట్రాన్స్‌ఫర్ చేశాము. మూడు, నాలుగు ఎలిగేషన్స్‌ను నా పేషీలో వుండే సెక్రటరీపై పెట్టారు. ఇక్కడ ఒక విషయం ఆలోచించాలి. ఏదయినా ఒక యాక్షన్ తీసుకున్నప్పుడు యిమీడియేట్‌గా కౌంటర్ ఎలిగేషన్ పెట్టే పరిస్థితి గురించి కూడా ఆలోచించాలి. ఇందులో చాలా క్లియర్‌గా వయొలేషన్స్ వున్నాయి కాబట్టి ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసి ఎసిబి ఎంక్వయిరీ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని ఆవిధంగా వేశాము. మూడు ఎలిగేషన్స్‌కు సంబంధించి చూస్తే అందులో ఒకటి జీరా ల్యాండ్స్. ఆ ల్యాండ్స్ మా సెక్రటరీ ఎవరికో –Narsingji Mandir - యివ్వాలనుకున్నట్లుగా చెప్పారు. జీరా సికింద్రాబాదులో వుంది. 1933లో అప్పటి నైజాం గవర్నమెంట్ టౌన్ యింప్రూవ్‌మెంట్ ట్రస్ట్, సికింద్రాబాద్ కొరకు ఈ ల్యాండ్ యాక్వయిర్ చేశారు. దానిమీద హైకోర్టుకు వెళ్లారు. The High Court directed that an amount of Rs.1.73 crores should be paid towards compensation for Ac.14 of land acquired in addition to additional benefits under L.A.Act 1984. Endowments Department has won the case in the Writ Appeal. అది అప్పీలులో గెలిచిన తరువాత ఎన్నో హర్డిల్స్ అధిగమించిన తరువాత ఫైల్ నాకు సర్క్యులేట్ చేశారు. ఫైల్ నాకు 22.8.02 తేదీనాడు వస్తే 23.8.02 తేదీనాడు అప్రూవ్ చేస్తూ send a copy of the judgment to the Commissioner for taking necessary action. స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు నేను ఎండార్స్‌మెంట్ చేస్తూ , అవతలి వారు మరలా సుప్రీంకోర్టుకు పోతారేమో కేవియట్ ఫైల్ చేయండని చెప్పాము. ఆవిధంగా 22వ తేదీనాడు నాకు ఫైల్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో అయినా వారికి స్టే లేకుండా చేయాలనే వుద్దేశంతో 23వ తేదీ నాడు యిమీడియేట్‌గా ఫైల్ పంపించాను. ఒక్క రోజు మాత్రమే ఫైల్ నా దగ్గర వుంది. ఆ విధంగా ఫైల్ పంపుతే దీనిపై ఆరోపణ చేసే పరిస్థితి వుంది. ఇది కూడా caveat may also be filed in the Supreme Court of India in case the party goes in appeal. That is the endorsement I have given. ఆ విధంగా పంపించాము అధ్యక్షా. రెండవది విశాఖపట్నంలోని జైల్ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ విషయం . విశాఖపట్నం ఎంఎల్‌ఏలు అందరూ వున్నారు. నేను చాలాసార్లు వారితో కూడా మాట్లాడాను. జైల్ డిపార్ట్‌మెంట్ ల్యాండ్‌కు సంబంధించి హైదరాబాదులో గాని, విశాఖపట్నంలోగాని ఓపెన్ యార్డ్ జైల్స్ కన్‌స్ట్రక్ట్ చేస్తున్నాము. హడ్కో నుండి డబ్బు తెచ్చాము. ఆ డబ్బును తిరిగి హడ్కోకు క ట్టవలసి వుంది. ఏవిధంగా దీన్ని ఉపయోగిస్తే బాగుంటుందనేది ఆలోచించి ఎక్కడైనా మంచి టూరిజం గాని, షాపింగ్ మాల్స్ గాని కట్టాలని, ఒక మంచి పర్పస్ కోసం , టౌన్ డెవలప్‌మెంట్ కోసం ఉపయోగించాలనేది ఆలోచించాము. హైదరాబాదులో గాంధీ మెడికల్ కాలేజ్‌కి, గాంధీ హాస్పిటల్‌కు యిచ్చాము. అది చూసిన తరువాత ఒక ప్రిస్టేజియస్ యిన్‌స్టిట్యూషన్ కట్టాలని ఆలోచించాము. గాంధీ మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ హాస్పిటల్‌కు 20 ఎకరాలు యిచ్చిన తరువాత మిగతా ల్యాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలని అనుకున్నాము. నేను గాంధీ మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ హాస్పిటల్ పర్సనల్‌గా విజిట్ చేశాను. కొంత ప్లేస్ వుంటే బాగుంటుంది. ఇండియాలో మరెక్కడా లేని విధంగా రు. 70 కోట్లో , రు. 80 కోట్లో ఖర్చు చేసి ఇవన్నీ చేస్తున్నాము. విశాఖపట్నం విషయంలో కూడా నేను చాలాసార్లు మునిసిపల్ మినిస్టర్‌తో ఎంఎల్‌ఏలతో చాలాసార్లు మాట్లాడాను. ఈ ల్యాండ్‌ను

ఎట్లా ఉపయోగిస్తే విశాఖపట్నంలో ఎకానమీ డెవలప్ అయి ప్రజలకు ఉపయోగపడుతుందనేది డిస్కస్‌చేశాను. మొత్తం ల్యాండ్ 29 ఎకరాల 87 సెంట్లు. సుమారు రు. 36 కోట్ల విలువ చేసే ప్రాపర్టీ. దీనికి సంబంధించి యిటీవల ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేసి నాకు పంపించారు అధ్యక్షా. అందులో యింకా కొంత యింప్రూవ్ చేయడానికి అవకాశం వుంది. ఇది కరెక్ట్ కాదు అని చెప్పి డిస్కషన్ పెట్టి మళ్లీ పంపించాను. విశాఖ మునిసిపల్ కమిషనర్‌తో కూడా డిస్కస్ చేశాము. వారు అక్కడి మేయర్‌తో డిస్కస్ చేసి లెటర్ పంపించారు. 22.2.03 తేదీనాడు డివో లెటర్ నెంబర్ 02/ 2003/ సిపి క్రింద మొత్తం రిఫరెన్స్ నాకు పంపుతే, మునిసిపల్ కార్పొరేషన్‌తో డిస్కషన్ చేయడం జరిగింది. 'మేము రు. 30 కోట్ల నుండి రు. 35 కోట్ల వరకు యిస్తాము. మునిసిపల్ కార్పొరేషన్‌కే యివ్వండి' అని వారు అడిగారు. ఆ లెటర్ కూడా వచ్చింది. దీన్ని ఒక మంచి పర్పస్ కోసం విశాఖపట్నంలో ఉపయోగించడం కోసం పెండింగ్ పెట్టి డిస్కస్ చేస్తున్నాము అధ్యక్షా. దానిమీద కూడా వేరే వారికి యివ్వాలనుకుంటున్నారని ఆరోపణలు పెట్టారు. అధ్యక్షా, ఎంఎల్ఏలకు కూడా తెలుసు. ఆ సెక్రటరీగారు కాకినాడలో వున్నప్పుడు ఆయన హాస్పిటల్స్ ఎడ్వయిజరీ కమిటీ చైర్మన్‌గా వున్నారు. అప్పట్లో డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో జిల్లా కలెక్టర్స్‌ను ఎడ్వయిజరీ కమిటీ చైర్మెన్‌గా పెట్టాము. యంపిలు, ఎంఎల్ఏలు, మునిసిపాలిటీ చైర్మెన్ సభ్యులుగా వున్నారు. మేము యిక్కడ టెండర్స్ పిలిచినప్పుడు కొన్ని సమస్యలు వస్తే , ' ఇంతకంటే మేము ఎక్కువగా చేయగలుగుతాము. మాకు పవర్ యివ్వండి' అంటే వారికి పవర్ యిచ్చాము. టెండర్స్ ద్వారా కంటే తక్కువ ధరకు అదే క్వాలిటీ గల ఎక్విప్‌మెంట్‌ను వారు కొనడం జరిగింది. ఆవిధంగా సేవ్ చేసుకున్నారు. అప్పుడు కూడా యిలాంటి ఆరోపణలు పెట్టడం జరిగింది. ఈ రోజు ఈ ప్రాపర్టీని కాపాడడం కోసం స్టే చేశాము. రెండవ వైపు వాస్తవాలను తెలుసుకోవడం కోసం ఎంక్వయిరీ వేశాము తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఏవయితే ఆరోపణలు వచ్చాయో అందులో వాస్తవాలు లేవని మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఉ.11.30

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : స్పీకర్ సార్, ముఖ్యమంత్రిగారు మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. కాని మేము అయితే ఏకసంథాగ్రాహులం కాదు. పత్రికల్లో కొన్ని వార్తలు వచ్చాయి. అర్జునరావు, సతీష్ చంద్రలు ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. అంతకు ముందు రోజు ఒక పత్రికలో ఇలా వచ్చింది ''అర్జునరావు ఉత్తర్వులా మజాకా, ఫైల్ వెళ్లింది ఇలా '' . అయితే ఈ అర్జునరావు చీఫ్ సెక్రటరీ అయ్యే అవకాశాలు ఉన్నాయి, కాబట్టి ఆ అవకాశాలను ఒక లాబీ అడ్డుకుంటున్నదని మరో పత్రికలో వార్తలు వచ్చాయి. నేను కాదనడం లేదు. అంతకు ముందు పేపర్‌లో వచ్చింది 100 కోట్ల రూ.లు విలువైన కాందీశీకుల భూమిని దారాధత్తం చేశారని. మరి నేను అడుగుతున్నాను అర్జునరావుగారి ఆరోపణ ఏమిటంటే, పేర్లు అన్నీ పత్రికల్లో వచ్చాయి కాబట్టి నేను కూడ వాళ్ల పేర్లను మెన్షన్ చేస్తున్నాను, లేకపోతే చేసి ఉండేవాడిని కాదు, నేను చీఫ్ సెక్రటరీ కాకూడదనే ఉద్దేశ్యంతోనే పత్రికలకు లీక్ చేశారు అఫీషియల్‌గా అని సతీష్ చంద్రగారి మీద ఆరోపణ చేశారు. అది నేనడం లేదు. నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రిగారూ, మీకు మీరు చెపితే సతీష్ చంద్రగారు లీక్ చేశారా? లేకపోతే సతీష్ చంద్రగారే తనకు, అర్జునరావుకు సరిపడక లీక్ చేశారా? మాకు అనుమానాలున్నాయి......

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

డా.పి. శంకర్‌రావు (షాద్‌నగర్) : ఒక దళితుడిని చీఫ్ సెక్రటరీ కాకుండా అడ్డుకుంటున్నారు.

(అంతరాయం )

డా. ఎం .వి. మైసూరారెడ్డి : అరిస్తే కుదరదు. మేమేమి అలిగేషన్స్ చేయడం లేదు. మీరు ప్రభుత్వంలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు. శాసనసభకు జవాబు చెప్పాలి. శాసనసభకు ఒక అకౌంటబిలిటీ ఉంది . ట్రాన్స్‌పరన్సీ అంటారు కదా, ట్రాన్సపరెన్సీ అవసరం . అందుకే ఎన్నో సందర్భాల్లో ముఖ్యమంత్రిగారిని అడుగుతుంటాం ....

ఛైర్మన్ : ఛీఫ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చింది ఏ సబ్జెక్టు మీదో మీకు తెలుసు .మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ సబ్జెక్టు కూడ ఇంచుమించు అదే. అయితే అర్జునరావు ఛీఫ్ సెక్రటరీ కాకుండా ముఖ్యమంత్రిగారు అడ్డుకున్నారన్నది ఎక్స్‌ట్రేనియస్ సబ్జెక్టు అవుతుంది. Please do not go into it. That cannot be allowed.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి :అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాల దగ్గరకే వస్తున్నాను. నేను ఇంకా పూర్తి చేయకుండానే, ఒక్క మాట అనగానే ఉలిక్కిపడుతున్నారు. ముఖ్యమంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో అలిగేషన్స్ గురించి చెప్పారు. కాని ఆయన(శ్రీ అర్జునరావు) అలిగేషన్స్ చేసే ముందే ముఖ్యమంత్రిగారికి ఒక ఉత్తరం వ్రాశారండీ మంత్రుల గురించి. అది మీకు చేరిందా లేదా అడుగుతున్నాను. వారు చేసిన అలిగేషన్స్‌ను మీరు చదివారు. సమాధానం చెప్పారు. ఆ సమాధానంలో హాస్పిటల్స్ ఎక్విప్‌మెంట్ పర్చేజ్‌కు సంబంధించి, అర్జునరావు సెక్రటరీగా ఉన్నప్పుడు ఈయన (శ్రీ సతీష్ చంద్ర) గోల్‌మాల్ చేసినట్లుగా ముఖ్యమంత్రిగారికి లెటర్ పెట్టారు. అది ఏమైంది? దాని మీద మీరు ఏమి వ్రాశారు? దాని మీద మీరు ఏమి చర్యలు తీసుకొన్నారు? ఇది చాల రోజుల కిందట జరిగింది. నేను అంటున్నాను, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు ఎవాక్యూస్ ప్రాపర్టీస్ అన్నారు. నేను ఏమి అడగటం లేదు, క్లారిఫికేషన్ మాత్రమే అడుగుతున్నాను. ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌లో, The citizens who left Pakistan came to India in the wake of partition are to be rehabilitated. The procedure for rehabilitation and allotment of evacuee property lands to be given to the displaced persons is governed by Displaced Persons' Compensation & Rehabilitation Act, 1954-55. ఉందా అని అడుగుతున్నాను. All the evacuee lands in Andhra Pradesh stand vested with Government of India. As on today, the CCLA is the custodian and Chief Settlement Commissioner of the said evacuee land. The Government of India transferred about 707 properties to the State Government for management which are already acquired properties under Section 12 of Displaced Persons Act of 1954 and they form part of the compensation pool. అవునా కాదా అడుగుతున్నాను. ఈ ల్యాండ్స్‌ను అసైన్‌మెంట్ చేసే దానికి, అలాట్‌మెంట్ చేసే దానికి ప్రభుత్వానికి హక్కు ఉందా లేదా? These properties should be disposed off under the provisions as per the Displaced Persons Act of 1954-55. .వాస్తవమా, కాదా? The evacuee properties that formed part of compensation pool were maintained and disposed off by the Regional Settlement Commissioner, Bombay till the year 1980. The disposal of evacuee properties was being done by the managing officers working under the control of the Settlement Commissioner at Bombay in the year 1988. మన ముఖ్యమంత్రిగారు కూడ చెప్పారు. Those properties were transferred to the Government of Andhra Pradesh along with buyers for disposal of the said properties. The Government of India issued the notification authorizing the Commissioner, Survey, Settlements and Land Records as the custodian for the evacuee properties situated within the State of Andhra Pradesh. Like-wise it was notified by the Settlement Commissioner as the Displaced Persons' Compensation Act of 1954. వాస్తవమా , కాదా? Sir, these powers allotment was given to the Commissioner, SSLR in his capacity as the Settlement Commissioner for the evacuee properties within the State of Andhra Pradesh which are transferred to the Government of Andhra Pradesh during 1989-90. సి.ఎం .గారు మెన్షన్ చేసినట్లుగా, The budget allotments were made by the then Secretary to Commissioner, SSLR which were subsequently cancelled by CSS & LR on the ground that the Secretary was not competent authority. వాస్తవమా? ఇప్పుడు మీరే చెప్పారు నాకు గుర్తు ఉన్నంతవరకు, The Collector, Ranga Reddy district proposed regularization of evacuee properties in the favour of encroachers ie., local ryots to an extent of 121 acres in Sy. Nos.331, 304, 305 and 306 etc., at Papalguda village of Rajendranagar Mandal of Ranga Reddy district. The above survey

numbers are declared as an evacuee property. The Collector proposed for regularisation in favour of encroachers on the ground that they are under encroachment having a long-standing possession over the land. The market value proposed for regularisation of 450 per acre as per the consent given by the local ryots. As such, the Collector requested for disposal of the land either at the prevailing market value or adopt market value of 450 per acre. ఈ లెటర్ మీరు మెన్షన్ చేసిందే........ The Chief Commissioner, L.A in his reference SEP/18390 dt.25.9.2002 issued orders to the Collector to collect the market value from the encroachers (ryots) on the date of their applications given to the Collector for reorganization of the EP lands encroached by them which were given in 1996-9. ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌ను మీరు రెగ్యులరైజ్ చేయవచ్చా? ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను చేయవచ్చా? మీకేమి హక్కు ఉంది? ఇది కేంద్ర ప్రభుత్వం కింద ఉండే ఆస్థి .ఇందులో కొన్ని నిబంధనలు అతిక్రమించారు, ఉల్లంఘనలు ఉన్నాయంటున్నారు. విశాఖపట్టణం జైలు భూమి గురించి చెపుతూ, అది ఏదో దేవాదాయ శాఖ భూమి అని, దానికి ఒక కమిటీని వేశామని, మున్సిపల్ కార్పోరేషన్ వాళ్లు కూడ ఆ భూమి కేటాయించమంటూ లెటర్ పంపించారని, ముఖ్యమంత్రిగారి ఉదేశ్యం ఏమిటంటే ఆ ప్లేస్‌లో అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం ఒకటి నిర్మించాలని అంటూ మీ సెక్రటరీగారే చెప్పారు. మీ దగ్గర ఉన్న సిఎల్‌ఆర్ కాని, ఛీఫ్ సెక్రటరీ హోదాలో ఉన్న ఒక వ్యక్తి అర్జునరావుగాని, మీ దగ్గరే ఉన్న ఇంకొక అధికారి సతీష్ చంద్రగారు కాని ఒకరి మీద ఒకరు అలిగేషన్స్ చేసుకొన్నారు. అన్నీ పేపర్లో వచ్చాయి. దాని మీద మీరు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌కు సంబంధించి నిబంధనలు ఉన్నాయి. కేంద్రప్రభుత్వానికి చెందిన ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌కు సంబంధించి రెగ్యులరైజ్ చేసే హక్కు మీకు ఉందా లేదా? ఆ హక్కు లేనప్పుడు మీరు ఎందుకు ఫైల్ తెప్పించుకున్నారు ? ఫైల్ తెప్పించుకొని ఇంత లోతుగా పరిశీలిన చేసి, ఒకటి ,రెండు, మూడు చిన్న సవరణలు, ఉల్లంఘనలు చేశారని చెపుతున్నారు. మీరు అదే పనిగా భూత అద్దం పట్టుకొని, కోడిగుడ్డు మీద వెంట్రుకలు వెతికినట్లుగా చేసి, ఎ.సి. బి. ఎంక్వయిరీ వేశారు. మేము కాదనడం లేదు. సుప్రీంకోర్టుకు వెళ్లారు, సుప్రీంకోర్టు నుండి ఆర్డర్స్ వచ్చాయి. అవన్నీ చాల ఉన్నాయి. మన సభా సమయం వృధా కాకూడదు, సభా సమయం విలువైంది. మీకు హక్కు ఉందో లేదో ప్రశ్నార్థకంగా ఉంది. ఆ ఫైల్ అసలు సి.ఎం . ఆఫీసుకు ఎట్లా వచ్చింది? ఏదో అలాట్‌మెంట్ చేశామన్నారు. అలాంట్‌మెంట్ కలెక్టరు చేరాలి. సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మళ్లీ అదంతా డిస్పోజ్ అయ్యాక, మీరు ఆర్డర్స్ పంపించారు. ఒక కేసులో ..........

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

ఉండండి చెపుతాను. వినండి మరీ అంత తొందర అయితే ఎట్లా? మీరు చెప్పిందే వేదం ఎట్లా అవుతుంది? మీరు జవాబుదారులు . క్యాబినెట్ మినిస్టర్స్, ముఖ్యమంత్రిగారు they are responsible to all the Ms.L.A. మీకు తెలియకపోతే, మీరు అయిదవ తరగతి పుస్తకం చదువుకోండి, శాసనసభ్యులు ఎట్లా ఉండాలో తెలుసుకోండి. నేను కాదనడం లేదు.

ఉ 11 . 40

They are in Cabinet. They are responsible to us. మీకు మాకు కూడా ఎందుకు బాధ ? వాళ్లు చేసిన పనులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వాళ్లకు ఉంది . మేము నమ్ముతామో నమ్మమో, అది తరువాత . విప్‌గారూ, మీ బాధ్యతలు మీరుగుర్తెరగండి . ఎందుకు వెనుక ఉండి మాట్లాడుతారు? మీ దగ్గర సబ్జక్టు ఉంటే మాట్లాడండి . విప్‌గారికి పర్మిషన్ ఇవ్వండి అధ్యక్షా, వారు మాట్లాడుతారు .

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir,

Dr. M.V. MYSOORA REDDY: I am not going to yield to the Minister for Revenue. I am not going to yield.

CHAIRMAN: Mysoora Reddy garu, you please continue.

డా ఎం వి మైసూరా రెడ్డి : విప్‌గారు వెనుక నుండి కామెంట్ చేస్తున్నారు . వారు ఏమి మాట్లాడుతారో పర్మిషన్ ఇవ్వండి . But, I am not going to yield to the Minister for Revenue.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I am on a Point of Order.

CHAIRMAN: Ashok Gajapathi Raju Garu.

SRI P. ASHOK GAJAPATHSI RAJU: Sir, I did not want to interfere while Dr. Mysoora Reddy was speaking because it could be mis-construed. But, our parliamentary practices are extremely clear. I draw your attention. I do not want to do anything behind the fact. There is no need to do it. Page 918. దయచేసి చూడండి . చూడాలని మా ఆకాంక్ష కూడా . A Member has to be careful while making an allegation. He has to satisfy himself that the source is reliable and allegation is based on facts. In effect he is required to make a prima facie investigation into the matters before he writes to the Speaker or to the Minister and more so before he speaks in the House. A notice relating to an allegation based on newspaper reports is nsot allowed unless the Member tabling it gives the Speaker substantial proof that the allegation has some factual basis. అధ్యక్షా, పత్రికలలో చాలా విషయాలు ప్రచురించడం జరుగుతూ ఉంటుంది . I am not M.V. Mysoora Reddy Secretary or Secretarys to the Leader of the Opposition when I wrote out their notice for their signatures. They have applied their mind? They have given notice of adjournment motion. హౌస్‌లో బేస్‌లెస్ ఎలిగేషన్ చేస్తే, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చి క్లారిఫై చేస్తారు అన్నప్పుడు ఇక్కడకు వచ్చేమాకు తెలియదు లీకేజెస్ ఉన్నాయని, పత్రికలు అంటున్నాయి శాసనసభ్యులుగా మీ బాధ్యత సంతృప్తికరంగా నిర్వహిస్తున్నారా ? లేకపోతే, మీరు చెప్పినట్లు హౌస్ టైం వేస్ట్ చేస్తున్నారా అని స్పష్టంగా తమరు రూలింగ్ ఇవ్వాలి గానీ I do not expect them to behave like parliamentarians.

డా ఎం వి మైసూరా రెడ్డి : విప్ మాట్లాడదలచుకుంటే మాట్లాడమనండి నాకు అభ్యంతరం లేదు . మీరు పర్మిషన్ ఇవ్వండి నేను కూర్చుంటాను . నాకేమీ అభ్యంతరం లేదు . మంత్రిగారు అబ్జక్షన్ చెబుతున్నారు . నా దగ్గర డాక్యుమెంట్లు లేకుండా మాట్లాడడంలేదు . డాక్యుమెంట్లు ఉన్నాయి . వాటిని బేస్ చేసుకుని వార్తలు వచ్చాయి . వాటిని బేస్ చేసుకుని అడిగాము . ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు . నేను కూడా ఇవి వాస్తవాలు, మీకు హక్కు ఉందా లేదా మీరు కొన్ని రూల్స్ కోట్ చేశారు . ఇది అవార్డ్ ప్రాపర్టీ అంటే కాందిశీకులకు ఇవ్వాలి . ఎవరికంటే వారికి ఇవ్వడానికి లేదు . అవార్డీస్ ఐపోయిన తరువాత మిగతా గైడ్‌లైన్స్ వస్తాయి . ఇంకొకవైపు ఆయన ఎలిగేషన్ చేశారు . నేను ఉత్తరాలు రాశాను, ఎవరో ప్రజలు కాదు, మీ ప్రభుత్వ యంత్రాంగంలో బాధ్యత కల అంగానికి అధికారి . అధికార యంత్రాంగం కూడా మనకు బాధ్యతాయుతమైన యంత్రాంగం . అటువంటి యంత్రాంగం ఎడిషనల్ చీఫ్ సెక్రటరీ అంటారేమో నాకు డిజిగ్నేషన్ తెలియదు . ముఖ్యమంత్రిగారి దయ ఉంటే వారం పది రోజులలో చీఫ్ సెక్రటరీ అయేవాడు . దయలేకపోతే కాడు . ఇస్తే ఇవ్వవచ్చు లేకపోతే ఆయన ఇష్టం . ఇక్కడ ఒక ఆరోపణ ఎందుకు చేశారు అంటే, పత్రికల ముందు కూర్చుని స్వయంగా ఆరోపణ చేశారు . ఇది కాక నన్ను ఫోటోలు తెచ్చి చూపమంటారా ? There is no need. ఇంత బాధ్యతాయుతమైన అధికారి నేను చీఫ్ సెక్రటరీ కాకుండా ఉండడానికి ఇటువంటి ఎలిగేషన్ చేశారు అంటున్నారు . ఒక జివో ఇష్యూచేసి సిసి ఎల్ ఆర్‌ను చేశారు . కస్టోడియన్‌గా పెట్టారు . పెట్టిన తరువాత కస్టోడియన్ తీసుకున్న నిర్ణయాలు మీకు కంప్లయింట్ వచ్చి ఏదయితే ఫైల్ తెప్పించుకున్నారో లేకపోతే స్యూమోటోగా తెప్పించుకున్నారో, ముఖ్యమంత్రిగారి ఆఫీసుకు ఫైల్ ఎందుకు వెళ్లింది? వారు చెప్పిన యాక్ట్ ప్రకారం సి సి ఎల్ ఆర్‌కు హక్కు ఉంది . మీరు చదివిన జివో జనవరి 1987 కస్టోడియన్ Delegation of powers to the Assistant Custodian General or Deputy Custodian General to the Officers of the State Government. In exercise of powers conferred by Section (5) for the administration of evacuee properties the Central

Government hereby appoint the Commissioner, Survey, Settlements and Land Records, Revenue Department, Government of Andhra Pradesh as Deputy Custodian-General for the purpose of discharging the duties himself. ఇతనికి కస్టోడియన్‌గా చాలా హక్కులు ఉన్నాయి . మీకు ఎవరయినా కంప్లయింట్ ఇచ్చారా ? ఇదే ప్రాపర్టీ అదే ఆర్డరులో ఒక ఎంఆర్‌వో ఇంప్లిమెంట్ చేశారు, ఇంకొకరు చేయలేదు . It is a fact . One thing has occurred and nobody can deny it. అది కలక్టరును అడగాలి . కస్టోడియన్‌ను అడగాలి . ముఖ్యమంత్రిగారి ఆఫీసుకు ఆ ఫైల్ ఎందుకు ప్రయాణం అయింది? ఉల్లంఘన జరిగిందని ఎవరన్నా అన్నారా ? మీకు సందేహం ఉంది .సంధింగ్ పేపర్లో వచ్చింది అని నేను కోట్ చేస్తే – నేను ఈల్డ్ అవుతాను నువ్వు లేచి చెప్పాలని స్పీకర్‌గారికి చెప్పాను . ఏమన్నా మీలో ఉంటే చెప్పు . లేకపోతే కూర్చుని విను . నేను సర్టిఫికెట్ ఇవ్వడంలేదు . మీరు నిర్ణయం తీసుకున్నారు . కాదని అనడంలేదు . ఒక అధికారికి పవిత్రుడు అని సర్టిఫికెట్ ఇవ్వడంలేదు . చెడ్డవాడు అని చెప్పడంలేదు . వారిపై ఎసిబి వేశారు . ఇది చాలదా ? ఎసిబి అంటే ఎవరు ? ఒకరు చీఫ్ సెక్రటరీ హోదాకు సరిపోయే వ్యక్తి, ఒకరు సీనియర్ ఐఏఎస్ జిల్లా కలక్టరుగా, స్పెషల్ సెక్రటరీ టు సిఎం ఉన్నారు . అటువంటి అధికారి మీద ఎసిబి వెళ్లి ఏమి చేస్తుంది? ఇద్దరిమీద చేయలేదు . ఇద్దరిమీద ఎలిగేషన్ ఉంది . వాస్తవం కాదా ? విశాఖపట్నం ల్యాండ్ ఎందుకు అమ్ముతున్నారు ? ఆ భూమి మీరు ఎవరికి ధారాదత్తం చేస్తారో అనే అనుమానం ఉంది . ముఖ్యమంత్రిగారి నిర్ణయం మీద అనుమానం ఉంది . మీరు తప్పు చేస్తున్నారు అనడంలేదు . శాసనసభ ఉంది, ప్రజలు ఉన్నారు . సందేహ నివృత్తి కావాలి అక్కడ వైజాగ్ ల్యాండ్ విదేశీ వాణిజ్య సంస్థలకు ఇచ్చే ఉద్దేశ్యం ఉందని, అందుకే ఆ ఫైల్ తెప్పించారని స్పెషల్ సెక్రటరీ టు సిఎం చెప్పారు . పత్రికలలో ప్రకటన ఇస్తూ చెప్పారు. ముఖ్యమంత్రిగారు వారి ఇష్టప్రకారం ఆ ల్యాండ్ ఇవ్వవచ్చా ? శాసనసభ ఉంది, చాలా లోతుగా పరిశీలించాల్సిన అంశాలని, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో చెప్పారు . మాకు నమ్మకం కుదరడంలేదు. ముఖ్యమంత్రిగారి కార్యాలయానికి ఫైల్ రావడం అనుమానాలకు ఆస్కారం ఇస్తున్నది. ఇది కస్టోడియన్ నుండి జరగాల్సిన అవసరం ఉంది. మేము చెప్పిన ప్రకారం సిఎల్ఆర్ రెగ్యులరైజ్ చేయడం తప్పు. ప్రస్తుతం చీఫ్ సెక్రటరీ గా ఉన్నారనుకుంటాను. ఆ భూమి ఎన్‌క్రోచర్స్‌కు రూ.450 ఎకరానికి కట్టించుకోవాలని రంగారెడ్డి జిల్లా కలక్టరుకు రాసే హక్కు లేదు. రెగ్యులరైజ్ చేయాలని లెటరు పంపామని ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ఆ హక్కు వారికి ఎక్కడ ఉంది . It is not like just land assignment.

ఉ.11.50

ఇంకా ప్రభుత్వభూమి మిగిలి ఉంది . దానిని ల్యాండ్ సీలింగ్ క్రింద మీరు తీసుకునే హక్కు ఉంది . Evacuee property, when it is a property of the Government of India and some delegated powers are given as the custodian to C.C.L.R., ఏమంటారు మీ భాషలో . ఇటువంటి వాటిపై మీరు తీసుకునే నిర్ణయాలు తప్పా ఒప్పా అని నేను అడగడంలేదు . ఈ సందేహం వచ్చింది కాబట్టి రేపో ఎల్లుండో చీఫ్ సెక్రటరీగారు పదవీ విరమణ చేస్తున్నారు . దానికి తగిన అర్హత ఉన్నవారిని అపాయింట్ చేయాలి . అందుకని ఆ ఫైల్ తెప్పించుకుని రంధ్రాన్వేషణ చేసి ముఖ్యమంత్రిగారు శాసనసభకు చెప్పిన లొసుగును చూచేదానికి తప్పు, ఒప్పు కాదని అనడంలేదు . చూడాలి, పరిశీలించాలి . రికార్డులు ఫైల్స్ చూచి మీరు తీసుకున్న నిర్ణయం కరక్టా కాదా, అవతలి వ్యక్తి తీసుకున్న నిర్ణయం కరక్టా కాదా చూడాలి . ఇంకొక ఐఏఎస్ స్పెషల్ సెక్రటరీ టు సిఎం తీసుకున్న నిర్ణయాలు ఏమిటి ? వాస్తవాలు ఏమిటి ? ప్రభుత్వాన్ని పరిపాలించే అత్యున్నత సంస్థలో , సిఎం ఆఫీసులో సిఎం గారికి, తరువాత స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారికి మూడు మిళితమై ఉన్న సమస్య . ఒకరి మీద ఒకరు ఎలిగేషన్ చేసుకున్నారు . ఇక్కడ మీ పారదర్శకత నిరూపణ కావాలన్నా, శాసనసభకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉందనీ, కాన్ఫిడెన్స్ ఉందనుకుంటే హౌస్‌కమిటీ వేయండి . ఇవన్నీ లోతుగా పరిశీలించుతారు . ముఖ్యమంత్రి కార్యాలయం తప్పు ఉందో, స్పెషల్ చీఫ్ సెక్రటరీ తప్పు ఉంతో ఎవరు రూల్స్ వయొలేట్ చేశారో, ఎసిబి ఏమీ చేయలేదు . అది మీ దగ్గర ఉండే సంస్థ . అందుకని మాకు అనుమానం ఉంది కాబట్టి హౌస్‌కమిటీ , మీరు నవ్వాల్సిన అవసరం లేదు . బాధపడాల్సిన అవసరం లేదు . మీది నిర్మలమైన మ నస్తత్వం అయితే మీరేమీ బాధపడాల్సిన అవసరం లేదు . మీది ఓపెన్ హౌస్ . కాగితాలు తెప్పించి హౌస్‌కమిటీ వేయండి . కూలంకషంగా రెండు మూడు నెలలు చూస్తారు . ఇక్కడ 5 నిముషాలో, అరగంటో పటపటా చదివితే,

సమాధానం చెప్పాలంటే మాకు అనుమానం ఉంది . ఇది వందలాది కోట్ల ప్రాపర్టీ . అనాధ శరణార్థుల ప్రాపర్టీ . మరొకరికి ఇచ్చేది కాదు . ఇటువంటి దానిపై ఎసిబి ఎంక్వయిరీ ఇందులో 29 మంది ఐఏఎస్ అధికారుల మీద ఎసిబి ఎంక్వయిరీ చేస్తే వివిధ దశలలో ముఖ్యమంత్రిగారి ఉత్తర్వుల కోసం వేచి వున్నాయి . ఐపిఎస్ అధికారులు 24 మంది, ఐఎఫ్ ఎస్ ఆఫీసర్స్‌వి లోకాయుక్త లో వున్నాయి . ముఖ్యమంత్రిగారి ఆదేశాల కోసం, ప్రాసిక్యూషన్ కోసం మురుగుతున్నాయి . మీరు నిర్ణయం చేయలేకుండా ఉన్నారు . చీఫ్ మినిస్టరు పేషీ మీద చాలా ఉన్నాయి . సిఎం రిలీఫ్ ఫండ్, పాపం దేవుని సొత్తు .

CHAIRMAN: Please don't go into it. It is not the subject matter now. You give another notice. Now I won't allow.

డా ఎం వి మైసూరా రెడ్డి : నా సబ్మిషన్ , మేము ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ సిఎం ఆఫీసు ...
సిఎం యంత్రాంగం మీద ......

CHAIRMAN:Your adjournment motion is disallowed. The Hon'ble Chief Miniser has made a statement. That is the subject matter. You cannot ask for clarifications on each and everything.

డా ఎం వి మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, ఇద్దరు పిఏలు సస్పెండ్ అయ్యారు అందులో సతీష్‌చంద్ర పిఏ ఒకరు ఉన్నారు . ఇవన్నీ ఉన్నాయి కాబట్టి ఎసిబి ఎంక్వయిరీ వేసినా ఫలితం ఉండదు .

CHAIRMAN: There is no discussion on a matter which is not before the House. Please let us not waste the time of the House.

SRI ASADUDDIN OWAISI: It has a nexus.

డా ఎం వి మైసూరా రెడ్డి: ముఖ్యమంత్రిగారు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇష్యూకు సంబంధించి ట్రాన్స్‌ఫర్ చేసి ఎసిబి ఎంక్వయిరీకి ఆర్డరుచేశారు. అంటే ప్రైమాఫేసీ ఉందనే కదా. అనుమానం ఉందనే కదా. అది నివృత్తి కావాలి. అదే స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇంకొక స్పెషల్ సెక్రటరీ టు సిఎం మీద ఎలిగేషన్ చేశారు. మీదగ్గర ఉన్నాడు కాబట్టి అతను పవిత్రుడు, ఇంకొకరు అపవిత్రుడు అని ఉందా? సిఎం తీసుకున్న నిర్ణయం బయాస్డ్‌గా కనిపిస్తున్నది. పక్షపాత రహితంగా నిర్ణయం తీసుకున్నారా? నీలినీడలు ముఖ్యమంత్రిగారి మీద ప్రసరిస్తున్నాయి. ఇటువంటి విషయంలో ఎసిబి పనిచేయలేదు. అందుకని శాసనసభ్యులు పరిశీలించితే తప్పా? ఎసిబి కంటే పవిత్రులం కామా ? మీకు ఈ హౌస్ మీద కాన్ఫిడెన్స్ లేదా? శాంక్టిటీ లేదా? మీరు ఈ హౌస్‌కు కస్టోడియన్. మీరు నిర్ణయం చేయండి . మీరు మా రెస్క్యూకు రావాలి. మేము పరిశీలిస్తాము అంటే తప్పేమిటి? నవ్వాల్సిన అవసరం ఏమిటి? ముఖ్యమంత్రిగారు వాలంటరీగా అడిగితే చెప్పాలి, అంగీకరించాలి. ముఖ్యమంత్రిగారు తాను తీసుకున్న నిర్ణయంపై ఏ మాత్రం అనుమానం లేకున్నా స్పెషల్ చీఫ్ సెక్రటరీ చేసిన దానిపై ఏ మాత్రం అనుమానం ఉన్నా ఆయన మీద నీలినీడలు ఉన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ మీద వత్తాసు పలకడం, ఒకరిని రక్షించే ప్రయత్నం, మరొకరిని శిక్షించే ప్రయత్నం కనిపిస్తుంది తప్ప మీ నిర్ణయం వివాదాస్పదంగా ఉందనీ, పక్షపాతంగా ఉందనీ మా అందరికీ అనుమానం ఉంది కాబట్టి ఖచ్చితంగా హౌస్‌కమిటీ వేయండి. ముఖ్య మంత్రిగారు తీసుకున్న నిర్ణయం కరక్టు, స్పెషల్ చీఫ్ సెక్రటరీది తప్పు లేదని చెబుతాము. హౌస్‌కమిటీ లో మీపార్టీ వారే ఎక్కువ ఉంటారు. మేము తక్కువ ఉంటాము. భయపడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినదాంట్లో చాలా విషయాలు కౌంటర్ చేసేవి వున్నాయి. రిటెన్‌గా ఇవ్వలేదు. డాక్యుమెంట్లు ఉంటే సభముందు పెట్టండి. ఫైల్ ఉంటే పెట్టండి. లేకపోతే హౌస్‌కమిటీ వేయండి, క్షుణ్ణంగా పరిశీలించి రిపోర్టు ఇస్తారు. దానిమీద కావాలంటే అరగంట డిస్కషన్ చేయండి. టైం ఎందుకు వేస్ట్ చేయాలి? హౌస్‌కమిటీ వేస్తారా లేదా?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఈ ల్యాండ్స్ రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల వందల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం అయిన విషయం పేపర్లో చూడగానే దీనివిషయంలో చర్చించాలని మాపార్టీ తరఫున నిన్న ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ తరఫున నిన్ననే స్పందించి వెంటనే రిప్లయి ఇచ్చి ఉంటే, ఈ రోజు రెండవ అవకాశం లేకుండా పోయేది. దీనిపై చెప్పడానికి కౌంటర్ ఇచ్చి అనవసరంగా రచ్చ చేసుకోవడం జరిగింది. మామూలుగా అధికారులు రిటైర్ కాకముందు కొన్ని ఎగ్జిక్యూటివ్ పోస్టులలో వారు ఉండడం వలన ఎలాగూ రిటైర్ కాబోతున్నాము అని మాల్ప్రాక్టీసు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. ఆ రకంగా రిటైర్ అయిన తరువాత మనం యాక్షన్ తీసుకుని రెక్టిఫై చేసే లోపల రిటైర్ అవుతారు, లేకపోతే చనిపోవడం జరుగుతుంది. అనేక సందర్భాలలో ఈ రిటైర్ కాకముందు చాలామంది ఈ రకమైన తప్పుడు పనులు చేసినందున గవర్నమెంట్కు చెడ్డపేరు రావడం, ప్రభుత్వానికి నష్టం కలుగజేయడం ఇవన్నీ చూస్తున్నాము.

మ. 12.00

ఇంకా కొన్ని సందర్భాలలో మనకి కనిపించకుండా ఉండే కరప్షన్ ఏమంటే, ఫలానా దగ్గర లీవ్ వేకెన్సీలో వచ్చి పోతూ ఉంటారు. అక్కడ సెక్రెటరీగానో, చీఫ్ సెక్రెటరీగానో ఉంటారు. ఏ టి.టి.డికో, లేదా కమీషనర్గానో ఎక్కడికో, ఒక రోజు, రెండు రోజుల కోసం వస్తారు. వారు ఆ డిపార్ట్మెంట్లో అంతకు ముందు పని చేశారనో, ఏదో ఒక కారణంతో లీవ్ వేకెన్సీలో ఒకటి, రెండు రోజుల కోసం ఇన్ఛార్జిగా వస్తారు. ఫలానా ఏప్రెల్ 17నో, మే 19నాడో వస్తామని చెప్పి, అవతలి వారు లీవ్ పెడతారని, ఆ రోజు నేను వస్తానని, ఆ పోస్టుకి వస్తానని, దానికి సంబంధించిన ఫైల్స్ రెడీ చేసుకోమని చెప్పి, అప్పటివరకు ఆ సీటులో గల వారు పని చెయ్యరు కనుక ఆ రోజు క్లియర్ చేస్తానని చెప్పి, ఆ రకంగా అక్కడకు వచ్చి, ఫైల్స్ క్లియర్ చేసి, లక్షలు, కోట్లు డబ్బు సంపాదించిన వారున్నారు. గవర్నమెంట్ సైడ్ నుంచి కొన్ని విషయాలు స్ట్రిక్ట్ చెయ్యకపోతే, వెంటనే నిర్ణయాలు తీసుకోకపోతే, ఈ రకమైన అవకతవకలు జరుగుతూనే ఉంటాయి. మీరే కాదు, ఎవరు వచ్చినా ఈ రకమైన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి. పాలసీగా ఎక్కడో ఒక దగ్గర అరికట్టవలసిన అవసరం ఉంది. ఎప్పుడయినా, టోకెన్ విధానంలో, ఎవరు లీవ్ వేకెన్సీలలో వచ్చారు, ఎన్ని ఫైల్స్ క్లియర్ చేశారు అనేది చూడండి. మీకే తెలుస్తుంది. రిటైర్ కాకముందు, కొన్ని ఇంపార్టెంట్ పోస్టులలో గల వారిని చూస్తే, ఒక వారం రోజుల ముందు వారి కారు ఎన్ని సార్లు ఇంటికి పోయి వస్తుందో తెలీదు. బేసిక్గా ఈ ఆఫీసర్స్ డిస్క్రిషన్ విషయాలలో, రిటైర్మెంట్కు ఒకటి, రెండు సంవత్సరాల ముందే వారిని ఆ రకమైన పొజిషన్ నుంచి తీసివేసి, పాలసీ మేకింగ్లోనో, ఎక్కడో వెయ్యండి. పాలసీ మేకింగ్లో కూడా ఉంటుంది. ఒక రోడ్డు ఇక్కడ నుంచి పోవాలంటే, రెండు కిలో మీటర్ల నుంచీ తీసుకోండి, ఇంత డబ్బు ఇస్తాను అనే వారు కూడా ఉన్నారు. ఆ విధంగా కూడా చేసేవారున్నారు. నిన్న పత్రికలో వచ్చిన, ఈ రోజు ముఖ్యమంత్రిగారు కన్ఫర్మ్ చేసిన విషయాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇంకా బాధ్యులయిన వారందరి మీద చర్యలు తీసుకోవాలి. ఎలిగేషన్స్ను నివృతి చేసుకోవలసిన అవసరం కూడా ఉంది. ఇదే కాకుండా ఈ రకమైన ఎలిగేషన్స్ ఎక్కడున్నా సరే, వాటికి ఒక సిస్టమ్ పెట్టాలి. ఎ.సి.బి కి అప్పగిస్తున్నాము. ఎ.సి.బికి చెప్పి వదిలేయడం కాదు. ఎ.సి.బి చర్యలను సమర్థించడమో, రిజెక్ట్ చెయ్యడమో ఏదో క నిర్ణయం తీసుకోండి. కొన్ని సందర్భాలలో వారు కూడా హెరాస్ చేస్తున్నారనేవి పత్రికలలో వస్తున్నాయి. కొన్ని సందర్భాలలో విచారణ పేరుతో, విజిలెన్స్ ఆఫీసర్స్ను వేసినప్పుడు, వారు చెక్ చెయ్యడానికి బదులు, విజిలెన్స్ పోస్టుకు రావడానికి డబ్బులు ఇచ్చి వస్తున్నారనే అపవాదు ఉంది.? మనం ఏది చేసినా, అప్పటికప్పుడు ఆల్టర్నేటివ్గా ఏదో డెవలప్ అవుతోంది కనుక పారదర్శకత ఉండేట్లుగా చేస్తే, కర్బ్ చేసిన వారం, అరికట్టిన వారం అవుతాము. కరప్షన్ ఈ ల్యాండ్స్ విషయంలోనే కాదు చాలా కేసులు ఉన్నాయి. వాటన్నిటినీ బయటకు తీసి,ప్రభుత్వ భూమిని కాపాడవలసిన అవసరం ఉంది. బాధ్యుల మీద స్ట్రింజెంట్గా యాక్షన్ తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. కమిటీ వెయ్యడానికి ఏమీ అభ్యంతరం లేదు. ఎ.సి.బి నడవనివ్వండి. కమిటీ వెయ్యనివ్వండి. దాంట్లో అసలు విషయాలు బయటకు వస్తాయి. గవర్నమెంట్ డిఫెన్స్కే కాదు అఫెన్స్కు పోవలసిన అవసరం కూడా కొన్ని ప్లేసెస్లో ఉంది.

SRI ASADUDDIN OWAISI(Charminar): Chairman Sir, this incident reminds me of the Koneru scandal. Now the Hon'ble Chief Minister has spoken about Arjun Rao. At that time Arjun Rao was the Telugu Desam Party hero in the case of allotment of urban land ceiling lands, when late Dr.M.Channa Reddy was the Chief Minister. One Minister was also forced to quit because of the pressure brought upon by the Telugu Desam Party. It was Mr. Ranga Rao. This incident also reminds me of another incident took place when Daljit Arora was the Chief Secretary. There were two land grabbing cases against A.Valiappan and Santhanam, two I.A.S. officers long back. They were referred to Lokayukta. Now the Hon'ble Chief Minister referred the present case to A.C.B. Earlier, Chief Minister gave six months extension to Arora and later on Jayabharat Reddy became the Chief Secretary. Now the same technique is adopted here. Sir, the Hon'ble Chief Minister, in the process of administrative reforms, gave an impression that any officer is close to him. For example, a District Collector can directly speak to the Hon'ble Chief Minister. He can override all his Principal Secretaries. He can override everything in hierarchy. Because of the Hon'ble Chief Minister's approach, what we have now is a senior officer speaking against a junior officer and a junior officer speaking against a senior officer. Is this called administrative reforms? What is the purpose of having a school on Governance at Marri Channa Reddy Institute and calling all the people from Harward? What is the purpose of trying to have control in the Government departments? Everywhere you find all the corrupt people. What is the example set by the Hon'ble Chief Minister?

Sir, the second point is that as rightly pointed by my senior Congress member, the A.C.B. has investigated into so many cases. Hon'ble Chief Minister is completing his nine years term. Very soon he is going to be the longest serving Chief Minister of Andhra Pradesh. But not even a single I.A.S. officer is suspended based on A.C.B. report during all these years. Why have you not given even a single permission for proseuction? Sir, there is another thing. Who are Venkatramudu and Rudraraju Siva Mohana Raju? Are they not from C.M.'s peshi? What is the relationship to the corruption case over there? Ceaser's wife should be above suspicion. The Hon'ble Chief Minister takes credit for making for the first time a Dalit as the Chief Secretary and a woman as the Chief Secretary. Why has he stopped the second Dalit to become the Chief Secretary? What is the problem now? Moreover, Hon'ble Chief Minister expresses to say that what he believes is right and what we say is wrong. You are trying to protect one of the officers. What about the allegations that have been levelled by a senior I.A.S. officer? Don't you give credence to them? It would be in the fitness of things if the Hon'ble Chief Minister refers both the cases to A.C.B. We should also have a House Committee into this incident. The Hon'ble Chief Minister is trying to protect his own image by saying that his office is not involved and Arjun Rao is only involved. If that is the case it is his own Government. It is his own mismanagement. Every time you go to the Collectors, they are not bothered about your own Ministers. Many times Hon'ble Chief Minister asked on video conferences to go through the Ministers. It is high time you set an example over here by referring the matter to a House Committee.

Sir, another point is even Arjun Rao was not justified in calling for a press conference about a junior officer. It is against the Service Rules. How can an I.A.S. officer call for a press conference? How can a junior officer call for a press conference? What is the Chief Minister doing? What is the control he has because the G.A.D. is under his control? Sir, the direct responsibility lies on the Hon'ble Chief Minister. Through you I request the Hon'ble Chief Minister to order for a judicial enquiry and to give permission for prosecution in whatever A.C.B. cases that are pending. All the newspapers say that politicians are involved. What about the people who have built bigger mansions than the politicians?

మ.12.10

They have also opened bank accounts in foreign countries. Let the Chief Minister give permission to ACB for prosecution and also suspend those IAS and IPS officers. Speaker Sir, everywhere we are seeing proxy IAS officers and proxy IPS officers controlling everything. In Police Department, D.G. is not running the Police Department. It is the I.G. Intelligence who is running the police department. This is the example they are setting. It is hightime that the Hon'ble Chief Minister take steps to curb all these things. He should rise up to the occasion and accede to our rightful

demand, the genuine demand. Speaker Sir, day in and day out they talk of transparency and SMART governance. Where is that now? If they are SMART, let them refer both these cases to ACB. At the same time, let a House Committee be also constituted. As rightly mentioned by one of our Congress Members here, let all the documents be placed. We will see as to what will happen. We are supposed to be wise men over here. Our views can also be considered by the Government. Whether to implement it or not , it is for the Government to decide. We demand for the constitution of a House Committee. At the same time, both the cases should be referred to the ACB. We see no reason as to why the Government is trying to protect the officers. Do they mean to say that just because he is working in C.Ms. Office, he is free from all the allegations. Speaker Sir, allegations are not made by the Congress Party or the MIM Party. They are made by the bureaucrats. Their bureaucracy has more factions than in Rayalaseema region. How can it be controlled? Rather we should have a House Committee on Factions in Bureaucracy. There are groups in IAS and IPS officers rank. How long can this go on? I request the Hon'ble Chief Minister to accede to our demand for the House Committee and refer both the cases to ACB.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒరల్‌గా స్టేటుమెంటు ఇచ్చారు . మేము పత్రికల ద్వారా చూసిన విషయాలు, మరొకరకంగా తెలిసిన విషయాలకు సంబంధించి ఇప్పటికే మిత్రులు ఒవైసి గారు, మైసూరారెడ్డిగారు కొన్ని విషయాలు తెలియచేశారు . ముఖ్యమంత్రిగారు ఒక విషయం గమనించాలి . వారు వివరణ తెలియచేసినప్పటికి , ఫలానా, ఫలానా రీజన్స్ ప్రకారంగా వారి పేషీలో వున్న సెక్రటరి చేసిన దాంట్లో ఏమాత్రం నిజం లేదు అన్నట్లుగా మాకు అనిపించింది . ఎందుకంటె, వ్రాతపూర్వకంగా లేదు . విన్నదే కదా . మరొకటి అర్జునరావుగారు బయట రాష్ట్రంలో వున్న సర్కారుకు సంబంధించి చేశాడంటె, తప్పులు వున్నాయి అని అర్థం చేసుకున్నాను . తప్పు అయితే కరెక్టు చేసుకుంటాను. ఇది, ప్రభుత్వానికి సంబంధించి రెండు కళ్లు లాగా చుడాల్సిన అవసరం వుంది . ఒక కన్నులో నలుసు పడితే ఊరుకోవడం, ఇంకొక కన్ను సరిచేసుకున్నట్లుగా వుంది . అట్లా కాకుండా చూడండి? రెండు కళ్లను సమానంగా చూడాలి . అంతకు ముందు చాలా సార్లు చెప్పాను . ఎంఆర్‌ఓ నుండి సచివాలయం దాకా, ముఖ్యమంత్రి పేషి దాకా వున్న అవినీతిని తేల్చండి అని చెప్పాను . మీ మీద కోపం కాదు . మీరు దాని మీద యుద్ధం చేస్తున్నారు . ఆఖరుకు అది నీతి అనేది అవినీతిగా మారిపోయింది . దీంట్లో రాజకీయాలు అసలు లేవు . ఒక ఫైలు ఆరు నెలలదాకా పడి వుంటుంది . కొన్ని నెంబర్లు చెప్పుతాను మీకు . మిత్రులు చెప్పినట్లు, రాజకీయంగా మనకు విబేధాలు వుండవచ్చు . వారు పదవిలో వుండడం వేరు, ఆఫీసర్స్ ఒక ప్రభుత్వంలో పనిచేస్తున్నారు . ఒకే గవర్నెన్సులో పని చేస్తున్నారు . వారిలో వారు రారు . భూముల కుంభకోణం జరిగింది . ఇంకో కమిటి వేస్తామంటున్నారు . అది ఎట్లా కరెక్టు అండి? నిన్ననే వచ్చింది . దయచేసి, ఇక్కడ అర్జునరావు, సతిష్‌చంద్రను చూసుకోండి . తప్పులు జరుగకుండా చూడాలి . ప్రభుత్వం మాకు జవాబుదారి, ప్రజలకు జవాబుదారి, మనందరం కలిసి ప్రజల ముందు ఉండాల్సిన వారం. ఈ విషయం సరిచేయడం లేదు . మేము అంటున్నది, అశోగగజపతిరాజుగారు ఏమి అంటున్నారంటె, పత్రికలను ఆధారం చేసుకున్నారని అంటున్నారు . నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పింది టి.వి.లో విన్నాం . కలెక్టర్లు అందరితో ప్రతి వారం ప్రెస్ కాన్‌ఫరెన్సు పెట్టండి, మీరు ఏమి చేశారో చెప్పండి? అంటె, రోజూ, ప్రతి వారం పెట్టే ప్రెస్ కాన్‌ఫరెన్సును నమ్మే అవకాశం లేదు. ప్రజలు మీరు ఇచ్చిన ప్రెస్ స్టేటుమెంటును ఎట్లా నమ్ముతారనుకుంటున్నారు . ఇప్పుడు వున్న పరిస్థితుల్లో ప్రెస్‌కు చాలా ఇంపార్టెన్సు ఇచ్చి, వాస్తవాలు తీసుకుంటున్నాము . అందుకోసం, మీ వైపు నుంచి మీరు అధికారంలోకి వచ్చిన తరువాత అనేకరకాలుగా ప్రాధాన్యత రావడానికి కృషిచేశారు . దానిని కాదు అనడం లేదు . ఒక్కమాటలో చెప్పాలంటే, ఐఎఎస్, వర్గాలు ముఖ్యమంత్రిగారికి సంబంధించి వుంది కాబట్టి, చీఫ్ సెక్రటరి నియామకం కోసం ఇది జరుగుతున్నదనే ఆరోపణ వుందంటున్నారు . కలక్టరుగా కాకినాడలో చేసిన అర్జునరావుగారు హెల్తు డిపార్టుమెంటులో ప్రిన్సిపాల్ సెక్రటరిగా కొన్ని తప్పులు పట్టినందుకు దాని మీద కోపం వచ్చిందంటున్నారు . ఎట్రిబ్యూట్ చేసుకునేటప్పుడు రీజన్స్ వారు చెప్పుకుంటున్నారు. పత్రికలకు ఎక్కారు . 5వ తరగతి నుంచి ఐఎఎస్ దాకా వచ్చాను అంటున్నారు . ఇప్పుడు అది కూడా చేస్తాను అంటున్నా రు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చాను అంటున్నారు . చెడ్డ పేరు వస్తుంది, బాగా వుండదు ఆలోచించడి? భూముల కుంభకోణం కు సంబంధించి అన్నిరకాలుగా వార్తలు వస్తున్నాయి . అన్నీ పద్ధతి ప్రకారం చే శామని

అంటున్నారు. అర్జునరావుగారు లేదు అంటున్నారు . ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే, కక్షసాధింపు చర్య అంటున్నారు . మీరు ఏమైనా చేయండి? ఇప్పటివరకు వున్నదాంట్లో సుమోటొగా ఏక్షన్ తీసుకోవచ్చు . కోర్టులు లెటరుపై ఏక్షన్ తీసుకుంటున్నాయి . ఇంత పెద్దగా వచ్చిన తరువాత వివిధ కారణాలతో వచ్చిన తరువాత ఏ ఒక్కరిని కూడా సమర్థించకూడదు . మీ ఆఫీసుకు సంబంధించి ఇంతకు ముందు చెప్పాను . డబ్బుల విషయాలు చెప్పాను . చిట్ ఫండ్ కంపెనికి సంబంధించి ఇరుక్కున్నాడని చెప్పాము . ఇప్పుడు ఒవైసిగారు చెప్పారు . మీరు ఏదో స్టేటుమెంటు ఇచ్చారు . ఐయాం ఫేర్ అని చేతులు దులుపుకుంటె సరిపోదు . ఇంతకు ముందు మనవి చేశా ను . మంచి అధికారులతో వుండాలంటె..... మంత్రులు కాంప్రొమైజ్ అయ్యారు . డైరెక్టుగా కలక్టరుతో మాట్లాడతారు . ఆ మంత్రిని ఇన్‌వాలిడ్ చేసినట్లు అని చెప్పుతున్నారు . కలక్టరు మీతో మాటాడుతున్నారు . మంత్రులను లెక్క చేయరు . ఇవాళ వున్న పరిస్థితి అది . ఆఖరుకు ట్రైబల్ వెల్ఫేర్ మినిష్టరుకు కమిషనరు వినడం లేదని పెద్ద అక్షరాలతో వచ్చింది . ఈ విషయాలు వాస్తవాలు . ఒక మంచి పరిపాలన కావాలంటె కొన్ని విషయాలు చెప్పాను. వీడియో కాన్‌ఫరెన్సులు తీస్తున్నారు . మంచిదే . మినిష్టరుతో గట్టిగా అడగండి? సంబంధిత అధికారులతో అడగండి? ఫస్ట్ స్టేజి, సెకండ్ స్టేజి, థర్డ్ స్టేజిలో తప్పు రుజువు కావాలి. మీరు మొట్టమొదటి మెజిస్ట్రేటు కోర్టు కాకూడదు . ఏప్పలెంటు కోర్టుగా వుండాలి మీరు . మెజిస్ట్రేటు కోర్టుకు మీరు దిగజారకూడదు . అప్పిలెంటు పవర్సు ముఖ్యమంత్రిగారికి వుండాల్సిన అవసరం వుంది . మీరు ప్రైమరీ స్థాయిలో వుండాలి . పరిపాలన సక్రమంగా జరుగుతుంది, అవినీతి లేదు అంటున్నారు . రామారావుగారు వున్నప్పుడు కొంతకాలం భరతనాట్యం జరిపించారు . అందరు అధికారుల మీద చర్య తీసుకున్నారు . ఇప్పుడు అవినీతి, అవినీతి అంటున్నారు . చివరికి నీతిపోయి అవినీతి అయిపోయే పరిస్థితి వస్తున్నది . ఈ విషయాలపై స్పష్టత రావలసిన అవసరం వుంది. పత్రికల్లో అనేక అంశాలు వస్తున్నాయి . పొద్దున కూడా వచ్చాయి . విమర్శ కాకుండా ఖచ్చితంగా క్లియర్ చేయడంకోసం మీ వైపు నుంచి కూడా ఒక హౌసు కమిటిని వేయడంలో తప్పు లేదు . అన్నివిషయాలు పరిశీలిద్దాము . ఎసిబి అంటున్నారు . ఇంతకు ముందు కూడా ఇదేచెప్పాను . మీకు తెలుసు . ఇవన్ని ఎందుకు చెప్పుతున్నానంటె, కావాలని ఒక లాబీ తయారు అయింది . వారికి అక్క డ ప్రాబ్లమ్ వస్తుంది . ఇక్కడ ప్రాబ్లమ్ వస్తుంది వీరికి . అవి ఎప్పటినుంచో వున్నాయి . డెమక్రటిక్ కంట్రీలో కింది వర్గం ఆయన వచ్చినప్పుడు అణచి వేస్తున్నారు . తొక్కి వేస్తున్నారనే అపవాదు వస్తుంది . ప్రమోషన్స్ విషయంలో కావాలని ఒక వర్గం, ఒక లాబీగా తయారు అయి ఇబ్బందులకు గురి చేసిందని వస్తున్నది . చాలా సార్లు చెప్పాము.. ఎస్‌సి, ఎస్‌టి, బిసి . డాక్టర్సుకు అన్యాయం జరిగిందని చెప్పడం జరిగింద . ఈ రకంగా బ్యూరోక్రసి ఎటు వైపు పోతున్నది . ఎసిబి ఏదో ఇచ్చారు . అర్జునరావుగారికి సంబంధించి పత్రికల్లో చూశారు . మనకు రెండు కళ్లుగా చూడాలి . ఒకవైపు చూడడం ఇంకోవైపు చూడకపోవడం కాదు . మన కింది వారిలో తప్పులున్నాయి . లేవని నెగెటివ్‌గా ఆలోచించకూడదు . పాజిటివ్‌గా ఆలోచించండి? పాజిటివ్‌గా ఆలోచించడం వల్ల నష్టం జరుగదు . ఈ విషయాలు గమనించండి. మీరు, అప్పెలెంటు పవర్స్ పెట్టుకోవాలి . డైరెక్టుగా పోవడం వల్ల నష్టం జరుగుతుంది . ఇప్పుడున్న అన్ని ఇర్రెగ్యులారిటిస్ అన్నిటిని ఎంక్వయిరి చేయండి? హౌసు కమిటి వేయండి? ఎసిబి వుంది, ఇమ్మిడియేట్‌గా ఏక్షన్ తీసుకుంటామని చెప్పండి .

మ. 12.20

అధ్యక్షా, ఈ విషయంలో చాలా స్పష్టంగా చెప్పాను. గవర్నమెంట్ యాక్షన్ తీసుకోకపోయి ఉంటే, ఏ విధంగా ఈ హౌజ్‌లో వీరంతా మాట్లాడే వారో మీరే ఆలోచించుకోవాలి. యాక్షన్ తీసుకోడానికి మీకు అధికారం ఉందా అని ప్రశ్నించే వ్యక్తులు కూడా ఇక్కడ ఉన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని విషయాలపైనా నన్ను ఇక్కడ బాధ్యత చేస్తూ మాట్లాడతారు. కానీ ఈ కేసు విషయంలో ఎట్లా చర్యలు తీసుకొన్నారని అడుగుతున్నారు. సిసిఎల్‌ఏ కి అధికారం ఉంది. ఎవాక్యుయేషన్ ప్రాపర్టీ కాబట్టి, మీకు అధికారం ఎవరిచ్చారని వారు అడగడం చాలా బాధాకరంగా ఉంది. ఈ శాసనసభలో ఏ విధంగా చర్చ జరుగుతోంది, ఏ విధంగా ఎవర్ని ఎవరు సపోర్టు చేస్తున్నారు, మన మాటల ద్వారా ప్రజలు ఏమనుకొంటున్నారన్న విషయాన్ని ఆలోచించాలి. ఎవాక్యుయేషన్ ప్రాపర్టీ విషయంలో చాలా స్పష్టంగా చెప్పారు.

( అంతరాయం )

నేను ప్రజానీకానికి చెపుతున్నాను. రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకొంటే బాగుంటుంది. Let them think over. ముగ్గురు మాట్లాడారు. అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలపై యక్షన్ తీసుకొన్న తరువాత, ఆయన ఆరోపణలు చేస్తే, దానికి దీనికి సమానంగా చూడలేని పరిస్థితికి మీరు వచ్చారు. దాన్ని బట్టి వీరేమి మాట్లాడారో అర్థమౌతోంది. 122 కోట్ల రూపాయల విలువ చేసే ప్రాపర్టీ ఇది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మనకు అధికారం ఇచ్చింది. హైరార్కీ విషయానికి వస్తే, జాయింట్ కలెక్టర్, దానిపైన అప్పిలేట్ జూరిసిడిక్షన్ సెటిల్‌మెంట్ కమీషనర్‌ది, ఆపైన CCS&LR and Secretary to Government, Revenue. దీని విషయంలో ముఖ్యమంత్రి గార్కి, మంత్రులకు అధికారం లేదని మాట్లాడడం కరెక్టు కాదు. మీకు ఏవిధంగా.....

(అంతరాయం )

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- ముఖ్యమంత్రి గారు బాధ్యతారహితంగా మిస్ కోట్ చేస్తున్నారు.

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ప్రజలందరికీ తెలుసు. ఎవరెవరిపై అలిగేషన్స్ ఉన్నాయో ప్రజలే వాచ్ చేస్తున్నారు. రేపు వచ్చే ఎన్నికల్లో ఎవరెవర్ని గెలిపించాలో ప్రజలే నిర్ణయిస్తారు. ఈ ఒత్తిళ్లు తెస్తే ఈల్డ్ అవుతారని అనుకోవడం సరైంది కాదు. ప్రజలు ఎన్నుకొన్న ముఖ్యమంత్రి గా నేను కొన్ని చర్యలు తీసుకొన్నాను. అవినీతిని ఏ విధంగానైనా కంట్రోల్ చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

ఈ ప్రాపర్టీకి సంబంధించిన విషయంలో, 1980వ సంవత్సరంలో ఎవాక్యుయేషన్ ప్రాపర్టీలను రాష్ట్ర ప్రభుత్వాలకి ఇచ్చారు. అయితే, ఇవ్వడానికి మీకు అధికారం ఉందా, ఎట్లా ఆక్షన్ వేస్తారని అడిగారు. మూడు ఆల్టర్నేటివ్ మెథడ్స్ సజస్ట్ చేశారు. By allotment to displaced persons as per the verified claims. ఎవరైతే డిస్‌ప్లేస్డ్ వారు ఉంటారో వారికి వెరిఫై చేసి ఇవ్వమన్నారు. By out right sale, sale by public auction. ఇవి రెండూ చేయమని అన్నారు. మూడవది, నెగొషియబుల్ ప్రైస్ క్రింద, ఏవైతే ఇన్‌స్టిట్యూషన్స్ లోకల్‌బాడీస్ ఉన్నాయో వారికి ఇవ్వమన్నారు . Negotiable prices by way of calling tenders. టెండర్లు పిలిచి డిస్‌పోజ్ చేయాలని అన్నారు. ఎవరైతే ఆక్యుపెంట్స్ ఉన్నారో, వారికి ప్రివెయిలింగ్ మార్కెట్ రేటు ఇవ్వాలని స్పష్టంగా చెప్పారు. ఎక్కడైతే కాస్ట్లీ ల్యాండ్ ఉందో, అర్బన్ ల్యాండ్ ఇవ్వవద్దని అగ్రికల్చర్ ల్యాండ్ ఇవ్వమని చెప్పారు. ఈ కేసులో మూడు వయిలేషన్స్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నా, ప్రాపర్టీని ఇచ్చారు. కోర్టులో ఉన్న కేసులకి సంబంధించిన వాటికి ఇవ్వవద్దని చాలా స్పష్టంగా చెపితే, సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న రెండు ప్రాపర్టీలను ఇచ్చారు. మైనర్స్, జాయింట్ ఫ్యామిలీస్ ఉంటే చాలా క్లియర్‌గా సెక్షన్ 19, 19(ఎ), 19 (బి) ఈ మూడింటిలో స్పష్టంగా చెప్పినా, వాటిని మూడు కేసుల్లో వయిలేట్ చేశారు. టైమ్ లిమిట్ గురించి చాలా స్పష్టంగా చెప్పారు. Before the 30th April, 1959 or within 120 days of the death of the deceased claim whichever is later. Unless the Chief Settlement Officer is satisfied that the applicant was prevented by sufficient cause from filing the application within the said time. 1959లో జరిగిన తరువాత ఎంతో మంది మారారు. అందరూ ప్రొటెక్ట్ చేశారు. ఒక నెలలో ఇన్ని ఇవ్వాల్సిన అవసరం లేదు. Morethan 30 years అయితే, ఆక్యుపెన్సీలో ఉంటే మార్కెట్ వ్యాల్యూ కి ఇవ్వమన్నారు. ఇచ్చిన దానిని వయిలేట్ చేశారు. ఇవన్నీ విలువైన ఆస్తులు. CCLA గాని, అధికారులు గానీ, ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికి ఉన్నారే కానీ, మరొకరికి ఇవ్వడానికి కాదు.

ఇందులో ఎవరికైతే ఇచ్చారో వారు పేద వారు కాదు. అటువంటి వారికి ఇవ్వడం కరెక్టు కాదు. నేను ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తరువాత, అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఒక్క స్క్వేర్ యార్డుకి కూడా ఎగ్జంప్షన్ ఇవ్వలేదు. అవసరమైతే, ఒక ట్రాన్స్‌పరెన్సీ పాలసీ పెట్టి, కాంగ్రెస్ పార్టీ వారు వద్దన్నా, కాస్తో కూస్తో డబ్బు వస్తే దానిని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయవచ్చన్న ఉద్దేశ్యంతో చాలా ట్రాన్స్‌పరెన్సీ పాలసీతో రెగ్యులరైజ్ చేయాలన్నాము.

అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో ఒక ప్రాపర్టీ, 26.2.03, మరొకటి 26.2.03 మరొకటి 24.2.03, మరొకటి 21.2.03, ఇంకొకటి 26.2.03, ఇంకొకటి 15.1.03న రంగారెడ్డి జిల్లా కలెక్టరు మేము ఇవన్నీ యింప్లిమెంట్ చేయలేమని, హాండోవర్ చేస్తాను, ప్రభుత్వమే ప్రొటెక్ట్ చేసుకోవాల్సి ఉందని 15.3.03న తిరిగి లెటర్ వ్రాశారు. 5.3.2003న CCLA కి Hyderabad Collector తిరిగి లెటర్ వ్రాశారు. కొంత మంది ఫోర్జరీ డాక్యుమెంట్స్ తయారుచేసుకొని, హుస్సేన్ సాగర్ మధ్యలో ఉన్న ల్యాండ్‌ని, ఎప్పటిదో ఒక రికార్డునిబటి, వారు సుప్రీమ్ కోర్టు వరకు ఫైట్ చేశారు. అప్పుడున్న చీఫ్ సెక్రెటరీ రాజాజీ గారు సుప్రీమ్ కోర్టులో ఫైట్ చేశారు. అవసరమైతే, సెటిల్ చేసుకోమని చెప్పినప్పటకీ వారు ముందుకు రాకపోతే, క్యాబినెట్ సమావేశమై తిరిగి తీర్మానం చేసి సుప్రీమ్ కోర్టుకి పంపించింది. మేము ఆ కేసుని గెలిచాము. హుస్సేన్ సాగర్ లో రెండు మూడు ఖరీదైన ల్యాండ్స్‌ని కొంత మంది చేజిక్కించుకొని, వాటి విషయంలోని హైదరాబాద్ కలెక్టర్స్‌ని, కంటెప్ట్ కేసుపెట్టి జైలుకి పంపిస్తామని భయపెట్టినా, వారు పోరాడి ఆ కేసులని గెలిపించడంతో అవి రాష్ట్ర ప్రభుత్వాకి వచ్చాయి.

ఈ కేసుల విషయంలో నాకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. నేను జి.ఓ.లను తెప్పించుకొని చూశాను. అన్ని జి.ఓ.లు చూసిన తరువాత 20.3.03 ఫస్ట్ స్టే ఆర్డర్ రావడంతో మిగతా వాటిని స్టే చేశాము. స్టే చేసిన తరువాత పూర్తి రికార్డులను తెప్పించుకోవడం జరిగింది. లీగల్ ఆఫీసర్స్‌తో మొత్తం ఎగ్జామిన్ చేయమన్న తరువాత, వారు ఎగ్జామిన్ చెసిన తరువాత నిన్న దీనిపైన యాక్షన్ తీసుకొన్నాము. వాస్తవాలు ఈ విధంగా ఉంటే, ఎప్పుడు వచ్చింది, ఎందుకు వచ్చింది అని అడుగుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నాయని ఎవరు చెప్పినా, మీరు చెప్పినా, ప్రజలు చెప్పినా, ఇంటెలిజన్స్ వారు చెప్పినా నా నోటీస్‌కి వచ్చిన వెంటనే స్పందించి యాక్ట్ చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. యాక్ట్ చేసి తీరుతానని తెలియజేస్తున్నాను. ఐ.ఏ.ఎస్. లపైన యాక్షన్ తీసుకొన్నారా అని అన్నారు. 2002–2003వ సంవత్సరంలో ఆరోపణలు వచ్చిన సర్వీస్‌లో ఉన్న 27 మంది ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌ని ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇచ్చాము. 21 మంది ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసర్స్‌కి ఇచ్చాము. 7 ఐ.పి.ఎస్. కి పర్మిషన్ ఇచ్చాము. మొత్తం 55 మందికి పర్మిషన్ ఇచ్చాము. యాక్షన్ తీసుకొన్నాము. ప్రాసెసింగ్‌లో ముగ్గురు ఐ.ఏ.ఎస్.లు ఉన్నారు. ఒక ఐ.పి.ఎస్. ఉన్నారు. నాలుగు కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయి.

మ.12.30

నా పేషీలో గానీ, నా వద్ద గానీ ఏ విధమైన కేసూ లేదు. ఈ నాలుగు డిపార్టుమెంట్సూ ప్రాసెస్ అవుతున్నాయి. ఇవి కాకుండా రిపోర్టులైతే ఏ.సీ.బీ. నుంచి ఇప్పుడు వచ్చినవి 17 ఉన్నాయి. అందులో 10 ఐఎఎస్, 5 ఐఎఫ్ఎస్, 2 ఐపిఎస్, మొత్తం 17 వచ్చాయి. అదే విధంగా the number of cases in which reports received from A.C.B. -- 17 ఐఎఎస్, 16 ఐఎఫ్ఎస్, 5 ఐపిఎస్‌లు. నెంబరాఫ్ కేసులు యాక్షన్ ఇనీషియేట్ చేసినవి, 11 ఐఎఎస్, 7 ఐఎఫ్ఎస్, 1 ఐపిఎస్, మొత్తం 19. ఇతర యాక్షన్స్ తీసుకున్నవి మొత్తం 6 ఐఎఎస్, 9 ఐఎఫ్ఎస్, 4 ఐపిఎస్. The number of cases in which final orders issued during 2002–03లో మొత్తం చూస్తే 5 ఐఎఎస్, 4 ఐఎఫ్ఎస్, 2 ఐపిఎస్. The cases in which final orders are to be issued 12 ఐఎఎస్, 12 ఐఎఫ్ఎస్, 3 ఐపిఎస్.

ఈ విధంగా ఎప్పటికపుడు అన్నీ ప్రాసెస్ చేస్తున్నాము. ఇవన్నీ లాజికల్‌గా కంక్లూడ్‌కు తీసుకుపోతున్నాము. ఎవరినీ కూడా ఇక్కడ షీల్డ్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ లు ఎవరు కరెప్టెడ్ అయినా యాక్షను

తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒకసారి, కేసులను మీరు చూసినట్లయితే ఎసిబి లో డ్రాఫ్ట్ కేసులు ఈ సంవత్సరం 264 వచ్చాయి. ఎసెట్స్ కేసులు 55. ప్రీవియెస్ సంవత్సరాలకు కలిపి చూస్తే ఈ సంవత్సరం ఈ కేసులు పెరిగాయి. క్రిమినల్ మిస్‌కాండక్టు 25, సర్‌ప్రైయిజ్ చెక్స్ 49, ఎసెట్స్ అసెటాచెడ్ వచ్చి రూ.34 కోట్ల 62 లక్షల 65 వేలు. సెంబరాఫ్ ఎంక్వయిరీస్ ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ అయినవి 635.

SRI ASADUDDIN OWAISI: Action has not been taken even on a single I.A.S., officer.

SRI N. CHANDRABABU NAIDU: I have given the details of all the I.A.S., I.F.S., and I.P.S., Officers. అవి ఇంతకు ముందు ఇచ్చాను. అదే విధంగా సెంబరాఫ్ ఎంక్వయిరీస్ ఇన్వెస్టిగేషన్ కంప్లీటెడ్ 635. ఛార్జిషీట్స్ ఫైల్డ్ ఇన్ ఎసిబి కోర్టు 148. కన్విక్షన్స్ 38. పర్సంటాఫ్ కన్విక్షన్ 53.52 శాతం. నేను గర్వకారణమని చెప్పగలుగుతున్నాను. భారతదేశంలో ఉండే అన్ని ఎసిబి కోర్టుల కంటే ఆంధ్రప్రదేశ్‌లో కన్విక్షన్సు రేటు అత్యధికంగా ఉంది. అది 53.52 శాతం అని గర్వంగా చెబుతున్నాను. This is our commitment and this is our determination. అదే విధంగా dismissals from services 16. Punishment by disciplinary authorities 47. Number of Gazetted Officers booked 194. Number of Non-Gazetted Officers booked 253. The number of corporate employees employed in private service 39. ఇదే కాకుండా, ఈరోజు ఇంకో పక్కన ఇప్పటికే శర్మారావును సస్పెండు చేశాము. అదే విధంగా ఎ.పి. రావు ను సర్వీసు నుంచి రిమూవల్ చేయవలసిందిగా ఢిల్లీకి పంపిస్తే, వాళ్లు యాక్సెప్ట్ చేయకుండా మళ్లీ పంపించారు. ఆర్.ఎస్. గోయల్, అదే విధంగా మధుసూదన్ రెడ్డి, సునీల్ ఖత్రి, ఎ.కె. శర్మ వంటి ఆఫీసర్సును పోస్టింగ్సు ఇవ్వకుండా వారగా పెట్టాము. ఈరోజు ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్సును మనం సస్పెండ్ చేసినా, గవర్నమెంటాఫ్ ఇండియా యాక్షను తీసుకోవాలి. ఆ విధంగా ఎప్పటికప్పుడు యాక్షను తీసుకుంటున్నాము. ఐఎఫ్ఎస్ ఆఫీసర్లలో సుందరవదన, కె. సుబ్బారావులను సస్పెండ్ చేసిన కేసులున్నాయి. ఈ విధంగా ఆలోచిస్తే ఈ రోజు ఐఎఫ్ఎస్ లలో రమణమూర్తి, అదే విధంగా కిషన్, సుబ్బారావులను సస్పెండ్ చేశాము. అలాగే సుఖేందర్‌రెడ్డి, ఐఎఎస్ ఆఫీసరును సస్పెండ్ చేశాము.

ఈ సందర్భంగా మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. గవర్నమెంట్ ఎంత ఫర్మ్‌గా ఉందో తెలుస్తోంది. ఇటీవల స్కాలర్‌షిప్స్ స్కాం వచ్చింది. అందులో పర్సనల్‌గా ఫాలో అప్ చేశాను. గవర్నమెంటు చాలా ఫర్మ్‌గా యాక్షను తీసుకున్నాము. గవర్నమెంటు చూస్తే స్కాలర్‌షిప్ స్కాంలో 39 మందిని, నలుగురు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారి మీద యాక్షను తీసుకున్నాం.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- మేము అడిగితే డిసెలవ్ చేశారు. How can the Chief Minister say all these things?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- మీరు వద్దంటే చెప్పను. మా అవసరానికి చెప్పలేదు. మీరడిగేరు కాబట్టి చెప్పాను కానీ ఇంకోటి కాదు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకరు గారూ, నేను సి.ఎం. ఆఫీసులో సిఎం రిలీఫ్ ఫండ్ గురించి చెప్పబోతే మీరంతా అడ్డుపడ్డారు. ఇప్పుడు దీనికి, సబ్జెక్టుకి సంబంధం ఏమిటి? ఇప్పుడు సబ్జెక్టు ఐఎఎస్ ఆఫీసర్లు అర్జునరావు, సతీష్ చంద్రలకు సంబంధించినది.

ఛైర్మన్ :- నేను చెబుతాను, I am going to tell you as to why Chief Minister Garu is allowed. సిఎం ఆ స్టేట్‌మెంటిచ్చారు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- ఆయన ఫ్లోర్ లీడరు. గౌరవం ఉంది. కాని నేననేది, కొంచెం సబ్జెక్టుకు పరిమితమై చెప్పాలి. దీనిలో మేము వారిని అడిగేము. మాకు అనుమానాలున్నాయి. మేము అర్జునరావుని, సతీష్ చంద్రని, ఎవరినీ సపోర్టు చేయలేదు. మేమన్నది, మీరు తీసుకున్న నిర్ణయాల మీద అనుమానాలున్నాయి కాబట్టి, ఇద్దరి మీద ఎసిబి ఎంక్వయిరీ వేయండి . లేదంటే హౌస్ కమిటీ వేయండి. లేదా ఫైల్సన్నీ మీ వద్దకు తీసుకువచ్చి పెట్టమనండి , మేము చూస్తామన్నాము. నేను చెప్పేది ఏమిటంటే, ముఖ్యమంత్రి గారూ, నేనేమీ సపోర్టు చేయాలని కాదు, వ్యతిరేకించాలని కాదు. నేను ఎప్పుడూ ఎవరినీ సపోర్టు చేసే వ్యక్తిని కూడా కాదు. మీరేమన్నారంటే, అప్పటికప్పుడు రాత్రికి రాత్రి ఇవ్వవలసిన అవసరం ఏమిటి అన్నారు. ఈ ఫైల్సు ఎప్పటి నుంచి పెండింగులో ఉన్నాయి? మీరు కరెక్టుగా మైల్‌స్టోన్సు చెబుతున్నారు. అందువల్ల మీరు చెప్పేదాని మీద ఎందుకో ఒకరి మీద ప్రెజుడైజ్ అయి, ఒకరిని సపోర్టు చేస్తున్నట్లు కనబడుతున్నది. కాబట్టి దీనికి పరిమితమై సమాధానం చెప్పండి . మాకెందుకదంతా? హౌస్ కమిటీ వేస్తామంటే వేయండి. లేదంటే లేదనండి. ఇద్దరి మీద ఎసిబి వేస్తారా లేదా? బీజేపీ నాయకుడు, మజ్లిస్ నాయకుడు, సిపిఎం నాయకుడూ అందరం అడిగింది అదే.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇప్పుడు గవర్నమెంటు కరప్షను మీద ఎంత ఫర్మ్‌గా ఉన్నామో చెప్పడానికి చెప్పాను. మీ కోసమే కాదు మొత్తం రాష్ట్ర ప్రజానీకం కూడా చూస్తున్నారు. ఒక సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో 16 మంది ఉంటే ఇప్పటికే 11 మందిని డిస్‌మిస్ చేశాము. గతంలో ఏ ఎలిగేషన్సు వచ్చినా సర్వీసు నుంచి డిస్‌మిస్ చేసింది ఎప్పుడూ లేదు. అలా 16 మందిలో 11 మందిని డిస్‌మిస్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. అలాగే, ఈ రోజు ఇద్దరి పెన్షన్సు విత్‌డ్రా చేశాము. నలుగురి పై కేసులు పెట్టాము. ఇంకో 5 మందిని డిస్‌మిస్ చేయబోతున్నాము. అంటే సోషల్ వెల్ఫేర్ స్కాంలో 16 మందిని డిస్‌మిస్ చేస్తున్నాము. ఆ విధంగా ఫర్మ్‌గా యాక్షను తీసుకున్నాము. ఈ కేసులో కూడా ..

శ్రీ ఎన్. కిరణకుమార్ రెడ్డి (వాయల్పాడు) :- ఎప్పుడు డిస్‌మిస్ చేశారు? చేశారా చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఈ రోజు మీరు చూస్తే, అన్ని లాబీస్ అపోజ్ చేస్తున్నాయి. కావాలని జరుగుతున్నాయని, మోటివేట్ ఎట్రిబ్యూట్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇంతకు ముందు ఆ లాబీలతో ఒకప్పుడు పనిచేశాయేమో గాని, ఇప్పుడు కులాలు గానీ, లాబీలు గానీ ఎక్కడా పని చేసే అవకాశం లేదు. అలాంటి వాటికి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టాము. ఏదైనా లాబీలు ఉంటే, గ్రూపులు మీ వద్ద ఉండి చేసుకున్నారేమో గాని, ఇప్పుడా సమస్య రెయిజ్ కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ఇక్కడ మాట్లాడుతూ వుంటే, ఇది ముఖ్యమంత్రి గారు రిలీజు చేశారా, చేయమన్నారా? సతీష్ గారు చేశారా? వారిద్దరికీ కోపంగా ఉందా అని అడిగేరు.

మ.12.40

అలాంటి పరిస్థితి మాకు రాలేదు. ఏదైనా వుంటే మీరే పేపర్లో రాయించి మరుసటి రోజు వచ్చి ఇక్కడ గొడవచేసే పరిస్థితి కూడా వస్తావుంది. నేను ఒక పద్ధతి పెట్టుకున్నాను. ఏ ఆర్టికల్ అయినాసరే వస్తే న్యాయం వుంటే యాక్షన్ తీసుకుంటాను న్యాయం లేకపోతే ఇగ్నోర్ చేస్తున్నాము తప్ప ఇంకొకటి కాదు. ఎవరు ఏమి రాసినా కూడా దాంట్లో వాస్తవాలు వుంటే మాత్రం వెరిఫై చేస్తున్నాము వెంటనే యాక్షన్ తీసుకుంటున్నాము. సెన్సిటివ్‌గా ఇష్యూస్ వచ్చినా సరే వెరిఫై చేస్తున్నాము. అది కూడా

ప్రజల కోసం సోర్సు న్యూస్ పేపర్లే కాకుండా అనేక విధాలుగా సమాచారం తెప్పించుకొని మెరుగైన పరిపాలన ఇవ్వాలని ఆలోచిస్తున్నాను. ఒకరు ఇద్దరు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. లాంగెస్ట్ సర్వింగ్ చీఫ్ మినిష్టర్ అది వాస్తవం . స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంకొక నెల అయితే ఎక్కువ కాలం ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అవకాశాన్ని ఈ ప్రజలు నాకు ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రజలు ఎందుకు గుర్తు పెట్టుకున్నారు అంటే కాంగ్రేస్‌కంటే అన్నీ విధాల మెరుగైన ప్రభుత్వాన్ని ఇచ్చాము. నీతివంతమైన ప్రభుత్వాన్ని ఇస్తున్నాము కాబట్టి ప్రజలు మాకు ఓట్లు వేసే పరిస్థితులో ఉన్నారు.

(అంతరాయం)

ఇద్దరు వ్యక్తులను మీరు కంపేర్ చేస్తూ మాట్లాడారు. నిన్ననే ఫైల్ తెప్పించాను మొత్తం స్టే చేయమన్నాము. స్టే చేయమని ఫైల్ తెప్పిస్తే దాని తరువాత ఇవి అన్నీ వస్తున్నాయని కౌంటర్ డిఫెన్సు కోసం నా పేషీ మీదనే ఎలాంటి అవకాశాలు లేని ఆరోపణలు చేశారు. ఆధారం లేని ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణ కూడా తీసుకొని మీరు చెబుతున్నారు అంటే మీ దివాలాకోరుతనం.

(అంతరాయం)

DR. M.V. MYSOORA REDDY: (Addressing Hon'ble Chief Minister) You speak through the chair. You cannot speak like that. It is highly deplorable.

CHAIRMAN: Please resume your seat. I will give you a chance later. The Hon'ble Chief Minister is on his legs.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: సిఎంఆర్‌ఎఫ్‌లో అవినీతి జరిగిందని నా నోటీసుకు వస్తే మా పేషీలో వుండే వెంకట్రాముడ్ని, ఆర్.ఎం .ఎస్.రాజు ఇద్దరిని సస్పెండు చేయడమే కాకుండా ప్రాసిక్యూషన్ కోసం పోలీసులకు కూడా అప్పచెప్పి యాక్షన్ తీసుకున్నాము. ఈ కేసులో పిఆర్ఓ రాఘవేంద్రరావు ఇన్‌వాల్వ్ అయినాడు అంటే అతన్ని సర్వీస్ నుంచి డిస్‌మిస్ చేశామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా వాళ్ల అందరిపైన యాక్షన్ తీసుకున్నాము. సి.ఎం .గారి పేషీ మీదనే ఏదో బురద చల్లితే అంటుకుంటుదని ఉద్దేశ్యంతో మీరు వుంటే నేను అంత కంటే కూడా ఏమి చెప్పలేను. భూతద్దం పెట్టుకొని చూస్తున్నామని చెబుతున్నారు. ప్రతిపక్ష నాయకులు ఆలోచించుకోవాలి, ఎవరు ఎవర్ని సపోర్టు చేసే విధంగా మాట్లాడుతున్నారో ఆలోచించుకోవాలి. ఇలాంటి అవినీతి కేసులు, కులాల్ని తేవడం, మతాల్ని తేవడం,ప్రాంతాల్ని తేవడం, బలహీన పర్చడం అవినీతిని డైరక్టుగా, ఇన్‌డైరక్టుగా ప్రోత్సహించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రజలు మనల్ని స్పేర్‌చేసే పరిస్థితులలో ఉండరు. దీని కంటే కూడా మీరు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. విశాఖపట్టణంలో ల్యాండ్ గురించి కాంగ్రెస్ వాళ్లతో మాట్లాడాను అక్కడ మేయర్‌తో మాట్లాడాను అందరితో డిస్‌కస్ చేస్తున్నాము. విశాఖపట్టణం నగరం అభివృద్ది కావడానికి ఈ ల్యాండ్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తూ ఉంటే, ముఖ్యమంత్రిగారిపైనే ఆరోపణ చేస్తున్నాము, ఈ ల్యాండ్ వేరే వాళ్లకి ఇస్తామని మాట్లాడుతూ ఉంటే నాకు అనిపిస్తూ ఉంది, మీకు ఆ అలవాటు వుంది కాబట్టే మీరు ఆవిధంగా మాట్లాడితే నేను ఏమి చేయలేను. ప్రజలకు నాకు ఇచ్చిన అవకాశానికి వారికి నేను హామీ ఇస్తున్నాను. మీరు ఎన్ని మాట్లాడినా న్యాయం చేస్తాను తప్ప, ఈ సీట్లో కూర్చున్నంతవరకు అన్యాయం చేసే సమస్యే లేదు. ఈ రాష్ట్ర ఆస్థులను ప్రొటెక్ట్ చేస్తాను, అవినీతిపరులపైన యాక్షన్ తీసుకుంటాము ఆ విధంగా ముందుకు పోతున్నామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఇంద్రసేనారెడ్డిగారు కొన్ని పాయింట్స్‌చెప్పారు చాలా సంతోషం . వారు ఈ విషయం నిన్న పెట్టి వుంటే బాగుండేదని అన్నారు. మేము రిపోర్టు రాగానే కొంత సమాచారం వచ్చింది. నాకు సమాచారం వస్తూనే జి.ఓ.లు వచ్చాయి నేను ఫైల్సు కూడా వెరిఫై చేయాలి, పొసెషన్ తీసుకొని మళ్లీ ప్రాబ్లమ్స్ వస్తున్నాయనే ఉద్దే శ్యంతో వెంటనే స్టేచేశాను. స్టే చేసిన తరువాత ఫైలు తెప్పించి లీగల్ ఎగ్జామినేషన్ చేశాము. లీగల్ ఎగ్జామినేషన్ చేసిన తరువాత దీంట్లో కొంతవరకు ఇర్రెగ్యులారిటిస్ జరిగాయని ఉద్దేశ్యంతో నిన్న సాయంత్రం ఎసిబికి

రిఫర్‌చేశాము తప్ప ఇంకొకటి కాదు. థరోగా ఒకసారి చూడకపోతే బాగుండదని నిన్న సాయంత్రం ఎసిబికి పంపించాము. నిన్న మార్నింగ్ మీరు అడిగినప్పుడు చెప్పాలని అనుకున్నాము. ఈ సంగతి చెప్పాలని అనుకుంటే మనం అంతా విషయం చూశాము. కాబట్టి సమయం రాలేదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. కొంతమంది అవినీతి పరులు ఉన్నారు. రిటైర్ అయిన వాళ్ల అందరు అవినీతిపరులని నేను అనను, చాలామంది ప్రభుత్వ ఆస్థులను కాపాడుతున్నారు, నీతి నిజాయితీగా వుంటున్నారు. దానిని కూడా మనం మర్చిపోలేము. అందరిని ఒకే పద్ధతిలో తీసుకొనిపోలేము. నాకు తెలుసు కొంతమంది ఆఫీసర్లు కంటెమ్ట్ వచ్చినా గట్టిగా వుండి అవసరం అయితే కన్‌విక్షన్ వచ్చినా ఫర్వా లేదని చెప్పి ధైర్యంగా పోరాడి చాలా ఆస్థులు కాపాడిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా మర్చిపోలేము. ఒకరు, ఇద్దరు అవినీతిపరులు ఉన్నారు, వారితోకూడా సమస్య వుంది. ఎక్కడ పోస్టింగ్‌లు ఇచ్చినా అక్కడికి పోయి లేనిపోని సమస్యలు తెస్తున్నారు. దానిని కూడా మనం ఆలోచించుకొని యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. రిటైర్‌మెంట్ ముందు ఇస్తే కొన్ని సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. అది కూడా మనం ఆలోచించాలి. పాలసీలో పోయేది ప్రమోషన్సు కాని ఇవి అన్ని కూడా లాస్ట్‌లో కూడా వస్తున్నాయి అయినా ఏ విధంగా కాపాడుకోవాలో కాపాడుకోవలసిన అవసరం వుంది. ఒవైసీగారు అడ్మినిస్ట్రేషన్ గురించి నాకు చెప్పారు. హైద్రాబాదు అన్ని సీట్లలో ఇంత మెజారిటితో మేము గెల్చాము అంటే నా అడ్మినిస్ట్రేన్ బాగుందనే ఉద్దేశ్యంతోనే హైద్రాబాదు మొత్తం ఓట్లు వేశారు. 5 సంవత్సరాల తరువాత మళ్లీ 40,50,60 వేల ఓట్లతో ప్రజలు గెలిపించారు అంటే అడ్మినిస్ట్రేషన్ విషయంలో ఒవైసీగారూ, మీ దగ్గర నుంచి నేను నేర్చుకోవలసిన అవసరం లేదని అనుకుంటున్నాను. దయచేసి గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. నేను కలెక్టర్స్‌తో మాట్లాడుతున్నానంటే మా మినిస్టర్స్‌ను బలహీనపర్చడానికి కాదు .

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: It is not my view. They are the views expressed your own Ms.L.A.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇదే హౌస్‌లో మా మినిస్టర్స్‌కు జిల్లాలో డబ్బులు శాంక్షన్ చేసేందుకు, ఇంకా కొన్ని ఎగ్జిక్యూటివ్ పవర్సు ఇస్తే మినిస్టర్స్‌కు ఏ విధంగా ఇచ్చారని ఇక్కడే మీరు అడిగారు. ఆ విషయం మీరు మర్చిపోయారా? మీరు తప్పకుండా ఒకటి గుర్తుపెట్టుకోండి, మా మినిష్టర్సు – It is political administration and it is not bureacratic administration. అధికార యంత్రాంగంతో పనిచేయించాలి. మా మంత్రులను తప్పకుండా బలపరుస్తాము. ఆ విధంగా రాష్ట్రంలో పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తాము తప్ప ఇంకొకటి కాదు. ఇంకా గట్టిగా చప్పట్లు కొట్టండి చిన్నారెడ్డిగారు, తప్పకుండా జనార్ధనరెడ్డిగారు నీ విషయం చూసుకుంటారు కాని అడ్మినిస్ట్రేషన్ విషయంలో మీకు బాధలేదని మీకు తెలియచేసుకుంటున్నాను. అడ్మినిస్ట్రేషన్ ఆ జిల్లాలో ఏమి చేయాలో ఆయన చేస్తారు. ఒవైసీగారికి పోలీసు వ్యవస్థ మీద చాలా కోపం వుంది, ఎందుకువుందో వారికే తెలియాలి నాకు తెలియదు. అందువల్ల పోలీస్ వ్యవస్థ మీద పడుతున్నారు. దాని గురించి నేను మాట్లాడను. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌చేశాము, నాకు చాలా సంతోషం . రాయలసీమ ఫ్యాక్షన్స్ చూపించాము, రాయలసీమ ఫ్యాక్షన్సు కంటే ఆఫీసర్లు ఎక్కువ అయిపోయారని మాట్లాడుతున్నారు. ఆ పరిస్థితి రానీయం . తప్పకుండా రాయలసీమలో ఫ్యాక్షన్సు వుండవు. ఆఫీసర్స్ ఎక్కువ వుండే అవకాశం లేదు. మెర్సిలెస్‌గా రెండూ కూడా డీల్ చేస్తామని ఒవైసీ గారికి నేను హామీ ఇస్తున్నాము. నరసింహయ్యగారు మామూలుగా ఏమి చెప్పాలో అవే చెబుతున్నారు. డెమొక్రసీలో ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ప్రెస్‌లో మంచివి వస్తే తప్పకుండా చేస్తాము. వారు రాసేటువంటివి అన్నీ వాస్తవాలు కాదు. మీరందరు అడిగారు, ఈరోజు మా మినిష్టర్‌గారు కూడా నాకు చెప్పారు. వారే క్లారిఫికేషన్ ఇస్తారు. నిన్న పేపర్లో ఒక ఫోటో వేసి వారి మీద ఆర్టికల్‌రాస్తే ఈ రోజు రిజాయండర్ పంపిస్తే అది మాత్రం చెప్పకుండా ఇక్కడ అది ఇది చేశారు. ఆ భూమి దగ్గరకి మీరు ఒకసారి పోయిరండి,

ఆ భూమిలో స్ట్రక్చర్స్ ఉంటే మీరు చెప్పండి, ఈ రోజు మధ్యాహ్నం మీరుఅంతా పోయి చూసుకొని వచ్చి తరువాత మీరు రియాక్టు కండి. ఏ పేపరు అని కాదు ఎక్కడ వాస్తవాలు వచ్చినా, ఎవరు చెప్పినా విని కరెక్టు చేస్తున్నామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను.

మ.12.50

వాస్తవాలు ఎక్కడ వచ్చినా , ఏ పేపర్‌లో వచ్చినా, ఎవరు చెప్పినా కరెక్ట్ చేస్తున్నాము. అదే మాదిరిగా నర్సింహరావుగారి చిట్‌ఫండ్ గురించి మాట్లాడారు. ఎవరి మీద అనుమానం ఉన్నా ఇమ్మీడియట్‌గా పంపిస్తున్నాము. నేను అందరి పైనా ఆధారపడి పనులు చేయించుకోవాలి. ఎవరైనా సరిగా పనులు చేయకుంటే యాక్షన్ తీసుకుంటున్నాము. నేను గ్రామ గ్రామం తిరుగుతున్నాను. ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుంటున్నాను. ప్రజలు మీ మాట వినే పరిస్థితి లేదు. దీని గురించి నర్సింహయ్యగారు చాలా బాధపడుతున్నారు. మేము టీమ్‌గా కలిసి పని చేస్తున్నాము. మిమ్ములను ఏ విధంగా కంట్రోల్ చేయాలో ఆ విధంగా పొలిటికల్‌గా కంట్రోల్ చేస్తాము తప్ప ఇంకొకటి కాదు. ఏ గవర్నమెంట్‌లో అయినా కొన్ని పద్ధతులుంటాయి. ప్రభుత్వాన్ని ఏ విధంగా రన్ చేయాలనే విషయంలో కొన్ని పద్ధతులు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీకి, కమ్యూనిస్టు పార్టీకి కొన్ని పద్ధతులున్నాయి. మా పద్ధతి ప్రకారం మేము ముందుకుపోతున్నాము. లాబీస్ జరుగుతున్నాయి, ప్రమోషన్సు అంటున్నారు. మాకు తెలిసినంత వరకు ఎక్కడ అవినీతి ఉన్నా యాక్షన్ తీసుకుంటున్నాము. ఎవరినీ స్పేర్ చేసే పరిస్థితి లేదు. అవినీతి మీద పోరాడాలంటే ఎన్ని అడ్డంకులు, ఎన్ని సమస్యలు వస్తాయో అనేదానికి ఇది ఒక ఉదాహరణ. రాజకీయంగా స్టాండ్ తీసుకొని బురద చల్లే కార్యక్రమానికి ఇదొక ఉదాహరణ. ఇవన్నీ ఏ మాత్రం గెలవవు. వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడితే ప్రజలలో చులకన అవుతారే తప్ప ఇంకొకటి కాదని తెలియచేస్తున్నాను. ఇలాంటి హర్డిల్సు ఎన్ని క్రియేట్ చేసినా అధిగమిస్తామని తెలియచేస్తున్నాను. న్యాయం కోసం ఆలోచించే వారు, అవినీతి పోవాలని కోరుకునే వ్యక్తులు, మంచి ఆలోచనలు చేసే ప్రజలు మేము చేసే పనులను అభినందించి, హర్షిస్తారని తెలియచేస్తున్నాను. ఈ కేసును ఏ విధంగా ట్విస్టు చేయాలి, వాస్తవాలను ఏవిధంగా వక్రీకరించి చెప్పాలని ప్రయత్నిస్తున్నారు. నాకు కొన్ని ఫాక్ట్స్, కొన్ని వాయిలేషన్సు వచ్చాయి. ఎసిబికి రిఫర్ చేశాను. వారు చేసిన ఆరోపణల పైన కూడా ఎంక్వైరీ చేయమనే పరిస్థితి వచ్చిందంటే చాలా బాధాకరము. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాము. దీనిపై కావాలని బురద చల్లితే మేము చేయగలిగింది ఏమి లేదు. నా పేషీలో కాని , ఎక్కడైనా కాని నీతి వంతమైన ప్రభుత్వం ఇవ్వడానికి నేను ఉన్నాను. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటాను. ఫైనల్‌గా విక్టరీ మాదే తప్ప ఇంకొకటి కాదు.

(అంతరాయం )

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి: అధ్యక్షా , ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద మాట్లాడుతున్నాము. ఈ సబ్జెక్ట్ ముగిసిన తరువాత మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. మేమెవరికీ వత్తాసు పలకలేదు. ముఖ్యమంత్రిగారు రాజ్యమేలుతుంటే వద్దనలేదు. వారు తీసుకున్న నిర్ణయం మీద కాంగ్రెసు పార్టీ నుండి నేను మాట్లాడుతున్నాను. బిజెపి నుండి కాని, మజ్లిస్ నుండి కాని, సిపిఎమ్ నుండి కాని మేమెవరమూ లేవనెత్తిన విషయాలు కావు. ప్రభుత్వం క్రింద ఉన్న యంత్రాంగం ,వారు ఉల్లంఘించిన నిబంధనల గురించి పత్రికలకు ఎక్కారు. తరువాత ఇలా ఉన్నాయి అని అన్నాము. దానికి సపోర్టు పలికినట్టు, అవినీతిని ప్రోత్సహిస్తున్నట్టు మాట్లాడుతున్నారు. అవినీతిని పోగొట్టాలంటే మీరు అడ్డం పడుతున్నారంటే ఎలా? అది బాషా? బాషకు పట్టిన పీడా? మాకు ఫ్లోర్ లీడర్ మీద అత్యంత గౌరవం ఉంది. ల్యాండ్స్ అలాట్ విషయంలో మేము కరక్ట్ అని చెప్పము. తప్పు అని చెప్పము. దీనిలో చాలా అనుమానాలున్నాయి. ఒకరికొకరు ఆరోపణలు చేసుకున్నారు. అందుకని మేము మీ దృష్టికి తెచ్చాము. మీరు నిప్పులాగే ఉన్నారు. నేను ముందుకు పోతుంటే మీరు అడ్డం పడుతున్నారంటే ఎలా? వేలు పైకెత్తి చూపించి చెప్పడ ం దుష్ట సంప్రదాయం . అదేమి పద్ధతి? ఆ విధంగా ఎవరిని బెదిరిస్తున్నట్టు? అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తారనా? ఫ్లోర్ లీడర్ శాసనసభలో మాట్లాడే తీరు అదా? ఎవరేమన్నారు? ఆయన డబ్బులు

తీసుకున్నారని కాని, అవినీతి చేశాడని కాని, సూట్‌కేసులు తీసుకున్నారని కాని మేము అనలేదు. కాంగ్రెసు నుండి అక్కడికి వెళ్లి అధికారం తీసుకుని మమ్మల్ని అంటే ఎలా? ప్రజలంతా చూస్తున్నారు. ఇద్దరు అధికారులకు సంబంధించిన సమస్య. ప్రభుత్వ యంత్రాంగంలో గొడవలు జరుగుతున్నాయి. మీరు వత్తాసు పలికారని చెప్పలేదు. అనుమానాలు వస్తాయి. ఇంకొక నెల పాలిస్తే అందరి కంటే ఎక్కువ కాలం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నట్లు అవుతుంది.

(అంతరాయం)

దండం పెట్టమంటారా? మీరు అవినీతిని చీల్చి చెండాడుతానంటే హౌస్ కమిటీ అడ్డం పడుతుందా? ఇద్దరి మీద ఎసిబిని వేసి నీతి ఉందని నిరూపించండి. హౌస్ మీద కాన్ఫిడెన్సు లేదా? హౌస్ కమిటీ వేస్తే అవినీతి పెరుగుతుందా? తగ్గుతుందా? మీరు చెప్పే దాని మీద అనుమానం ఉంది. ఈ కేసులో ఎన్ని స్టేజెస్ ఉన్నాయి? హౌస్ కమిటీ వేస్తే పారదర్శకత నిరూపితం అవుతుంది. వేలు చూపించడం సాంప్రదాయం కాదు. నా వైపు చూపిస్తూ మాట్లాడితే నేను ఒప్పుకునే వ్యక్తిని కాదు.

SRI ASADUDDIN OWAISI: Sir, for the first time I am seeing that the Hon'ble Chief Minister is so angry. Normally he controls himself.

Anyway, the point is that he has referred the case of Sri Arjuna Rao to the ACB. Our simple request is that he may refer the case of Sri Satish Chandra also to the ACB. The Chief Minister cannot be the Prosecutor. He cannot be the Judge. He cannot decide based on facts. He cannot say that he is satisfied that there is a corruption charge against X and that there is not a charge against Y and therefore he would not refer. I request him to refer both the cases.

The second point is that he said that he is the longest serving Chief Minister. I would like to remind him that the mistakes that were committed by Congress Government are being repeated by him. He has to reform himself. He is claiming that he is the longest serving Chief Minister. But I am telling that he has institutionalised corruption.

Thirdly, I am not against Police Department per se. But they are rotten people. He has appointed Sri P.Ramulu as DG & IG.

He says that he is the only virtuous person and that his Party is full of virtuous people whereas we are not. OK. Fine. They are all Heros. We are all Zeros. Let him refer both the cases to ACB. Has he permitted to prosecute even a single IAS or IPS officer? Has he at least suspended even one IAS Officer? He mentioned some names of IAS and IPS Officers. 95% of them belong to Weaker Sections. What about higher Caste people? Are they not corrupt?
మ.1.00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ఇందులో ఎవరినో ఏదో తప్పు పట్టాలనో లేక ముఖ్యమంత్రి గారిని తప్పు పట్టాలనో లేక ఎవరినో నిందించాలన్న ఆలోచన మాకు అప్పుడూ లేదు, ఇప్పుడూ లేదు.ఆ ఉద్దేశంతో మేము మాట్లాడడం లేదు. కాని వున్న విషయాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడతారు? ఎవరైనా తప్పు చేసినప్పుడు equality before law అన్నట్లు they should be prosecuted equally అని చెబుతున్నాను తప్ప వేరే ఉద్దేశం కాదు. మీరు మీ పద్ధతుల ప్రకారం రాజకీయాల్లో వుంటారు. మేము మా పద్ధతుల ప్రకారం రాజకీయాల్లో వుంటాము. మీ వెనకాల కూర్చొని బల్లలు కొట్టినట్లు మమ్మల్ని కొట్టమంటే ఎలా? జరిగిన విషయాల ప్రకారం వేలాది ఎకరాలు అన్యాక్రాంతమై కోట్లాది రూపాయలు చేతులు మారాయని మేము గతంలో అనేక పర్యాయాలు ఎన్నో ఫిర్యాదులు చేసినా మీ చర్య ఏమిటి? మీరు సక్రమమైన పరిపాలన చేయాలని అందరమూ కోరుకుంటాం . రాజకీయాలలోకి వచ్చినపుడు రాజకీయాలు మాట్లాడుతాం, మీరు అన్ని రకాలుగా ముందుకు పోతున్నామంటే మంచిదే. మిమ్ములను ఎవరు ముందుకు పోకుండా అడ్డుకుంటున్నారు? జరిగిన తీరులో equality before

law, equal opportunity for all అనే విషయాలపై సమ దృష్టి పెట్టమంటున్నాము. సమదృష్టితో చూడమంటున్నాము. మాకు ఏ ఒక్కరిపైనా ప్రేమ గాని కోపం గాని లేవు. మేము చెబుతున్న దాన్ని రిసీవ్ చేసుకోగలిగితే సంతోషిస్తాం. హౌస్ కమిటీ వేయడం వల్ల అన్ని విషయాలను పరిశీలించే అవకాశం ఏర్పడుతుంది. మీకు మీరే సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడమేమిటి? ఎవరికి వారే సెల్ఫ్ సర్టిఫికేషన్ చేసుకుంటే సరిపోతుందా? కాబట్టి ఇందులో వాస్తవ విషయాలు బయటికి రావాలంటే హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మనం ఇక్కడ రాజకీయ పార్టీల సభ్యులుగా, గౌరవ శాసనసభ్యులుగా అందరమూ ఆలోచించుకోవాలి. ఈ ఇష్యూ ఏవిధంగా వచ్చిందో మొత్తం చెప్పాను. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ విషయంపై నేను న్యాయం చేయవలసిన అవసరం వుంది. ఆ బాధ్యత నాపైన వుంది. మీరు చెప్పే సమాచారంలో వాస్తవం వుంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుని ముందుకు వెళతాం. అంతే కాని హౌస్ కమిటీ వేయమని కోరడమే మీ స్టాండ్ అయితే నాకు బాధ లేదు. మీరు ప్రజల వద్దకు వెళ్లండి, మేము ప్రజల వద్దకు వెళతాము. చివరికి ప్రజలే నిర్ణయం తీసుకుంటారు. అధ్యక్షా, ముఖ్యంగా రెండు, మూడు విషయాల గురించి అడిగారు. సిఎంఆర్ఎఫ్ విషయంలో నా పేషీకి సంబంధించిన ఇద్దరిపై ఇదే రకమైన ఆరోపణలు వస్తే ఆ ఇద్దరిని పోలీసులకు అప్పజెప్పడం జరిగింది. ఇద్దరినీ ప్రాసిక్యూట్ చేశాం . ఒకరిని డిస్‌మిస్ చేశాం. ఆ విధంగా చాలా ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోవడం జరిగింది. నా ఆఫీసులో జరిగినా సరే, బయట జరిగినా సరే ఇలాంటి అవినీతి పనులను ఏవిధంగా కంట్రోల్ చేయాలో ఆ ప్రకారం పని చేయవలసిన అవసరం వుంది. అవినీతిని ఏవిధంగా కంట్రోల్ చేయాలో ఆవిధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. ఈరోజు అవినీతి అనేది ఒక బలహీనతగా మారింది. చైనాలో అవినీతి చేస్తే పబ్లిక్ రోడ్స్‌పైన ఉరితీసే పరిస్థితి వుంది. అయినా అక్కడ పూర్తిగా తగ్గిందని అనడం లేదు. కాని ఇంకా ఫైట్ చేస్తున్నారు. మనం కూడా అవినీతిపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. ఎవరిపైన అయితే ఆరోపణలు వచ్చాయో, నేను స్టే చేసి అక్కడ నుంచి ఎసిబి కి రెఫర్ చేస్తాననే భయంతో నా పేషీ పైనే వారు ఆరోపణలు చేశారు. ఈ సిఎంఆర్ఎఫ్ విషయంలో ఇంతకు ముందే చెప్పాను. ఇక రెండోది, ల్యాండ్ విషయం గురించి ఆరోజే ఎండోమెంట్ కమిషనర్‌కు అఫిడవిట్ పంపించాం . మూడవది, విశాఖపట్నం ల్యాండ్ అక్కడే వుంది. నేను యాక్షన్ తీసుకుంటాననే భయంతో కౌంటర్ అలిగేషన్ పెడితే దానికి మీరు సపోర్టు చేసే పరిస్థితి వస్తే ఈ రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్‌ను సక్రమంగా పని చేయించాలనిఅనుకుంటున్నారా, లేక అవినీతి పరులకు సహకరించాలను కుంటున్నారా? హౌస్ కమిటీ వేయాలంటున్నారు, హౌస్ కమిటి ఏం చేస్తుంది? ఎసిబి కి అప్పజెప్పుతున్నాం. హౌస్ కమిటీలో మెజారిటీ మెంబర్స్ మావాళ్లే వుంటారు కాబట్టి అక్కడ జరిగేది ఏమీ లేదు. కేవలం బురద జల్లే కార్యక్రమం పెట్టుకున్నారు తప్ప ఇది మరొకటి కాదు. ఇది మంచి పద్ధతి కాదు. ఇంకొక ప్రక్క ఓవైసీ గారు కేసు లేకపోయినా ఆరోపణలున్నాయని చెప్పడం జరిగింది. నరసింహయ్యగారు చాలా క్లియర్‌కట్‌గా చెప్పారు, వారు ఎవ్వరినీ సపోర్టు చేయడం లేదని అన్నారు. ఈ కేసుకు సంబంధించి నిన్న కాదు, ఎప్పుడో ఇనీషియేట్ చేశాను. నాకు సమాచారం వచ్చిన వెంటనే స్టే చేయాలనుకున్నాను. ఫైల్స్ అన్నీ తెప్పించాను. ఈ Evacuation property files అన్నీ కూడా మీముందు పెడతాను, నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు, అందరూ చూడండి, చూసి నిర్ణయం తీసుకోండి. మీరు హౌస్ కమిటీ వేయమంటున్నారు, ఇది కరెక్ట్ కాదు. దీనిని కంట్రోల్ చేయకపోతే ప్రజలు మనలను అపార్థం చేసుకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ విషయంలో సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, హౌస్ కమిటీ ఏమి చేస్తుందని అనుమానం వెలిబుచ్చారు. ఈ శాసనసభ పైన, ఈ శాసన సభ్యులపైన, శాసనసభ కమిటీలపైన మీకు నమ్మకం లేదా? హౌస్ కమిటి ఏమి చేస్తుందని మాట్లాడడం ఏమి పద్ధతి అధ్యక్షా? చాలా గట్టిగా అవినీతిని కంట్రోల్ చేసే ప్రయత్నాలను చేస్తున్నామని అంటున్నారు. మీకు గుర్తుండే వుంటుంది. ముఖ్యమంత్రిగారు 2.12. 2000 సంవత్సరంలో he said that he would publish a white paper on corruption. He said that అదే చైనాలో అయితే ఉరి తీసే కార్యక్రమాలు చేస్తారన్నారు. ఈ వైట్ పేపర్ ఏమైంది?

మీరు వార్తా పత్రికల ద్వారా 2.12.2000 సంవత్సరంలో వైట్ పేపర్ పబ్లిష్ చేస్తామని చెప్పిన మాట ఏమైంది? వైట్ పేపర్ రాదా? ముఖ్యమంత్రిగారు ఏవిధంగా ప్రొజెక్షన్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారంటే, అర్జునరావు అనే కరప్ట్ ఆఫీసర్‌ను కాంగ్రెస్ పార్టీ, మజ్లీస్‌పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ, బిజెపి తో సహా మేమందరమూ ప్రొటెక్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నామనే మాట అంటున్నారు. **No, it is absolutely not correct. We don't need to hold anybody.we do n't want to protect either Arjun Rao or Satish Chandra.** మాకు ఎవ్వరినీ ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం లేదు. కాని ఇంత సీనియర్ లెవెల్ ఆఫీసర్స్ ఒకరిపైన ఒకరు ఇంత ఓపెన్‌గా అలిగేషన్స్ చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మీరు అనుసరిస్తున్న పద్ధతి గురించి చెప్పవలసివస్తే మీదగ్గర పని చేస్తున్న వారిని సపోర్టు చేస్తున్న పద్ధతి కనబడుతోంది, అది తప్పు అని అంటున్నాం . **Yes,** అర్జునరావు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి సతీష్ చంద్రకు వ్యతిరేకంగా మాట్లాడి వుండకూడదు.. **It is absolutely not correct.**
మ.1.10

**Mr. Satish Chandra ought not to have gone to the press against Mr. Arjun Rao's allegations.** మీరు ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరొక న్యాయం చేసే కార్యక్రమాన్ని చేయవద్దు . మీరు ఒకరిపైన ఏసిబి ఎంక్వైరీ వేసి మరొకరిపైన వేయకపోవడం తప్పు. ఆవిధంగా గాకుండా, మీకు నిజంగా పారదర్శకతంటూ వుంటే సతీష్‌చంద్ర పైన కూడా ఏసిబి ఎంక్వైరీ వేయండి. ఆయనపై ఏసిబి ఎంక్వైరీ వేస్తే తప్పులేదు కదా ! నాకైతే అర్థం కావడం లేదు, హౌస్ కమిటీ వేస్తే అవినీతిని పెంచే కార్యక్రమం జరుగుతుందా? లేక అవినీతిని తగ్గించే కార్యక్రమం జరుగుతుందా? మీరు పారదర్శకత పారదర్శకత అని నెత్తీ నోరూ బాదుకుంటున్నారే, నిజంగా మీ అడ్మినిస్ట్రేషన్‌లో పారదర్శకత వుందని నిరూపించుకోవాలంటే మేము అడిగినట్లుగా హౌస్ కమిటీ వేయండి. మీ పారదర్శకతను నిరూపించుకోవడానికి ఏవిధంగా హౌస్ కమిటి అడ్డు వస్తుందో నాకైతే అర్థం కావడం లేదు. ఈ శాసనసభ మీద కనీసం నమ్మకమైతే వుండాలా లేదా? శాసనసభ కమిటీల మీద నమ్మకం వుండాలా లేదా? శాసనసభ కమిటి ఏమి చేస్తుందని అంటారో , అంటే శాసనసభ కమిటీల మీద ఏమాత్రం నమ్మకం లేదనే ఉద్దేశ్యం మీకుంది కదా? ఇది తప్పండీ, దయచేసి తప్పకుండా మీరు హౌస్ కమిటీకి ఒప్పుకోండి. నిప్పులాగా వ్యవహారం చేస్తున్నామని అంటున్నారు. మీరు ఎంత నిప్పో దేశానికి తెలుసు . ఆవిషయంలో మాకెటువంటి అభ్యంతరం లేదు. నిప్పు అయిపోయింది, బూడిద అయిపోయింది. రాష్ట్ర మంతా బూడిద అయిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వ మొత్తం ఆస్తులన్నీ అయిపోయాయి. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి నిజాం కాలం నుంచి ఉన్న ఆస్తులన్నీ అయిపోయాయి. కాకినాడ పోర్టు అయిపోయింది, ఇంకా చాలాచాలా పోయే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అన్నీ ప్రజలు చూస్తున్నారు. మేమల్లా అడుగుతున్నది నిజంగా మీలో పారదర్శకత వుందని ప్రజలు ఏ కొంచెమైనా అనుకోవాలంటే హౌస్ కమిటీ వేయండి. భేషజాలకు పోవద్దండి, ప్రిస్టేజీకి పోవద్దండి. శాసనసభ గౌరవాన్ని కాపాడవలసిన అవసరం వుంది. మీరు పారదర్శకంగా పరిపాలిస్తున్నామని చెప్పుకోవాలంటే ఈ హౌస్ కమిటీని తప్పకుండా వేయవలసిన అవసరం వుంది. దయచేసి ముఖ్యమంత్రిగారు రెస్పాండ్ అయి సభా సంఘానికి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, అపోజిషన్ లీడర్ దీన్ని ఇంకొక విధంగా తీసుకపోతున్నారు. హౌస్ కమిటీ మీద నాకు నమ్మకం లేదని, ఈ అసెంబ్లీ మీద నాకు నమ్మకం లేదనే విధంగా మాట్లాడుతున్నారు. అజాజ్పాట్ట్ౖ ట్ఫౌటఫీ. అన్నీ రికార్డులలో వున్నాయి. నేను ఈ విషయంలో హౌస్ కమిటీ అవసరం లేదని చెప్పిన మాట వాస్తవం . ఎందుకంటే ఇది ఏసిబి కి వెళ్లింది. ఈవిషయంలో నేను ఏవిధంగా ప్రొసీడ్ అయ్యానో చెప్పాను. మా జిల్లా కలెక్టర్లు అన్ని రెఫర్ చేయడం, ఇన్ఫర్మేషన్ నాదగ్గరకు రావడం, జీ.ఓ. లు తెప్పించడం, తర్వాత స్టే చేయమని ఆదేశాలు ఇస్తూ ఫైల్స్ తెప్పించడం, వాటిని ఎగ్జామిన్ చేసిన తర్వాత ఏసిబి కి రెఫర్ చేయడం, ఏసిబి కు రెఫర్ చేసే ముందు రెవెన్యూ మినిస్టర్, లీగల్ అడ్వయిజర్, చీఫ్ సెక్రటరీ ఈ ముగ్గురితో మాట్లాడిన తర్వాత నేను కన్విన్స్ అయి దీంట్లో వాస్తవాలున్నాయి, కొంత వరకు వాయిలేషన్ వుందనే ఉద్దేశ్యంతో నాకుండే అధికారాన్ని ఉపయోగించి ఏసిబి కు రెఫర్ చేశాను. ఎవరైతే అవతలివైపు వాళ్లు డిఫెన్స్ కోసం కౌంటర్

అలిగేషన్స్ పెట్టారో ఆ అలిగేషన్స్ ను పట్టుకుని దాన్ని కూడా ఎసిబి రెఫర్ చేయమంటే ఇక రాష్ట్రంలో ఎవ్వరూ పని చేయవలసిన అవసరం లేదు. ఎవరు పని చేయాలన్నా భయపెట్టి బ్లాక్‌మెయిల్ చేసే పరిస్థితి వస్తుంది, అది కరెక్ట్ కాదని అన్నాను. విశాఖపట్నం జైళు ల్యాండ్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అదే విధంగా జీరా మఠ్ విషయం కూడా చెప్పాం . అదే విధంగా ఎవాక్యీస్ ప్రాపర్టీస్ గురించి కూడా చెప్పాం . వీటన్నింటికీ సంబంధించిన ఫైళ్ళను స్పీకర్‌గారి ముందు వారి ఛేంబర్‌లో పెడతాం, మీరు ఒకసారి చూడమని అన్ని పార్టీలకు చెందిన ఫ్లోర్ లీడర్స్‌కు చెప్పాను. ఏమి చూస్తారో ఏమో మాకు తెలియదు గాని దీన్ని కూడా ఎసిబి కు రెఫర్ చేయండని, హౌస్ కమిటీ వేయండని మీరు మాట్లాడుతుంటే, మీరు వాస్తవాలు మాట్లాడుతున్నారో, అవినీతి మీద పోరాటం చేస్తున్నారో, అవినీతికి సహకరిస్తున్నారో మీరే ఆలోచించుకోవాలి. రాష్ట్ర ప్రజానీకం కూడా ఆలోచించాలి. అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు తిడుతుంటారు, కోప్పడుతుంటారు, ప్రతిరోజూ ఆరోపణలు చేస్తుంటారు . నేను ఆ స్థాయికి దిగజారలేను. నేను ఒకటే తెలియజేస్తున్నాను, పద్ధతి ప్రకారం యాక్షన్ తీసుకునాం, వాస్తవాలను మీముందు పెట్టాం, మీరు ఫైళ్ళను చూడండి, అలాగే ఎసిబి వాళ్ళ కూడా విషయాలను ఇన్వెస్టిగేట్ చేస్తారు. తర్వాత నిర్ణయం చేస్తారు, అలా గాకుండా ముందే హౌస్ కమిటీ వేయమని అడగడం కరెక్ట్ కాదు. ఆ ఉద్దేశ్యంతోటే హౌస్ కమిటీ అవసరం లేదని చెప్పాను. ఆ ఫైళ్ళను స్పీకర్‌గారి ఛేంబర్‌లో పెడతాం, మీరందరూ చూడండి. మేము ఏవిధంగా యాక్ట్ చేయాలో ఆవిధంగా యాక్ట్ చేశాం .

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్)ః ఈ హౌస్ మీద మీకు నమ్మకం ఉందో లేదో చెప్పండి సార్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మీమీద మీకే నమ్మకం లేదు. స్పీకర్ ఛేంబర్‌లో సంబంధిత ఫైళ్ళ్ అన్నీ పెడతాము, చూడండంటే – లేదు హౌస్ కమిటీయే కావాలంటే అది రాజకీయం చేయడం తప్ప మరొకటి కాదు. దయచేసి కరప్షన్ మీద రాజకీయాలు చేయవద్దు. రాజకీయాలు చేస్తే ప్రజలు మనల్ని అపార్థం చేసుకునే పరిస్థితి వస్తుంది. దయచేసి అలాంటి పనులు చేయవద్దని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకోగలిగితే మచ్చలేని చంద్రుడని అనిపించుకుంటారు. మచ్చ ఉన్న చంద్రుడని అనిపించుకుంటారో లేక మచ్చ లేని చంద్రుడని అనిపించుకుంటారో వారిష్టం . మీరు(తెలుగుదేశం పార్టీ) గతంలో ప్రతిపక్షంలో వుండగా, ఎన్నోసార్లు, ఎన్నో రకాలైన ఎంక్వైరీలు అడిగారు. ఆరోజు కాంగ్రెస్ పార్టీ మీరు అడిగిన ప్రతిసారీ ఎంక్వైరీ వేసిందా? లేదా? ఈరోజు ఇంత పెద్ద ఎత్తున మీ గవర్నమెంటులో ఇంత సీనియర్ ఆఫీసర్స్ ఇంత పెద్ద ఎత్తున ఒకరి మీద ఒకరు బురద జల్లుకుంటుంటే హౌస్ కమిటీ వేయడానికి మీరెందుకు వెనక్కిపోతన్నారు? అర్జున్‌రావు ఆఫీసు నుంచి మీ పేషీకి ఫైళ్స్ వచ్చాయా? లేక జిల్లా కలెక్టర్ల నుంచి ఫైళ్ళ మీ పేషీకి వచ్చాయా? రకరకాలైన అనుమానాలు, వార్తలు వస్తున్నాయి. కాబట్టి నిజాన్ని నిగ్గు తేల్చాలంటే హౌస్ కమిటీ వేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అర్జున్‌రావుగారు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి సతీష్ చంద్ర రంగారెడ్డి జిల్లాలో రియల్టర్స్‌కు చాలాచాలా రకాలుగా మేలు చేశారని రకరకాలులైన అరోపణలు చేశారు. ఈ విషయాలన్నింటినీ తేల్చడానికి మీరు హౌస్ కమిటీ వేసే విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? ఎవరినో షీల్డ్ చేయవలసిన అవసరం మీకేమి వచ్చింది? హౌస్ కమిటీ వేస్తే నిగ్గు తేల్చే అవకాశం వుంటుంది కదా! మీరు ప్రతిపక్షంలో వుండగా చాలాసార్లు చాలా అడిగారు, ఆరోజున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీరు అడిగిన ప్రతిసారీ, ప్రతి ఎంక్వైరీకి ఒప్పుకుంది. పారదర్శకతను ఎస్టాబ్లిష్ చేయాలంటే ఎంక్వైరీ వేయడం తప్పు కాదు. ఆవిధంగా చేయడానికి మేము అడిగిన మేరకు హౌస్ కమిటీ వేయండి. హౌస్ కమిటీ వేస్తే అవినీతి పెరగడానికి అవకాశం వుండదు కదా! ఎక్కడెక్కడ ఏఏ కోణాలలో అవినీతి జరుగుతోందో తెలిసి వస్తుంది కదా. ముఖ్యమంత్రిగారూ, మీరైతే చూశారు కదా, సతీష్‌చంద్ర ఏవిధమైన తప్పు చేయలేదని మీదృష్టిలో వుంది, ఆవిధంగా మీరు అనుకొంటుండవచ్చు. Probably, the House Committee in its wisdom నాలుగు డిఫరెంట్ యాంగిల్స్ నుంచి చూడడం చేస్తుందేమో. ఇంకా ఆ పర్టిక్యులర్ ఆఫీసర్ ఎక్కడైనా తప్పులు చేశారనే

విషయాని కనుక్కోగలదేమో. ఎవరినో మీరు షీల్డ్ చేయవలసిన అవసరం ఏమిటి? కాబట్టి మరొకసారి I am requesting the Hon'ble Chief Minister to come forward for House Committee.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. నేను ఎప్పుడైతే ఫైళ్ళ్స్ తెప్పించి స్టే చేశానో అప్పుడు నా పేషీ మీద అవతలి వాళ్లు కొన్ని ఆరోపణలు చేశారు. దానికి సతీష్ చంద్ర సమాధానం చెప్పారే గాని కౌంటర్ అలిగేషన్స్ చేయడం గాని, ఎటాక్ చేయడం గాని జరుగలేదు. ఆరోపణలు చేసినటువంటి జీరా మఠ్, విశాఖపట్నం జైలు ల్యాండ్‌కు సంబంధించిన రెండు ఫైళ్ళ్సను స్పీకర్ ఛేంబర్‌లో పెడతామని చెప్పాను. ఇన్ని చెప్పినా ఇంకా హౌస్ కమిటి వేయాలని అడుగుతున్నారు. మీరు ప్రతిపక్షంలో వున్నపుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఎంక్వైరీలు వేశారన్నారు. ఈ విషయానికి సంబంధించి మీరు తీసుకున్న యాక్షన్ ఏమీ లేదు. రాష్ట్రంలో అవినీతికి సంబంధించి చర్యలు తీసుకోవడం జరిగిందంటే అది మేమే తీసుకుంటున్నాం, తర్వాత పేపర్లలో అవి వస్తున్నాయి. తర్వాత మీరు ఆ వార్తలను పట్టుకుని క్రెడిట్ సంపాదించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. దీంట్లో మీరు చేసిందేమీ లేదు. ఈ ఇష్యూకు సంబంధించి మేమే చేశాం, మేమే చర్యలు తీసుకుంటున్నాం . తర్వాత పేపర్లలో వచ్చిన దాన్ని చూసి మీరు మాట్లాడుతున్నారు. సంబంధిత ఫైళ్స్ ను స్పీకర్ ముందు పెడతామని చెప్పినా మళ్లీ హౌస్ కమిటీ వేయండని, ఎసిబి కు రెఫర్ చేయమని కోరితే, అవినీతిపరులను మీరు సపోర్టు చేస్తున్నారా, తప్పులు చేసే వారిని మీరు సపోర్టు చేస్తున్నారా, కావాలని ఆరోపణలు చేసే వారిని సపోర్టు చేస్తున్నారా మీరే ఆలోచించుకోవాలి. నేను చెప్పగలిగింది చెప్పాను. తప్పకుండా ఈ ప్రభుత్వం పారదర్శకతతో, ప్రజల అభిమానంతో ముందుకు పోతుంది. అవినీతి మీద కఠిన చర్యలు తీసుకుంటాం, ఎవ్వరినీ ఉపేక్షించే సమస్యే లేదని మరొక్కసారి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Chairman: Rajasekhar Reddy garu, there will be no House Committee. The Hon'ble Chief Minsiter has categorically said this. If you want to register your protest, that is a different matter.
మ.1.20

డా.వై.ఎస్ . రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ ఫైల్స్ , ఆ ఫైల్స్ అన్ని సభ ముందు పెడతామని అంటున్నారు. అర్జునరావుగారు, సతీష్ చంద్ర మీద ఆరోపణ చేసిన ప్రతి ఫైలు గురించి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన రియల్ ఎస్టేట్‌లో అర్జునరావుగారు సంతకం పెట్టిన ప్రతి ఫైలు సభ ముందు ఉంచాలి. కాకినాడ మెడికల్ కాలేజికి సంబంధించి టెండర్సు లేకుండా చేసిన ఫైల్ ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీకి సంబంధించిన ఫైల్స్ అన్నింటినీ సభ ముందు పెడతారా? అలాగే సిఎమ్ రిలీఫ్ ఫండ్‌కి సంబందించిన ఫైల్స్‌ని కూడా సభ ముందు ఉంచుతారా?

ఛైర్మన్ః ఈ సబ్జక్టుకు సంబంధించిన ఫైల్సన్నీ సభ ముందు పెడతామని అంటున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఎవాక్యుయేషన్ ప్రాపర్టీకి సంబంధించి క్లియర్‌గా చెప్పాను. అవతల ఏమి ఆరోపణలు చేశారో అవన్నీ పెడతానని అన్నాను. మిగిలినవన్నీ తెచ్చి పెట్టమనడం సబబు కాదు. ఆఫీసు ఫైల్సు అన్నీ పెట్టమనడం సబబు కాదు. ఆరోపణలు చేసిన ఫైల్సు సభ ముందు పెడతానని అన్నాను. నేను చెప్పవలసింది అంతా చెప్పాను. ఇన్ఫర్మేషన్ అంతా ఇచ్చాను. దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, బేసిక్‌గా అవినీతిని తగ్గించే కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు ఇంట్రస్టెడ్‌గా ఉన్నారు. మా అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో సి.ఎమ్. ఆఫీసుకు సంబంధించిన అవినీతి కూడా ఉంటే ఆ ఫైలు కూడా సభలో పెట్టించండి. అర్జునరాంవుగారు చేసిన ఆరోపణల విషయంలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించి రియల్ ఎస్టేట్‌లో తాను తీసుకున్న నిర్ణయాలకు

సంబంధించి ఆరోపణలు చాలా రకాలుగా చేశారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి రియల్ ఎస్టేట్‌లో ఈయన తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన ఫైల్సుని కూడా ఉంచమని కోరుతున్నాను.

ఛైర్మన్: ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఏ ఫైల్సు పెడతామన్నారో ఆ ఫైల్సు మాత్రమే సభ ముందు పెడతారు. More than that I am not going to ask for any other thing to be placed on the Table of the House. ముఖ్యమంత్రిగారు చెప్పిన దానికి కట్టుబడి ఉండాలి. The Chief Minister has said several times. Otherwise, I will go to the next item.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రెండు మూడుసార్లు చెప్పారు. కాకినాడ మెడికల్ కాలేజికి సంబంధించిన దాని గురించి ఇంకా రెండు, మూడు ఇన్సిడెంట్సు గురించి చెప్పారు. అర్జునరావుగారు నిన్న చేసిన ఆరోపణలలో ఇంకొక ఇష్యూ కూడా ఉంది. పేపర్‌లో అన్నీ రాలేదు. టివిలో వచ్చింది. హైదరాబాదు రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన నిర్ణయాల గురించి చాలా చెప్పారు. వాటికి సంబంధించిన ఫైల్సును పెట్టడానికి సిద్ధంగా ఉన్నారా? అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో సి.ఎమ్. ఆఫీసుకు సంబంధించిన ఆరోపణలకు సంబంధించిన ఫైల్సు పెట్టమని కోరుతున్నాము. హౌస్ కమిటీ వేస్తే అవినీతి పెరుగుతుందో తరుగుతుందో అనే దానికి జవాబు చెప్పాలి. హౌస్ కమిటీ వేయము అని అంటే మేము ఒప్పుకుంటాము. కాని అర్జునరావుగారి ఆరోపణలకు సంబంధించిన అన్ని ఫైల్సును సభ ముందు పెట్టించమని చెప్పండి.

SRI Y. RAMAKRISHNUDU: There is a wide difference between the House Committee and files to be placed on the Table of the House to be looked after by all the Floor Leaders. ముఖ్యమంత్రిగారు చాలా క్యాటగారికల్‌గా చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఇంకొక కేసుకు సంబంధించిన మూడు ఫైల్సును స్పీకర్‌గారి దగ్గర పెడతామని అన్నారు. ఆ ఫైల్సు చూసేది ఎవరు? ఫ్లోర్ లీడర్సు అందరూ వెళ్లి చూస్తారు. కమిటీ వేస్తే ఫ్లోర్ లీడర్స్ ఎవరూ కమిటీలో ఉండరు. స్పీకర్‌గారి దగ్గర పెడితే దానిలో నిజానిజాలు తెలుస్తాయి. అప్పుడు దాని మీద రియాక్ట్ అవడానికి బాగుంటుంది. మా మీద మీకు నమ్మకం లేదు. ఇంకొక కమిటీ వేయమనడం సబబుగా లేదు. అందుచేత ముఖ్యమంత్రిగారు చెప్పవలసింది క్యాటగారికల్‌గా చెప్పారు. ఇంతకంటే చెప్పేది లేదు. హౌస్ కమిటీ వేసేది లేదు. ఫైల్సు చూడండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: హౌస్ కమిటీ వేయక పోయినందుకు నిరసనగా మా ప్రొటెస్ట్ తెలుపుతున్నాము. అర్జున రావుగారికి సంబంధించిన అన్ని ఫైల్సు సభ ముందు పెట్టాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: What the Hon'ble Minister for Finance and Legislative Affairs and what the Hon'ble Chief Minister are stated is correct. But, how can this Government exepct that the Floor Leaders will come to a conclusion that some "X person " is "Yes" and that some "Y person" is "No". We are not planning to protect or support either Sri Arjun Rao or Sri Satish Chandra who are the senior most IAS officers, against whom certain allegations were published in the news papers. All this is required a thorough enquiry. Therefore, let the Government refer the case of Sri Satish Chandra also to the ACB. As the Government is not in favour of refering his case to the ACB, as a mark of protest, I am walking out.

(Then Sri Asaduddin Owaisi and his party other Legislators staged a walk out)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఊరికే ఫైల్సు చూస్తే ఎలా? వారు ఫైలు చూసిన తరువాత రియాక్ట్ అవ్వమని ఫైనాన్సు మినిస్టరుగారు అంటున్నారు. మరల పాత కథ అంతా ఎందుకు? మేము అవినీతికి అడ్డం పడుతున్నట్టు, వారంతా ముందుకు వస్తున్నట్టుగా చెబితే ఎలా? ఇవి రాజకీయాలు ఎలా అవుతాయి? ఈ రకంగా ఫైల్సు చూడడం వల్ల వాస్తవాలు రావు. థరో ఎంక్వైరీ జరగవలసిన అవసరం ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయడం అన్యాయం . దీనికి సంబంధించి మా పార్టీ తరఫున ప్రొటెస్ట్ చేస్తు వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ.- ఎం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు నా మీద ఈ హౌస్‌లో ఎలిగేషన్సు చేయకపోయినప్పటికీ, కొన్ని అనుమానాలు పత్రికలలో చూశాను. దీనికి సంబంధించి సభ ద్వారా చెప్పవలసిన నైతిక బాధ్యత నా మీద ఉంది. మా తండ్రిగారు మండవ వెంకట రామయ్యగారు జీవించి ఉన్నప్పుడు బాలానగర్ మండలంలోని కూకట్‌పల్లిలో సర్వేనెం .115లో రెండు ప్లాట్స్ కొన్నారు. ఒకటి అతని పేరు మీద, రెండవది ఆయన మనుమరాలైన నా కుమార్తె మృదుల పేరు మీద రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్- జిపిఎ, డాక్యుమెంట్ నెం . 1273/97, 1667/97 ద్వారా 24-4-97 మరియు 13-5-97 నాడు కొనుగోలు చేశారు. ఈ ప్లాట్సు యజమానులు , పట్టాదార్లు అయిన మేజర్ రామ సుందర్‌రావు, జయశీల్ రావు కుటుంబ సభ్యులు ఈ భూమి ఎటువంటి లిటిగేషన్ లేకుండా సంక్రమించిందని, ఎటువంటి లిటిగేషన్ అయినా ఉంటే వాటికి తామే బాధ్యులమని తెలియ చేసి అమ్మి ఉన్నారు.

మ 1.30

ఆ భూమి ఎప్పుడు కూడా ప్రభుత్వ స్వాధీనంలో లేదు. ఈ భూమిని విక్రయించిన యజమానులు, పట్టాదారులపై అర్బ్ యు.యల్.సి. అప్పీలులో ఎలౌ అయి ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పరిధిలో వున్నది. ఈ భూమి విషయంలో 23.4.1998 నాడు వార్త దినపత్రికలో సీలింగ్ మిగులుభూములపై వక్రీకరించి వార్త ప్రచురించడమైనది. ఈ వార్తను ఆ రోజే నేను ఖండిస్తూ, ఈ భూమి కబ్జా కాదని, న్యాయప్రకారంగా కొనుగోలు చేసానని, దీనిపై యు.యల్.సి.లో ఏ నిర్ణయం చేసినా, అగ్రిమెంటును కాన్సిల్ చేసుకొని అయినా దానిని గౌరవిస్తానని ఆ రోజున స్పష్టంగా చెప్పడమైనది. అంతకు ముందు ప్లానింగ్ బోర్డులో వుండి, మళ్లీ మంత్రి అయిన తరువాత 26.11.1998 నాడు ఇదే వార్త దినపత్రికలో తిరిగి అదే విధంగా వక్రీకరించి రాయడం జరిగింది. అప్పుడు కూడా దీనిని నిర్ద్వంద్వంగా ప్రకటన చేయడం జరిగింది. ఎలక్షన్ కూడా అయింది. తిరిగి నిన్న అంటే 26.3.2003 నాడు ఇదే వార్త దిన పత్రికలో ప్రముఖంగా ఇదే విషయాన్ని ప్రచురించడం ఆశ్చర్యజనకంగా వుంది. ఆ రోజు నేను ప్రకటించిన మాటకు ఇప్పుడు కూడా నేను కట్టుబడి వున్నాను. పై ప్లాటులు సేల్ కమ్ జి.పి.ఎ. ద్వారా క్రయం చేసినామనియు, ఈ ప్లాట్లకు సంబంధించి ఇంటి నెంబర్లు తీసుకోలేదని, వాటి కోసం ప్రయత్నం చేయలేదని, హక్కుల కోసం అందరు చేసుకునే టెలిఫోన్ గాని, వాటర్ గాని, గుడిసె గాని, హౌస్ నెంబరు కోసం గాని అప్లయ్ కూడా చేయలేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అటువంటి దానిని మిగతా ఎవరో, ఎక్కడో చేస్తే, అన్నీ నేను చేసినట్లుగా, మొదలుపెట్టాననేటటువంటి మాట నిరాధారమైన ప్రకటన కూడా నిన్న వారు చేయడం జరిగింది. దానిని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే వార్త ప్రచురించినట్లుగా 13.2.2002 నాడు కుదుర్చుకున్న అగ్రిమెంట్‌లతో గాని, సదరు అగ్రిమెంటులో పార్టీలు అయినటువంటి ఆర్ . లీలా కుమారి, యన్. లక్ష్మి, ఆర్. లక్ష్మీగార్లతో, ఈ వ్యవహారాలతో నాకు ఎవరితో బంధుత్వం ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని సంబంధం లేదని మీకు స్పష్టం చేయడమైనది. ఈ ప్లాటు కొనుగోలు చేసినప్పటి నుండి ఈ రోజు వరకు సేల్ అగ్రిమెంటు తప్ప ఇప్పటివరకు ఆ ప్లాట్లలో పని చేయలేదని, భవనములు గాని, ఆఖరుకి సింగిల్ పిల్లరు కూడా కట్టలేదని తెలియజేస్తున్నాను. ఈ రోజుకు కూడా అక్కడ వున్నటువంటి ఓపెన్ ప్లాటు దానికి నిదర్శనం . కాని పక్కన సర్వే నెంబరులో వున్నటువంటి మల్టీ స్టోరీడ్ బిల్డింగులను జూమ్‌లో చూపించి, అందులో నేను కడుతున్నట్లుగా లేదా రాష్ట్రంలో అందరికీ కనిపించే విధంగా అక్కడ బొమ్మలు వేసి, నా పేరు ఎక్కడా రాయకుండా నాఫోటో వేసి, ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో ఎంతవరకు న్యాయం వుందని మీ ద్వారా రాష్ట్రంలో వున్నటువంటి పత్రికల వారిని కూడా నేను కోరుతున్నాను. ఈ సర్వే ప్లాట్లలో కొనుగోలు చేసిన కొనుగోలుదారులందరూ నా బంధువులు అని, ఆఖరికి ఎం . వుంటే మండవ అని, ఎం . కుటుంబరావు అని వుంటే, మండవ కుటుంబరావు అనేటట్లుగా, మండవ శైలజ అనే అమ్మాయి వుంటే నా కూతురు అనేటట్లుగా వుంది. మండవ మృదుల, మండవ మమత నా కూతుళ్లని, మండవ మృదుల పేరు మీద చేసిన విషయాన్ని కూడా నేను ఇందాకే చెప్పాను. మా నాన్నగారు చేసినా, ఆస్తి సంక్రమించేటప్పుడు దానిలో కూడా బాధ్యత వుంది కాబట్టి నేను చేస్తున్నాను. ఇందాక

రఘువీరారెడ్డి గారు ఒక మాట చెప్పారు. వారు చెప్పిన సందర్భములో దామోదరం సంజీవయ్య గారి గురించి, పుచ్చలపల్లి సుందరయ్య గారి గురించి మాట్లాడారు. ఆ రోజు వున్నటువంటి రాజకీయాలు, రాజకీయ వ్యవస్థ ఆ స్థాయిలో వుంది. ఈ రోజున ఏ స్థాయిలో వుందో నేను చెప్పవలసిన అవసరం లేదు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఆ భవనాలలో ఒక పిల్లరుగాని, రూముగాని లేదు . ఒకవేళ కట్టినట్లుగా వుంటే మీరు తీసుకోవచ్చు. అక్కడ కూడా నేను కట్టిన వాటిని రెగ్యులరైజ్ చేయమనలేదు. భవంతులను నేను కట్టించమని అనలేదు. సేల్ డీడ్‌గా వున్నదానిని, ట్రిబ్యునల్ ఏ తీర్పు చేస్తే దానిని అమలు చేయడానికి నేను సిద్ధంగా వున్నాను. మిగతా వాళ్ల కూడా అప్పీలుకు వెళ్లే కార్యక్రమం లేదు. నేనుగా చేయనని ఆ రోజు స్పష్టంగా చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. ఆ పెద్ద మనుషుల పేరు తీసుకున్న సందర్భములో వాళ్లతో పోల్చుకునే స్థాయి నాకు లేదు.-ఈ రోజు రాజకీయాలలో మనం వున్నాం . ఇవి గొంగళిలాగే వుందని వారికి తెలుసు. ఈ రోజు గొంగళిగా వున్న వ్యవస్థలో, అన్నం తినే సందర్భంలో ఎక్కడ బొచ్చు లోపలికి వెళితే చస్తాం అనే భయంతో నైతికంగా బతుకుతూ వున్నటువంటి వ్యక్తిని నేను అని చెబుతున్నాను. మీరు హౌస్ కమిటీ చెప్పారు. హౌస్ కమిటీలో పెద్దలు ఎక్కువగా మీ వాళ్లే వుంటారు అనే మాట కూడా చెప్పారు. హౌస్ కమిటీ కూడా అక్కర లేదు. ఆ పత్రిక కాని, ఈ ఫ్లోర్‌లో వున్నటువంటి లీడర్లు గాని ఈ క్షణంలో అక్కడికి వెళ్లి కట్టినట్లుగా గాని,నేను తప్పు చేసినట్లుగా గాని మీరు చెబితే, ఇంకా కూడా నేను కోర్టులకు వెళ్లి తెచ్చుకోను. అధ్యక్షా, ఈ క్షణంలో మీరు, వెంకటేశ్వరరావు ఇది తప్పు అని చెప్పిన క్షణంలో ఈ మంత్రి పదవికి, శాసన సభకు రాజీనామా చేస్తాను. ఈ వ్యవస్థలో నిలబడలేనటువంటి మనిషినని చెప్పుకునే ధైర్యం నాకు వుంది. ఆ స్వేచ్ఛ మీకు యిచ్చానని, యింతకన్నా రాజకీయాలు అవసరం లేదని, ఈ పవిత్రమైన హౌస్‌లో చెబుతున్నాను. వార్తా పత్రికలను మంచిగా ఉపయోగించండి. కనీసం ఉపయోగపడండి లేకుంటే వూరుకోండి కాని రాజకీయంగా బురద చల్లే కార్యక్రమం సమంజసం కాదని, ఇటువంటిది రాకూడదని కోరుకునే వ్యక్తిగా వాస్తవాలను మీముందు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Notices under Rule 304 and Rule 74 are postponed. The House is adjourned to meet again at 4.00 p.m. today.

(Then the House adjourned at 1.37 p.m. to meet again at 4.00 p.m. in the evening.)

(సభ తిరిగి సాయంత్రం 4.00 గంటలకు సమావేశమైనది)
(గౌరవ డెప్యూటి స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్ సార్.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, నిన్న ఇచ్చినటువంటి అజెండాలో ఈ బిల్స్ లేవండి. మరి ఈ రోజు ఉదయం సప్లిమెంటరీ అజెండాను ఇష్యూ చేశారు. దీనిని బట్టి ట్రెజరీ బెంచెస్ వారు ఏమనకున్నా చేయవచ్చని అర్థమవుతున్నది. వారు ఎవరితో కన్సల్ట్ చేయవలసిన అవసరం లేదు, వారు ఎవరిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం లేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఈరోజు వారు రెండు బిల్స్ తీసుకొచ్చారు, ఈరోజు బిల్స్ ప్లేస్ చేస్తామని చెప్పారు. అది మాకు పన్నెండు గంటలకు చెప్పారు. నిన్న ఇచ్చినటువంటి అజెండాలో మాత్రం వెల్ఫేర్ డిమాండ్స్ మీద ఇంత టైం కూడా తీసుకోకుండా అంతా బుల్‌డోజ్ చేస్తున్నటువంటి పద్ధతికి మేము తీవ్రంగా నిరసిస్తున్నాము, with due respect to the Chair. మేము ఏమి మాట్లాడలేము కాని, the way how the treasury benches are behaving it is too bad అని మేము స్ట్రాంగ్ ప్రొటెస్ట్‌ను తెలియచేస్తున్నాను.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి సరుకుల ప్రవేశంపై పన్ను (సవరణ) బిల్లు

SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2003 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved.

SRI K. VIJAYARAMA RAO: Sir, along with this Bill I request permission to move another Bill. I explain why I am proposing to move the other Bill also.

MR. DEPUTY SPEAKER: Please move.

## 2. 2003, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోనికి మోటారు వాహనాల ప్రవేశంపై పన్ను (సవరణ) బిల్లు.

SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2003 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved.

శ్రీ కె. విజయరామా రావు: అధ్యక్షా, టు బిల్స్ చేయమని వారు చెప్పారు, I am also explaining why I have moved two Bills. They seek a very small amendment. I will not trouble the House with any lengthy speech or introduction as to why these two Bills are moved. అధ్యక్షా, నిన్న వాట్ బిల్ మనం పాస్ చేశాము. దాంట్లో డేట్ ఆఫ్ నోటిఫికేషన్, it will come into force only from the date of notification. ఈ ఎంట్రీ ఆఫ్ గూడ్స్ ఇన్‌టు లోకల్ ఏరియాస్ యాక్ట్‌లో జనరల్ సేల్స్ టాక్స్ యాక్ట్ అనే పదం ఉంది. అదే విధంగా .......

SRI Y. RAMAKRISHNUDU: These are two consequential amendments because of passing the VAT bill. దీని మీద పెద్దగా డిస్కషన్ అవసరం లేదు. మనకు ఇప్పుడు వెల్ఫేర్ మీద నెక్స్ట్ డిమాండ్ వుంది దాని మీద డిస్కస్ చేస్తే బాగుంటుంది. ఎందుకుంటే, రెండు రోజుల నుండి ఈ వాట్ మీద డిస్కస్ చేశాము. B consequential amendments వల్లే వచ్చాయి. దీనిలో పెద్దగా డిస్కషన్ చేసేది ఏమి లేదు. I request the Members to accept them and let us go to the next group of Demands.

SRI BOMMA VENKATESHWAR: We will accept.

SRI N. RAGHUVEERA REDDY: It all depends on you.

శ్రీ కె. విజయరామా రావు: అధ్యక్షా, ఈ రెండు బిల్స్ కూడా, they seek to replace the words wherever it occurs in these two Bills. ఒకటేమో entry of goods into local areas. ఇంకొకటి tax on entry of motor vehicles into local areas. These are two Bills in which the words general Sales Tax are mentioned. అధ్యక్షా,ఈ రెండు యాక్ట్స్ కూడా మన రాష్ట్రంలో ఒకటి 1996 నుండి మరొకటి 2001 నుండి అమలులోకి వచ్చాయి. They are intended to protect the local industry and trade. They are also intended to protect not so much revenue measures. They are not revenue measures. They are intended to protect the local trade. కాబట్టి అక్కడ the entry tax is related to general sales tax rate. ఆ రేటు కూడా అప్పుడు చేసినటువంటి ఎంట్రీ టాక్స్‌లో వాళ్ళు ఏ స్టేట్‌లో సేల్స్‌టాక్స్ కట్టారో తరువాత ఇక్కడ ఆ టాక్స్ ఎక్జంప్ట్ చేసి మిగిలింది కట్టించుకున్నారు. సో, ఈ రెండు యాక్ట్స్‌లో కూడా ఎఖిఖీ అనే పదం మూడు, నాలుగు చోట్ల వచ్చింది. ఆ పదం బదులు ఇప్పుడు మనం ఈ అసెంబ్లీలో పాస్

చేసినటువంటి A.P. Value Added Tax Act, 2003 A¯óþ ç³§æþ…™ø Èõ³ÏgŒý ^óþÄæý$yæþ… is the intention of the amendments in both these Bills. Beyond this, there is nothing else. There is no proposal regarding any other thing. I request the Hon'ble Members to consider these two Bills and give their consent to pass them.

SRI BOMMA VENKATESWAR(Indurthy): Sir, these two Bills are nothing but ancillary production of yesterday's VAT Bill. Practically, there is nothing to be added or deleted except replacement with 'Wherever GST comes VAT is added'. Yesterday, we have protested a lot on VAT Bill. There is a lot of public opposition on VAT in the streets and they have proposed a strike also. With due respect to the Hon'ble Minister as it is a connected subject I read the objects and reasons of the VAT Bill. As a Police Officer he was very successful in controlling the criminals and habitual offenders. Revenue is different. One has to take it in a smooth and mild way without feeling the pinch of the public at large. But to feel the pinch of the public is not that much easy. It is an easy thing to take money from the pockets of the public to the Treasury for the welfare activity. I draw the attention of the Minister to the Statement of Objects and Reasons of the VAT Bill. The first thing is 'Uniform floor rates of sales tax shall be implemented in all the States from 1.1.2000'. This is the relevant portion. 'All the State Governments have accepted the recommendations made by Empowered Committee and decided to implement the VAT system from 1.4.2003 so as to maintain uniformity and similarity in the proposed VAT system in all the States in the country.' My request is that when all the States are imposing this VAT system there is no meaning in bringing these A.P. Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2003 and A.P. Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2003. Suppose an Officer having a vehicle is transferred from Delhi to Hyderabad we do not know whether he has purchased the vehicle through re-sale. He has to pay tax at the time when his vehicle passes through the toll gate. In the case of unregistered vehicle purchased for his personal use he has to pay VAT here. Even a registered vehicle passes through I do not think you take objection for that. But, if it is resold do you add VAT or not and on that score the law is not clear. Goods purchased in other States is subjected to VAT here. Again he has to pay some tax at the toll gate ie., entry. It is only going to be an obstruction for trade and commerce in our State. To promote industries, trade and commerce we should give some more concession in our State. If people from outside the State come to our State to invest this is going to be an obstacle for the people to come and invest money in our State. I feel that practically, there is no sense in discussing it because, as we have accepted the VAT these two Bills have to be passed. I request the Hon'ble Minister to see whether it is going to encourage the pattern of industrial promotion and improve commerce and trade and bring some more vehicles into our State. That has to be considered because when the Vat is uniform throughout the country it is not here he has to pay. He has to pay elsewhere in the country and unless he pays the tax that State would not allow his goods come to our State.

సా.4.10

SRI K. VIJAYARAMA RAO: I thank the Hon'ble Member for supporting the amendments. But, he wanted a clarification with regard to the operation of the original act. If any vehicle is purchased in other State and 15 months earlier bringing that vehicle into our State no entry tax is payble here. అన్ని స్టేట్సు వాట్‌ను అమలు చేస్తే దీని అవసరం వుండదు . అప్పుడు We will consider repealing the main act at that time. . ఇప్పుడు అన్ని రాష్ట్రాలు ఒకేసారి చేయక పోవచ్చు . ఒకరు వెనుక ముందు కావచ్చు . As he mentioned correctly, it is true that as per the national consensus when VAT is implemented everywhere this cannot be required actually and it becomes reduntant. అప్పుడు ఆలోచిస్తాము . అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలి . ప్రస్తుతానకి అభ్యంతరం లేదని తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను . ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నా ను .

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి ః- మంత్రిగారు స్వయంగా ఒప్పుకున్నారు . ఇది అన్ని రాష్ట్రాల్లో ఇంప్లిమెంటు కావాలి, ఏ విధంగా అవుతుందో కుడా చూడాలి అన్నారు . ఫ్ఛ జీటఫ్టొ ఢ్ఛిటడ టఊఛ్బు . దీని గురించి నిన్న మొన్న కూడ చాలా ఇంప్రెస్

చేయడానికి ప్రయత్నం చేశాము . తొందరపడవద్దు అని చెప్పాము . రాష్ట్రంలో వున్న చిన్న వ్యాపారస్థులు దీనిని ఒప్పుకోవడానికి తయరుగా లేరు . 31.3.2003న మరియు 1.4.2003న బంధుకు పిలుపునిచ్చారు . ఎందుకు రుద్దుతారు? Minister himself is not convinced. ఏమి అవుతుందో, ఎట్లా అవుతుందోనని ఇంత అస్పష్టంగా వున్నప్పుడు ప్రజల మీద రుద్దుతున్నారు . అంటె, భగవంతుడే కాపాడాలి .

శ్రీ ఎం . ధర్మారావు(హన్మకొండ) :- దేశ వ్యాప్తంగా ఏప్రిల్ ఫస్టు నుంచి వాట్ అమలులోకి తీసుకురావడానికి అందరు ఒప్పుకున్నారు . ఢిల్లీలో సమావేశమైనప్పుడు 24 రాష్ట్రాలలో 19 రాష్ట్రాలు అంగీకరించాయి . దీంట్లో కొత్తగా ఈరోజు వాట్ మీద చర్చ జరిగిన తరువాత, పాసు అయిన తరువాత, మళ్లీ ప్రవేశరుసుము కార్లు గాని, సామానులు గాని ప్రవేశించడానికి సేల్సుటాక్సు అని ఆల్రెడ అర్థం వచ్చింది . కేవలం నామిన్క్లెచరు మాత్రమే మారిపోతుంది . శ్రీ రఘువీరారెడ్డిగారు ప్రజల మీద రుద్దుతున్నారంటున్నారు . ఎవరూ రుద్దడం లేదు . మహరాష్ట్ర, అరుణాచల్ప్రదేశ్, ఢిల్లి, కర్నాటకలో రుద్దడానికి సిద్ధంగా వున్నారు . కాంగ్రెసు పార్టీ 14 రాష్ట్రాలలో 9 రాష్ట్రాలు ఆల్రెడి ఏక్ట్స్ అయ్యాయి . 9 రాష్ట్రాలు అంగీకరించాయి . మిగతా 4-5 రాష్ట్రాలు ఆల్ వీల్సు వున్నాయి,. ఈరోజు పాసుచేసుకోవడానిక సిద్ధంగా వున్నారు . ఎవరు ఎవరికి రుద్దుతున్నారు . 14 రాష్ట్రాలలో పరిపాలిస్తున్నారు . 31 తారీఖున బంధు కాల్ ఇస్తున్నారంటె, కెవలం నామిన్క్లేచరు మారుతుంది . దీంట్లో ఇబ్బంధి లేదు .

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి :- సార్, గౌరవసభ్యులు శ్రీ ధర్మారావుగారు మంత్రిగారికి బదులుగా రిప్లయి ఇచ్చారు . వీళ్ల ఇద్దరూ విల్డింగు చేసుకున్నారు . వాట్ అంటె, VAT, by and large, is accepted by every State. దాని గురించి కాదు . 4-5 క్లాజులు మంచివి కాదని చెప్పాము . యూనిఫామ్గా వుండాలని చెప్పాము . అది మీ డిస్క్రిషన్ . రెండవది, ఇంప్రిజన్మెంటు అది మంచిది కాదు . డిస్క్రిషన్ టోటల్గా వుంది . టోటల్గా అధికారులకు ఇవ్వడం మంచిది కాదు అన్నాము . ఒక్క సలహా కూడా యాక్సెప్టు చేయలేదు . 31 తేదీన బంధుకు కాల్ ఇచ్చారు . మహరాష్ట్ర, కర్నాటక, ఢిల్లీ చేస్తున్నారంటె, చేయడం లేదని కాదు . మ న శాసనసభలో చేస్తున్నాము . ఏమి రిప్రజెంటేషన్స్ వచ్చాయి మెడిసిన్కు సంబంధంచి? బిజెపి . సభ్యులు మాట్లాడినప్పుడు కూడా చెప్పారు .

సా.4.20

నేనే కాదు. బి.జె.పి సభ్యులు మాట్లాడినప్పుడు కూడా చెప్పారు. హరిబాబుగారు కూడా చెప్పారు కదా? మార్పు చెయ్యాలని సజెస్ట్ చేశారు కదా? అదే మేమూ అడిగింది. ఇప్పుడు పెట్టారు. వెనక్కి వచ్చేది కాదు. ప్రజలే సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారు.

శ్రీ కె. విజయరామారావు : గౌరవ సభ్యులు అన్నీ మిస్కోట్ చేశారు. నాకు వ్యాట్ గురించి క్రిస్టల్ అంత క్లారిటీ ఉంది. స్ఫటికం ఎంత క్లియర్గా ఉంటుందో అంత క్లియర్గా ఉంది. అంత క్లారిటీ ఉంది. ఏ ఏ రాష్ట్రాలలో దానిని అమలు చేస్తూన్నాయోఅనేది నాకు క్లియర్గా తెలుసు. 100 శాతం రాష్ట్రాలు అమలు చెయ్యాలనే ఉన్నారు. అసెంబ్లీ సెషన్ కొన్నిటిలో ఏప్రిల్ వరకూ నడుస్తుంది. డిఫరెంట్ డిఫరెంట్ స్టేజెస్లో అన్ని రాష్ట్రాలలో ఉంది. డేట్ ఆఫ్ నోటిఫికేషన్, ఎనేబ్లింగ్ ప్రొవిజన్ నిన్న యాక్ట్లో పెట్టుకున్నాము. అందరూ అదే పని చేస్తున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచీ చెయ్యాలని అందరి అభిప్రాయం. ఇంప్లిమెంట్ చేసిన తరువాత కూడా ఎంట్రీ ట్యాక్స్ గురించి మాట్లాడుతున్నాము. జనరల్ సేల్స్ ట్యాక్స్ అని ఉంది. దాని బదులు కొత్త యాక్ట్ పేరు పెడతామని అన్నాను. అంతే కానీ మరేం కాదు. వ్యాట్ విషయాలన్నీ వివరంగా చెప్పాను. చాలా వరకూ ట్యాక్స్ రేట్స్ తగ్గుతాయని చెప్పాను. చాలా తక్కువ వస్తువుల మీద ఎక్కాయి. ముఖ్యమైనవి కొన్ని ఉన్నాయి. వాటికి మా ప్రభుత్వం ఎంపవర్ కమిటీలో టేకప్ చేసి, నార్మల్గా తగ్గించే వరకూ తేవాలని ప్రయత్నం చేస్తాము. 8వ తేదీన మీటింగ్ ఉందని చెప్పాను. I am absolutely clear.

We are very clear today. జి.ఎస్.టి బదులు వ్యాట్ అనేది చెయ్యడానికి ఇందులో పెట్టాము. దీనిని ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2003 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title, that are before the House. The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.VIJAYA RAMA RAO, MINISTER FOR COMMERMCIAL TAXES: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2003 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2003 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2003 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.VIJAYA RAMA RAO, MINISTER FOR COMMERCIAL TAXES: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2003 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas (Amendment) Bill, 2003 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2003-04 సంవత్సరానికి వార్షిక ఆదాయవ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్ధన

అభ్యర్ధన సెం. **XXIV (24)** – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
అభ్యర్ధన సెం. **XXI (21)** – సాంఘిక సంక్షేమం
అభ్యర్ధన సెం. **XVIII (18)** – గృహ నిర్మాణం
అభ్యర్ధన సెం. **XXII(22)** – గిరిజన సంక్షేమం
అభ్యర్ధన సెం. **XXIII(23)** – వెనుక బడిన తరగతుల సంక్షేమం
అభ్యర్ధన సెం. **XXV(25)** – మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమం

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, ఈ రోజు సోషల్ వెల్ఫేర్ డిమాండ్ మీద మాట్లాడాలనుకున్నప్పుడు సంబంధిత హౌసింగ్ మినిస్టర్ గారు లేరు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ మినిస్టర్ గారు లేరు. It is highly objectionable. పిలిపిస్తే బాగుంటుంది.
చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. సొసైటీలో మేజర్ పోర్షన్ ఎఫెక్ట్ అయ్యేది వారే.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: సంక్షేమానికి సంబంధించి అందరు మంత్రులూ ఉన్నారు. దురుదృష్టం. నిన్న బిల్లు పాస్ చేసేప్పుడు కాంగ్రెస్ వారు ఎవరూ లేరు. సమాజంలో అట్టడుగు వర్గాల వారి డిమాండ్స్ వస్తే, కేవలం కాంగ్రెస్‌లో ఇద్దరే ఉన్నారు. చాలా శోచనీయం.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మంత్రిగారు ఏం చెప్పదలుచుకున్నారో అర్ధం కావడం లేదు. సభ్యులు లేరు కాబట్టి మంత్రులు ఉండరా? ప్రభుత్వాన్ని నడిపేది ఎవరు? సోషల్ వెల్ఫేర్ డిమాండ్స్ జరుగుతుంటే, హౌసింగ్ మినిస్టర్ లేరు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్

మినిస్టర్ లేరు అంటే కాంగ్రెస్ వారు ఇద్దరే ఉన్నారు అంటారు. That is none of your business. గవర్నమెంట్ నడుపుతున్నారు. Don't you have responsibility?

శ్రీ కాగిత వెంకట్రావు: రఘువీరా రెడ్డిగారు మాట్లాడుతూ మంత్రులు లేరు అన్నారు. మంత్రులున్నారు. బి.సి వెల్ఫేర్ మంత్రిగారు వస్తున్నారు. దోవలో ఉన్నారు. ఇబ్బంది లేదు. కావలసిన మంత్రులున్నారు. నోట్ చేసుకుంటారు. వారు ముగ్గురున్నారు. మాట్లాడే వారు ఒకరు. ఆ కామెంట్ రఘువీరా రెడ్డిగారు చేస్తే ఎట్లా? వారు చెప్పవలసింది చెబితే, సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. మాట్లాడమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. వారు చూస్తారు. మాట్లాడండి.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, ప్రభుత్వానికి పేద ప్రజల మీద ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తోంది. దానికి ప్రొటెస్ట్ తెలుపుతూ డిమాండ్ మీద మాట్లాడుతాను.

జనాభా ప్రాతిపదికను తీసుకుంటే, ఎస్.సి పాప్యులేషన్ చూస్తే, లేటెస్ట్ సెన్సెస్ ప్రకారం 19.8 శాతం, పాత సెన్సెస్ ప్రకారం 15.8 శాతం ఉంది. ఎస్.టి పాప్యులేషన్ 6.5 శాతం, బి.సి పాప్యులేషన్ దాదాపు 56 శాతం టోటల్ పాప్యులేషన్‌లో ఉంది. మైనారిటీలు 6 శాతం ఉన్నారు. డిసేబుల్డ్ 6 శాతం ఉన్నారు. టోటల్‌గా ఈ లెక్క చొప్పున చూస్తే, 86 శాతం ఉండాలి. వుమెన్ అండ్ చైల్డ్ చూస్తే, ఈ సెక్షన్స్ అన్నీ కలిపి, అదర్ క్లాసెస్ నుంచి ఉన్న వుమెన్ అండ్ చిల్డ్రన్‌ను కలిపితే జనాభాలో 93 శాతం మందికి సోషల్ వెల్ఫేర్‌శాఖ వారికి మంచి చెడులను చూసే బాధ్యత ఉంటుంది.
సా.4.30

వారికి ఎంతమందికి న్యాయం జరిగింది? వారికి ఎంతమందికి సంక్షేమ పథకాలు జరుగుతున్నాయి అన్న సంగతి మనం ఇవ్వాళ మాట్లాడదలచుకున్నాము. అదే విధంగా ఇప్పుడు ఇందులో ఎంతమందికి ఏ విధంగా న్యాయం జరుగుతోంది అన్న దానికి ఫస్ట్ ఎస్‌సిలకు సంబంధించి చెబుతున్నాను. బడ్జెట్ మీద ఇందులో మూడు భాగాలు ఉంటాయి. ఎస్. సి కార్పొరేషన్, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్, సోషల్ వెల్ఫేర్. ఇందులో ఎస్‌సి కార్పొరేషన్ క్రింద ముందడుగు స్కీమ్ పెట్టారు. కేవలం ఎన్నికల ముందు పెట్టి ఎన్నికల తరువాత స్కీమ్ వెనుకకు తీసివేశారు. దాని అడ్రస్ ఎక్కడా దొరకడం లేదు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 264 సంస్థలు పెడుతున్నారు. దానిలో వెలుగు పథకం క్రింద వచ్చే నిధులు వరల్డ్ బ్యాంక్ ఇస్తున్నది కాని గవర్నమెంట్ నిధులు లేవు. సోషల్ వెల్ఫేర్‌లో 2231 హాస్టల్స్ ఉన్నాయి. ప్రత్యేకమైన హాస్టల్ ఒకటే ఉంది. దానికి కూడా సరైన నిధులు కల్పించడం లేదు. హాస్టల్స్‌లో వార్డెన్స్, కుక్స్ లేరు. పర్మనెంట్ బిల్డింగ్స్ లేవు. బెడ్‌షీట్స్ కాని, గ్లాసులు, ప్లేట్స్ కూడా విద్యార్థులకు ఇవ్వడం లేదు. ఆ విధంగా వారు నిర్లక్ష్యానికి గురి కావడం జరిగింది. వాటిని గురించి శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. పోయిన సారి ఎస్.సి వెల్ఫేర్ క్రింద రు.642 కోట్లు కేటాయించారు. ఈ సారి రు.807 కోట్లు ప్రకటించినా విడుదల చేసినవి రు.170 కోట్లు. స్కాలర్‌షిప్స్ చాలా అవసరం ఉన్నాయి. దానికి పోయిన సారి గవర్నమెంట్ రు.125 కోట్లు కేటాయించి రు.45 కోట్లు రిలీజ్ చేసింది. అంటే డిక్లేర్ చేసిన బడ్జెట్ కంటే తక్కువ రిలీజ్ చేయడం జరిగింది. దాని వల్ల రెండు వేల మందికి స్కాలర్‌షిప్స్ ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. విద్యార్థులు చదువుకునే పరిస్థితిలో లేరు. వారి చదువు ఏమిటి అని ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. అ విధంగా యూనివర్శిటీస్‌లో బ్యాక్‌లాగ్ ఫిలప్ చేయడం లేదు. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్శిటీలో బ్యాక్‌లాగ్ ఫిలప్ చేయడం లేదు. టోటల్ జీరోగా ఉంది. దయచేసి ప్రభుత్వం వారు చిత్తశుద్ధితో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ మధ్యన బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి ఆంధ్రప్రభ పేపర్ వారు సర్వే కండక్ట్ చేశారు. అదంతా చదవాలంటే రెండు గంటలు పడుతుంది. ''బ్యాక్‌లాగ్ పోస్టులలో దారుణమైన దగా. 50 వేల పోస్టులు ఏవైతే ఎస్.సి లకు ఇచ్చారో

వాటిని ఫిలప్ చేయలేదు.  ప్రభుత్వం అంకెల గారడీ చేసుకుంటూ తప్పుడు ఫిగర్స్ ఇచ్చి వాటిని ఫిలప్ చేయకుండా తొక్కిపట్టడం జరిగింది.'' అని ఇంకా చాలా రాశారు.  డిగ్రీ కాలేజెస్‌లో బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్  చేయడం లేదు.  మెడికల్ కాలేజెస్‌లో, సోషల్ వెల్ఫేర్ కాలేజెస్‌లో, సెక్యూరిటీ సర్వీసెస్‌లో, హౌసింగ్‌లో కూడా బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్ చేయలేదు.  ప్రభుత్వం వారు మిస్‌లీడింగ్ ఫిగర్స్ ఇచ్చారు.  వాటిని సెట్‌రైట్ చేయాలి.  ఈ సమాజంలో బ్రతికే హక్కు కొందరికే లేదు.  అందరికీ కూడా సమాన హక్కు ఉంది.  కొందరిని రెండవ శ్రేణిగా చూడడం ప్రభుత్వానికి తగదు.  ఏమైనా పొరపాటు జరిగితే ప్రతి సారి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు అంటారు.  కాంగ్రెస్ పార్టీ చేసిన పొరపాట్లను మీ ప్రభుత్వం దిద్దవలసిన అవసరం లేదు అనుకుంటే పొరపాటు.  ఒకవేళ ఆ ప్రభుత్వం చేసిన పొరపాట్లు ఉన్నా వాటిని దిద్దవలసిన అవసరం, ఈ సమాజాన్ని ఉద్ధరించవలసిన అవసరం మీ పైన ఉంది.  ఈ ప్రభుత్వంలో మీరు ఉన్నారు కాబట్టి మిమ్ములను అడగడం జరుగుతుంది.  మొత్తం 28 వేల పోస్టులు బ్యాక్‌లాగ్ ఉన్నాయి.  22 వేలు అని ప్రభుత్వం లెక్క చెబుతున్నది.  గ్రూప్-4 ఎక్కువగా ఉండడం గమనార్హం.  ఉన్నతాధికారుల పోస్టులు ఫిలప్  చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి ఎస్.సి., ఎస్.టి ల పట్ల చిన్న చూపు చూస్తున్నారు.  అంటే అధ్యక్షా, 7, 10 తరగతులలో అప్ టు ఇంటర్‌మీడియట్ చదువుల పండగ, చదువుల సంక్రాంతి, నైట్ స్కూల్స్, అడల్ట్ ఎడ్యుకేషన్ ఇవన్నీ పెట్టి వారిని అంతవరకు తయారు చేసి ఆ తరువాత వారిని సొసైటీలో వదిలేస్తున్నాము.  All these qualifications make people eligible for only becoming drivers, attenders and peons.  వీరిని చదివించి ఉద్యోగాలు చూపించకుండా, అటు వారు వ్యవసాయం చేసుకోలేకుండా, కర్మాగారాలలో కూలీ చేసుకోలేకుండా ఇతరత్రా తయారు కాకుండా ఇంటర్మీడియట్ వరకు చదివించి ఆ పైన చదివించకుండా ఎక్కడికైనా పొండి, చావండి అని వదిలివేస్తున్నారు.  పెద్ద పోస్టులు అంటే గ్రూప్ 1, 2 లో వారికి రిజర్వేషన్ సిస్టమ్ ఫాలో చేయకపోవడం వల్ల తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది.  ప్రభుత్వం వారు స్పందించవలసిన అవసరం ఉంది.

విలేజ్ సెక్రటరీస్‌ను రిక్రూట్ చేశారు.  అందులో రిజర్వేషన్ సిస్టమ్ ఫాలో కాలేదు.  ఈ విలేజ్ సెక్రటరీస్ పోస్టులలో రిజర్వేషన్ ఫాలో చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.  అదే విధంగా వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి అంగన్‌వాడీ టీచర్స్‌కు జీతభత్యాలు తక్కువ ఇచ్చి వారు ఆందోళన చేస్తుంటే గుర్రాలతో తొక్కించి, వాటర్ బుల్లెట్స్, ఫైరింగ్ చేయించి తరువాత రు.500 నుంచి 1000 లు చేసి అందులో కూడా రిజర్వేషన్ సిస్టమ్ పాటించలేదు.  ఇది ఘోర అన్యాయం.  దీనిని ప్రభుత్వం దిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది.  ఎస్.సి కార్పొరేషన్ బడ్జెట్ పోయిన సంవత్సరం చూసినట్లయితే రు.183 కోట్లు ఉంది.  రెసిడెన్షియల్ స్కూల్‌లో ఎడ్యుకేషన్‌కు రు.173 కోట్లు ఉంది.  కేటాయింపులు సరిగానే చేశారు కానీ అవసరమైన దానికన్నా తక్కువ కేటాయించారు.  వాడకం కూడా ఇంకా తక్కువ ఉంది.  2002-2003 లో రు.183 కోట్లు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిలో పైసా విడుదల చేయకపోవడం గమనార్హం.  ఇది సెంట్రల్ గవర్నమెంట్ స్పాన్సర్డ్ స్కీమ్.  ఈ స్కీమ్‌లో గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి తెచ్చుకున్న డబ్బు తప్ప సెంట్రల్ గవర్నమెంట్ రిలీజ్ చేసిన రు.68 కోట్లు తప్ప స్టేట్ గవర్నమెంట్ ఒక్క పైసా పెట్టలేదు.  దాని వల్ల ఎస్.సి ల పైన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని బయట పడుతున్నది.  బి.జె.పి సోదరులలో ఒక్కరే ఇక్కడ ఉన్నారు.  సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ అయినా తీసుకు వచ్చి వారి వైన్ తీసుకు వచ్చి ఈ బాటిల్‌లో నింపి ఇచ్చినా ఎవరికీ అభ్యంతరం లేదు.  వారు రు.68 కోట్లు ఇచ్చారు.  దానికి మ్యాచింగ్ గ్రాంట్ మీరు ఇవ్వాలి.  ఇవ్వడం లేదు.  రు.183 కోట్లు బడ్జెటులో చూపించారు.  రు.68 కోట్లు గవర్నమెంటాఫ్ ఇండియా ఇచ్చిన ఫండ్ తప్ప స్టేట్‌గవర్నమెంట్ ఒక్క పైసా పెట్టలేదు.  ఈ ఫిగర్స్ చూపించి జిమ్మిక్స్ చేసి హై డ్రామా చూపించారు.  పబ్లిక్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.  1999 లో ప్రచారం కోసం ముందడుగు కార్యక్రమం చేపట్టి దాని కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు.  ఈ మూడు సంవత్సరాల నుంచి ముందడుకు అడ్రస్ దొరకడం లేదు.  ఎస్.సి కార్పొరేషన్ కు రు.210 కోట్లు కేటాయింపులు చూపించి దానికి విడుదల చేసింది కేవలం రు.98 కోట్లు.  అంటే 50 శాతం కూడా విడుదల చేయలేదు.  దీని వల్ల ప్రభుత్వం చిత్తశుద్ధి బయట పడుతున్నది.  ప్రభుత్వం అంటే వెల్ఫేర్ గవర్నమెంట్ అని ప్రజలకు మనం ఇచ్చే ట్రస్ట్.  మన మీద నమ్మకంతో ఓటు వేసి గెలిపించారు.  వారి సంక్షేమ కార్యక్రమాలు, వారి వెల్ఫేర్ గురించి ఆలోచిస్తారనే ఉద్దేశ్యంతో మనకు ఓట్లు వేసి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవకాశం ఇస్తే వారిని తప్పుదారి పట్టించారు.  అంకెల గారడీ చూపించారు.  వారిని మోసం చేయడం

మంచిది కాదని చెప్పి నేను భావిస్తున్నాను. 2000–2001 నుంచి ఆ నెక్స్ట్ ఇయర్ ఎస్.సి కార్పొరేషన్‌లో విడుదల చేసింది రూపాయి లేదు. కోతలు మాత్రం చాలా చేశారు. ఉన్న బడ్జెట్ కూడా కేవలం సాలరీస్ ఇచ్చారు. ఎస్‌సి కార్పొరేషన్‌లో పలుకుబడి ఉంటే రూల్స్ రెగ్యులేషన్స్, నీతినియమాలు ఏమీ ఉండవు. ఒకే వ్యక్తికి హైదరాబాద్‌లో ఉండే బ్రాంచ్‌లో 6 సార్లు 6 సంవత్సరాలు రు.5 లక్షలు లోన్స్ డిఫరెంట్ అకేషన్స్‌లో ఇవ్వడం జరిగింది. పేపర్లు ఘోషిస్తున్నాయి. ప్రతి పేపర్లో స్కామ్స్ గురించి, కుంభకోణాల గురించి రాయడం జరుగుతున్నది. దానిని గురించి స్పందించడం లేదు. రిజాయిండర్స్ కూడా ఇవ్వడం లేదు. జవాబు ఇవ్వడం లేదు. సరిదిద్దుకునే చర్యలు లేవు. సంబంధిత అధికారుల మీద చర్యలు లేవు. SC Corporation is totally big fraud. దానికి ఒక జనరల్ బాడీ ఉంటుంది. అది నేను అన్న మాట కాదు. కాగ్ 2002 రిపోర్టు ప్రకారం ఎస్.సి కార్పొరేషన్ కి జనరల్ బాడీ ఉంటుంది. అందులో మెంబర్స్‌ను నామినేట్ చేయవలసి ఉంటుంది. అపోజిషనవ్ పార్టీ నుంచి ఇద్దరు మెంబర్లను నామినేట్ చేయవలసి ఉంటుంది. అపోజిషన్ పార్టీ మెంబర్స్ లేరు. రూలింగ్ పార్టీ మెంబర్స్ లేరు. కార్పొరేషన్ జనరల్ బాడీ మీటింగ్ దాదాపు 10, 15 సంవత్సరాల నుంచీ ఎక్కడా జరగలేదు. మేనేజింగ్ డైరెక్టర్, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ వారే చేస్తున్నారు. 17416 ఎకరాల భూమి కొన్నట్లుగా ఉంది. అందులో 8043 ఎకరాల భూమి వేస్ట్ ల్యాండ్, యూజ్‌లెస్ అని ప్రభుత్వమే ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఉంది. ఇవన్నీ పనికిరాని భూములు, చలక భూములు, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములు కొని ప్రజలను మభ్యపెట్టి అధికారులు లంచాలు తీసుకుంటూ ఉంటే రాజకీయ నాయకులం మనం కోటాను కోట్లు పెట్టి చేస్తున్నాము. అధికారులు మాత్రం మంచిగా హాయిగా లక్జరీగా లైఫ్ లీడ్ చేస్తున్నారు. 8043 ఎకరాల భూమి ఇచ్చిన వారికి అన్యాయం జరుగుతున్నది. అదే విధంగా స్మాల్ షాప్స్ కూడా ఇంతవరకు ఇవ్వలేదు. 49 శాతం ఇందులో ఎస్.సి కార్పొరేషన్ కు గవర్నమెంటాఫ్ ఇండియా ఫండ్స్ ఉంటాయి. అవి మాత్రమే తీసుకుని నడిపిస్తున్నారు.

సా.4.40

అవి తీసుకొని యింతవరకు నడుపుతున్నారు. స్టేట్ గవర్నమెంట్ మ్యాచింగ్ గ్రాంట్ యివ్వవలసి వుంటుంది. 1999 నుండి యిప్పటివరకు మెంబర్స్ లేరు. ఇప్పటివరకు మీటింగ్స్ జరగలేదు. అన్నీ బినామీ లోన్స్ వున్నాయి. ఏవిధమైన ఎంక్వయిరీస్ జరగలేదు, యాక్షన్ తీసుకోలేదు. ఏలేరు, రామచంద్రాపురం శ్కామ్స్ గురించి జరిగిన ఎంక్వయిరీస్ కూడా సప్రెస్ చేశారు. ఏమీ యాక్షన్ తీసుకోలేదు. ' సంక్షేమ పథకాలకు చరమగీతం' అని, ' కేంద్ర నిధులను దారిమళ్లిస్తున్న రాష్ట్రప్రభుత్వం' అని పేపర్లు వ్రాశాయి. ట్రైబల్ వెల్‌ఫేర్ విషయంలో యస్‌టి కార్పొరేషన్, ట్రైకార్ మొదలైనవి వున్నాయి. రాష్ట్రంలోని ట్రైబల్ వెల్‌ఫేర్ హాస్టల్స్ 106. గురుకుల్ రెసిడెన్షియల్ యిన్‌స్టిట్యూషన్స్ 27 వున్నాయి. ఇందులో శ్రీశైలం, యానాది, వరంగల్, ఏటూరినాగారం, చోడవరం, వెస్ట్ గోదావరి, వైజాగ్, పాడేరు, సీతంపేట, భద్రాచలంలలో ఐటిడిఎలు వున్నాయి. ఈ ఐటిడిఎలు ప్రభుత్వానికి మహారాజపోషకుల లాంటివి. కలెక్టర్ ఆఫీస్‌లో కార్పెట్ కావాలన్నా, కారుకు గాడ్జెట్స్ కావాలన్నా , ముఖ్యమంత్రి డ్వాక్రా మీటింగ్స్ పెట్టాలన్నా , బస్సు కిరాయిలు కావాలన్నా ఐటిడిఎ నుండే తీసుకుంటారు. ప్రతి సంవత్సరం ప్రతి ఐటిడిఎకు రు.20 కోట్లు వస్తుంది. ఓచర్ ఆడిట్ దీనికి లేదు. పెర్‌ఫార్మెన్స్ ఆడిట్ లేదు. సమగ్ర దర్యాప్తు లేదు. గత 25 సంవత్సరాలుగా సంవత్సరానికి రు. 20 కోట్ల చొప్పున ఐటిడిఎలకు కేంద్రం డబ్బు యివ్వడం జరుగుతోంది. దానికి అతీ గతీ లేదు. ఆ డబ్బును గిరిజనాభివృద్ధికి సక్రమంగా వాడుతున్నారా, లేదా, ఎవరు బాధ్యులనేది ఎవరూ విచారించడం లేదు. స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో యిదంతా నడుస్తోంది. ప్రజాస్వామ్యంలో ఈ విధానం మంచిది కాదు. రు. 500 కోట్లకు సంబంధించి యింతవరకు ఆడిట్ లేదంటే శోచనీయం . ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక మంత్రి కానివ్వండి, కార్పొరేషన్ చైర్మన్ కానివ్వండి, ఎంఎల్ఏ కానివ్వండి రు. 5 మిస్‌యూజ్ చేసినా పారదర్శకత్వం, ఎకౌంటబిలిటీ వుంది కనుక జవాబుదారీతనం వహించవలసి వుంటుంది. ఏ స్కీమ్స్ పెట్టకుండా డిపార్ట్‌మెంట్‌ను ఎబాలిష్ చేసి రాష్ట్రంలోని గిరిజనులందరికీ డబ్బు రూపంలో యిచ్చినా ఒక్కొక్కరికి రు.10 వేల చొప్పున వచ్చేది. అలా చేయకుండా ఒక సంస్థను పెట్టి , ఆ సంస్థకు డబ్బు వచ్చే మార్గం ఏర్పాటు చేసి , ఆ డబ్బు ప్రభుత్వం తీసుకొని యితరత్రా దుర్వినియోగం చేస్తూ గిరిజనోద్ధరణకు పాటుపడడం లేదు. ట్రైకార్‌కు నిధులు లేవు. రు. 25 కోట్లు కేంద్రం నుండి వస్తుంది. నేషనల్ ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రుణం క్రింద ప్రతి సంవత్సరం డబ్బు వస్తుంది. దీనికి వడ్డీతో సహా

ప్రభుత్వం రుణం చెల్లిస్తోంది. గిరిజనులు తీసుకున్న రుణాలకు గత ఐదు సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా చెల్లించలేదనే నెపంతో , గత ఐదు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా లోన్ కానివ్వండి, సబ్సిడీ కానివ్వండి యివ్వడం జరగలేదు. 2002-03 సంవత్సరంలో రు. 25 లక్షలు రాష్ట్రప్రభుత్వం ట్రైకార్‌కు కేటాయించింది. గత ఐదు సంవత్సరాలుగా రు. 25 కోట్లు చొప్పున ప్రతి సంవత్సరం కేంద్రం నుండి తెచ్చుకొని, రాష్ట్రప్రభుత్వం నామమాత్రంగా రు. 25 లక్షలు ట్రైకార్‌కు యిచ్చి గొప్పగా సేవ చేశామని చెప్పుకుంటున్నారు. ఇది సమంజసం కాదని తను ద్వారా తెలియజేస్తున్నాను. బిసి వెల్ఫేర్ కార్పొరేషన్ కానీయండి, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ కానీయండి, జనాభాలో 56 శాతం వున్న బిసిలకు అనుకున్న మేరకు సహాయం చేయలేకపోతోంది. మన రాష్ట్ర జనాభా 8 కోట్లు అనుకుంటే 4 కోట్లకు పైబడి వున్న బిసిలకు సంబంధించి 2002-03 సంవత్సరంలో రు. 256 కోట్లు మాత్రమే ఏర్పాటు చేశారు. కొత్త బడ్జెట్‌లో రు. 258 కోట్లు కేటాయించారు. వీరిలో చదువుకున్న నిరుద్యోగులు చాలామంది వుంటారు. లోయర్ మిడిల్ క్లాస్, పూర్ పీపుల్ వీరిలో ఎక్కువ మంది వుంటారు. వారి సమస్యలు వేరు. బిసిలను కూడా 'ఎ, బి, సి, డి' వర్గాలుగా విభజించారు. బిసిలంటే సెకండ్ రేట్ సిటిజన్స్‌గా, యస్‌సి, యస్‌టిలను సెకండ్ రేట్ సిటిజన్స్‌గా కించపరచడం కోసం యిదంతా పెట్టారు తప్ప వారి సంక్షేమం గురించి ఆలోచించడంలేదు. 'ఆదరణ' అనే స్కీమ్‌ను 1999లో ఎన్నికలకు ముందు పెట్టారు. 'ఎ' గ్రూప్‌లో కొంతమందికి ఆదరణ క్రింద సహాయం చేశారు. 1999 తరువాత అది చేయలేదు. బిసిలలోని 'సి,డి' కేటగిరీలకు ఒక్క నయాపైస సహాయం చేయలేదు. 'బి' వర్గం క్రిందికి చిన్న, సన్నకారు రైతులు, చేతివృత్తుల వారు వస్తారు. వారు ఎటువంటి ఆధారం, బ్రతుకుతెరువు లేనివారు. వారిని చదివించినా, ఏమి చేయాలో అర్థంకాకుండా వున్నారు. ఎక్కడ లెక్కలు తీసినా అటెండర్స్, అంతకంటే తక్కువ ఉద్యోగాలలో 90 శాతం వరకు బిసిలే వుంటున్నారు. వారి గురించి మనం ఆలోచించడం లేదు. గ్రూప్ వన్ సర్వీసెస్‌లో వారికి ఎన్ని రిజర్వేషన్స్ వున్నాయనేది ఆలోచించాలి.

బిసిలమధ్య యింటర్‌క్యాస్ట్ మ్యారేజెస్ ఎంకరేజ్ చేస్తామని అన్నారు. మీరు ఎంకరేజ్ చేసేది ఏమిటి? వారే చేసుకుంటారు. డబ్బు ఏమయినా యిస్తున్నారా అంటే అదీ లేదు. యస్‌సి, యస్‌టిలు పెద్దలు అంగీకరించకపోతే పోలీస్ స్టేషన్స్‌లో పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. వాళ్లు మ్యారేజ్ సర్టిఫికేట్స్ తీసుకొని, పోలీస్ ఆఫీసర్స్‌తో కలిసి ఫోటోస్ తీయించుకొని అప్లయ్ చేసినా నయాపైస యిచ్చే దిక్కు లేదు. ఇంక మీరు ఎంకరేజ్ చేసేది ఏమిటి? అంత చిత్తశుద్ధే వుంటే అదర్ ఫర్‌వార్డ్ క్లాసెస్‌ను , బిసి, యస్‌సి, యస్‌టిలను ఎందుకు ఎంకరేజ్ చేయడంలేదు? బిసి, యస్‌సి, యస్‌టిలకు రు. 500 యిస్తే , ఒసిలను చేసుకుంటే రు. 5 వేలో, రు. 10 వేలో పెట్టండి. మేము వద్దనడం లేదు. క్యాస్ట్ సిస్టమ్ ఎబాలిష్ చేయండి. బిసిలలో ఫిషర్‌మెన్ సొసైటీలు పెట్టారు. వారికి యిచ్చిందేమీ లేదు. వాషర్ మెన్ సొసైటీ, నాయి బ్రాహ్మిన్ సొసైటీ, ఈ రకంగా రకరకాల సొసైటీలు పెట్టడం తప్ప యిచ్చేదేమీ లేదు. ఈ రకంగా కులాల పేర్లతో విభజించడం తప్ప సంక్షేమ పథకాల ద్వారా ఎవరిని ఆదరించారు? ఎవరు పైకి వచ్చారు? మంగలిపని, చాకలి పని, ఇతర వృత్తిసంబంధమైన పనులు వారే చేయాలా? సంఖ్యాపరంగా తక్కువగా వున్న మనం రాజ్యాలేలుతున్నాము. మనం రాజులం . వారేమో వృత్తిపనులు చేసుకుంటూ బ్రతకాలి. మంగలి వాడి కొడుకు ఎంఎల్‌ఏ, మంత్రి కాకూడదు. ఫిషర్‌మెన్ కొడుకు ఫిషర్‌మెన్ కాకుండా పైకి రావడానికి ఏమి చేస్తున్నాము? సౌత్ ఇండియా మొత్తంలో రజక ఎంఎల్‌ఏ ఒక్కరు మాత్రమే మన దగ్గర వున్నారు. సభ్యసమాజం సిగ్గుపడవలసిన అంశాలెన్నో వున్నాయి. వారికి ఏమి రిజర్వేషన్స్ కల్పిస్తున్నాము? వారికి ఏమి ఆర్థిక సహాయం చేస్తున్నాము? జీవో నంబర్ 402/74 క్రింద వారికి కేటాయించవలసిన విధంగా కేటాయించడం లేదు. గవర్నమెంట్ కేవలం రు. 11 కోట్లు మాత్రమే కేటాయించింది. ఉదాహరణకు కరీంనగర్ జిల్లాలో రు. 3.5 కోట్ల వరకు ఇంటర్‌మీడియేట్ వరకు స్కాలర్‌షిప్స్‌కు డిమాండ్ వుంది. ప్రభుత్వం రు.2 కోట్లు కేటాయించి చేతులు ఎత్తేసింది. ఇంకా 1/3 వంతు మందికి స్కాలర్‌షిప్స్ అందవలసి వుంది. మేము స్వయంగా మాట్లాడడమే కాకుండా, పేపర్లలో కూడా యిచ్చాము. కమిటీలలో తీర్మానం కూడా చేశాము. వెల్ఫేర్ కమిషనర్‌కు, కార్పొరేషన్ యండికి కూడా వ్రాశాము. కానీ వారి నుండి సమాధానం రాదు. మంత్రులైనా ప్రజాప్రతినిధులు వెళ్లి అడుగుతే జవాబిస్తారు కాని , అధికారుల నుండి మాత్రం జవాబు రాదు. ఫలానా వారికి ప్రమోషన్ కావాలనో, యింక్రిమెంట్ కావాలనో, ట్రాన్స్‌ఫర్ కావాలనో వస్తే జవాబుచెప్పకపోవడంలో అర్థం వుంది. ప్రజా సంక్షేమంగురించి , ప్రజల సమస్యలనుగురించి వ్రాస్తే, అధికారులు జవాబు యివ్వకపోవడం ఎంతవరకు

సమంజసం? మాకు జవాబులు యివ్వడంలేదు. మా శాఖలకు సంబంధించి లైట్ వెయిట్ మంత్రులున్నారు. హెవీ వెయిట్ సెక్రటరీస్ వున్నారు. ఎవరూ మాట వినడం లేదు. దయచేసి గమనించాలి.

సా.4.50

ఇప్పుడు ఈ విధంగా లెక్కలు చూస్తే 72 కోట్ల రూ.లు అవసరం ఉంటుంది స్కాలర్‌షిప్స్ కొరకు. కాని మీరు 11 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే 1/6వ వంతు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ స్టూడెంట్స్‌కు మాత్రమే స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు. 5/6 వ వంతు మందికి ఇవ్వడం లేదు. 1/3 వంతు స్టూడెంట్స్‌కు స్కాలర్‌షిప్స్ అందించలేని పరిస్థితి ఉంది. ఆదరణ ఇప్పుడు లేదు. మూడేళ్ల నుండి దానిని అమలుచేయడం లేదు. 1999లో మాత్రం ఈ పథకం కింద 80 కోట్ల రూపాయాలు ఇచ్చారు. ఇందులో కూడ అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయి. వాటిపైన ఎంక్వయిరీ జరుపవలసి ఉన్నప్పటికీ, నాలుగు సంవత్సరాలు గడిచినా ఎలాంటి ఎంక్వయిరీ జరగలేదు. డబ్బు ఎందుకు మిస్‌యుటిలైజ్ జరిగిందో వాళ్ల పట్టించుకోవడం లేదు. 2003-04 లో కేవలం 60 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించడం జరిగింది. గతంలో కూడ ఇంచుమించు ఇదే మొత్తం ఉంది. ఇప్పుడు నామమాత్రంగా లక్షల్లో మాత్రమే పెంచడం జరిగింది. ఇది ఏ మూలకు సరిపోదు. బి.సి.లకు చెందిన 60 వేల బ్యాక్‌లాగ్ వేకన్సీలు ఉన్నాయి. కాని ప్రభుత్వం చూపించింది కేవలం రెండు, మూడు వేల పోస్టులు మాత్రమే. వాటిని కూడ ఫిల్ అప్ చేయడం లదు. ఏదైనా ఫిల్ అప్ చేస్తున్నారంటే, అది కేవలం నాల్గువ తరగతి పోస్టులను మాత్రమే. గ్రూప్ 1, 2 , కాలేజీ లెక్చరర్లు, ఏయిడెడ్ కాలేజీ లెక్చరర్ పోస్టులు ఫిల్ అప్ చేయడం లేదు. మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కాలేజీల్లో రిజర్వేషన్ విషయానికి వస్తే, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఒక ఇంజనీరింగ్ కాలజేజ్, జిల్లాకు రెండు మెడికల్ కాలేజీలు ఇస్తున్నామని చెపుతున్నారు. సంతోషమే. కాని ఇందులో చదువుకొనే స్థోమతు గల వారు ఎంత మంది ఉన్నారు బి.సి., ఎస్.సి., ఎస్.టి.ల్లో . ఎవరకి ఈ ఉన్నత చదువుల అవకాశం లభిస్తున్నది ? డబ్బు ఉన్న వాళ్ల డబ్బుతో చదువులు కొనుక్కొంటున్నారు. ముఖ్యంగా ప్రయివేట్ కాలేజీలో ఎన్.ఆర్.ఐ. పిల్లలు చదువుకుంటున్నారు. అంటే జనాభాలో సగం ఉన్న వర్గాలకు డాక్టర్, ఇంజనీరింగ్ వంటి వృతి విద్యా కోర్సులు చదువుకొనే స్థితిలో లేరు అన్నమాట. డబ్బులు లేని వాళ్ల కేవలం చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకోవాలి. అవి కూడ దొరక్కపోతే, తీవ్రవాదం దిక్కు వెళ్లితే, తీవ్రవాదులంటూ వాళ్లను ఎన్‌కౌంటర్ చేస్తాం అంటే సమస్య తీరదు. ఈ విధంగా అణగారిన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతున్నది. ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి అవసరమైన పద్ధతిలో సహాయం అందించి ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఇక వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ విషయానికి వస్తే, రాష్ట్రంలో 30 వేల అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. తల్లి ఎక్కడ ఉంటుందో అక్కడే బిడ్డ, బిడ్డ అంటే మగపిల్లవాడు కావచ్చు, ఆడపిల్ల కావచ్చు, వీళ్ల రాష్ట్రంలో 80 శాతం వరకు ఉన్నారు. ఇంకా ఎక్కువే కావచ్చు. వీరి గురించి ఎంత మాట్లాడినా తక్కువే అవుతుంది. అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్స్‌కు ఉండే ఓపిక, వాళ్ల పడే కష్టాలు చూస్తే, వారికి ఇస్తున్న రెమ్యునరేషన్ చాల తక్కువ . రౌతు మోసే మగ కూలీకి 75 రూ.లు ఇస్తూంటే, ఆడవాళ్లకు 50 రూ.లు కూడ ఇచ్చే పరిస్థితి లేదు. సెక్స్ డిస్‌క్రీషన్ జరుగుతున్నది. అంగన్‌వాడీ టీచర్స్ ఉన్నారు. వారికి గతంలో నెలకు రూ.500 లు ఇచ్చేవారు, ఇప్పుడు వేయి రూపాయాలు ఇస్తున్నారంట. ఆ వేయి రూపాయిలకు కూడ, ఆమెనే గ్రామం అంతా సుంకర పని చేయాలి, కొత్వాల్ పనిచేయాలి, గ్రామంలో గర్భిణీల గురించి వాకబు చేయాలి, ఎవరు పుడుతున్నారు, ఎవరి చనిపోతున్నారు, ఎవరికి ఏ రకమైన మందులు ప్రతి రోజూ ఇవ్వాలి నువ్వు బాగున్నావా తల్లి అంటూ ప్రతి ఒక్కరిని పలకరించాలి, అదే విధంగా మలేరియా డిపార్టుమెంట్ వారి తరఫున వెళ్లి మీరు బాగున్నారా అని ఇవన్నీ చూసి లెక్కలన్నీ ప్రభుత్వానికి అందచేస్తూ ఉండాలి. అటువంటి వారికి మనం ఇస్తున్న ట్రీట్‌మెంట్ ఎటువంటిది? సరైన జీతాలు లేవు. భత్యాలు లేవు. వాళ్ల

గురించి ఆలోచించే వాళ్లు లేరు.   30 వేల అంగన్ వాడీ కేంద్రాలున్నాయి, అందులో కొన్ని వేల మంది హెల్పర్స్, 1000 మంది అంగన్ వాడీ వర్కర్స్ ఉన్నారు.  వాళ్లకు సరైన వేతనాలు లేవు, వసతులు లేవు, గ్రామాల్లో ఉండే పరిస్థితి లేదు.  ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో అయితే రాత్రి పూట ఒక్క ఆడ మనిషే పోయి గ్రామాల్లో  ఉండే పరిస్థితి లేదు.  ఎక్కడైనా మండల హెడ్ క్వార్టర్స్‌కు కాని, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌కు  లేకపోతే సేఫెస్ట్ ప్లేస్‌కు పోయి ఉండవలసిన పరిస్థితి ఉంది.  రెసిడెన్షియల్ క్వార్టర్స్ లేవు. టాయ్‌లెట్స్ లేవు.  పక్కా బిల్డింగ్స్ లేవు.  వాటికి కావలసిన వనరులను కూడ సమకూర్చలేదు.   ఆర్థిక వనరులు సమకూర్చకుండా వారితో పని చేయించుకోవడం అంటే ఇంత కన్నా ఘోరమైన  పరిస్థితి మరొకటి ఉండదు.  ఐసిడిఎస్ చూసినట్లయితే, 2002-03 సంవత్సరంలో 9 కోట్ల రూ.లు ఇచ్చారు, ఇప్పుడు 12 కోట్ల రూ.లు మాత్రమే ఇచ్చారు.   వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకున్నది 96 కోట్ల రు.లు.  ఇప్పుడు ఋణం తీసుకున్నది 146 కోట్ల రూ.లు. అదనపు పోషక ఆహారం పథకం కింద గతసంవత్సరంలో 59 కోట్ల రూ.లు ఖర్చు చేస్తే, ఇప్పుడు 142 కోట్ల రూ.లు ఖర్చు పెడతామని చెపుతున్నారు.  వీటితోబాటు వరల్డ్ బ్యాంక్ నుండి 390 కోట్ల రూ.ల ఋణం కూడ ఉంది.   పిఎంఆర్‌వై కింద కేంద్రం 28 కోట్ల రూ.లు ఇస్తే, దానికి మనం మ్యాచింగ్ ఇవ్వాలి.  దానిని ఇప్పుడు చాల తక్కువ చేశారు. అందులో సగం కూడ ఇవ్వలేదు.  బాలికా సంరక్షణ పథకం కింద  గత సంవత్సరం 6 కోట్ల రూ.లు పెట్టారు, ఇప్పుడూ 6 కోట్ల రూపాయాలే పెట్టారు.  ఒక్క రూపాయి కూడ పెంచలేదు.  ఇన్‌ఫ్లేషన్ వల్ల గాని, ధరలు పెరిగినందు వల్ల కాని ఇటువంటి పరిస్థితుల్లో   అప్పుడు ఆరు కోట్ల రూపాయాలే పెడితే, ఇప్పుడు దానిని 12 కోట్ల రూపాయలు అయినా పెట్టకపోతే ఎట్లా?   ఇందులో కూడ కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నది తప్ప మన రాష్ట్ర ప్రభుత్వం పెట్టింది నయా పైస కూడ లేదు.  వీళ్లు కేవలం మేము చేస్తున్నాం మేము చేస్తున్నాం అని పబ్లిసిటీ తప్పించి, వీరు ఇంత కంటె ఎక్కువ చేసిని ఏమి లేదు.

ఇక మైనార్టీల వెల్ఫేర్ విషయానికి వస్తే,  వీళ్లు జనాభాలో ఆరు శాతం ఉన్నారు.  ఇవి పాత లెక్కల ప్రకారం . లేటెస్ట్ సెన్సెస్ చూస్తే, అది 10 శాతం వరకు ఉండవచ్చు.   కాని వారి సంక్షేమానికి కేటాయించింది 38 కోట్ల రూపాయలు మాత్రమే.   ఇందులో కూడ రోష్నీ, షాదీఖానాలు, యునాని మెడిసన్ గురించి అన్నారు.  కాని ఈనాడు రోష్నీ ఎక్కడా కనిపించడం లేదు.   రోష్నీ అంధేరా అయిపోయింది 1999 తరువాత.   షాదీఖానాలు కట్టారు.  వీటి అవసరం ఎప్పుడు ఉంటుంది అధ్యక్షా?  షాదీఖానాలు అని ఉర్దూలో అంటారు, ఇంగ్లీష్‌లో మ్యారేజ్ హాల్స్ అంటారు, తెలుగులో కళ్యాణ మండపాలు అంటారు.  అయితే దీనికి కొత్తగా పేరు పెట్టి కొత్త స్కీమ్‌ను తీసుకొని వచ్చినట్లుగా ప్రభుత్వం చెపుతున్నది. అసలు ఎవరు అడిగారు షాదీఖానాల గురించి .  వాటికి ఖర్చు పెట్టిన డబ్బునే మైనార్టీల వెల్ఫేర్ స్కీమ్స్ కింద గాని, స్టూడెంట్స్ స్కాలర్‌షిప్స్ గురించి కాని, పూర్ ఫ్యామిలీస్ గురించి గాని సబ్సిడీ రూపంలో కాని, కన్‌సెషన్ రూపంలో కాని, లోన్స్ రూపంగా గాని ఇస్తే బాగుంటుంది.  కేవలం 1999లో ఎన్నికల ముందు  చేసిన పనులు ఇవన్నీ .   అయినా 1999 నుండి 38 కోట్ల రూపాయాలే కేటాయిస్తూ వచ్చారు గాని ఒక్క పైస కూడ ఎక్కువ చేయలేదు. కనీసం జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కూడ ఉర్దూ మీడియం స్కూల్స్ లేవు.   ఉన్నా, వాటికి పక్కా బిల్డింగ్స్ లేవు.  బిల్డింగ్స్ ఉన్నా స్టాఫ్ ఉండరు.  సబ్ స్టాఫ్‌తో  నడుస్తున్నాయి.  మైనార్టీలు గురించి, క్రిస్టియన్ల గురించి, ఇతర మతస్థుల గురించి ఏ విధంగా ఆదుకొన్న సంఘటనలు మనకు కనపడటం లేదు.

ఇక ఫిజికల్లీ హ్యాండికేప్డ్ వెల్ఫేర్ విషయానికి వస్తే,  పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది.  వారి గురించి పట్టించుకునే నాథుడే లేడు.  జనాభాలో వీరి శాతం ఆరు. పి.హెచ్. ల కోసం రిజర్వు చేసిన ఉద్యోగాల సంఖ్య వాస్తవానికి 10 వేలు ఉండగా, ప్రభుత్వం మాత్రం 2313 పోస్టులు అని మాత్రమే చెపుతున్నది. వీళ్ల కోసం మన రాష్ట్రంలో 11 స్కూల్స్ ఉన్నాయి. మా కరీంనగర్ జిల్లాలో ఫిజికలీ హ్యాండికేప్డ్ వారి స్కూల్ కోసం ప్రభుత్వం ఆరు ఎకరాల భూమిని అలాట్ చేయడం జరిగింది.  అందులో పక్కా బిల్డింగ్ కట్టమంటూ గత 15 సంవత్సరాలు నుండి ప్రయత్నం చేస్తూ ఉంటే,   ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా స్పందించకుండా , ఒక్క రూపాయి కూడ అలాట్ చేయకుండా  ఉంది. ప్రస్తుతం ఈ ఆరు ఎకరాల భూమి, ఎన్‌క్రోచ్‌మెంట్స్ వల్ల మూడు ఎకరాలకు తగ్గింది, వచ్చే సంవత్సరానికి అది రెండు ఎకరాలకంటె ఎక్కువ ఉండదు.  దయచేసి దానిని గమనించండి.   ఇటువంటి వాటిని పరిశీలించి చేయవలసిన అవసరం ఉంది.

ఎస్.సి. పాప్యులేషన్ ప్రకారం ఎస్.సి. కాంపొనెంట్ కింద 15 శాతం నిధులను అంటే దాదాపు 559 కోట్ల రూపాయిల నిధులు కేటాయించాలి, అదే విధంగా 6 శాతం జనాభా కల్గిన ఎస్.టి.లకు దాదాపు అదే ప్రపోర్షనేట్‌తో అలాట్ చేయాలి. అలాగే పిజికలీ హ్యాండిక్యాప్డ్‌కు నిధులు కేటాయించి విడుదల చేయవలసిన అవసరం ఉంది. అయితే ప్రభుత్వం పి.హెచ్. వాళ్లకు కేవలం రెండు కోట్ల రూపాయాలు మాత్రమే అలాట్ చేయడం జరిగింది.

సా.5.00

ఉద్యోగులు కోర్టుకు వెళ్లడం జరిగింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కోర్టులో దానిని ఫైటవుట్ చేయడం లేదు. కోర్టులో ఆ లిటిగేషనుకు ఫైటవుట్ చేసి దానిని బయటకు లాగి, అంగవైకల్యం ఉన్న వారికి తగిన సహాయం చేయాలని కోరుతున్నాను.

హౌసింగ్ బడ్జెట్ డిమాండులో దాదాపు రూ.535 కోట్లు ప్రపోజ్ చేశారు. ఇందులో 4 లక్షల 50 వేల ఇళ్లు కడతామని అన్నారు. వీకర్ సెక్షన్సుకు ఏ విధంగా ఇది సాధ్యమవుతుంది? ప్రభుత్వం క్లియర్‌గా చెప్పాలి. వీకర్ సెక్షన్సుకి, ఫిషర్ మెన్‌కి, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే బీడీ వర్కర్సుకి ఇళ్లు ఉన్నాయి ఇందులో. ఎస్‌సి, ఎస్‌టి లకున్నాయి. ముఖ్యమంత్రి గారు రూ.22,500 ఎనౌన్సు చేశారు. దీని ప్రకారం రూ.లక్షకు నాలుగున్నర ఇళ్లు కూడా కావు. ఆ లెక్కన 4 లక్షలు కాదు, 2 లక్షల ఇళ్లు కూడా కావు. చెప్పేది బారెడు, చేసేది కొసరన్నట్టుంది. రూ.535 కోట్లు ఎనౌన్సు చేసి 4 లక్షల 50 వేల ఇళ్లు ఎనౌన్సు చేశారు. కాస్ట్ ఆఫ్ ద హౌస్ పెంచారు. దీనిలో గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి వచ్చిన బీడీ వర్కర్సు, ఫిషర్‌మెన్, ఎస్‌సి, ఎస్‌టిలు, వీకర్ సెక్షన్సుకు ఇళ్లున్నాయి.

ఏ ప్రభుత్వంలోనైనా బ్యాంకింగ్‌లో వన్‌టైం సెటిల్మెంట్ ఉంటుంది. బాకీలు బకాయి పడితే కట్టలేని పరిస్థితి వుంటే బ్యాంక్రప్టసీ ఉంటే, వన్‌టైం సెటిల్మెంట్ చేసి, బాకీలో వడ్డీ మాఫీ చేసి తీసుకుంటారు. ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా నిర్దాక్షిణ్యంగా రూ.177 కోట్ల 42 లక్షల విలువ గల హౌసింగ్ లోన్సు ఇచ్చి, వసూలు చేస్తున్నారు. 20 ఏళ్ల క్రితం లోన్సు రైటాఫ్ చేయవచ్చును. రైటాఫ్ చేస్తే, ఇళ్లు కట్టించిన పుణ్యం వస్తుంది. ముక్కు,చెవి పట్టుకుని బలవంతంగా వసూలు చేస్తే బాగుండదు. మంచిది కాదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎస్‌టి పాపులేషన్‌లో 33 కమ్యూనిటీస్ ఉంటాయి. దీనిలో లిట్రసీ రేటు 17.16 శాతం ఉంది. నేషనల్ ఏవరేజ్ 44.9 శాతం ఉండగా ట్రైబల్ విమెన్‌లో 91 సెన్సెస్ ప్రకారం 8.68 ఎడ్యుకేషన్ ఉంది. అంటే మనం ఎన్ని పథకాలు పెట్టి చదివించినా ఈ స్కీమ్సు అన్నీ పట్టణాలకే పరిమితమై, వైట్ కాలర్డ్ వారికే అందుతున్నాయి. టీచర్సుకు పెద్ద పెద్ద జీతాలిస్తున్నాము. కొంతమంది టీచర్సు జిల్లా కలెక్టరు కంటే రెండింతలు జీతాలు డ్రా చేస్తున్నారు. ట్రైబల్ విమెన్‌లో 8.68 శాతం ఎడ్యుకేషన్ ఉంటే, అది సిగ్గు పడాల్సిన పరిస్థితి. టోటల్ లిట్రసీ 17.16 శాతం కంటే ఎక్కువ లేదు. ఇందులో ఎస్‌టి బడ్జెట్ ఎలాట్ చేసింది చాలా తక్కువ. రూ.433 కోట్లు ఉంటే దానిలో రూ.166 కోట్లు ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్, జీతాలకి పోతున్నాయి. ఎకనామిక్ డెవలప్‌మెంట్ రూ.124 కోట్లు అంటున్నారు. బయట గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి వచ్చింది రూ.2 కోట్ల 68 లక్షలుంది. రూ.40 కోట్లు లోన్సు తెచ్చారు. రూ.77 లక్షలు, రూ.45 లక్షలు నామ్కే వాస్తే పెడుతున్నారు.

ప్రభుత్వం స్పందించకపోవడానికి కారణాలు ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి లేదు. కొన్ని న్యూస్ పేపర్సులో కొన్ని హెడ్‌లైన్సు మాత్రమే చదువుతాను. మొత్తం చదవాలంటే టైము చాలా తీసుకుంటుంది.

"సంక్షేమ పథకాలకు చరమగీతం. కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం – 15 సెప్టెంబరు – వార్త. భారీగా నిధుల కోత. సంక్షేమం తలరాత. వంచన వధ్యశిలపై చెంచులు." అధ్యక్షా, ఈ చెంచులలో ఒక్కరు కూడా చదువుకున్న వాళ్లు లేరు. వాళ్లకు ఉద్యోగాలు లేవు. ఎంత అన్యాయం అంటే వాళ్లను పట్టించుకునే వాళ్లు లేరు. " హైఫాడ్ నిధుల్లో అవినీతి పంట . సాగు గిరిజనులది – సంపాదన దళారులది. గిరిజనుల జీవితాలపై నిర్లక్ష్యపు తెగలు . ప్రభుత్వ శాఖల నుంచి జన్మభూమికి నిధులు . వికలాంగుల సంక్షేమం అంతా వాగ్దానాల మయం . కార్యరూపంలో శూన్యం . భద్రాచలం ఐటిడిఏలో అవినీతి పర్వం . ఎస్‌సిలకు 10 లక్షల ఇళ్ల పట్టాలు, అనుకున్నట్లుగా ఇది జరగడం లేదు. సంక్షేమానికి తూట్లు, రూ. 213 కోట్లు, ప్రచారంలోనే తప్ప ప్రయత్నంలో కనిపించని ఐటిడిఏ పని తీరు. వికలాంగుల సంక్షేమం అంటే మూడు చక్రాల వాహనాలేనా? నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం . సాధించిందే పరమార్థం . జరిగిన మంచి కొంత – కదలని పథకాలు అనేకం . సంక్షేమానికి అవినీతి గ్రహణం . బిసి సంక్షేమానికి కేటాయింపులో నిర్లక్ష్యం . దళితుల రక్షణ కాగితాలకే పరిమితమా? మూసివేత దిశలో గిరిజన సహకార సంస్థలు. 6 పథకాల హాంఫట్ – మిగిలిన వాటికి నిధులు కట్. దగాచేస్తున్న సర్కారు. కుంటినడకన బెస్ట్ ఎవైలబుల్ పథకం . గిరిజన విద్యార్థుల పబ్లిక్ స్కూలు ప్రచారానికేనా? ఎస్‌సి, ఎస్‌టిల గ్రాంట్లను దారి మళ్లిస్తున్న రాష్ట్రం . "

ఈ విధంగా వార్తా పత్రికలన్నీ ఘోషిస్తూ ఉంటే ప్రభుత్వం నుంచి ఒక రిజాయిండర్ గానీ, ఒక స్టేట్‌మెంట్ గానీ లేదు. నిన్న సిఎం పేషీలో ఐఎఎస్ అధికారుల స్టేట్‌మెంట్ ఇస్తూ, ఈ స్టేట్‌మెంట్ కూడా రిలీజ్ అయింది. ఒకే రోజు రెండు స్టేట్‌మెంట్స్ వచ్చాయి. ఇంత ప్రాంప్ట్‌గా రియాక్ట్ అయ్యే స్మార్ట్ గవర్నమెంట్ గత మూడు సంవత్సరాల నుంచి దళితులు, అణగారిన వర్గాలు, పేదలకు జరిగిన అన్యాయాల గురించి స్పందించక పోవడానికి కారణాలు ఏమిటి? మంత్రులు స్పందించ వచ్చు. అధికారులు స్పందించ వచ్చు. ప్రభుత్వం గ్రాంట్లను పెంచవచ్చు. అవినీతిని ఆపవచ్చు. సంక్షేమానికి ఏర్పాట్లు చేయవచ్చు. ఏ విధంగానూ స్పందించలేదు. అంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. బడ్జెటు కేటాయింపు చాలా తక్కువ. ఇంతకు మూడింతలు జనాభా ప్రాతిపదికపై 80-85 శాతం జనాభాకు అవసరమైన డబ్బు సమకూర్చకపోతే కేవలం ఇది ఉత్తమ శ్రేణికి చెందిన సొసైటీయా? పేద ప్రజల సంక్షేమం కోసం ఉన్న వెల్ఫేర్ స్టేటేనా ఇది అనే డౌటు వస్తుంది. కాబట్టి అవసరమైన బడ్జెటు రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఎమ్. జియావుద్దీన్ (గుంటూరు):– అధ్యక్షా, మైనారిటీ వెల్ఫేర్ డిమాండ్స్ మీద నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు . అధ్యక్షా, ఈ నాడు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మైనారిటీల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నాడు ప్రజల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా జన్మభూమి స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాధించే దిశలో రోష్ని వంటి వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంజరిగింది.

సా 5 . 10

అధ్యక్షా, రాష్ట్రంలో ఈనాడు ఉర్దూను రెండవ అధికార భాషగా దాదాపు 13 జిల్లాల్లో అమలుచేయడం జరిగింది . ఉర్దూభాషను పరిరక్షించి, అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో మన ప్రభుత్వం రు 15 కోట్లు మంజూరు చేసింది . మైనారిటీల సంక్షేమం కోసం ఈనాడు బడ్జెట్‌లో కేటాయించిన డబ్బు రు 5 కోట్ల నుండి రు 38 కోట్లకు పెంచడం జరిగింది . ఇంతేకాక రాష్ట్రంలో దాదాపు రెండువేల మందికి పైగా ఉర్దూటీచర్లకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది . మసీదు మరమ్మతులకు కేటాయించిన గ్రాంటు రు 1 కోటి నుండి రు 5 కోట్లకు పెంచడం జరిగింది . మైనారిటి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మంజూరుచేయడం, రాష్ట్రంలో ఉర్దూ ఘర్ కమ్ కమ్యూనిటీ షాదీఖానాలు నిర్మించడంకోసం మన ప్రభుత్వం రు 25 కోట్లు ఇవ్వడం జరిగింది . ఇవి కాక మైనారిటీల విద్యాభివృద్ధికి గాను 4 ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ స్కూల్స్, 4 జూనియర్ కాలేజీలు, 3 పాలిటెక్నిక్‌లు, 4 ఐ టి ఐ కాలేజిలను ఏర్పాటుచేశారు . హైదరాబాదులో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ

యూనివర్సిటీని ఏర్పాటుచేయడం జరిగింది . భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలోని హజ్ యాత్రీకులకు సదుపాయాలు కల్పించడానికి మన ప్రభుత్వం రు 10 కోట్లతో హైదరాబాద్‌లో తగిన వసతి సౌకర్యం 'హజ్ హౌస్ ' ఏర్పాటుచేయడం జరిగింది . మైనారిటీల కొరకు ప్రత్యేకించి బి ఇడి కాలేజ్‌లు, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్‌లు మంజూరు చేయడం జరిగింది . మైనారిటీ మహిళల కోసం ప్రత్యేక ఆర్థిక పథకాలు పెట్టారు . ఉర్దూ తెలిసిన వారిని అధికార భాషా సంఘం సభ్యునిగా నామినేట్ చేయడం జరిగింది . రాష్ట్రంలో మైనారిటీల కోసం దాదాపు 13 జిల్లాల్లో మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసులను ఏర్పాటు చేయడమే కాకుండా, వారి సంక్షేమం, అభివృద్ధి, సమస్యలు పరిష్కారం చేయడం కోసం మైనారిటీ వెల్ఫేర్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. రాష్ట్రంలో పక్కా గృహాల నిర్మాణంలో మైనారిటీ వర్గాలకు 20 శాతం ప్రత్యేకంగా మంజూరుచేయడం జరిగింది . భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ పార్టీ ముఖ్యమంత్రులు మైనారిటీల కోసం చేయని అభివృద్ధి కార్యక్రమాలు, గత 40 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పరిపాలనలో మైనారిటీలకు చేయని అభివృద్ధి కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది . ఈనాడు మైనారిటీలను అభివృద్ధి చేసిన ఘనత మన ముఖమంత్రి చంద్రబాబు నాయుడుగారికే దక్కుతుంది, తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఇన్ని మంచి కార్యక్రమాలు మైనారిటీల అభివృద్ధికి చేసిన ముఖ్యమంత్రిగారికి మైనారిటీ సోదరుల తరఫున ప్రతేక ధన్యవాదాలు తెలుపుతున్నాను .

మైనారిటీల విద్యాభివృద్ధి కోసం ఇంకా రెసిడెన్షియల్ స్కూల్స్, పాలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కాలేజ్‌లు, ఐటి ఐ , బి ఇడి, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్‌లు మంజూరుచేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . పుట్టుస్వామి కమీషన్ నివేదిక చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది . ఇతర రాష్ట్రాలలో మైనారిటీలకు బిసి రిజర్వేషన్ అమలుచేస్తున్న విధంగా మన రాష్ట్రంలో మైనారిటీలకు పుట్టుస్వామి కమీషన్ ద్వారా బిసి రిజర్వేషన్ అమలుచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . రాష్ట్రంలోని మైనారిటీల కోసం 381 షాదీఖానాలు మంజూరుచేశారు . గతంలో వీటికి రు . 21 కోట్లు మంజూరుచేశారు . 2002 – 2003 సంవ రు 4 కోట్లు కేటాయించడం జరిగింది . ఈ సంవత్సరం రు 10 కోట్లు కేటాయించితే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . ప్రభుత్వం మైనారిటీల కోసం ' రోష్ని ' పథకం ప్రవేశపెట్టి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ మార్జిన్ మనీ ఇచ్చి, వ్యక్తిగత రుణాలు బ్యాంకుల ద్వారా ఏర్పాటుచేయడం, తత్కాల్, ఆదరణ, డ్వాక్రా గ్రూపులు ఏర్పాటుచేయడమే కాకుండా ఆటోనగర్‌లలో వర్క్‌షెడ్‌లు నిర్మాణం చేయడం, మైనారిటీలకు ఎవేర్‌నెస్ వర్క్‌షాప్ ఏర్పాటుచేసి ట్రైనింగ్, ఎంప్లాయిమెంట్, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరిగింది . ఈ పథకాలు అమలుచేయడం కోసం డైరెక్ట్ లోన్స్ ఇవ్వడం ఈ గ్రాంటును ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది . రాష్ట్రంలో వక్ఫ్ సంస్థలకు 1 లక్ష 45 వేల 184 ఎకరాలు భూమి ఉంటే అందులో 84 వేల 64 ఎకరాల భూమి కబ్జాలకు గురి అయింది . మిగిలిన 61 వేల 125 ఎకరాల భూమి ఉంది . వక్ఫ్‌బోర్డుకు సంబంధించి 3632 సంస్థలు ఉన్నాయి . కబ్జాచేసిన ఆస్థులు పోను మిగిలనవి పరిరక్షించేందుకు గాను కమీషనరేట్ ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది . వక్ఫ్ ఆస్థులు అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే , వారి అభివృద్ధి చెందాలంటే వక్ఫ్ కమీషనరేట్ చాలా అవసరం అని తెలియజేస్తున్నాను . జిల్లాల్లో వక్ఫ్ ఆస్థులను పరిరక్షించడం కోసం 1, 2 ఇనస్పెక్టర్లను పెడుతున్నారు, సిబ్బంది కొరత కారణంగా వక్ఫ్ ఆస్థుల పరిరక్షణ సక్రమంగా, సరిగా జరగడంలేదు కాబట్టి సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది . 1995 నుండి 2002 మధ్యకాలంలో ఈ ప్రభుత్వం రు 15 కోట్లు వక్ఫ్ ఆస్థులకు వెచ్చించి 5585 వక్ఫ్ సంస్థలకు ఆర్థికసహాయం అందించడం జరిగింది . ఈ గ్రాంటు ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఉర్దూభాష పరిరక్షణకు ప్రభుత్వం, ఉర్దూ అకాడమీని ఏర్పాటుచేసింది . దీని అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు . ఉర్దూ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం, ఉర్దూ గ్రంథాలయాలకు ఆర్థికసహాయం అందించడం, నిరక్షరాస్యత నిర్మూలించడం కోసం ఓపెన్ ఉర్దూ స్కూల్ ఏర్పాటుచేసి, రోష్ని స్కీములో భాగంగా ఉర్దూ అకాడమీ ద్వారా 17 కంప్యూటర్ శిక్షణ సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగింది . ఉర్దూభాష పరిరక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం కనీసం రు 10 కోట్లు మంజూరుచేయాలని మీద్వారా కోరుతున్నాను . అల్పసంఖ్యాక

వర్గాల కోసం కేటాయింంచిన గ్రాంట్లు 2001-2002 నాటికి రు 34,39,56,000 లుగా కేటాయించడం జరిగింది . 2003-2004 కు గాను రు 38,72,67,000 లు కేటాయించారు . ఈ ఆర్థిక సంవత్సరానికి కేటాయించే బడ్జెట్ కనీసం రు 100 కోట్లు కేటాయించితే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కె సత్యనారాయణ : అధ్యక్షా, ఈనాడు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళ, వికలాంగుల పద్దుపై మాట్లాడడానికి అవకాశం కలిగించన ందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను . రాష్ట్రంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందక చాలా బాధపడుతున్నారు . కొందరిని పరీక్షలకు హాజరు కానివ్వకుండా కొన్ని కాలేజ్‌లు ఇబ్బంది పెట్టిన విషయం మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను .
సా.5.20

తప్పకుండా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు కాని, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు కాని ఇమ్మీడియట్‌గా వారికి అందజేసి, వారియొక్క విద్యా సంవత్సరాన్ని కోల్పోకుండా ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం వుంది. ఎస్.సి./ఎస్.టి. విద్యార్థులకు రావలసిన హాస్టల్ ఛార్జెస్ కూడా సరిగ్గా రావడం లేదని చాలా ఫిర్యాదులు వున్నాయి. వాటి మీద కూడా సక్రమంగా చర్యలు తీసుకుని ఆ విద్యార్థులకు సకాలంలో రావలసిన స్కాలర్‌షిప్‌లు కాని, డైట్ ఛార్జెస్ కాని అందజేసి చదువులో వారు సమాజంలోని మిగతా వర్గాల వారితో సమానంగా పోటీ పడే విధంగా అవకాశాన్ని కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా కరువు వచ్చింది. కరువు వల్ల మన రాష్ట్రంలో మొట్టమొదటగా భారం పడేది ఎస్.సి./ఎస్.టి./బి.సి. విద్యార్థుల మీదే కాబట్టి ఈ వర్గాల వారిని ఆదుకోవడానికి మన బడ్జెట్ ద్వారా వారికి అనేక సౌకర్యాలను సమకూర్చవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎస్.సి./ఎస్.టి. వర్గాల వారు ఈనాడు అనేక విధాలుగా బాధ పడుతున్నారు. వారికి ఏ రకమైన ఉపాధి లేక ఈ రోజు చాలా బాధ పడుతున్నారు. కరువు కోసం కేంద్రం ఇస్తున్న బియ్యాన్ని ఉపయోగించి కొన్ని పనులను కనుక కొన్ని పారామీటర్లలో ఇచ్చినట్లయితే వారికి ఉపయోగకరంగా వుంటుంది, ఉపాధి లభిస్తుంది. బియ్యాన్ని వినియోగించే సందర్భాలలో కొన్ని చోట్ల స్ట్రిక్ట్‌గా వుండడం ద్వారా ఆ వర్గాల వారు పనిచేసుకునే పరిస్థితి లేక అనేక గ్రామాలలో వారు ఉపవాసం వుండే పరిస్థితి వస్తోంది కాబట్టి ప్రభుత్వం ఆ వర్గాల వారిని ఆదుకునేందుకు కొన్ని కార్యక్రమాలను తీసుకోవాలి.

గ్రామాలలో ఎస్.సి./ఎస్.టి. వర్గాల వారిని ఆదుకోవడం కోసం భూమి కొనుగోలు పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ముమ్మరంగా అమలు చేయవలసిన అవసరం వుంది. కాని భూమి కొనుగోలు పథకం చాలా నత్తనడక నడవడం వల్లనూ, ఇందులో కొందరు అధికారులు అవినీతికి పాల్పడడం వల్లనూ ఈ వర్గాల వారికి కొంత నష్టం జరుగుతోంది. ఈ వర్గాలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం సంపూర్ణంగా భూమి కొనుగోలు పథకాన్ని పూర్తిగా వారికి అందుబాటులోకి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలి. భారతీయ జనతా పార్టీ నుంచి దున్నే వాడికే భూమి కార్యక్రమం క్రింద అనేక గ్రామాలలో ప్రజలను ఆదుకోవాలని వారిలో ఒక అవగాహనను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం క్రింద వృథాగా వున్న ప్రభుత్వ భూములను గుర్తించి, ఎక్కడైతే పనిచేయగలిగే శక్తి వుండి, పనిచేసే అవకాశం లేక వున్నారో, అటువంటి వర్గాల వారికి ఆ భూములను దున్నుకునే అవకాశం కల్పించే పరిస్థితి రావాలి.

ఈ రాష్ట్రంలో ప్రతి చేతికీ పని, ప్రతి చేనుకూ నీరు అనే కార్యక్రమాన్ని తీసుకుని ముందుకు వెళ్లిననాడే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధ్యమవుతుంది కాబట్టి ఆ రకంగా ఈ వర్గాల వారిని ఉపేక్షించకుండా పనిని కల్పించవలసిన అవసరం ప్రభుత్వం మీద వుంది. కాబట్టి దీనికి ఎక్కువ డబ్బులు కేటాయించి, ఈ వర్గాలను ఆదుకోవాలని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల ద్వారా డబ్బులు పంపిస్తున్న నేపధ్యంలో అక్కడ వున్న అధికారులు వాటికి సక్రమంగా గిరిజనాభివృద్ధికి వినియోగించి వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. కాని చాలా చోట్ల అవకతవకల ద్వారా వారికి సంపూర్ణమైన అవకాశాలు రావడం లేదు. ట్రైబల్స్‌లో అనేక ఉప కులాలు వున్నాయి. కొన్ని కులాల వారికైతే అసలు ఈ రిజర్వేషన్లు ఏమిటి, వాటి బెనిఫిట్స్ ఏమిటి అనేది తెలియదు, వారికి ఒక్క రూపాయి కూడా అందుతున్న పరిస్థితి లేదు. ఈ విషయాలను అనేకసార్లు గిరిజన శాఖా మంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది.

ట్రైబల్స్‌లో వుండే ఉపకులాలు అన్నిటికీ కేంద్రం ఇచ్చే డబ్బు కాని, రాష్ట్రం ఇచ్చే డబ్బు కాని అందే విధంగా వారి కోసం ఒక ప్రత్యేకమైన జి.ఒ. ను తీసుకొచ్చి, వారిని మాడా పథకంలో కాని, ఐ.టి.డి.ఎ. పథకంలో కాని చేర్చినట్లయితే అన్ని గిరిజన జాతులకు లాభం చేకూరుతుంది కాబట్టి ప్రభుత్వం ఆ వైపు చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా గతంలో ఎస్.సి.ల కోసం మన రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం ఒక జి.ఒ. ద్వారా ప్రయత్నించినా, కొన్ని బేస్‌మెంట్ లెవెల్‌లోనూ, కొన్ని రూఫ్ లెవెల్‌లోనూ ఎక్కడికక్కడ పనులు నిలిచియాయి. ప్రభుత్వ ధనం ఈ విధంగా వృధా అయిపోతోంది, స్థలాలు వృధా అయిపోతున్నాయి కాబట్టి దీనికి ఏదైనా ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్‌ని తీసుకుని కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాన్ని పూర్తి చేసి ఇవ్వవలసిన అవసరం వుంది.

ఎందుకంటే వారిని టెంపుల్స్ లోనికి కాని, ఇతర ప్రదేశాలలోనికి కాని రానివ్వరు. అందువల్ల కనీసం వారి కమ్యూనిటీ హాల్స్‌ను అయినా వారికి నిర్మించి ఇచ్చే ఏర్పాటు చేస్తే వారికి ఉపయోగకరంగా వుంటుంది. కాబట్టి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు మన కేంద్ర ప్రభుత్వం ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని చట్టం తీసుకురావడం, మన ముఖ్యమంత్రి గారు కూడా దానిని అమలు చేస్తానని హామీ ఇవ్వడం, ఒక జి.ఒ.ను కూడా ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం. దానిని అన్ని స్థాయిలలోనూ సక్రమంగా అమలు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఈనాడు అల్ప సంఖ్యాక వర్గాల వారి, మైనారిటీల అభివృద్ధి విషయానికి వస్తే, ఎస్.సి., ఎస్.టి.ల తరువాత మైనారిటీలు బాగా వెనుకబడి వున్నారు. చదువులో కాని, ఆర్థికంగా కాని, ఈ మైనారిటీ వర్గాల వారిని మన రాష్ట్రంలో ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. వారిని కూడా అందరితో సమానంగా తీసుకురావాలి.

మేము మైనారిటీలం కాదు, మెజారిటీలలో మేము కూడా ఒక భాగం అని ఒక ఆత్మస్థైర్యాన్ని కలిగించవలసిన అవసరం వుంది. అందుకోసం మైనారిటీలకు విద్యా సౌకర్యాలను కల్పించవలసిన అవసరం వుంది. స్కాలర్‌షిప్‌లు ఎక్కువగా ఇచ్చి వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా వుంది. వారికి చదువు బాగా వచ్చే విధంగా అనేక రకాలుగా వారిని ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది. గ్రామాలలో మైనారిటీలకు పాఠశాలలు కట్టించడం కాని, టీచర్లను నియమించడం కాని, చేసి వారికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని ఇస్తే, వారికి చదువు పైన బాగా ఆసక్తి కలిగేటట్లు చేసినట్లయితే తప్పకుండా వారు కూడా మెయిన్ స్ట్రీమ్‌లో కలిసి, దేశాభివృద్ధికి దోహదపడడానికి అవకాశం వుంటుంది.

ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లోన్ సౌకర్యం కల్పిస్తున్నది. అయితే బ్యాంకులతో టై అప్ పెట్టడంవల్ల మైనారిటీ సోదరులకు ఆ లోన్ సౌకర్యం అందడం లేదు. బ్యాంకుల ద్వారా కాకుండా నేరుగా వారికి ఆ సౌకర్యాన్ని కల్పించినట్లయితే వారు ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందే అవకాశం వుంటుంది. అట్లాగే మన ముఖ్యమంత్రి గారు మైనారిటీల కోసం రోషిణి పథకం అనే ఒక మంచి పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ కార్యక్రమాన్ని కూడా మైనారిటీలు అందరికీ అందుబాటులోకి వచ్చే విధంగా సరియైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా రాష్ట్ర ప్రజలలో అధిక శాతం వున్న బి.సి.లలో అనేక కులాలు వున్నాయి. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి, గౌడ్స్, పద్మశాలీలు, యాదవులు, మత్స్య, వంటి అనేక కులాలు వున్నాయి. వీరందరూ కూడా చేతి వృత్తుల మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. చేతి వృత్తుల మీద ఆధారపడి బ్రతికే బి.సి.ల అభివృద్ధికై ప్రభుత్వం ప్రత్యేకంగా అనేక కార్యక్రమాలను తీసుకోవలసిన అవసరం వుంది. ఈనాడు మన రాష్ట్రంలో కాని, దేశంలో కాని, చేతి వృత్తులవారికి ఆదరణ కరువు అవుతోంది. గ్రామాలలో చేతి వృత్తుల మీద ఆధారపడి బ్రతికే బి.సి.లు, తమ కుల వృత్తులకు ప్రాధాన్యత లేక, ఏమి పని చేసుకోవాలో తెలియక, అనేక విధాలుగా బాధలకు గురవుతున్నారు.

సా.5.30

బిసి వర్గాలను వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలి. నదుల అనుసంధానం ద్వారా మేజర్ అండ్ మీడియం యిరిగేషన్‌కు మనం నీటిని పెంచినట్లయితే దిగుబడి బాగా రావడమే కాకుండా, మత్స్య కార్మికులకు అనుకూలంగా కూడా వుంటుంది. మనం మత్స్య కార్మికులను ఆదుకున్నవారమౌతాము. రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్థుల కోసం, కల్లుగీత కార్మికుల కోసం ఒక జీవో యిస్యూ చేశారు. ప్రతి గ్రామంలో చెట్లు పెంచే కార్యక్రమం పకడ్బందీగా అమలుచేయాలి. గొర్రెల కాపర్లు గ్రామ గ్రామంలో మెజారిటీ సంఖ్యలో వున్నందున , వారికోసం గ్రామాల్లో స్థలాలను కేటాయించాలి. వారు మంద వేసుకోవడానికి, గొర్రెలను మేపుకోవడానికి తద్వారా నీలు కలుగుతుంది. చాకళ్లు చాకిరేవులు లేక బాధపడుతున్నారు. దోభీఘాట్స్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. టౌన్స్ రోజు రోజుకూ విస్తరిస్తున్నాయి. కుమ్మరి వారం ఆవం పెడితే పొగ వస్తుందని ప్రజలు అభ్యంతరపెడుతున్నారు. అందువల్ల వారికి టౌన్స్ చివర్లో , గ్రామాలకు చివరలో భూములను కేటాయిస్తే వారు కుండలను చేసుకోవడానికి అవకాశం వుంటుంది. వారికి కులవృత్తి మీద బ్రతకడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. చేనేత కార్మికులు ఆకలి చావులకు గురియగుచున్నారు. కేంద్రం ' దీన్‌దయాళ్' పథకం ద్వారా వీరిని ఆదుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రప్రభుత్వం కూడా యితోధిక సహాయం చేసి ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. బిసిలకు అన్ని సౌకర్యాలను కల్పించి ఆదుకోవలసిన అవసరం, అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది. కొంతమంది బిసి విద్యార్థులు ప్రి మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ రానివారు వున్నారు. వారికి యిమీడియేట్‌గా స్కాలర్‌షిప్స్‌ను మంజూరు చేయాలి.

(బెల్)

సమాజంలో అందరితోబాటు వారు కూడా చదువుకొని ముందుకు రావడంకోసం అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఈనాడు జనాభాలో సగం వున్న మహిళలను ఆదుకోవడం కోసం డ్వాక్రా గ్రూప్స్ పెట్టారు. మహిళల్లో చైతన్యం తీసుకువచ్చారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం సహాయ సహకారాలను అందించవలసిందిగా కోరుతున్నాను. గృహనిర్మాణ కార్యక్రమం ద్వారా మహిళలను ఆదుకోవడం కోసం కేంద్రం ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని మనం తూచా తప్పకుండా పాటిస్తూ అన్ని గ్రూప్స్‌లోని మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావడానికిప్రయత్నం చేయాలి. దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం యిస్తూ వుంది. అన్ని గ్రూప్స్‌కు దాన్ని వర్తింపజేయవలసిందిగా కోరుతున్నాను. మహిళల్లో ఎవేర్‌నెస్, చైతన్యం కలిగించవలసిన అవసరం వుంది. బిజినెస్‌లో కూడా మహిళలను ప్రధాన భాగస్వాములను చేయాలి. మహిళలను అన్నిరకాలుగా ఆదుకోవలసిన అవసరం వుంది. సర్పంచ్‌లు, మండల ప్రెసిడెంట్స్, జిల్లా పరిషత్ చైర్మెన్, శాసనసభల్లో, పార్లమెంట్‌లో కూడా మహిళల ప్రాతినిధ్యం కోసం అవకాశం కల్పించాలని బిజెపి తరఫున కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. సత్యనారాయణ: మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం యిస్తూ ముందుకు తీసుకురావాలి. ముఖ్యమంత్రిగారి నిర్ణయం మేరకు శాసనసభ్యులం చైనా, యితర దేశాల్లో పర్యటించాము. చైనాలో బిజినెస్‌లో అధిక శాతం , 90 శాతంవరకు,

మహిళలు కనబడుతున్నారు. మన రాష్ట్రంలో ఏ రంగంలో చూసినా 10 శాతం కూడా మహిళలు కనబడరు. మహిళలు చైతన్యవంతంగా సమాజ నిర్మాణంలో పాలుపంచుకుంటే, కుటుంబం, సమాజం , దేశం అభివృద్ధి చెందుతాయి. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మన రాష్ట్రంలో వికలాంగులు బాగానే వున్నారు. వారిని అన్ని రకాలుగా ఆదుకోవలసిన అవసరం వుంది. వికలాంగులకు పెన్షన్స్ యిచ్చే విషయంలో, వారు కోర్టుకు వెళ్లారని, ఏదో జరిగిందని చెప్పి పెన్షన్స్ యివ్వడం లేదు. వికలాంగులకు వెంటనే పెన్షన్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. మా జిల్లాలో బ్యాక్‌లాగ్ వేకెన్సీస్‌కు సంబంధించి పరీక్ష పెడితే, అక్కడున్న 300 మంది వికలాంగులు ధర్నాలు చేసి తమ బాధను వెళ్లగక్కారు. భగవంతుడు వారికి లోపం చేసినా, ప్రభుత్వం, సమాజం వారిని తోటిమానవులుగా గుర్తించి, గౌరవించి, సహాయం చేయవలసిన అవసరం వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. సత్యనారాయణ: అధ్యక్షా, గృహనిర్మాణం మరొక ముఖ్యమైన అంశం . గతంలో పేదప్రజలకు కేటాయించిన గృహాలు, వీకర్ సెక్షన్స్ హౌసెస్, రూరల్ పక్కా హౌసెస్, వీటికి సంబంధించి రు. 17,500 యిస్తున్నారు. కానీ ఈ డబ్బు ఎంతమాత్రం సరిపోవడం లేదు. గ్రామాలలోని నిరుపేదలు ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. రు. 17,500కి ఇల్లు తయారు కావడంలేదు. గ్రామాలకు గవర్నమెంట్ యిచ్చే 500 ఇళ్లు వారు కట్టుకోలేని పరిస్థితి వుంది. వారు కడుపేదలు. వారు ఎదురు డబ్బువేసి కట్టే సమస్యే లేదు. వీరికి రు. 22,500 ఇవ్వడం కోసం కేబినెట్ డెసిషన్ తీసుకున్నట్లుగా తెలిసింది. దాన్ని యిమీడియేట్‌గా అమలుచేయండి. పేద ప్రజలను ఆదుకోవడం కోసం ఈ కార్యక్రమం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఐఎవై సిస్టం నడుపుతున్నారు. ఎక్కువమందికి ఐఎవై క్రింద ఇళ్లు యిచ్చి ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. అర్బన్ హౌసింగ్‌కు సంబంధించి గడిచిన మూడు సంవత్సరాలుగా ఎక్కడా ఒక్క ఇల్లు కట్టగా చూడలేదు. ఈనాడు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన పథకం క్రింద కొన్ని యిళ్లు వచ్చాయి. అవి సరిపోవు, యింకా ఎక్కువ కావాలి. ఆరకంగా అర్బన్ హౌసింగ్ ఎక్కువ చేయవలసిన అవసరం వుంది.

(బెల్)

ఈనాడు రాష్ట్రంలో బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, మత్స్య కార్మికులకు కేటాయించిన ఇళ్లు వారికి అందుబాటులో లేని పరిస్థితి వుంది. అధికారులు వారిలో అవగాహన కల్పించి , వారికి ప్రత్యేకంగా ఈ గృహాలను కేటాయించడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

సా.5.40

శ్రీ కె. సత్యనారాయణ : ఆ కేటాయింపుల ద్వారా ఆయా వర్గాలు లబ్ధి పొందినప్పుడే ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ప్రయోజనం కలుగుతుంది. నిజమైన లక్ష్యం నెరవేరుతుంది. ముఖ్యమంత్రిగారు కలలు కనే స్వర్ణాంధ్రప్రదేశ్ ఈ వర్గాలు లబ్ధి పొందినప్పుడే సాధ్యపడుతుందని తెలియజేస్తున్నాను. ఈ వర్గాలను ఆదుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం యిచ్చే ప్రతి పైసా ఈ వర్గాలకు సక్రమంగా చేరుకోవలసిన అవసరం వుంది. దున్నగలిగే వానికి భూమి కార్యక్రమం, మైనారిటీ వెల్ఫేర్ కార్యక్రమం, చేనేత వృత్తుల వారికి సహకారం అందించే కార్యక్రమం సంపూర్ణంగా అమలుచేస్తూ ముందుకు పోవలసిందిగా

కోరుతున్నాను. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ యిమీడియేట్‌గా రిలీజ్ చేసి, వారిని ఆదుకోవాలని కోరుకుంటూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

రూల్ 74 ఆఫ్ డిపి, సి అండ్ ఆర్ రూల్ క్రింద 9.10.55లో that any property in the rural area in respect of which a case is pending in a civil court shall not be transferred to the allottee should not be complied with అంటే అక్కడ కోర్టులో వుంటే యివ్వవద్దని అన్నారు. ఇందులో రెండు యిష్యూస్ కోర్టులో పెండింగ్‌లో వున్నాయి. సివిల్ కేస్‌లో డిస్‌ప్యూట్ వుంది. ఇది కాకుండా జాయింట్ ఫ్యామిలీస్ వుంటే అవి కూడా కన్సిడర్ చేయవద్దని కొన్ని గైడ్ లైన్స్ వున్నాయి. మైనర్స్ కాని, విడోస్ కాని, జాయింట్ ఫ్యామిలీస్ కాని, యివన్నీ వుంటే , వీటికి సంబంధించి కొన్ని గైడ్‌లైన్స్ యిచ్చారు. రూల్ 19, 19ఎ, 19బిలో ఏవిధంగా యివ్వాలి relating to the procedure for payment of compensation to joint families do not seem to have been applied. అన్నీ గైడ్‌లైన్స్ యిచ్చారు. అదేమాదిరిగా టైమ్‌లిమిట్ కూడా పెట్టారు. నేను యింతకుముందు చెప్పిన ప్రకారం జాయింట్ ఫ్యామిలీస్‌ను వయొలేట్ చేస్తూ మూడు కేసులు వున్నాయి. మూడు కేసుల్లో కూడా వయొలేట్ చేశారు. Under Rule 86, an application for compensation from any person claiming to be a successor in interest of a deceased claimant shall not be entertained unless the application is made on or before 30th April, 1959 or within 120 days of the death of the deceased claimant whichever is later. Unless the Chief Settlement Commissioner is satisfied that the applicant was prevented by sufficient cause from filing the application within the said time limit. It appears that this case ...... అన్నీ వుండే పరిస్థితి లేదు. అలాంటి మూడు కేసెస్ టైమ్ ప్రకారం , టైమ్ లిమిట్‌లోపల వేయడానికి వున్నాయి. మరొక పక్క చూసినట్లయితే 30 యియర్స్ ఆక్యుపేషన్‌లో వుండే వారికి యివ్వండని యిచ్చారు. It appears that some land had been allotted in favour of the occupants of the land who are in possession for more than 30 years on payment of market value. The same land could not have been allotted once again in favour of the present claimant. ఆవిధంగా 30 సంవత్సరాల పైన వుండే కేసులు రెండు వున్నాయి. నేను చదివిన వాటిలో 2,3,4 కేసులలో వయొలేషన్స్ వచ్చాయి. టోటల్‌గా ఆరు ప్రాపర్టీస్ వున్నాయి. ఒక ప్రాపర్టీ విలువ రు. 45 కోట్లు, 148 ఎకరాలు, రాజేంద్రనగర్ మండల్ పప్పులగూడ. రెండవ ప్రాపర్టీ బంజారా హిల్స్‌లో వుంది. పిడబ్ల్యుడికి యిచ్చాము. 4. 08 ఎకరాలు, ఇది మొత్తం కలిసి రు. 20 కోట్ల నుండి రు. 30 కోట్లు చేస్తుంది. మూడవ ప్రాపర్టీ తిరుమలగిరిలో వుంది. 3 ఎకరాలు, రు. 7 కోట్ల విలువ చేస్తుంది. నాలుగవ ప్రాపర్టీ పప్పులగూడ విలేజ్‌లో వుంది. 50 ఎకరాలు, రు. 15 కోట్ల విలువ చేస్తుంది. ఐదవ ప్రాపర్టీ అతవేలి విలేజ్, మేడ్చెల్ మండలంలోవుంది. 80 ఎకరాలు, రు. 16 కోట్ల వరకు విలువ వుంటుంది.ఆరవప్రాపర్టీ ఉప్పల్‌కలాన్‌లో వుంది. 3 ఎకరాల 60 సెంట్స్, రు. 9 కోట్ల నుండి రు. 10 కోట్ల విలువ చేస్తుంది. ఈవిధంగా డిస్‌ప్లేస్డ్ యాక్ట్ క్రింద , మనం యింతకుముందు కూడా చూశాము. ఈ ఆరు కేసులు చూసినప్పుడు ఒకటి కాని, రెండు కాని, మూడు కాని ఈ విధంగా వయొలేషన్స్ వున్నాయి. కొన్ని సివిల్ కోర్టులో వున్నాయి. కొన్ని గవర్నమెంట్‌కు యిచ్చారు. వయొలేషన్స్ క్లియర్‌గా వున్నాయి. ఈ యిన్‌ఫర్మేషన్ నా దగ్గరకు వచ్చినప్పుడు నేను, రెవిన్యూ మినిస్టర్ , లీగల్ అడ్వయిజర్ ముగ్గురం ఆలోచించాము. ముందు మేము స్టే చేసి, లీగల్ అడ్వయిజర్‌ను మొత్తం ఎగ్జామిన్ చేసి పుటప్ చేయవలసిందిగా చెప్పాము. ఆయన మొత్తం ఎగ్జామిన్ చేసి లీగల్‌గా వయొలేషన్స్ గురించి వారు చెప్పిన మీదట సియస్‌తో, రెవిన్యూ మినిస్టర్‌తో, లీగల్ అడ్వయిజర్‌తో మాట్లాడిన తరువాత నిన్న సాయంత్రం ఎసిబికి రిఫర్ చేస్తూ , సిసియల్‌ను ట్రాన్స్‌ఫర్ చేశాము. మూడు, నాలుగు ఎలిగేషన్స్‌ను నా పేషీలో వుండే సెక్రటరీపై పెట్టారు. ఇక్కడ ఒక విషయం ఆలోచించాలి. ఏదయినా ఒక యాక్షన్ తీసుకున్నప్పుడు యిమీడియేట్‌గా కౌంటర్ ఎలిగేషన్ పెట్టే పరిస్థితి గురించి కూడా ఆలోచించాలి. ఇందులో చాలా క్లియర్‌గా వయొలేషన్స్ వున్నాయి కాబట్టి ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసి ఎసిబి ఎంక్వయిరీ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని ఆవిధంగా వేశాము. మూడు ఎలిగేషన్స్‌కు సంబంధించి చూస్తే అందులో ఒకటి జీరా ల్యాండ్స్. ఆ ల్యాండ్స్ మా సెక్రటరీ ఎవరికో –Narsingji Mandir - యివ్వాలనుకున్నట్లుగా చెప్పారు. జీరా సికింద్రాబాదులో వుంది. 1933లో అప్పటి నైజాం గవర్నమెంట్ టౌన్ యింప్రూవ్‌మెంట్ ట్రస్ట్, సికింద్రాబాద్ కొరకు ఈ ల్యాండ్ యాక్వయిర్ చేశారు. దానిమీద హైకోర్టుకు వెళ్లారు. The High Court directed that an amount of Rs.1.73 crores should be paid towards compensation for Ac.14 of land acquired in addition to additional benefits under

L.A.Act 1984. Endowments Department has won the case in the Writ Appeal. అది అప్పీలులో గెలిచిన తరువాత ఎన్నో హర్డిల్స్ అధిగమించిన తరువాత ఫైల్ నాకు సర్క్యులేట్ చేశారు. ఫైల్ నాకు 22.8.02 తేదీనాడు వస్తే 23.8.02 తేదీనాడు అప్రూవ్ చేస్తూ send a copy of the judgment to the Commissioner for taking necessary action. స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు నేను ఎండార్స్‌మెంట్ చేస్తూ , అవతలి వారు మరలా సుప్రీంకోర్టుకు పోతారేమో కేవియట్ ఫైల్ చేయండని చెప్పాము. ఆవిధంగా 22వ తేదీనాడు నాకు ఫైల్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో అయినా వారికి స్టే లేకుండా చేయాలనే వుద్దేశంతో 23వ తేదీ నాడు యిమీడియేట్‌గా ఫైల్ పంపించాను. ఒక్క రోజు మాత్రమే ఫైల్ నా దగ్గర వుంది. ఆ విధంగా ఫైల్ పంపుతే దీనిపై ఆరోపణ చేసే పరిస్థితి వుంది. ఇది కూడా caveat may also be filed in the Supreme Court of India in case the party goes in appeal. That is the endorsement I have given. ఆ విధంగా పంపించాము అధ్యక్షా. రెండవది విశాఖపట్నంలోని జైల్ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ విషయం . విశాఖపట్నం ఎంఎల్ఏలు అందరూ వున్నారు. నేను చాలాసార్లు వారితో కూడా మాట్లాడాను. జైల్ డిపార్ట్‌మెంట్ ల్యాండ్‌కు సంబంధించి హైదరాబాదులో గాని, విశాఖపట్నంలోగాని ఓపెన్ యార్డ్ జైల్స్ కన్‌స్ట్రక్ట్ చేస్తున్నాము. హడ్కో నుండి డబ్బు తెచ్చాము. ఆ డబ్బును తిరిగి హడ్కోకు కట్టవలసి వుంది. ఏవిధంగా దీన్ని ఉపయోగిస్తే బాగుంటుందనేది ఆలోచించి ఎక్కడైనా మంచి టూరిజం గాని, షాపింగ్ మాల్స్ గాని కట్టాలని, ఒక మంచి పర్పస్ కోసం , టౌన్ డెవలప్‌మెంట్ కోసం ఉపయోగించాలనేది ఆలోచించాము. హైదరాబాదులో గాంధీ మెడికల్ కాలేజ్‌కి, గాంధీ హాస్పిటల్‌కు యిచ్చాము. అది చూసిన తరువాత ఒక ప్రిస్టేజియస్ యిన్‌స్టిట్యూషన్ కట్టాలని ఆలోచించాము. గాంధీ మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ హాస్పిటల్‌కు 20 ఎకరాలు యిచ్చిన తరువాత మిగతా ల్యాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలని అనుకున్నాము. నేను గాంధీ మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ హాస్పిటల్ పర్సనల్‌గా విజిట్ చేశాను. కొంత ప్లేస్ వుంటే బాగుంటుంది. ఇండియాలో మరెక్కడా లేని విధంగా రు. 70 కోట్లో , రు. 80 కోట్లో ఖర్చు చేసి ఇవన్నీ చేస్తున్నాము. విశాఖపట్నం విషయంలో కూడా నేను చాలాసార్లు మునిసిపల్ మినిస్టర్‌తో ఎంఎల్ఏలతో చాలాసార్లు మాట్లాడాను. ఈ ల్యాండ్‌ను ఎట్లా ఉపయోగిస్తే విశాఖపట్నంలో ఎకానమీ డెవలప్ అయి ప్రజలకు ఉపయోగపడుతుందనేది డిస్కస్‌చేశాను. మొత్తం ల్యాండ్ 29 ఎకరాల 87 సెంట్లు. సుమారు రు. 36 కోట్ల విలువ చేసే ప్రాపర్టీ. దీనికి సంబంధించి యిటీవల ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేసి నాకు పంపించారు అధ్యక్షా. అందులో యింకా కొంత యింప్రూవ్ చేయడానికి అవకాశం వుంది. ఇది కరెక్ట్ కాదు అని చెప్పి డిస్కషన్ పెట్టి మళ్లీ పంపించాను. విశాఖ మునిసిపల్ కమిషనర్‌తో కూడా డిస్కస్ చేశాము. వారు అక్కడి మేయర్‌తో డిస్కస్ చేసి లెటర్ పంపించారు. 22.2.03 తేదీనాడు డివో లెటర్ నెంబర్ 02/ 2003/ సిపి క్రింద మొత్తం రిఫరెన్స్ నాకు పంపుతే, మునిసిపల్ కార్పొరేషన్‌తో డిస్కషన్ చేయడం జరిగింది. 'మేము రు. 30 కోట్ల నుండి రు. 35 కోట్ల వరకు యిస్తాము. మునిసిపల్ కార్పొరేషన్‌కే యివ్వండి' అని వారు అడిగారు. ఆ లెటర్ కూడా వచ్చింది. దీన్ని ఒక మంచి పర్పస్ కోసం విశాఖపట్నంలో ఉపయోగించడం కోసం పెండింగ్ పెట్టి డిస్కస్ చేస్తున్నాము అధ్యక్షా. దానిమీద కూడా వేరే వారికి యివ్వాలనుకుంటున్నారని ఆరోపణలు పెట్టారు. అధ్యక్షా, ఎంఎల్ఏలకు కూడా తెలుసు. ఆ సెక్రటరీగారు కాకినాడలో వున్నప్పుడు ఆయన హాస్పిటల్స్ ఎడ్వయిజరీ కమిటీ చైర్మన్‌గా వున్నారు. అప్పట్లో డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో జిల్లా కలెక్టర్స్‌ను ఎడ్వయిజరీ కమిటీ చైర్మెన్‌గా పెట్టాము. యంపిలు, ఎంఎల్ఏలు, మునిసిపాలిటీ చైర్మెన్ సభ్యులుగా వున్నారు. మేము యిక్కడ టెండర్స్ పిలిచినప్పుడు కొన్ని సమస్యలు వస్తే , ' ఇంతకంటే మేము ఎక్కువగా చేయగలుగుతాము. మాకు పవర్ యివ్వండి' అంటే వారికి పవర్ యిచ్చాము. టెండర్స్ ద్వారా కంటే తక్కువ ధరకు అదే క్వాలిటీ గల ఎక్విప్‌మెంట్‌ను వారు కొనడం జరిగింది. ఆవిధంగా సేవ్ చేసుకున్నారు. అప్పుడు కూడా యిలాంటి ఆరోపణలు పెట్టడం జరిగింది. ఈ రోజు ఈ ప్రాపర్టీని కాపాడడం కోసం స్టే చేశాము. రెండవ వైపు వాస్తవాలను తెలుసుకోవడం కోసం ఎంక్వయిరీ వేశాము తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఏవయితే ఆరోపణలు వచ్చాయో అందులో వాస్తవాలు లేవని మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఉ.11.30

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : స్పీకర్ సార్, ముఖ్యమంత్రిగారు మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. కాని మేము అయితే ఏకసంధాగ్రాహులం కాదు. పత్రికల్లో కొన్ని వార్తలు వచ్చాయి. అర్జునరావు, సతీష్ చంద్రలు ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. అంతకు ముందు రోజు ఒక పత్రికలో ఇలా వచ్చింది ''అర్జునరావు ఉత్తర్వులా మజాకా, ఫైల్ వెళ్లింది ఇలా '' . అయితే ఈ అర్జునరావు ఛీఫ్ సెక్రటరీ అయ్యే అవకాశాలు ఉన్నాయి, కాబట్టి ఆ అవకాశాలను ఒక లాబీ అడ్డుకుంటున్నదని మరో పత్రికలో వార్తలు వచ్చాయి. నేను కాదనడం లేదు. అంతకు ముందు పేపర్‌లో వచ్చింది 100 కోట్ల రూ.లు విలువైన కాందీశీకుల భూమిని దారాధత్తం చేశారని. మరి నేను అడుగుతున్నాను అర్జునరావుగారి ఆరోపణ ఏమిటంటే, పేర్లు అన్నీ పత్రికల్లో వచ్చాయి కాబట్టి నేను కూడ వాళ్ల పేర్లను మెన్షన్ చేస్తున్నాను, లేకపోతే చేసి ఉండేవాడిని కాదు, నేను ఛీఫ్ సెక్రటరీ కాకూడదనే ఉద్దేశ్యంతోనే పత్రికలకు లీక్ చేశారు అఫీషియల్‌గా అని సతీష్ చంద్రగారి మీద ఆరోపణ చేశారు. అది నేనడం లేదు. నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రిగారూ, మీకు మీరు చెపితే సతీష్ చంద్రగారు లీక్ చేశారా? లేకపోతే సతీష్ చంద్రగారే తనకు, అర్జునరావుకు సరిపడక లీక్ చేశారా? మాకు అనుమానాలున్నాయి......

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

డా.పి. శంకర్‌రావు (షాద్‌నగర్) : ఒక దళితుడిని ఛీఫ్ సెక్రటరీ కాకుండా అడ్డుకుంటున్నారు.

(అంతరాయం )

డా. ఎం .వి. మైసూరారెడ్డి : అరిస్తే కుదరదు. మేమేమి అలిగేషన్స్ చేయడం లేదు. మీరు ప్రభుత్వంలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు. శాసనసభకు జవాబు చెప్పాలి. శాసనసభకు ఒక అకౌంటబిలిటీ ఉంది . ట్రాన్స్‌పరన్సీ అంటారు కదా, ట్రాన్సపరెన్సీ అవసరం . అందుకే ఎన్నో సందర్భాల్లో ముఖ్యమంత్రిగారిని అడుగుతుంటాం ....

ఛైర్మన్ : ఛీఫ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చింది ఏ సబ్జెక్టు మీదో మీకు తెలుసు .మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ సబ్జెక్టు కూడ ఇంచుమించు అదే. అయితే అర్జునరావు ఛీఫ్ సెక్రటరీ కాకుండా ముఖ్యమంత్రిగారు అడ్డుకున్నారన్నది ఎక్స్‌ట్రేనియస్ సబ్జెక్టు అవుతుంది. Please do not go into it. That cannot be allowed.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి :అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాల దగ్గరకే వస్తున్నాను. నేను ఇంకా పూర్తి చేయకుండానే, ఒక్క మాట అనగానే ఉలిక్కిపడుతున్నారు. ముఖ్యమంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో అలిగేషన్స్ గురించి చెప్పారు. కాని ఆయన(శ్రీ అర్జునరావు) అలిగేషన్స్ చేసే ముందే ముఖ్యమంత్రిగారికి ఒక ఉత్తరం వ్రాశారండీ మంత్రుల గురించి. అది మీకు చేరిందా లేదా అడుగుతున్నాను. వారు చేసిన అలిగేషన్స్‌ను మీరు చదివారు. సమాధానం చెప్పారు. ఆ సమాధానంలో హాస్పిటల్స్ ఎక్విప్‌మెంట్ పర్చేజ్‌కు సంబంధించి, అర్జునరావు సెక్రటరీగా ఉన్నప్పుడు ఈయన (శ్రీ సతీష్ చంద్ర) గోల్‌మాల్ చేసినట్లుగా ముఖ్యమంత్రిగారికి లెటర్ పెట్టారు. అది ఏమైంది? దాని మీద మీరు ఏమి వ్రాశారు? దాని మీద మీరు ఏమి చర్యలు తీసుకొన్నారు? ఇది చాల రోజుల కిందట జరిగింది. నేను అంటున్నాను, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు ఎవాక్యూస్ ప్రాపర్టీస్ అన్నారు. నేను ఏమి అడగటం లేదు, క్లారిఫికేషన్ మాత్రమే అడుగుతున్నాను. ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌లో, The citizens who left Pakistan came to India in the wake of partition are to be rehabilitated. The procedure for rehabilitation and allotment of evacuee property lands to be given to the displaced persons is governed by Displaced Persons' Compensation & Rehabilitation Act, 1954-55. ఉందా అని అడుగుతున్నాను.

All the evacuee lands in Andhra Pradesh stand vested with Government of India. As on today, the CCLA is the custodian and Chief Settlement Commissioner of the said evacuee land. The Government of India transferred about 707 properties to the State Government for management which are already acquired properties under Section 12 of Displaced Persons Act of 1954 and they form part of the compensation pool. అవునా కాదా అడుగుతున్నాను. ఈ ల్యాండ్స్‌ను అసైన్‌మెంట్ చేసే దానికి, అలాట్‌మెంట్ చేసే దానికి ప్రభుత్వానికి హక్కు ఉందా లేదా? These properties should be disposed off under the provisions as per the Displaced Persons Act of 1954-55. .వాస్తవమా, కాదా? The evacuee properties that formed part of compensation pool were maintained and disposed off by the Regional Settlement Commissioner, Bombay till the year 1980. The disposal of evacuee properties was being done by the managing officers working under the control of the Settlement Commissioner at Bombay in the year 1988. మన ముఖ్యమంత్రిగారు కూడ చెప్పారు. Those properties were transferred to the Government of Andhra Pradesh along with buyers for disposal of the said properties. The Government of India issued the notification authorizing the Commissioner, Survey, Settlements and Land Records as the custodian for the evacuee properties situated within the State of Andhra Pradesh. Like-wise it was notified by the Settlement Commissioner as the Displaced Persons' Compensation Act of 1954. వాస్తవమా , కాదా? Sir, these powers allotment was given to the Commissioner, SSLR in his capacity as the Settlement Commissioner for the evacuee properties within the State of Andhra Pradesh which are transferred to the Government of Andhra Pradesh during 1989-90. సి.ఎం .గారు మెన్షన్ చేసినట్లుగా, The budget allotments were made by the then Secretary to Commissioner, SSLR which were subsequently cancelled by CSS & LR on the ground that the Secretary was not competent authority. వాస్తవమా? ఇప్పుడు మీరే చెప్పారు నాకు గుర్తు ఉన్నంతవరకు, The Collector, Ranga Reddy district proposed regularization of evacuee properties in the favour of encroachers ie., local ryots to an extent of 121 acres in Sy. Nos.331, 304, 305 and 306 etc., at Papalguda village of Rajendranagar Mandal of Ranga Reddy district. The above survey numbers are declared as an evacuee property. The Collector proposed for regularisation in favour of encroachers on the ground that they are under encroachment having a long-standing possession over the land. The market value proposed for regularisation of 450 per acre as per the consent given by the local ryots. As such, the Collector requested for disposal of the land either at the prevailing market value or adopt market value of 450 per acre. ఈ లెటర్ మీరు మెన్షన్ చేసిందే........ The Chief Commissioner, L.A in his reference SEP/18390 dt.25.9.2002 issued orders to the Collector to collect the market value from the encroachers (ryots) on the date of their applications given to the Collector for reorganization of the EP lands encroached by them which were given in 1996-9. ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌ను మీరు రెగ్యులరైజ్ చేయవచ్చా? ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను చేయవచ్చా? మీకేమి హక్కు ఉంది? ఇది కేంద్ర ప్రభుత్వం కింద ఉండే ఆస్థి .ఇందులో కొన్ని నిబంధనలు అతిక్రమించారు, ఉల్లంఘనలు ఉన్నాయంటున్నారు. విశాఖపట్టణం జైలు భూమి గురించి చెపుతూ, అది ఏదో దేవాదాయ శాఖ భూమి అని, దానికి ఒక కమిటీని వేశామని, మున్సిపల్ కార్పోరేషన్ వాళ్లు కూడ ఆ భూమి కేటాయించమంటూ లెటర్ పంపించారని, ముఖ్యమంత్రిగారి ఉదేశ్యం ఏమిటంటే ఆ ప్లేస్‌లో అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం ఒకటి నిర్మించాలని అంటూ మీ సెక్రటరీగారే చెప్పారు. మీ దగ్గర ఉన్న సిఎల్ఆర్ కాని, ఛీఫ్ సెక్రటరీ హోదాలో ఉన్న ఒక వ్యక్తి అర్జునరావుగాని, మీ దగ్గరే ఉన్న ఇంకొక అధికారి సతీష్ చంద్రగారు కాని ఒకరి మీద ఒకరు అలిగేషన్స్ చేసుకొన్నారు. అన్నీ పేపర్లో వచ్చాయి. దాని మీద మీరు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌కు సంబంధించి నిబంధనలు ఉన్నాయి. కేంద్రప్రభుత్వానికి చెందిన ఎవాక్యూస్ ప్రాపర్టీస్‌కు సంబంధించి రెగ్యులరైజ్ చేసే హక్కు మీకు ఉందా లేదా? ఆ హక్కు లేనప్పుడు మీరు ఎందుకు ఫైల్ తెప్పించుకున్నారు ? ఫైల్ తెప్పించుకొని ఇంత లోతుగా పరిశీలిన చేసి, ఒకటి ,రెండు, మూడు చిన్న సవరణలు, ఉల్లంఘనలు చేశారని చెపుతున్నారు. మీరు అదే పనిగా భూత అద్దం పట్టుకొని, కోడిగుడ్డు మీద వెంట్రుకలు వెతికినట్లుగా చేసి, ఎ.సి. బి. ఎంక్వయిరీ వేశారు. మేము కాదనడం లేదు. సుప్రీంకోర్టుకు వెళ్లారు, సుప్రీంకోర్టు నుండి ఆర్డర్స్ వచ్చాయి. అవన్నీ చాల ఉన్నాయి. మన సభా సమయం వృధా కాకూడదు, సభా సమయం విలువైంది. మీకు హక్కు ఉందో లేదో ప్రశ్నార్థకంగా ఉంది. ఆ ఫైల్ అసలు సి.ఎం . ఆఫీసుకు ఎట్లా వచ్చింది? ఏదో అలాట్‌మెంట్ చేశామన్నారు. అలాంట్‌మెంట్ కలెక్టరు చేరాలి.

సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మళ్లీ అదంతా డిస్పోజ్ అయ్యాక, మీరు ఆర్డర్స్ పంపించారు. ఒక కేసులో ..........

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

ఉండండి చెపుతాను. వినండి మరీ అంత తొందర అయితే ఎట్లా? మీరు చెప్పిందే వేదం ఎట్లా అవుతుంది? మీరు జవాబుదారులు . క్యాబినెట్ మినిస్టర్స్, ముఖ్యమంత్రిగారు they are responsible to all the Ms.L.A. మీకు తెలియకపోతే, మీరు అయిదవ తరగతి పుస్తకం చదువుకోండి, శాసనసభ్యులు ఎట్లా ఉండాలో తెలుసుకోండి. నేను కాదనడం లేదు.

ఉ 11 . 40

They are in Cabinet. They are responsible to us. మీకు మాకు కూడా ఎందుకు బాధ ? వాళ్లు చేసిన పనులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వాళ్లకు ఉంది . మేము నమ్ముతామో నమ్మమో, అది తరువాత . విప్‌గారూ, మీ బాధ్యతలు మీరుగుర్తెరగండి . ఎందుకు వెనుక ఉండి మాట్లాడుతారు? మీ దగ్గర సబ్జక్టు ఉంటే మాట్లాడండి . విప్‌గారికి పర్మిషన్ ఇవ్వండి అధ్యక్షా, వారు మాట్లాడుతారు .

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir,

Dr. M.V. MYSOORA REDDY: I am not going to yield to the Minister for Revenue. I am not going to yield.

CHAIRMAN: Mysoora Reddy garu, you please continue.

డా ఎం వి మైసూరా రెడ్డి : విప్‌గారు వెనుక నుండి కామెంట్ చేస్తున్నారు . వారు ఏమి మాట్లాడుతారో పర్మిషన్ ఇవ్వండి . But, I am not going to yield to the Minister for Revenue.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I am on a Point of Order.

CHAIRMAN: Ashok Gajapathi Raju Garu.

SRI P. ASHOK GAJAPATHSI RAJU: Sir, I did not want to interfere while Dr. Mysoora Reddy was speaking because it could be mis-construed. But, our parliamentary practices are extremely clear. I draw your attention. I do not want to do anything behind the fact. There is no need to do it. Page 918. దయచేసి చూడండి . చూడాలని మా ఆకాంక్ష కూడా . A Member has to be careful while making an allegation. He has to satisfy himself that the source is reliable and allegation is based on facts. In effect he is required to make a prima facie investigation into the matters before he writes to the Speaker or to the Minister and more so before he speaks in the House. A notice relating to an allegation based on newspaper reports is nsot allowed unless the Member tabling it gives the Speaker substantial proof that the allegation has some factual basis. అధ్యక్షా, పత్రికలలో చాలా విషయాలు ప్రచురించడం జరుగుతూ ఉంటుంది . I am not M.V. Mysoora Reddy Secretary or Secretarys to the Leader of the Opposition when I wrote out their notice for their signatures. They have applied their mind? They have given notice of adjournment motion. హౌస్‌లో బేస్‌లెస్ ఎలిగేషన్ చేస్తే, ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చి క్లారిఫై చేస్తారు అన్నప్పుడు ఇక్కడకు వచ్చేనాకు తెలియదు లీకేజెస్ ఉన్నాయని, పత్రికలు అంటున్నాయి శాసనసభ్యులుగా మీ బాధ్యత సంతృప్తికరంగా

నిర్వహిస్తున్నారా ? లేకపోతే, మీరు చెప్పినట్లు హౌస్ టైం వేస్ట్ చేస్తున్నారా అని స్పష్టంగా తమరు రూలింగ్ ఇవ్వాలి గానీ I do not expect them to behave like parliamentarians.

డా ఎం వి మైసూరా రెడ్డి : విప్ మాట్లాడదలచుకుంటే మాట్లాడమనండి నాకు అభ్యంతరం లేదు . మీరు పర్మిషన్ ఇవ్వండి నేను కూర్చుంటాను . నాకేమీ అభ్యంతరం లేదు . మంత్రిగారు అబ్జక్షన్ చెబుతున్నారు . నా దగ్గర డాక్యుమెంట్లు లేకుండా మాట్లాడడంలేదు . డాక్యుమెంట్లు ఉన్నాయి . వాటిని బేస్ చేసుకుని వార్తలు వచ్చాయి . వాటిని బేస్ చేసుకుని అడిగాము . ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు . నేను కూడా ఇవి వాస్తవాలు, మీకు హక్కు ఉందా లేదా మీరు కొన్ని రూల్స్ కోట్ చేశారు . ఇది ఆవార్డ్ ప్రాపర్టీ అంటే కాందిశీకులకు ఇవ్వాలి . ఎవరికంటే వారికి ఇవ్వడానికి లేదు . ఆవార్డీస్ ఐపోయిన తరువాత మిగతా గైడ్‌లైన్స్ వస్తాయి . ఇంకొకవైపు ఆయన ఎలిగేషన్ చేశారు . నేను ఉత్తరాలు రాశాను, ఎవరో ప్రజలు కాదు, మీ ప్రభుత్వ యంత్రాంగంలో బాధ్యత కల అంగానికి అధికారి . అధికార యంత్రాంగం కూడా మనకు బాధ్యతాయుతమైన యంత్రాంగం . అటువంటి యంత్రాంగం ఎడిషనల్ చీఫ్ సెక్రటరీ అంటారేమో నాకు డిజిగ్నేషన్ తెలియదు . ముఖ్యమంత్రిగారి దయ ఉంటే వారం పది రోజులలో చీఫ్ సెక్రటరీ అయేవాడు . దయలేకపోతే కాడు . ఇస్తే ఇవ్వవచ్చు లేకపోతే ఆయన ఇష్టం . ఇక్కడ ఒక ఆరోపణ ఎందుకు చేశారు అంటే, పత్రికల ముందు కూర్చుని స్వయంగా ఆరోపణ చేశారు . ఇది కాక నన్ను ఫోటోలు తెచ్చి చూపమంటారా ? There is no need. ఇంత బాధ్యతాయుతమైన అధికారి నేను చీఫ్ సెక్రటరీ కాకుండా ఉండడానికి ఇటువంటి ఎలిగేషన్ చేశారు అంటున్నారు . ఒక జివో ఇష్యూచేసి సిసి ఎల్ ఆర్‌ను చేశారు . కస్టోడియన్‌గా పెట్టారు . పెట్టిన తరువాత కస్టోడియన్ తీసుకున్న నిర్ణయాలు మీకు కంప్లయింట్ వచ్చి ఏదయితే ఫైల్ తెప్పించుకున్నారో లేకపోతే స్యూమోటోగా తెప్పించుకున్నారో, ముఖ్యమంత్రిగారి ఆఫీసుకు ఫైల్ ఎందుకు వెళ్లింది? వారు చెప్పిన యాక్ట్ ప్రకారం సి సి ఎల్ ఆర్‌కు హక్కు ఉంది . మీరు చదివిన జివో జనవరి 1987 కస్టోడియన్ Delegation of powers to the Assistant Custodian General or Deputy Custodian General to the Officers of the State Government. In exercise of powers conferred by Section (5) for the administration of evacuee properties the Central Government hereby appoint the Commissioner, Survey, Settlements and Land Records, Revenue Department, Government of Andhra Pradesh as Deputy Custodian-General for the purpose of discharging the duties himself. ఇతనికి కస్టోడియన్‌గా చాలా హక్కులు ఉన్నాయి . మీకు ఎవరయినా కంప్లయింట్ ఇచ్చారా ? ఇదే ప్రాపర్టీ అదే ఆర్డరులో ఒక ఎంఆర్‌వో ఇంప్లిమెంట్ చేశారు, ఇంకొకరు చేయలేదు . It is a fact . One thing has occurred and nobody can deny it. అది కలక్టరును అడగాలి . కస్టోడియన్‌ను అడగాలి . ముఖ్యమంత్రిగారి ఆఫీసుకు ఆ ఫైల్ ఎందుకు ప్రయాణం అయింది? ఉల్లంఘన జరిగిందని ఎవరన్నా అన్నారా ? మీకు సందేహం ఉంది .సంథింగ్ పేపర్లో వచ్చింది అని నేను కోట్ చేస్తే – నేను ఈల్డ్ అవుతాను నువ్వు లేచి చెప్పాలని స్పీకర్‌గారికి చెప్పాను . ఏమున్నా మీలో ఉంటే చెప్పు . లేకపోతే కూర్చుని విను . నేను సర్టిఫికెట్ ఇవ్వడంలేదు . మీరు నిర్ణయం తీసుకున్నారు . కాదని అనడంలేదు . ఒక అధికారికి పవిత్రుడు అని సర్టిఫికెట్ ఇవ్వడంలేదు . చెడ్డవాడు అని చెప్పడంలేదు . వారిపై ఎసిబి వేశారు . ఇది చాలదా ? ఎసిబి అంటే ఎవరు ? ఒకరు చీఫ్ సెక్రటరీ హోదాకు సరిపోయే వ్యక్తి, ఒకరు సీనియర్ ఐఏఎస్ జిల్లా కలక్టరుగా, స్పెషల్ సెక్రటరీ టు సిఎం ఉన్నారు . అటువంటి అధికారి మీద ఎసిబి వెళ్లి ఏమి చేస్తుంది? ఇద్దరిమీద చేయలేదు . ఇద్దరిమీద ఎలిగేషన్ ఉంది . వాస్తవం కాదా ? విశాఖపట్నం ల్యాండ్ ఎందుకు అమ్ముతున్నారు ? ఆ భూమి మీరు ఎవరికి ధారాదత్తం చేస్తారో అనే అనుమానం ఉంది . ముఖ్యమంత్రిగారి నిర్ణయం మీద అనుమానం ఉంది . మీరు తప్పు చేస్తున్నారు అనడంలేదు . శాసనసభ ఉంది, ప్రజలు ఉన్నారు . సందేహ నివృత్తి కావాలి అక్కడ వైజాగ్ ల్యాండ్ విదేశీ వాణిజ్య సంస్థలకు ఇచ్చే ఉద్దేశ్యం ఉందని, అందుకే ఆ ఫైల్ తెప్పించారని స్పెషల్ సెక్రటరీ టు సిఎం చెప్పారు . పత్రికలలో ప్రకటన ఇస్తూ చెప్పారు. ముఖ్యమంత్రిగారు వారి ఇష్టప్రకారం ఆ ల్యాండ్ ఇవ్వవచ్చా ? శాసనసభ ఉంది, చాలా లోతుగా పరిశీలించాల్సిన అంశాలని, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో చెప్పారు . మాకు నమ్మకం కుదరడంలేదు. ముఖ్యమంత్రిగారి కార్యాలయానికి ఫైల్ రావడం అనుమానాలకు ఆస్కారం ఇస్తున్నది. ఇది కస్టోడియన్ నుండి జరగాల్సిన అవసరం ఉంది. మేము చెప్పిన ప్రకారం సిఎల్‌ఆర్ రెగ్యులరైజ్ చేయడం తప్పు. ప్రస్తుతం చీఫ్ సెక్రటరీ గా ఉన్నారనుకుంటాను. ఆ భూమి ఎన్‌క్రోచర్స్‌కు రూ.450 ఎకరానికి కట్టించుకోవాలని

రంగారెడ్డి జిల్లా కలక్టరుకు రాసే హక్కు లేదు. రెగ్యులరైజ్ చేయాలని లెటరు పంపామని ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ఆ హక్కు వారికి ఎక్కడ ఉంది . It is not like just land assignment.
ఉ.11.50

ఇంకా ప్రభుత్వభూమి మిగిలి ఉంది . దానిని ల్యాండ్ సీలింగ్ క్రింద మీరు తీసుకునే హక్కు ఉంది . Evacuee property, when it is a property of the Government of India and some delegated powers are given as the custodian to C.C.L.R., ఏమంటారు మీ భాషలో . ఇటువంటి వాటిపై మీరు తీసుకునే నిర్ణయాలు తప్పా ఒప్పా అని నేను అడగడంలేదు . ఈ సందేహం వచ్చింది కాబట్టి రేపో ఎల్లుండో చీఫ్ సెక్రటరీగారు పదవీ విరమణ చేస్తున్నారు . దానికి తగిన అర్హత ఉన్నవారిని అపాయింట్ చేయాలి . అందుకని ఆ ఫైల్ తెప్పించుకుని రంధ్రాన్వేషణ చేసి ముఖ్యమంత్రిగారు శాసనసభకు చెప్పిన లొసుగును చూచేదానికి తప్పు, ఒప్పు కాదని అనడంలేదు . చూడాలి, పరిశీలించాలి . రికార్డులు ఫైల్స్ చూచి మీరు తీసుకున్న నిర్ణయం కరక్టా కాదా, అవతలి వ్యక్తి తీసుకున్న నిర్ణయం కరక్టా కాదా చూడాలి . ఇంకొక ఐఏఎస్ స్పెషల్ సెక్రటరీ టు సిఎం తీసుకున్న నిర్ణయాలు ఏమిటి ? వాస్తవాలు ఏమిటి ? ప్రభుత్వాన్ని పరిపాలించే అత్యున్నత సంస్థలో , సిఎం ఆఫీసులో సిఎం గారికి, తరువాత స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారికి మూడు మిళితమై ఉన్న సమస్య . ఒకరి మీద ఒకరు ఎలిగేషన్ చేసుకున్నారు . ఇక్కడ మీ పారదర్శకత నిరూపణ కావాలన్నా, శాసనసభకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉందనీ, కాన్ఫిడెన్స్ ఉందనుకుంటే హౌస్‌కమిటీ వేయండి . ఇవన్నీ లోతుగా పరిశీలించుతారు . ముఖ్యమంత్రి కార్యాలయం తప్పు ఉందో, స్పెషల్ చీఫ్ సెక్రటరీ తప్పు ఉంతో ఎవరు రూల్స్ వయొలేట్ చేశారో, ఎసిబి ఏమీ చేయలేదు . అది మీ దగ్గర ఉండే సంస్థ . అందుకని మాకు అనుమానం ఉంది కాబట్టి హౌస్‌కమిటీ , మీరు నవ్వాల్సిన అవసరం లేదు . బాధపడాల్సిన అవసరం లేదు . మీది నిర్మలమైన మనస్తత్వం అయితే మీరేమీ బాధపడాల్సిన అవసరం లేదు . మీది ఓపెన్ హౌస్ . కాగితాలు తెప్పించి హౌస్‌కమిటీ వేయండి . కూలంకషంగా రెండు మూడు నెలలు చూస్తారు . ఇక్కడ 5 నిముషాలో, అరగంటో పటపటా చదివితే, సమాధానం చెప్పాలంటే మాకు అనుమానం ఉంది . ఇది వందలాది కోట్ల ప్రాపర్టీ . అనాధ శరణార్థుల ప్రాపర్టీ . మరొకరికి ఇచ్చేది కాదు . ఇటువంటి దానిపై ఎసిబి ఎంక్వయిరీ ఇందులో 29 మంది ఐఏఎస్ అధికారుల మీద ఎసిబి ఎంక్వయిరీ చేస్తే వివిధ దశలలో ముఖ్యమంత్రిగారి ఉత్తర్వుల కోసం వేచి వున్నాయి . ఐపిఎస్ అధికారులు 24 మంది, ఐఎఫ్ ఎస్ ఆఫీసర్స్‌వి లోకాయుక్త లో వున్నాయి . ముఖ్యమంత్రిగారి ఆదేశాల కోసం, ప్రాసిక్యూషన్ కోసం మురుగుతున్నాయి . మీరు నిర్ణయం చేయలేకుండా ఉన్నారు . చీఫ్ మినిస్టరు పేషీ మీద చాలా ఉన్నాయి . సిఎం రిలీఫ్ ఫండ్, పాపం దేవుని సొత్తు .

CHAIRMAN: Please don't go into it. It is not the subject matter now. You give another notice. Now I won't allow.

డా ఎం వి మైసూరా రెడ్డి : నా సబ్మిషన్ , మేము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ సిఎం ఆఫీసు ...
సిఎం యంత్రాంగం మీద ......

CHAIRMAN:Your adjournment motion is disallowed. The Hon'ble Chief Miniser has made a statement. That is the subject matter. You cannot ask for clarifications on each and everything.

డా ఎం వి మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, ఇద్దరు పిఏలు సస్పెండ్ అయ్యారు అందులో సతీష్‌చంద్ర పిఏ ఒకరు ఉన్నారు . ఇవన్నీ ఉన్నాయి కాబట్టి ఎసిబి ఎంక్వయిరీ వేసినా ఫలితం ఉండదు .

CHAIRMAN: There is no discussion on a matter which is not before the House. Please let us not waste the time of the House.

SRI ASADUDDIN OWAISI: It has a nexus.

డా ఎం వి మైసూరా రెడ్డిః ముఖ్యమంత్రిగారు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇష్యూకు సంబంధించి ట్రాన్స్‌ఫర్ చేసి ఎసిబి ఎంక్వయిరీకి ఆర్డరుచేశారు. అంటే ప్రైమాఫేసీ ఉందనే కదా. అనుమానం ఉందనే కదా. అది నివృత్తి కావాలి. అదే స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇంకొక స్పెషల్ సెక్రటరీ టు సిఎం మీద ఎలిగేషన్ చేశారు. మీదగ్గర ఉన్నాడు కాబట్టి అతను పవిత్రుడు, ఇంకొకరు అపవిత్రుడు అని ఉందా? సిఎం తీసుకున్న నిర్ణయం బయాస్డ్‌గా కనిపిస్తున్నది. పక్షపాత రహితంగా నిర్ణయం తీసుకున్నారా? నీలినీడలు ముఖ్యమంత్రిగారి మీద ప్రసరిస్తున్నాయి. ఇటువంటి విషయంలో ఎసిబి పనిచేయలేదు. అందుకని శాసనసభ్యులు పరిశీలించితే తప్పా? ఎసిబి కంటే పవిత్రులం కామా ? మీకు ఈ హౌస్ మీద కాన్ఫిడెన్స్ లేదా? శాంక్టిటీ లేదా? మీరు ఈ హౌస్‌కు కస్టోడియన్. మీరు నిర్ణయం చేయండి . మీరు మా రెస్క్యూకు రావాలి. మేము పరిశీలిస్తాము అంటే తప్పేమిటి? నవ్వాల్సిన అవసరం ఏమిటి? ముఖ్యమంత్రిగారు వాలంటరీగా అడిగితే చెప్పాలి, అంగీకరించాలి. ముఖ్యమంత్రిగారు తాను తీసుకున్న నిర్ణయంపై ఏ మాత్రం అనుమానం లేకున్నా స్పెషల్ చీఫ్ సెక్రటరీ చేసిన దానిపై ఏ మాత్రం అనుమానం ఉన్నా ఆయన మీద నీలినీడలు ఉన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ మీద వత్తాసు పలకడం, ఒకరిని రక్షించే ప్రయత్నం, మరొకరిని శిక్షించే ప్రయత్నం కనిపిస్తుంది తప్ప మీ నిర్ణయం వివాదాస్పదంగా ఉందనీ, పక్షపాతంగా ఉందనీ మా అందరికీ అనుమానం ఉంది కాబట్టి ఖచ్చితంగా హౌస్‌కమిటీ వేయండి. ముఖ్య మంత్రిగారు తీసుకున్న నిర్ణయం కరక్టు, స్పెషల్ చీఫ్ సెక్రటరీది తప్పు లేదని చెబుతాము. హౌస్‌కమిటీ లో మీపార్టీ వారే ఎక్కువ ఉంటారు. మేము తక్కువ ఉంటాము. భయపడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినదాంట్లో చాలా విషయాలు కౌంటర్ చేసేవి వున్నాయి. రిటెన్‌గా ఇవ్వలేదు. డాక్యుమెంట్లు ఉంటే సభముందు పెట్టండి. ఫైల్ ఉంటే పెట్టండి. లేకపోతే హౌస్‌కమిటీ వేయండి, క్షుణ్ణంగా పరిశీలించి రిపోర్టు ఇస్తారు. దానిమీద కావాలంటే అరగంట డిస్కషన్ చేయండి. టైం ఎందుకు వేస్ట్ చేయాలి? హౌస్‌కమిటీ వేస్తారా లేదా?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, ఈ ల్యాండ్స్ రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల వందల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం అయిన విషయం పేపర్లో చూడగానే దీనివిషయంలో చర్చించాలని మాపార్టీ తరఫున నిన్న ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ తరఫున నిన్ననే స్పందించి వెంటనే రిప్లయి ఇచ్చి ఉంటే, ఈ రోజు రెండవ అవకాశం లేకుండా పోయేది. దీనిపై చెప్పడానికి కౌంటర్ ఇచ్చి అనవసరంగా రచ్చ చేసుకోవడం జరిగింది. మామూలుగా అధికారులు రిటైర్ కాకముందు కొన్ని ఎగ్జిక్యూటివ్ పోస్టులలో వారు ఉండడం వలన ఎలాగూ రిటైర్ కాబోతున్నాము అని మాల్‌ప్రాక్టీసు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. ఆ రకంగా రిటైర్ అయిన తరువాత మనం యాక్షన్ తీసుకుని రెక్టిఫై చేసే లోపల రిటైర్ అవుతారు, లేకపోతే చనిపోవడం జరుగుతుంది. అనేక సందర్భాలలో ఈ రిటైర్ కాకముందు చాలామంది ఈ రకమైన తప్పుడు పనులు చేసినందున గవర్నమెంట్‌కు చెడ్డపేరు రావడం, ప్రభుత్వానికి నష్టం కలుగజేయడం ఇవన్నీ చూస్తున్నాము.

మ. 12.00

ఇంకా కొన్ని సందర్భాలలో మనకి కనిపించకుండా ఉండే కరప్షన్ ఏమంటే, ఫలానా దగ్గర లీవ్ వేకెన్సీలో వచ్చి పోతూ ఉంటారు. అక్కడ సెక్రెటరీగానో, చీఫ్ సెక్రెటరీగానో ఉంటారు. ఏ టి.టి.డికో, లేదా కమీషనర్‌గానో ఎక్కడికో, ఒక రోజు, రెండు రోజుల కోసం వస్తారు. వారు ఆ డిపార్ట్‌మెంట్‌లో అంతకు ముందు పని చేశారనో, ఏదో ఒక కారణంతో లీవ్ వేకెన్సీలో ఒకటి, రెండు రోజుల కోసం ఇన్‌ఛార్జిగా వస్తారు. ఫలానా ఏప్రెల్ 17నో, మే 19నాడో వస్తామని చెప్పి, అవతలి వారు లీవ్ పెడతారని, ఆ రోజు నేను వస్తానని, ఆ పోస్టుకి వస్తానని, దానికి సంబంధించిన ఫైల్స్ రెడీ చేసుకోమని చెప్పి, అప్పటివరకు ఆ సీటులో గల వారు పని చెయ్యరు కనుక ఆ రోజు క్లియర్ చేస్తానని చెప్పి, ఆ రకంగా అక్కడకు వచ్చి, ఫైల్స్ క్లియర్ చేసి, లక్షలు, కోట్లు డబ్బు సంపాదించిన వారున్నారు. గవర్నమెంట్ సైడ్ నుంచి కొన్ని విషయాలు స్ట్రిక్ట్ చెయ్యకపోతే, వెంటనే నిర్ణయాలు తీసుకోకపోతే, ఈ రకమైన

అవకతవకలు జరుగుతూనే ఉంటాయి. మీరే కాదు, ఎవరు వచ్చినా ఈ రకమైన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి. పాలసీగా ఎక్కడో ఒక దగ్గర అరికట్టవలసిన అవసరం ఉంది. ఎప్పుడయినా, టోకెన్ విధానంలో, ఎవరు లీవ్ వేకెన్సీలలో వచ్చారు, ఎన్ని ఫైల్స్ క్లియర్ చేశారు అనేది చూడండి. మీకే తెలుస్తుంది. రిటైర్ కాకముందు, కొన్ని ఇంపార్టెంట్ పోస్టులలో గల వారిని చూస్తే, ఒక వారం రోజుల ముందు వారి కారు ఎన్ని సార్లు ఇంటికి పోయి వస్తుందో తెలీదు. బేసిక్‌గా ఈ ఆఫీసర్స్ డిస్క్రిషన్ విషయాలలో, రిటైర్‌మెంట్‌కు ఒకటి, రెండు సంవత్సరాల ముందే వారిని ఆ రకమైన పొజిషన్ నుంచి తీసివేసి, పాలసీ మేకింగ్‌లోనో, ఎక్కడో వెయ్యండి. పాలసీ మేకింగ్‌లో కూడా ఉంటుంది. ఒక రోడ్డు ఇక్కడ నుంచి పోవాలంటే, రెండు కిలో మీటర్ల నుంచీ తీసుకోండి, ఇంత డబ్బు ఇస్తాను అనే వారు కూడా ఉన్నారు. ఆ విధంగా కూడా చేసేవారున్నారు. నిన్న పత్రికలో వచ్చిన, ఈ రోజు ముఖ్యమంత్రిగారు కన్‌ఫర్మ్ చేసిన విషయాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇంకా బాధ్యులయిన వారందరి మీద చర్యలు తీసుకోవాలి. ఎలిగేషన్స్‌ను నివృతి చేసుకోవలసిన అవసరం కూడా ఉంది. ఇదే కాకుండా ఈ రకమైన ఎలిగేషన్స్ ఎక్కడున్నా సరే, వాటికి ఒక సిస్టమ్ పెట్టాలి. ఎ.సి.బి కి అప్పగిస్తున్నాము. ఎ.సి.బికి చెప్పి వదిలేయడం కాదు. ఎ.సి.బి చర్యలను సమర్థించడమో, రిజెక్ట్ చెయ్యడమో ఏదో క నిర్ణయం తీసుకోండి. కొన్ని సందర్భాలలో వారు కూడా హెరాస్ చేస్తున్నారనేవి పత్రికలలో వస్తున్నాయి. కొన్ని సందర్భాలలో విచారణ పేరుతో, విజిలెన్స్ ఆఫీసర్స్‌ను వేసినప్పుడు, వారు చెక్ చెయ్యడానికి బదులు, విజిలెన్స్ పోస్టుకు రావడానికి డబ్బులు ఇచ్చి వస్తున్నారనే అపవాదు ఉంది.? మనం ఏది చేసినా, అప్పటికప్పుడు ఆల్టర్‌నేటివ్‌గా ఏదో డెవలప్ అవుతోంది కనుక పారదర్శకత ఉండేట్లుగా చేస్తే, కర్బ్ చేసిన వారం, అరికట్టిన వారం అవుతాము. కరప్షన్ ఈ ల్యాండ్స్ విషయంలోనే కాదు చాలా కేసులు ఉన్నాయి. వాటన్నిటినీ బయటకు తీసి,ప్రభుత్వ భూమిని కాపాడవలసిన అవసరం ఉంది. బాధ్యుల మీద స్ట్రింజెంట్‌గా యాక్షన్ తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. కమిటీ వెయ్యడానికి ఏమీ అభ్యంతరం లేదు. ఎ.సి.బి నడవనివ్వండి. కమిటీ వెయ్యనివ్వండి. దాంట్లో అసలు విషయాలు బయటకు వస్తాయి. గవర్నమెంట్ డిఫెన్స్‌కే కాదు అఫెన్స్‌కు పోవలసిన అవసరం కూడా కొన్ని ప్లేసెస్‌లో ఉంది.

SRI ASADUDDIN OWAISI(Charminar): Chairman Sir, this incident reminds me of the Koneru scandal. Now the Hon'ble Chief Minister has spoken about Arjun Rao. At that time Arjun Rao was the Telugu Desam Party hero in the case of allotment of urban land ceiling lands, when late Dr.M.Channa Reddy was the Chief Minister. One Minister was also forced to quit because of the pressure brought upon by the Telugu Desam Party. It was Mr. Ranga Rao. This incident also reminds me of another incident took place when Daljit Arora was the Chief Secretary. There were two land grabbing cases against A.Valiappan and Santhanam, two I.A.S. officers long back. They were referred to Lokayukta. Now the Hon'ble Chief Minister referred the present case to A.C.B. Earlier, Chief Minister gave six months extension to Arora and later on Jayabharat Reddy became the Chief Secretary. Now the same technique is adopted here. Sir, the Hon'ble Chief Minister, in the process of administrative reforms, gave an impression that any officer is close to him. For example, a District Collector can directly speak to the Hon'ble Chief Minister. He can override all his Principal Secretaries. He can override everything in hierarchy. Because of the Hon'ble Chief Minister's approach, what we have now is a senior officer speaking against a junior officer and a junior officer speaking against a senior officer. Is this called administrative reforms? What is the purpose of having a school on Governance at Marri Channa Reddy Institute and calling all the people from Harward? What is the purpose of trying to have control in the Government departments? Everywhere you find all the corrupt people. What is the example set by the Hon'ble Chief Minister?

Sir, the second point is that as rightly pointed by my senior Congress member, the A.C.B. has investigated into so many cases. Hon'ble Chief Minister is completing his nine years term. Very soon he is going to be the longest serving Chief Minister of Andhra Pradesh. But not even a single I.A.S. officer is suspended based on A.C.B. report during all these years. Why have you not given even a single permission for proseuction? Sir, there is another thing. Who are Venkatramudu and Rudraraju Siva Mohana Raju? Are they not from C.M.'s peshi? What is the relationship to the corruption case over there? Ceaser's wife should be above suspicion. The Hon'ble Chief Minister takes credit for making for the first time a Dalit as the Chief Secretary and a woman as the Chief Secretary. Why has

he stopped the second Dalit to become the Chief Secretary? What is the problem now? Moreover, Hon'ble Chief Minister expresses to say that what he believes is right and what we say is wrong. You are trying to protect one of the officers. What about the allegations that have been levelled by a senior I.A.S. officer? Don't you give credence to them? It would be in the fitness of things if the Hon'ble Chief Minister refers both the cases to A.C.B. We should also have a House Committee into this incident. The Hon'ble Chief Minister is trying to protect his own image by saying that his office is not involved and Arjun Rao is only involved. If that is the case it is his own Government. It is his own mismanagement. Every time you go to the Collectors, they are not bothered about your own Ministers. Many times Hon'ble Chief Minister asked on video conferences to go through the Ministers. It is high time you set an example over here by referring the matter to a House Committee.

Sir, another point is even Arjun Rao was not justified in calling for a press conference about a junior officer. It is against the Service Rules. How can an I.A.S. officer call for a press conference? How can a junior officer call for a press conference? What is the Chief Minister doing? What is the control he has because the G.A.D. is under his control? Sir, the direct responsibility lies on the Hon'ble Chief Minister. Through you I request the Hon'ble Chief Minister to order for a judicial enquiry and to give permission for prosecution in whatever A.C.B. cases that are pending. All the newspapers say that politicians are involved. What about the people who have built bigger mansions than the politicians?

మ.12.10

They have also opened bank accounts in foreign countries. Let the Chief Minister give permission to ACB for prosecution and also suspend those IAS and IPS officers. Speaker Sir, everywhere we are seeing proxy IAS officers and proxy IPS officers controlling everything. In Police Department, D.G. is not running the Police Department. It is the I.G. Intelligence who is running the police department. This is the example they are setting. It is hightime that the Hon'ble Chief Minister take steps to curb all these things. He should rise up to the occasion and accede to our rightful demand, the genuine demand. Speaker Sir, day in and day out they talk of transparency and SMART governance. Where is that now? If they are SMART, let them refer both these cases to ACB. At the same time, let a House Committee be also constituted. As rightly mentioned by one of our Congress Members here, let all the documents be placed. We will see as to what will happen. We are supposed to be wise men over here. Our views can also be considered by the Government. Whether to implement it or not , it is for the Government to decide. We demand for the constitution of a House Committee. At the same time, both the cases should be referred to the ACB. We see no reason as to why the Government is trying to protect the officers. Do they mean to say that just because he is working in C.Ms. Office, he is free from all the allegations. Speaker Sir, allegations are not made by the Congress Party or the MIM Party. They are made by the bureaucrats. Their bureaucracy has more factions than in Rayalaseema region. How can it be controlled? Rather we should have a House Committee on Factions in Bureaucracy. There are groups in IAS and IPS officers rank. How long can this go on? I request the Hon'ble Chief Minister to accede to our demand for the House Committee and refer both the cases to ACB.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒరల్‌గా స్టేటుమెంటు ఇచ్చారు . మేము పత్రికల ద్వారా చూసిన విషయాలు, మరొకరకంగా తెలిసిన విషయాలకు సంబంధించి ఇప్పటికే మిత్రులు ఒవైసి గారు, మైసూరారెడ్డిగారు కొన్ని విషయాలు తెలియచేశారు . ముఖ్యమంత్రిగారు ఒక విషయం గమనించాలి . వారు వివరణ తెలియచేసినప్పటికి , ఫలానా, ఫలానా రీజన్స్ ప్రకారంగా వారి పేషీలో వున్న సెక్రటరి చేసిన దాంట్లో ఏమాత్రం నిజం లేదు అన్నట్లుగా మాకు అనిపించింది . ఎందుకంటె, వ్రాతపూర్వకంగా లేదు . విన్నదే కదా . మరొకటి అర్జునరావుగారు బయట రాష్ట్రంలో వున్న సర్కారుకు సంబంధించి చేశాడంటె, తప్పులు వున్నాయి అని అర్థం చేసుకున్నాను . తప్పు అయితే కరెక్టు చేసుకుంటాను. ఇది, ప్రభుత్వానికి సంబంధించి రెండు కళ్లు లాగా చుడాల్సిన అవసరం వుంది . ఒక కన్నులో నలుసు పడితే ఊరుకోవడం, ఇంకొక కన్ను సరిచేసుకున్నట్లుగా వుంది . అట్లా కాకుండా చూడండి? రెండు కళ్లను సమానంగా చూడాలి . అంతకు ముందు

చాలా సార్లు చెప్పాను . ఎంఆర్ఓ నుండి సచివాలయం దాకా, ముఖ్యమంత్రి పేషి దాకా వున్న అవినీతిని తేల్చండి అని చెప్పాను . మీ మీద కోపం కాదు . మీరు దాని మీద యుద్ధం చేస్తున్నారు . ఆఖరుకు అది నీతి అనేది అవినీతిగా మారిపోయింది . దీంట్లో రాజకీయాలు అసలు లేవు . ఒక ఫైలు ఆరు నెలలదాకా పడి వుంటుంది . కొన్ని నెంబర్లు చెప్పుతాను మీకు . మిత్రులు చెప్పినట్లు, రాజకీయంగా మనకు విబేధాలు వుండవచ్చు . వారు పదవిలో వుండడం వేరు, ఆఫీసర్స్ ఒక ప్రభుత్వంలో పనిచేస్తున్నారు . ఒకే గవర్నెన్సులో పని చేస్తున్నారు . వారిలో వారు రారు . భూముల కుంభకోణం జరిగింది . ఇంకో కమిటి వేస్తామంటున్నారు . అది ఎట్లా కరెక్టు అండి? నిన్ననే వచ్చింది . దయచేసి, ఇక్కడ అర్జునరావు, సతిష్చంద్రను చూసుకోండి . తప్పులు జరుగకుండా చూడాలి . ప్రభుత్వం మాకు జవాబుదారి, ప్రజలకు జవాబుదారి, మనందరం కలిసి ప్రజల ముందు ఉండాల్సిన వారం. ఈ విషయం సరిచేయడం లేదు . మేము అంటున్నది, అశోగగజపతిరాజుగారు ఏమి అంటున్నారంటె, పత్రికలను ఆధారం చేసుకున్నారని అంటున్నారు . నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పింది టి.వి.లో విన్నాం . కలెక్టర్లు అందరితో ప్రతి వారం ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టండి, మీరు ఏమి చేశారో చెప్పండి? అంటె, రోజూ, ప్రతి వారం పెట్టే ప్రెస్ కాన్ఫరెన్సును నమ్మె అవకాశం లేదు. ప్రజలు మీరు ఇచ్చిన ప్రెస్ స్టేటుమెంటును ఎట్లా నమ్ముతారనుకుంటున్నారు . ఇప్పుడు వున్న పరిస్థితుల్లో ప్రెస్‌కు చాలా ఇంపార్టెన్సు ఇచ్చి, వాస్తవాలు తీసుకుంటున్నాము . అందుకోసం, మీ వైపు నుంచి మీరు అధికారంలోకి వచ్చిన తరువాత అనేకరకాలుగా ప్రాధాన్యత రావడానికి కృషిచేశారు . దానిని కాదు అనడం లేదు . ఒక్కమాటలో చెప్పాలంటే, ఐఎఎస్, వర్గాలు ముఖ్యమంత్రిగారికి సంబంధించి వుంది కాబట్టి, చీఫ్ సెక్రటరి నియామకం కోసం ఇది జరుగుతున్నదనే ఆరోపణ వుందంటున్నారు . కలక్టరుగా కాకినాడలో చేసిన అర్జునరావుగారు హెల్తు డిపార్టుమెంటులో ప్రిన్సిపాల్ సెక్రటరిగా కొన్ని తప్పులు పట్టినందుకు దాని మీద కోపం వచ్చిందంటున్నారు . ఎట్రిబ్యూట్ చేసుకునేటప్పుడు రీజన్స్ వారు చెప్పుకుంటున్నారు. పత్రికలకు ఎక్కారు . 5వ తరగతి నుంచి ఐఎఎస్ దాకా వచ్చాను అంటున్నారు . ఇప్పుడు అది కూడా చేస్తాను అంటున్నా రు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చాను అంటున్నారు . చెడ్డ పేరు వస్తుంది, బాగా వుండదు ఆలోచించడి? భూముల కుంభకోణం కు సంబంధించి అన్నిరకాలుగా వార్తలు వస్తున్నాయి . అన్నీ పద్ధతి ప్రకారం చే శామని అంటున్నారు. అర్జునరావుగారు లేదు అంటున్నారు . ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే, కక్షసాధింపు చర్య అంటున్నారు . మీరు ఏమైనా చేయండి? ఇప్పటివరకు వున్నదాంట్లో సుమోటొగా ఏక్షన్ తీసుకోవచ్చు . కోర్టులు లెటరుపై ఏక్షన్ తీసుకుంటున్నాయి . ఇంత పెద్దగా వచ్చిన తరువాత వివిధ కారణాలతో వచ్చిన తరువాత ఏ ఒక్కరిని కూడా సమర్థించకూడదు . మీ ఆఫీసుకు సంబంధించి ఇంతకు ముందు చెప్పాను . డబ్బుల విషయాలు చెప్పాను . చిట్ ఫండ్ కంపెనికి సంబంధించి ఇరుక్కున్నాడని చెప్పాము . ఇప్పుడు ఒవైసిగారు చెప్పారు . మీరు ఏదో స్టేటుమెంటు ఇచ్చారు . ఐయాం ఫేర్ అని చేతులు దులుపుకుంటె సరిపోదు . ఇంతకు ముందు మనవి చేశా ను . మంచి అధికారులతో వుండాలంటె..... మంత్రులు కాంప్రొమైజ్ అయ్యారు . డైరెక్టుగా కలక్టరుతో మాట్లాడతారు . ఆ మంత్రిని ఇన్‌వాలిడ్ చేసినట్లు అని చెప్పుతున్నారు . కలక్టరు మీతో మాటాడుతున్నారు . మంత్రులను లెక్క చేయరు . ఇవాళ వున్న పరిస్థితి అది . ఆఖరుకు ట్రైబల్ వెల్ఫేర్ మినిష్టరుకు కమిషనరు వినడం లేదని పెద్ద అక్షరాలతో వచ్చింది . ఈ విషయాలు వాస్తవాలు . ఒక మంచి పరిపాలన కావాలంటె కొన్ని విషయాలు చెప్పాను. వీడియో కాన్ఫరెన్సులు తీస్తున్నారు . మంచిదే . మినిష్టరుతో గట్టిగా అడగండి? సంబంధిత అధికారులతో అడగండి? ఫస్ట్ స్టేజి, సెకండ్ స్టేజి, థర్డ్ స్టేజిలో తప్పు రుజువు కావాలి. మీరు మొట్టమొదటి మెజిస్ట్రేటు కోర్టు కాకూడదు . ఏప్పలెంటు కోర్టుగా వుండాలి మీరు . మెజిస్ట్రేటు కోర్టుకు మీరు దిగజారకూడదు . అప్పిలెంటు పవర్సు ముఖ్యమంత్రిగారికి వుండాల్సిన అవసరం వుంది . మీరు ప్రైమరీ స్థాయిలో వుండాలి . పరిపాలన సక్రమంగా జరుగుతుంది, అవినీతి లేదు అంటున్నారు . రామారావుగారు వున్నప్పుడు కొంతకాలం భరతనాట్యం జరిపించారు . అందరు అధికారుల మీద చర్య తీసుకున్నారు . ఇప్పుడు అవినీతి, అవినీతి అంటున్నారు . చివరికి నీతిపోయి అవినీతి అయిపోయే పరిస్థితి వస్తున్నది . ఈ విషయాలపై స్పష్టత రావలసిన అవసరం వుంది. పత్రికల్లో అనేక అంశాలు వస్తున్నాయి . పొద్దున కూడా వచ్చాయి . విమర్శ కాకుండా ఖచ్చితంగా క్లియర్ చేయడంకోసం మీ వైపు నుంచి కూడా ఒక హౌసు కమిటిని వేయడంలో తప్పు లేదు . అన్నివిషయాలు పరిశీలిద్దాము . ఎసిబి అంటున్నారు . ఇంతకు

ముందు కూడా ఇదేచెప్పాను . మీకు తెలుసు . ఇవన్ని ఎందుకు చెప్పుతున్నానంటె, కావాలని ఒక లాబీ తయారు అయింది . వారికి అక్క డ ప్రాబ్లమ్ వస్తుంది . ఇక్కడ ప్రాబ్లమ్ వస్తుంది వీరికి . అవి ఎప్పటినుంచో వున్నాయి . డెమక్రటిక్ కంట్రీలో కింది వర్గం ఆయన వచ్చినప్పుడు అణచి వేస్తున్నారు . తొక్కి వేస్తున్నారనే అపవాదు వస్తుంది . ప్రమోషన్స్ విషయంలో కావాలని ఒక వర్గం, ఒక లాబీగా తయారు అయి ఇబ్బందులకు గురి చేసిందని వస్తున్నది . చాలా సార్లు చెప్పాము.. ఎస్‌సి, ఎస్‌టి, బిసి . డాక్టర్సుకు అన్యాయం జరిగిందని చెప్పడం జరిగింద . ఈ రకంగా బ్యూరోక్రసి ఎటు వైపు పోతున్నది . ఏసిబి ఏదో ఇచ్చారు . అర్జునరావుగారికి సంబంధించి పత్రికల్లో చూశారు . మనకు రెండు కళ్లుగా చూడాలి . ఒకవైపు చూడడం ఇంకోవైపు చూడకపోవడం కాదు . మన కింది వారిలో తప్పులున్నాయి . లేవని నెగెటివ్‌గా ఆలోచించకూడదు . పాజిటివ్‌గా ఆలోచించండి? పాజిటివ్‌గా ఆలోచించడం వల్ల నష్టం జరుగదు . ఈ విషయాలు గమనించండి. మీరు, అప్పిలెంటు పవర్స్ పెట్టుకోవాలి . డైరెక్టుగా పోవడం వల్ల నష్టం జరుగుతుంది . ఇప్పుడున్న అన్ని ఇర్రెగ్యులారిటీస్ అన్నిటిని ఎంక్వయిరి చేయండి? హౌసు కమిటి వేయండి? ఏసిబి వుంది, ఇమ్మిడియేట్‌గా ఏక్షన్ తీసుకుంటామని చెప్పండి .

మ. 12.20

అధ్యక్షా, ఈ విషయంలో చాలా స్పష్టంగా చెప్పాను. గవర్నమెంట్ యాక్షన్ తీసుకోకపోయి ఉంటే, ఏ విధంగా ఈ హౌజ్‌లో వీరంతా మాట్లాడే వారో మీరే ఆలోచించుకోవాలి. యాక్షన్ తీసుకోడానికి మీకు అధికారం ఉందా అని ప్రశ్నించే వ్యక్తులు కూడా ఇక్కడ ఉన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని విషయాలపైనా నన్ను ఇక్కడ బాధ్యత చేస్తూ మాట్లాడతారు. కానీ ఈ కేసు విషయంలో ఎట్లా చర్యలు తీసుకొన్నారని అడుగుతున్నారు. సిసిఎల్ఏ కి అధికారం ఉంది. ఎవాక్యుయేషన్ ప్రాపర్టీ కాబట్టి, మీకు అధికారం ఎవరిచ్చారని వారు అడగడం చాలా బాధాకరంగా ఉంది. ఈ శాసనసభలో ఏ విధంగా చర్చ జరుగుతోంది, ఏ విధంగా ఎవర్ని ఎవరు సపోర్టు చేస్తున్నారు, మన మాటల ద్వారా ప్రజలు ఏమనుకొంటున్నారన్న విషయాన్ని ఆలోచించాలి. ఎవాక్యుయేషన్ ప్రాపర్టీ విషయంలో చాలా స్పష్టంగా చెప్పారు.

( అంతరాయం )

నేను ప్రజానీకానికి చెపుతున్నాను. రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకొంటే బాగుంటుంది. Let them think over. ముగ్గురు మాట్లాడారు. అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలపై యక్షన్ తీసుకొన్న తరువాత, ఆయన ఆరోపణలు చేస్తే, దానికి దీనికి సమానంగా చూడలేని పరిస్థితికి మీరు వచ్చారు. దాన్ని బట్టి వీరేమి మాట్లాడారో అర్థమౌతోంది. 122 కోట్ల రూపాయల విలువ చేసే ప్రాపర్టీ ఇది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మనకు అధికారం ఇచ్చింది. హైరార్కీ విషయానికి వస్తే, జాయింట్ కలెక్టర్, దానిపైన అప్పిలేట్ జూరిసిడిక్షన్ సెటిల్‌మెంట్ కమీషనర్‌ది, ఆపైన CCS&LR and Secretary to Government, Revenue. దీని విషయంలో ముఖ్యమంత్రి గార్కి, మంత్రులకు అధికారం లేదని మాట్లాడడం కరెక్టు కాదు. మీకు ఏవిధంగా.....

(అంతరాయం )

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- ముఖ్యమంత్రి గారు బాధ్యతారహితంగా మిస్ కోట్ చేస్తున్నారు.

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ప్రజలందరికీ తెలుసు. ఎవరెవరిపై అలిగేషన్స్ ఉన్నాయో ప్రజలే వాచ్ చేస్తున్నారు. రేపు వచ్చే ఎన్నికల్లో ఎవరెవర్ని గెలిపించాలో ప్రజలే నిర్ణయిస్తారు. ఈ ఒత్తిళ్లు తెస్తే ఈల్డ్ అవుతారని అనుకోవడం సరైంది కాదు.

ప్రజలు ఎన్నుకొన్న ముఖ్యమంత్రి గా నేను కొన్ని చర్యలు తీసుకొన్నాను. అవినీతిని ఏ విధంగానైనా కంట్రోల్ చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

ఈ ప్రాపర్టీకి సంబంధించిన విషయంలో, 1980వ సంవత్సరంలో ఎవాక్యుయేషన్ ప్రాపర్టీలను రాష్ట్ర ప్రభుత్వాలకి ఇచ్చారు. ఆయితే, ఇవ్వడానికి మీకు అధికారం ఉందా, ఎట్లా ఆక్షన్ నేస్తారని అడిగారు. మూడు ఆల్టర్నేటీవ్ మెథడ్స్ సజెస్ట్ చేశారు. By allotment to displaced persons as per the verified claims. ఎవరైతే డిస్‌ప్లేస్డ్ వారు ఉంటారో వారికి వెరిఫై చేసి ఇవ్వమన్నారు. By out right sale, sale by public auction. ఇవి రెండూ చేయమని అన్నారు. మూడవది, నెగోషియబుల్ ప్రైస్ క్రింద, ఏవైతే ఇన్‌స్టిట్యూషన్స్ లోకల్‌బాడీస్ ఉన్నాయో వారికి ఇవ్వమన్నారు . Negotiable prices by way of calling tenders. టెండర్లు పిలిచి డిస్‌పోజ్ చేయాలని అన్నారు. ఎవరైతే ఆక్యుపెంట్స్ ఉన్నారో, వారికి ప్రివెయిలింగ్ మార్కెట్ రేటు ఇవ్వాలని స్పష్టంగా చెప్పారు. ఎక్కడైతే కాస్ట్‌లీ ల్యాండ్ ఉందో, అర్బన్ ల్యాండ్ ఇవ్వవద్దని అగ్రికల్చర్ ల్యాండ్ ఇవ్వమని చెప్పారు. ఈ కేసులో మూడు వయిలేషన్స్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నా, ప్రాపర్టీని ఇచ్చారు. కోర్టులో ఉన్న కేసులకి సంబంధించిన వాటికి ఇవ్వవద్దని చాలా స్పష్టంగా చెపితే, సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న రెండు ప్రాపర్టీలను ఇచ్చారు. మైనర్స్, జాయింట్ ఫ్యామిలీస్ ఉంటే చాలా క్లియర్‌గా సెక్షన్ 19, 19(ఎ), 19 (బి) ఈ మూడింటిలో స్పష్టంగా చెప్పినా, వాటిని మూడు కేసుల్లో వయిలేట్ చేశారు. టైమ్ లిమిట్ గురించి చాలా స్పష్టంగా చెప్పారు. Before the 30th April, 1959 or within 120 days of the death of the deceased claim whichever is later. Unless the Chief Settlement Officer is satisfied that the applicant was prevented by sufficient cause from filing the application within the said time. 1959లో జరిగిన తరువాత ఎంతో మంది మారారు. అందరూ ప్రొటెక్ట్ చేశారు. ఒక నెలలో ఇన్ని ఇవ్వాల్సిన అవసరం లేదు. Morethan 30 years అయితే, ఆక్యుపెన్సీలో ఉంటే మార్కెట్ వ్యాల్యూ కి ఇవ్వమన్నారు. ఇచ్చిన దానిని వయిలేట్ చేశారు. ఇవన్నీ విలువైన ఆస్తులు. CCLA గాని, అధికారులు గానీ, ప్రభుత్వ ఆస్తులను రక్షించడానికి ఉన్నారే కానీ, మరొకరికి ఇవ్వడానికి కాదు. ఇందులో ఎవరికైతే ఇచ్చారో వారు పేద వారు కాదు. అటువంటి వారికి ఇవ్వడం కరెక్టు కాదు. నేను ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తరువాత, అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఒక్క స్క్వేర్ యార్డుకి కూడా ఎగ్జంప్షన్ ఇవ్వలేదు. అవసరమైతే, ఒక ట్రాన్స్‌పరెన్సీ పాలసీ పెట్టి, కాంగ్రెస్ పార్టీ వారు వద్దన్నా, కాస్తో కూస్తో డబ్బు వస్తే దానిని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయవచ్చన్న ఉద్దేశ్యంతో చాలా ట్రాన్స్‌పరెన్సీ పాలసీతో రెగ్యులరైజ్ చేయాలన్నాను.

అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో ఒక ప్రాపర్టీ, 26.2.03, మరొకటి 26.2.03 మరొకటి 24.2.03, మరొకటి 21.2.03, ఇంకొకటి 26.2.03, ఇంకొకటి 15.1.03న రంగారెడ్డి జిల్లా కలెక్టరు మేము ఇవన్నీ యింప్లిమెంట్ చేయలేమని, హాండోవర్ చేస్తాను, ప్రభుత్వమే ప్రొటెక్ట్ చేసుకోవాల్సి ఉందని 15.3.03న తిరిగి లెటర్ వ్రాశారు. 5.3.2003న CCLA కి Hyderabad Collector తిరిగి లెటర్ వ్రాశారు. కొంత మంది ఫోర్జరీ డాక్యుమెంట్స్ తయారుచేసుకొని, హుస్సేన్ సాగర్ మధ్యలో ఉన్న ల్యాండ్‌ని, ఎప్పటిదో ఒక రికార్డునిబటి, వారు సుప్రీమ్ కోర్టు వరకు ఫైట్ చేశారు. అప్పుడున్న చీఫ్ సెక్రెటరీ రాజాజీ గారు సుప్రీమ్ కోర్టులో ఫైట్ చేశారు. అవసరమైతే, సెటిల్ చేసుకోమని చెప్పినప్పటికీ వారు ముందుకు రాకపోతే, క్యాబినెట్ సమావేశమై తిరిగి తీర్మానం చేసి సుప్రీమ్ కోర్టుకి పంపించింది. మేము ఆ కేసుని గెలిచాము. హుస్సేన్ సాగర్ లో రెండు మూడు ఖరీదైన ల్యాండ్స్‌ని కొంత మంది చేజిక్కించుకొని, వాటి విషయంలోని హైదరాబాద్ కలెక్టర్స్‌ని, కంటెప్ట్ కేసుపెట్టి జైలుకి పంపిస్తామని భయపెట్టినా, వారు పోరాడి ఆ కేసులని గెలిపించడంతో అవి రాష్ట్ర ప్రభుత్వాకి వచ్చాయి.

ఈ కేసుల విషయంలో నాకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. నేను జి.ఓ.లను తెప్పించుకొని చూశాను. అన్ని జి.ఓ.లు చూసిన తరువాత 20.3.03 ఫస్ట్ స్టే ఆర్డర్ రావడంతో మిగతా వాటిని స్టే చేశాము. స్టే చేసిన తరువాత పూర్తి రికార్డులను తెప్పించుకోవడం జరిగింది. లీగల్ ఆఫీసర్స్‌తో మొత్తం ఎగ్జామిన్ చేయమన్న తరువాత, వారు ఎగ్జామిన్ చెసిన తరువాత నిన్న

దీనిపైన యాక్షన్ తీసుకొన్నాము. వాస్తవాలు ఈ విధంగా ఉంటే, ఎప్పుడు వచ్చింది, ఎందుకు వచ్చింది అని అడుగుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నాయని ఎవరు చెప్పినా, మీరు చెప్పినా, ప్రజలు చెప్పినా, ఇంటెలిజన్స్ వారు చెప్పినా నా నోటీస్‌కి వచ్చిన వెంటనే స్పందించి యాక్ట్ చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. యాక్ట్ చేసి తీరుతానని తెలియజేస్తున్నాను. ఐ.ఏ.ఎస్. లపైన యాక్షన్ తీసుకొన్నారా అని అన్నారు. 2002-2003వ సంవత్సరంలో ఆరోపణలు వచ్చిన సర్వీస్‌లో ఉన్న 27 మంది ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌ని ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇచ్చాము. 21 మంది ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసర్స్‌కి ఇచ్చాము. 7 ఐ.పి.ఎస్. కి పర్మిషన్ ఇచ్చాము. మొత్తం 55 మందికి పర్మిషన్ ఇచ్చాము. యాక్షన్ తీసుకొన్నాము. ప్రాసెసింగ్‌లో ముగ్గురు ఐ.ఏ.ఎస్.లు ఉన్నారు. ఒక ఐ.పి.ఎస్. ఉన్నారు. నాలుగు కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయి.
మ.12.30

నా పేషీలో గానీ, నా వద్ద గానీ ఏ విధమైన కేసూ లేదు. ఈ నాలుగు డిపార్టుమెంట్సు ప్రాసెస్ అవుతున్నాయి. ఇవి కాకుండా రిపోర్టులైతే ఏ.సీ.బీ. నుంచి ఇప్పుడు వచ్చినవి 17 ఉన్నాయి. అందులో 10 ఐఎఎస్, 5 ఐఎఫ్ఎస్, 2 ఐపిఎస్, మొత్తం 17 వచ్చాయి. అదే విధంగా the number of cases in which reports received from A.C.B. -- 17 ఐఎఎస్, 16 ఐఎఫ్ఎస్, 5 ఐపిఎస్‌లు. నెంబరాఫ్ కేసులు యాక్షన్ ఇనీషియేట్ చేసినవి, 11 ఐఎఎస్, 7 ఐఎఫ్ఎస్, 1 ఐపిఎస్, మొత్తం 19. ఇతర యాక్షన్సు తీసుకున్నవి మొత్తం 6 ఐఎఎస్, 9 ఐఎఫ్ఎస్, 4 ఐపిఎస్. The number of cases in which final orders issued during 2002-03లో మొత్తం చూస్తే 5 ఐఎఎస్, 4 ఐఎఫ్ఎస్, 2 ఐపిఎస్. The cases in which final orders are to be issued 12 ఐఎఎస్, 12 ఐఎఫ్ఎస్, 3 ఐపిఎస్.

ఈ విధంగా ఎప్పటికపుడు అన్నీ ప్రాసెస్ చేస్తున్నాము. ఇవన్నీ లాజికల్‌గా కంక్లూడ్‌కు తీసుకుపోతున్నాము. ఎవరినీ కూడా ఇక్కడ షీల్డ్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ లు ఎవరు కరెప్టెడ్ అయినా యాక్షను తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒకసారి, కేసులను మీరు చూసినట్లయితే ఎసిబి లో డ్రాఫ్ట్ కేసులు ఈ సంవత్సరం 264 వచ్చాయి. ఎసెట్స్ కేసులు 55. ప్రీవియెస్ సంవత్సరాలకు కలిపి చూస్తే ఈ సంవత్సరం ఈ కేసులు పెరిగాయి. క్రిమినల్ మిస్‌కాండక్టు 25, సర్‌ప్రెయిజ్ చెక్స్ 49, ఎసెట్స్ అనెటాచెడ్ వచ్చి రూ.34 కోట్ల 62 లక్షల 65 వేలు. నెంబరాఫ్ ఎంక్వయిరీస్ ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ అయినవి 635.

SRI ASADUDDIN OWAISI: Action has not been taken even on a single I.A.S., officer.

SRI N. CHANDRABABU NAIDU: I have given the details of all the I.A.S., I.F.S., and I.P.S., Officers. అవి ఇంతకు ముందు ఇచ్చాను. అదే విధంగా నెంబరాఫ్ ఎంక్వయిరీస్ ఇన్వెస్టిగేషన్ కంప్లీటెడ్ 635. ఛార్జిషీట్స్ ఫైల్డ్ ఇన్ ఎసిబి కోర్టు 148. కన్విక్షన్స్ 38. పర్సంటాఫ్ కన్విక్షన్ 53.52 శాతం. నేను గర్వకారణమని చెప్పగలుగుతున్నాను. భారతదేశంలో ఉండే అన్ని ఎసిబి కోర్టుల కంటే ఆంధ్రప్రదేశ్‌లో కన్విక్షన్సు రేటు అత్యధికంగా ఉంది. అది 53.52 శాతం అని గర్వంగా చెబుతున్నాను. This is our commitment and this is our determination. అదే విధంగా dismissals from services 16. Punishment by disciplinary authorities 47. Number of Gazetted Officers booked 194. Number of Non-Gazetted Officers booked 253. The number of corporate employees employed in private service 39. ఇదే కాకుండా, ఈరోజు ఇంకో పక్కన ఇప్పటికే శర్మారావును సస్పెండు చేశాము. అదే విధంగా ఎ.పి. రావు ను సర్వీసు నుంచి రిమూవల్ చేయవలసిందిగా ఢిల్లీకి పంపిస్తే, వాళ్లు యాక్సెప్ట్ చేయకుండా మళ్లీ పంపించారు. ఆర్.ఎస్. గోయల్, అదే విధంగా మధుసూదన్ రెడ్డి, సునీల్ ఖత్రి, ఎ.కె. శర్మ వంటి ఆఫీసర్సును పోస్టింగ్సు ఇవ్వకుండా వారగా పెట్టాము. ఈరోజు ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్సును మనం సస్పెండ్ చేసినా, గవర్నమెంటాఫ్ ఇండియా యాక్షను తీసుకోవాలి. ఆ విధంగా ఎప్పటికప్పుడు యాక్షను తీసుకుంటున్నాము. ఐఎఫ్ఎస్ ఆఫీసర్లలో సుందరవదన, కె. సుబ్బారావులను సస్పెండ్ చేసిన

కేసులున్నాయి. ఈ విధంగా ఆలోచిస్తే ఈ రోజు ఐఎఫ్ఎస్ లలో రమణమూర్తి, అదే విధంగా కిషన్, సుబ్బారావులను సస్పెండ్ చేశాము. అలాగే సుఖేందర్‌రెడ్డి, ఐఎఎస్ ఆఫీసరును సస్పెండ్ చేశాము.

ఈ సందర్భంగా మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. గవర్నమెంట్ ఎంత ఫర్మ్‌గా ఉందో తెలుస్తోంది. ఇటీవల స్కాలర్‌షిప్స్ స్కాం వచ్చింది. అందులో పర్సనల్‌గా ఫాలో అప్ చేశాను. గవర్నమెంటు చాలా ఫర్మ్‌గా యాక్షను తీసుకున్నాము. గవర్నమెంటు చూస్తే స్కాలర్‌షిప్ స్కాంలో 39 మందిని, నలుగురు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారి మీద యాక్షను తీసుకున్నాం.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- మేము అడిగితే డిసెలవ్ చేశారు. How can the Chief Minister say all these things?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- మీరు వద్దంటే చెప్పను. మా అవసరానికి చెప్పలేదు. మీరడిగేరు కాబట్టి చెప్పాను కానీ ఇంకోటి కాదు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకరు గారూ, నేను సి.ఎం. ఆఫీసులో సిఎం రిలీఫ్ ఫండ్ గురించి చెప్పబోతే మీరంతా అడ్డుపడ్డారు. ఇప్పుడు దీనికి, సబ్జెక్టుకి సంబంధం ఏమిటి? ఇప్పుడు సబ్జెక్టు ఐఎఎస్ ఆఫీసర్లు అర్జునరావు, సతీష్ చంద్రలకు సంబంధించినది.

ఛైర్మన్ :- నేను చెబుతాను, I am going to tell you as to why Chief Minister Garu is allowed. సిఎం ఆ స్టేట్‌మెంటిచ్చారు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- ఆయన ఫ్లోర్ లీడరు. గౌరవం ఉంది. కాని నేననేది, కొంచెం సబ్జెక్టుకు పరిమితమై చెప్పాలి. దీనిలో మేము వారిని అడిగేము. మాకు అనుమానాలున్నాయి. మేము అర్జునరావుని, సతీష్ చంద్రని, ఎవరినీ సపోర్టు చేయలేదు. మేమున్నది, మీరు తీసుకున్న నిర్ణయాల మీద అనుమానాలున్నాయి కాబట్టి, ఇద్దరి మీద ఎసిబి ఎంక్వయిరీ వేయండి . లేదంటే హౌస్ కమిటీ వేయండి. లేదా ఫైల్సన్నీ మీ వద్దకు తీసుకువచ్చి పెట్టమనండి , మేము చూస్తామన్నాము. నేను చెప్పేది ఏమిటంటే, ముఖ్యమంత్రి గారూ, నేనేమీ సపోర్టు చేయాలని కాదు, వ్యతిరేకించాలని కాదు. నేను ఎప్పుడూ ఎవరినీ సపోర్టు చేసే వ్యక్తిని కూడా కాదు. మీరేమన్నారంటే, అప్పటికప్పుడు రాత్రికి రాత్రి ఇవ్వవలసిన అవసరం ఏమిటి అన్నారు. ఈ ఫైల్సు ఎప్పటి నుంచి పెండింగులో ఉన్నాయి? మీరు కరెక్టుగా మైల్‌స్టోన్సు చెబుతున్నారు. అందువల్ల మీరు చెప్పేదాని మీద ఎందుకో ఒకరి మీద ప్రెజుడైజ్ అయి, ఒకరిని సపోర్టు చేస్తున్నట్లు కనబడుతున్నది. కాబట్టి దీనికి పరిమితమై సమాధానం చెప్పండి . మాకెందుకదంతా? హౌస్ కమిటీ వేస్తామంటే వేయండి. లేదంటే లేదనండి. ఇద్దరి మీద ఎసిబి వేస్తారా లేదా? బీజేపీ నాయకుడు, మజ్లిస్ నాయకుడు, సిపిఎం నాయకుడూ అందరం అడిగింది అదే.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇప్పుడు గవర్నమెంటు కరప్షను మీద ఎంత ఫర్మ్‌గా ఉన్నామో చెప్పడానికి చెప్పాను. మీ కోసమే కాదు మొత్తం రాష్ట్ర ప్రజానీకం కూడా చూస్తున్నారు. ఒక సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో 16 మంది ఉంటే ఇప్పటికే 11 మందిని డిస్‌మిస్ చేశాము. గతంలో ఏ ఎలిగేషన్సు వచ్చినా సర్వీసు నుంచి డిస్‌మిస్ చేసింది ఎప్పుడూ లేదు. అలా 16 మందిలో 11 మందిని డిస్‌మిస్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. అలాగే, ఈ రోజు ఇద్దరి పెన్షన్సు విత్‌డ్రా చేశాము. నలుగురి పై కేసులు పెట్టాము. ఇంకో 5 మందిని డిస్‌మిస్ చేయబోతున్నాము. అంటే సోషల్ వెల్ఫేర్ స్కాంలో 16 మందిని డిస్‌మిస్ చేస్తున్నాము. ఆ విధంగా ఫర్మ్‌గా యాక్షను తీసుకున్నాము. ఈ కేసులో కూడా ..

శ్రీ ఎన్. కిరణకుమార్ రెడ్డి (వాయల్పాడు) :- ఎప్పుడు డిస్‌మిస్ చేశారు? చేశారా చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఈ రోజు మీరు చూస్తే, అన్ని లాబీస్ అపోజ్ చేస్తున్నాయి. కావాలని జరుగుతున్నాయని, మోటివేట్ ఎట్రిబ్యూట్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇంతకు ముందు ఆ లాబీలతో ఒకప్పుడు పనిచేశాయేమో గాని, ఇప్పుడు కులాలు గానీ, లాబీలు గానీ ఎక్కడా పని చేసే అవకాశం లేదు. అలాంటి వాటికి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టాము. ఏదైనా లాబీలు ఉంటే, గ్రూపులు మీ వద్ద ఉండి చేసుకున్నారేమో గాని, ఇప్పుడా సమస్య రెయిజ్ కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ఇక్కడ మాట్లాడుతూ వుంటే, ఇది ముఖ్యమంత్రి గారు రిలీజు చేశారా, చేయనున్నారా? సతీష్‌గారు చేశారా? వారిద్దరికీ కోపంగా ఉందా అని అడిగేరు.

మ.12.40

అలాంటి పరిస్థితి మాకు రాలేదు. ఏదైనా వుంటే మీరే పేపర్లో రాయించి మరుసటి రోజు వచ్చి ఇక్కడ గొడవచేసే పరిస్థితి కూడా వస్తావుంది. నేను ఒక పద్ధతి పెట్టుకున్నాను. ఏ ఆర్టికల్ అయినాసరే వస్తే న్యాయం వుంటే యాక్షన్ తీసుకుంటాను న్యాయం లేకపోతే ఇగ్నోర్ చేస్తున్నాము తప్ప ఇంకొకటి కాదు. ఎవరు ఏమి రాసినా కూడా దాంట్లో వాస్తవాలు వుంటే మాత్రం వెరిఫై చేస్తున్నాము వెంటనే యాక్షన్ తీసుకుంటున్నాము. సెన్సిటివ్‌గా ఇస్యూస్ వచ్చినా సరే వెరిఫై చేస్తున్నాము. అది కూడా ప్రజల కోసం సోర్సు న్యూస్ పేపర్లే కాకుండా అనేక విధాలుగా సమాచారం తెప్పించుకొని మెరుగైన పరిపాలన ఇవ్వాలని ఆలోచిస్తున్నాను. ఒకరు ఇద్దరు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. లాంగెస్ట్ సర్వింగ్ చీఫ్ మినిస్టర్ అది వాస్తవం . స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంకొక నెల అయితే ఎక్కువ కాలం ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అవకాశాన్ని ఈ ప్రజలు నాకు ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రజలు ఎందుకు గుర్తు పెట్టుకున్నారు అంటే కాంగ్రెస్‌కంటే అన్నీ విధాల మెరుగైన ప్రభుత్వాన్ని ఇచ్చాము. నీతివంతమైన ప్రభుత్వాన్ని ఇస్తున్నాము కాబట్టి ప్రజలు మాకు ఓట్లు వేసే పరిస్థితులో ఉన్నారు.

(అంతరాయం)

ఇద్దరు వ్యక్తులను మీరు కంపేర్ చేస్తూ మాట్లాడారు. నిన్ననే ఫైల్ తెప్పించాను మొత్తం స్టే చేయమన్నాము. స్టే చేయమని ఫైల్ తెప్పిస్తే దాని తరువాత ఇవి అన్నీ వస్తున్నాయని కౌంటర్ డిఫెన్సు కోసం నా పేషీ మీదనే ఎలాంటి అవకాశాలు లేని ఆరోపణలు చేశారు. ఆధారం లేని ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణ కూడా తీసుకొని మీరు చెబుతున్నారు అంటే మీ దివాలాకోరుతనం.

(అంతరాయం)

DR. M.V. MYSOORA REDDY: (Addressing Hon'ble Chief Minister) You speak through the chair. You cannot speak like that. It is highly deplorable.

CHAIRMAN: Please resume your seat. I will give you a chance later. The Hon'ble Chief Minister is on his legs.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: సిఎంఆర్ఎఫ్‌లో అవినీతి జరిగిందని నా నోటీసుకు వస్తే మా పేషీలో వుండే వెంకట్రాముడ్ని, ఆర్.ఎం .ఎస్.రాజు ఇద్దరిని సస్పెండు చేయడమే కాకుండా ప్రాసిక్యూషన్ కోసం పోలీసులకు కూడా అప్పచెప్పి యాక్షన్ తీసుకున్నాము. ఈ కేసులో పిఆర్ఒ రాఘవేంద్రరావు ఇన్‌వాల్వ్ అయినాడు అంటే అతన్ని సర్వీస్ నుంచి డిస్‌మిస్ చేశామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా వాళ్ల అందరిపైన యాక్షన్ తీసుకున్నాము. సి.ఎం .గారి పేషీ మీదనే ఏదో బురద చల్లితే అంటుకుంటుదని ఉద్దేశ్యంతో మీరు వుంటే నేను అంత కంటే కూడా ఏమి చెప్పలేను. భూతద్దం పెట్టుకొని చూస్తున్నామని చెబుతున్నారు. ప్రతిపక్ష నాయకులు ఆలోచించుకోవాలి, ఎవరు ఎవర్ని సపోర్టు చేసే విధంగా మాట్లాడుతున్నారో ఆలోచించుకోవాలి. ఇలాంటి అవినీతి కేసులు, కులాల్ని తేవడం, మతాల్ని తేవడం,ప్రాంతాల్ని తేవడం, బలహీన పర్చడం అవినీతిని డైరక్టుగా, ఇన్‌డైరక్టుగా ప్రోత్సహించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రజలు మనల్ని స్పేర్‌చేసే పరిస్థితులలో ఉండరు. దీని కంటే కూడా మీరు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. విశాఖపట్టణంలో ల్యాండ్ గురించి కాంగ్రెస్ వాళ్లతో మాట్లాడాను అక్కడ మేయర్‌తో మాట్లాడాను అందరితో డిస్‌కస్ చేస్తున్నాము. విశాఖపట్టణం నగరం అభివృద్ధి కావడానికి ఈ ల్యాండ్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తూ ఉంటే, ముఖ్యమంత్రిగారిపైనే ఆరోపణ చేస్తున్నాము, ఈ ల్యాండ్ వేరే వాళ్లకి ఇస్తామని మాట్లాడుతూ ఉంటే నాకు అనిపిస్తూ ఉంది, మీకు ఆ అలవాటు వుంది కాబట్టే మీరు ఆవిధంగా మాట్లాడితే నేను ఏమి చేయలేను. ప్రజలకు నాకు ఇచ్చిన అవకాశానికి వారికి నేను హామీ ఇస్తున్నాను. మీరు ఎన్ని మాట్లాడినా న్యాయం చేస్తాను తప్ప, ఈ సీట్లో కూర్చున్నంతవరకు అన్యాయం చేసే సమస్యే లేదు. ఈ రాష్ట్ర ఆస్థులను ప్రొటెక్ట్ చేస్తాను, అవినీతిపరులపైన యాక్షన్ తీసుకుంటూము ఆ విధంగా ముందుకు పోతున్నామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఇంద్రసేనారెడ్డిగారు కొన్ని పాయింట్స్‌చెప్పారు చాలా సంతోషం . వారు ఈ విషయం నిన్న పెట్టి వుంటే బాగుండేదని అన్నారు. మేము రిపోర్టు రాగానే కొంత సమాచారం వచ్చింది. నాకు సమాచారం వస్తూనే జి.ఓ.లు వచ్చాయి నేను ఫైల్సు కూడా వెరిఫై చేయాలి, పొసెషన్ తీసుకొని మళ్లీ ప్రాబ్లమ్స్ వస్తున్నాయనే ఉద్దే శ్యంతో వెంటనే స్టేచేశాను. స్టే చేసిన తరువాత ఫైలు తెప్పించి లీగల్ ఎగ్జామినేషన్ చేశాము. లీగల్ ఎగ్జామినేషన్ చేసిన తరువాత దీంట్లో కొంతవరకు ఇర్రెగ్యుల్యారిటిస్ జరిగాయని ఉద్దేశ్యంతో నిన్న సాయంత్రం ఎసిబికి రిఫర్‌చేశాము తప్ప ఇంకొకటి కాదు. థరోగా ఒకసారి చూడకపోతే బాగుండదని నిన్న సాయంత్రం ఎసిబికి పంపించాము. నిన్న మార్నింగ్ మీరు అడిగినప్పుడు చెప్పాలని అనుకున్నాము. ఈ సంగతి చెప్పాలని అనుకుంటే మనం అంతా విషయం చూశాము. కాబట్టి సమయం రాలేదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. కొంతమంది అవినీతి పరులు ఉన్నారు. రిటైర్ అయిన వాళ్లు అందరు అవినీతిపరులని నేను అనను, చాలామంది ప్రభుత్వ ఆస్థులను కాపాడుతున్నారు, నీతి నిజాయితీగా వుంటున్నారు. దానిని కూడా మనం మర్చిపోలేము. అందరిని ఒకే పద్ధతిలో తీసుకొనిపోలేము. నాకు తెలుసు కొంతమంది ఆఫీసర్లు కంటెమ్ట్ వచ్చినా గట్టిగా వుండి అవసరం అయితే కన్‌విక్షన్ వచ్చినా ఫర్వా లేదని చెప్పి ధైర్యంగా పోరాడి చాలా ఆస్థులు కాపాడిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా మర్చిపోలేము. ఒకరు, ఇద్దరు అవినీతిపరులు ఉన్నారు, వారితోకూడా సమస్య వుంది. ఎక్కడ పోస్టింగ్‌లు ఇచ్చినా అక్కడికి పోయి లేనిపోని సమస్యలు తెస్తున్నారు. దానిని కూడా మనం ఆలోచించుకొని యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. రిటైర్‌మెంట్ ముందు ఇస్తే కొన్ని సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. అది కూడా మనం ఆలోచించాలి. పాలసీలో పోయేది ప్రమోషన్సు కాని ఇవి అన్ని కూడా లాస్ట్‌లో కూడా వస్తున్నాయి అయినా ఏ విధంగా కాపాడుకోవాలో కాపాడుకోవలసిన అవసరం వుంది. ఒవైసీగారు అడ్మినిస్ట్రేషన్ గురించి నాకు చెప్పారు. హైద్రాబాదు అన్ని సీట్లలో ఇంత మెజారిటితో మేము గెల్చాము అంటే నా అడ్మినిస్ట్రేన్ బాగుందనే ఉద్దేశ్యంతోనే హైద్రాబాదు మొత్తం ఓట్లు వేశారు. 5 సంవత్సరాల తరువాత మళ్లీ 40,50,60 వేల ఓట్లతో ప్రజలు గెలిపించారు అంటే అడ్మినిస్ట్రేషన్ విషయంలో ఒవైసీగారూ, మీ దగ్గర నుంచి నేను నేర్చుకోవలసిన అవసరం లేదని అనుకుంటున్నాను. దయచేసి గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. నేను కలెక్టర్స్‌తో మాట్లాడుతున్నానంటే మా మినిస్టర్స్‌ను బలహీనపర్చడానికి కాదు .

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: It is not my view. They are the views expressed your own Ms.L.A.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇదే హౌస్‌లో మా మినిస్టర్స్‌కు జిల్లాలో డబ్బులు శాంక్షన్ చేసేందుకు, ఇంకా కొన్ని ఎగ్జిక్యూటివ్ పవర్సు ఇస్తే మినిస్టర్స్‌కు ఏ విధంగా ఇచ్చారని ఇక్కడే మీరు అడిగారు. అ విషయం మీరు మర్చిపోయారా? మీరు తప్పకుండా ఒకటి గుర్తుపెట్టుకోండి, మా మినిస్టర్సు – It is political administration and it is not bureacratic administration. అధికార యంత్రాంగంతో పనిచేయించాలి. మా మంత్రులను తప్పకుండా బలపరుస్తాము. ఆ విధంగా రాష్ట్రంలో పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తాము తప్ప ఇంకొకటి కాదు. ఇంకా గట్టిగా చప్పట్లు కొట్టండి చిన్నారెడ్డిగారు, తప్పకుండా జనార్దనరెడ్డిగారు నీ విషయం చూసుకుంటారు కాని అడ్మినిస్ట్రేషన్ విషయంలో మీకు బాధలేదని మీకు తెలియచేసుకుంటున్నాను. అడ్మినిస్ట్రేషన్ ఆ జిల్లాలో ఏమి చేయాలో ఆయన చేస్తారు. ఒవైసీగారికి పోలీసు వ్యవస్థ మీద చాలా కోపం వుంది, ఎందుకువుందో వారికే తెలియాలి నాకు తెలియదు. అందువల్ల పోలీస్ వ్యవస్థ మీద పడుతున్నారు. దాని గురించి నేను మాట్లాడను. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌చేశాము, నాకు చాలా సంతోషం . రాయలసీమ ఫ్యాక్షన్స్ చూపించాము, రాయలసీమ ఫ్యాక్షన్సు కంటే ఆఫీసర్లు ఎక్కువ అయిపోయారని మాట్లాడుతున్నారు. ఆ పరిస్థితి రానీయం . తప్పకుండా రాయలసీమలో ఫ్యాక్షన్సు వుండవు. ఆఫీసర్స్ ఎక్కువ వుండే అవకాశం లేదు. మెర్సిలెస్‌గా రెండూ కూడా డీల్ చేస్తామని ఒవైసీ గారికి నేను హామీ ఇస్తున్నాము. నరసింహయ్యగారు మామూలుగా ఏమి చెప్పాలో అవే చెబుతున్నారు. డెమొక్రసీలో ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ప్రెస్‌లో మంచిని వస్తే తప్పకుండా చేస్తాము. వారు రాసేటువంటివి అన్నీ వాస్తవాలు కాదు. మీరందరు అడిగారు, ఈరోజు మా మినిస్టర్‌గారు కూడా నాకు చెప్పారు. వారే క్లారిఫికేషన్ ఇస్తారు. నిన్న పేపర్లో ఒక ఫోటో వేసి వారి మీద ఆర్టికల్‌రాస్తే ఈ రోజు రిజాయిండర్ పంపిస్తే అది మాత్రం చెప్పకుండా ఇక్కడ అది ఇది చేశారు. ఆ భూమి దగ్గరకి మీరు ఒకసారి పోయిరండి, ఆ భూమిలో స్ట్రక్చర్స్ ఉంటే మీరు చెప్పండి, ఈ రోజు మధ్యాహ్నం మీరుఅంతా పోయి చూసుకొని వచ్చి తరువాత మీరు రియాక్టు కండి. ఏ పేపరు అని కాదు ఎక్కడ వాస్తవాలు వచ్చినా, ఎవరు చెప్పినా విని కరెక్టు చేస్తున్నామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను.

మ.12.50

వాస్తవాలు ఎక్కడ వచ్చినా , ఏ పేపర్‌లో వచ్చినా, ఎవరు చెప్పినా కరెక్ట్ చేస్తున్నాము. అదే మాదిరిగా నర్సింహరావుగారి చిట్‌ఫండ్ గురించి మాట్లాడారు. ఎవరి మీద అనుమానం ఉన్నా ఇమ్మీడియట్‌గా పంపిస్తున్నాము. నేను అందరి పైనా ఆధారపడి పనులు చేయించుకోవాలి. ఎవరైనా సరిగా పనులు చేయకుంటే యాక్షన్ తీసుకుంటున్నాము. నేను గ్రామ గ్రామం తిరుగుతున్నాను. ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుంటున్నాను. ప్రజలు మీ మాట వినే పరిస్థితి లేదు. దీని గురించి నర్సింహయ్యగారు చాలా బాధపడుతున్నారు. మేము టీమ్‌గా కలిసి పని చేస్తున్నాము. మిమ్ములను ఏ విధంగా కంట్రోల్ చేయాలో ఆ విధంగా పొలిటికల్‌గా కంట్రోల్ చేస్తాము తప్ప ఇంకొకటి కాదు. ఏ గవర్నమెంట్‌లో అయినా కొన్ని పద్ధతులుంటాయి. ప్రభుత్వాన్ని ఏ విధంగా రన్ చేయాల నే విషయంలో కొన్ని పద్ధతులు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీకి, కమ్యూనిస్టు పార్టీకి కొన్ని పద్ధతులున్నాయి. మా పద్ధతి ప్రకారం మేము ముందుకుపోతున్నాము. లాబీస్ జరుగుతున్నాయి, ప్రమోషన్సు అంటున్నారు. మాకు తెలిసినంత వరకు ఎక్కడ అవినీతి ఉన్నా యాక్షన్ తీసుకుంటున్నాము. ఎవరినీ స్పేర్ చేసే పరిస్థితి లేదు. అవినీతి మీద పోరాడాలంటే ఎన్ని అడ్డంకులు, ఎన్ని సమస్యలు వస్తాయో అనేదానికి ఇది ఒక ఉదాహరణ. రాజకీయంగా స్టాండ్ తీసుకొని బురద చల్లే కార్యక్రమానికి ఇదొక ఉదాహరణ. ఇవన్నీ ఏ మాత్రం గెలవవు. వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడితే ప్రజలలో చులకన అవుతారే తప్ప ఇంకొకటి కాదని తెలియచేస్తున్నాను. ఇలాంటి హర్డిల్సు ఎన్ని క్రియేట్ చేసినా అధిగమిస్తామని తెలియచేస్తున్నాను. న్యాయం కోసం ఆలోచించే వారు, అవినీతి పోవాలని కోరుకునే వ్యక్తులు, మంచి ఆలోచనలు చేసే ప్రజలు మేము చేసే పనులను

అభినందించి, హర్షిస్తారని తెలియచేస్తున్నాను. ఈ కేసును ఏ విధంగా ట్విస్టు చేయాలి, వాస్తవాలను ఏవిధంగా వక్రీకరించి చెప్పాలని ప్రయత్నిస్తున్నారు. నాకు కొన్ని ఫాక్ట్స్, కొన్ని వాయిలేషన్సు వచ్చాయి. ఎసిబికి రిఫర్ చేశాను. వారు చేసిన ఆరోపణల పైన కూడా ఎంక్వైరీ చేయమనే పరిస్థితి వచ్చిందంటే చాలా బాధాకరము. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాము. దీనిపై కావాలని బురద చల్లితే మేము చేయగలిగింది ఏమి లేదు. నా పేషీలో కాని , ఎక్కడైనా కాని నీతి వంతమైన ప్రభుత్వం ఇవ్వడానికి నేను ఉన్నాను. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటాను. ఫైనల్‌గా విక్టరీ మాదే తప్ప ఇంకొకటి కాదు.

(అంతరాయం )

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా , ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద మాట్లాడుతున్నాము. ఈ సబ్జక్ట్ ముగిసిన తరువాత మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. మేమెవరికీ వత్తాసు పలకలేదు. ముఖ్యమంత్రిగారు రాజ్యమేలుతుంటే వద్దనలేదు. వారు తీసుకున్న నిర్ణయం మీద కాంగ్రెసు పార్టీ నుండి నేను మాట్లాడుతున్నాను. బిజెపి నుండి కాని, మజ్లిస్ నుండి కాని, సిపిఎమ్ నుండి కాని మేమెవరమూ లేవనెత్తిన విషయాలు కావు. ప్రభుత్వం క్రింద ఉన్న యంత్రాంగం ,వారు ఉల్లంఘించిన నిబంధనల గురించి పత్రికలకు ఎక్కారు. తరువాత ఇలా ఉన్నాయి అని అన్నాము. దానికి సపోర్టు పలికినట్టు, అవినీతిని ప్రోత్సహిస్తున్నట్టు మాట్లాడుతున్నారు. అవినీతిని పోగొట్టాలంటే మీరు అడ్డం పడుతున్నారంటే ఎలా? అది బాషా? బాషకు పట్టిన పీడా? మాకు ఫ్లోర్ లీడర్ మీద అత్యంత గౌరవం ఉంది. ల్యాండ్స్ అలాట్ విషయంలో మేము కరక్ట్ అని చెప్పము. తప్పు అని చెప్పము. దీనిలో చాలా అనుమానాలున్నాయి. ఒకరికొకరు ఆరోపణలు చేసుకున్నారు. అందుకని మేము మీ దృష్టికి తెచ్చాము. మీరు నిప్పులాగే ఉన్నారు. నేను ముందుకు పోతుంటే మీరు అడ్డం పడుతున్నారంటే ఎలా? వేలు పైకెత్తి చూపించి చెప్పడ ం దుష్ట సంప్రదాయం . అదేమి పద్ధతి? ఆ విధంగా ఎవరిని బెదిరిస్తున్నట్టు? అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తారనా? ఫ్లోర్ లీడర్ శాసనసభలో మాట్లాడే తీరు అదా? ఎవరేమన్నారు? ఆయన డబ్బులు తీసుకున్నారని కాని, అవినీతి చేశాడని కాని, సూట్‌కేసులు తీసుకున్నారని కాని మేము అనలేదు. కాంగ్రెసు నుండి అక్కడికి వెళ్లి అధికారం తీసుకుని మమ్మల్ని అంటే ఎలా? ప్రజలంతా చూస్తున్నారు. ఇద్దరు అధికారులకు సంబంధించిన సమస్య. ప్రభుత్వ యంత్రాంగంలో గొడవలు జరుగుతున్నాయి. మీరు వత్తాసు పలికారని చెప్పలేదు. అనుమానాలు వస్తాయి. ఇంకొక నెల పాలిస్తే అందరి కంటే ఎక్కువ కాలం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నట్లు అవుతుంది.

(అంతరాయం)

దండం పెట్టమంటావా? మీరు అవినీతిని చీల్చి చెండాడుతానంటే హౌస్ కమిటీ అడ్డం పడుతుందా? ఇద్దరి మీద ఎసిబిని వేసి నీతి ఉందని నిరూపించండి. హౌస్ మీద కాన్ఫిడెన్సు లేదా? హౌస్ కమిటీ వేస్తే అవినీతి పెరుగుతుందా? తగ్గుతుందా? మీరు చెప్పే దాని మీద అనుమానం ఉంది. ఈ కేసులో ఎన్ని స్టేజెస్ ఉన్నాయి? హౌస్ కమిటీ వేస్తే పారదర్శకత నిరూపితం అవుతుంది. వేలు చూపించడం సాంప్రదాయం కాదు. నా వైపు చూపిస్తూ మాట్లాడితే నేను ఒప్పుకునే వ్యక్తిని కాదు.

SRI ASADUDDIN OWAISI: Sir, for the first time I am seeing that the Hon'ble Chief Minister is so angry. Normally he controls himself.

Anyway, the point is that he has referred the case of Sri Arjuna Rao to the ACB. Our simple request is that he may refer the case of Sri Satish Chandra also to the ACB. The Chief Minister cannot be the Prosecutor. He cannot be the Judge. He cannot decide based on facts. He cannot say that he is satisfied that there is a corruption charge against X and that there is not a charge against Y and therefore he would not refer. I request him to refer both the cases.

The second point is that he said that he is the longest serving Chief Minister. I would like to remind him that the mistakes that were committed by Congress Government are being repeated by him. He has to reform himself. He is claiming that he is the longest serving Chief Minister. But I am telling that he has institutionalised corruption.

Thirdly, I am not against Police Department per se. But they are rotten people. He has appointed Sri P.Ramulu as DG & IG.

He says that he is the only virtuous person and that his Party is full of virtuous people whereas we are not. OK. Fine. They are all Heros. We are all Zeros. Let him refer both the cases to ACB. Has he permitted to prosecute even a single IAS or IPS officer? Has he at least suspended even one IAS Officer? He mentioned some names of IAS and IPS Officers. 95% of them belong to Weaker Sections. What about higher Caste people? Are they not corrupt?
మ.1.00

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను ఇందులో ఎవరినో ఏదో తప్పు పట్టాలనో లేక ముఖ్యమంత్రి గారిని తప్పు పట్టాలనో లేక ఎవరినో నిందించాలన్న ఆలోచన మాకు అప్పుడూ లేదు, ఇప్పుడూ లేదు.ఆ ఉద్దేశంతో మేము మాట్లాడడం లేదు. కాని వున్న విషయాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడతారు? ఎవరైనా తప్పు చేసినప్పుడు equality before law అన్నట్లు they should be prosecuted equally అని చెబుతున్నాను తప్ప వేరే ఉద్దేశం కాదు. మీరు మీ పద్ధతుల ప్రకారం రాజకీయాల్లో వుంటారు. మేము మా పద్ధతుల ప్రకారం రాజకీయాల్లో వుంటాము. మీ వెనకాల కూర్చొని బల్లలు కొట్టినట్లు మమ్మల్ని కొట్టమంటే ఎలా? జరిగిన విషయాల ప్రకారం వేలాది ఎకరాలు అన్యాక్రాంతమై కోట్లాది రూపాయలు చేతులు మారాయని మేము గతంలో అనేక పర్యాయాలు ఎన్నో ఫిర్యాదులు చేసినా మీ చర్య ఏమిటి? మీరు సక్రమమైన పరిపాలన చేయాలని అందరమూ కోరుకుంటాం . రాజకీయాలలోకి వచ్చినపుడు రాజకీయాలు మాట్లాడుతాం, మీరు అన్ని రకాలుగా ముందుకు పోతున్నామంటే మంచిదే. మిమ్మల్ని ఎవరు ముందుకు పోకుండా అడ్డుకుంటున్నారు? జరిగిన తీరులో equality before law, equal opportunity for all అనే విషయాలపై సమ దృష్టి పెట్టమంటున్నాము. సమదృష్టితో చూడమంటున్నాము. మాకు ఏ ఒక్కరిపైనా ప్రేమ గాని కోపం గాని లేవు. మేము చెబుతున్న దాన్ని రిసీవ్ చేసుకోగలిగితే సంతోషిస్తాం. హౌస్ కమిటీ వేయడం వల్ల అన్ని విషయాలను పరిశీలించే అవకాశం ఏర్పడుతుంది. మీకు మీరే సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడమేమిటి? ఎవరికి వారే సెల్ఫ్ సర్టిఫికేషన్ చేసుకుంటే సరిపోతుందా? కాబట్టి ఇందులో వాస్తవ విషయాలు బయటికి రావాలంటే హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మనం ఇక్కడ రాజకీయ పార్టీల సభ్యులుగా, గౌరవ శాసనసభ్యులుగా అందరమూ ఆలోచించుకోవాలి. ఈ ఇష్యూ ఏవిధంగా వచ్చిందో మొత్తం చెప్పాను. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ విషయంపై నేను న్యాయం చేయవలసిన అవసరం వుంది. ఆ బాధ్యత నాపైన వుంది. మీరు చెప్పే సమాచారలో వాస్తవం వుంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుని ముందుకు వెళతాం. అంతే కాని హౌస్ కమిటీ వేయమని కోరడమే మీ స్టాండ్ అయితే నాకు బాధ లేదు. మీరు ప్రజల వద్దకు వెళ్లండి, మేము ప్రజల వద్దకు వెళతాము. చివరికి ప్రజలే నిర్ణయం తీసుకుంటారు. అధ్యక్షా, ముఖ్యంగా రెండు, మూడు విషయాల గురించి అడిగారు. సిఎంఆర్ఎఫ్ విషయంలో నా పేషీకి సంబంధించిన ఇద్దరిపై ఇదే రకమైన ఆరోపణలు వస్తే ఆ ఇద్దరిని పోలీసులకు అప్పజెప్పడం జరిగింది. ఇద్దరినీ ప్రాసిక్యూట్ చేశాం . ఒకరిని డిస్మిస్ చేశాం. ఆ విధంగా చాలా ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోవడం జరిగింది. నా ఆఫీసులో జరిగినా సరే, బయట జరిగినా సరే ఇలాంటి అవినీతి పనులను ఏవిధంగా కంట్రోల్ చేయాలో ఆ ప్రకారం పని చేయవలసిన అవసరం వుంది. అవినీతిని ఏవిధంగా కంట్రోల్ చేయాలో ఆవిధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. ఈరోజు అవినీతి అనేది ఒక బలహీనతగా మారింది. చైనాలో అవినీతి చేస్తే పబ్లిక్ రోడ్స్‌పైన ఉరితీసే పరిస్థితి వుంది. అయినా అక్కడ పూర్తిగా తగ్గిందని అనడం లేదు. కాని ఇంకా ఫైట్ చేస్తున్నారు. మనం కూడా

అవినీతిపై ఎప్పటికపుడు స్పందిస్తూ యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. ఎవరిపైన అయితే ఆరోపణలు వచ్చాయో, నేను స్టే చేసి అక్కడ నుంచి ఎసిబి కి రెఫర్ చేస్తామనే భయంతో నా పేషీ పైనే వారు ఆరోపణలు చేశారు. ఈ సిఎంఆర్ఎఫ్ విషయంలో ఇంతకు ముందే చెప్పాను. ఇక రెండోది, ల్యాండ్ విషయం గురించి ఆరోజే ఎండోమెంట్ కమిషనర్‌కు అఫిడవిట్ పంపించాం . మూడవది, విశాఖపట్నం ల్యాండ్ అక్కడే వుంది. నేను యాక్షన్ తీసుకుంటామనే భయంతో కౌంటర్ అలిగేషన్ పెడితే దానికి మీరు సపోర్టు చేసే పరిస్థితి వస్తే ఈ రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్‌ను సక్రమంగా పని చేయించాలనిఅనుకుంటున్నారా, లేక అవినీతి పరులకు సహకరించాలను కుంటున్నారా? హౌస్ కమిటీ వేయాలంటున్నారు, హౌస్ కమిటి ఏం చేస్తుంది? ఎసిబి కి అప్పజెప్పుతున్నాం. హౌస్ కమిటీలో మెజారిటీ మెంబర్స్ మావాళ్లే వుంటారు కాబట్టి అక్కడ జరిగేది ఏమీ లేదు. కేవలం బురద జల్లే కార్యక్రమం పెట్టుకున్నారు తప్ప ఇది మరొకటి కాదు. ఇది మంచి పద్ధతి కాదు. ఇంకొక ప్రక్క ఓవైసీ గారు కేసు లేకపోయినా ఆరోపణలున్నాయని చెప్పడం జరిగింది. నరసింహయ్యగారు చాలా క్లియర్‌కట్‌గా చెప్పారు, వారు ఎవ్వరినీ సపోర్టు చేయడం లేదని అన్నారు. ఈ కేసుకు సంబంధించి నిన్న కాదు, ఎప్పుడో ఇనీషియేట్ చేశాను. నాకు సమాచారం వచ్చిన వెంటనే స్టే చేయాలనుకున్నాను. ఫైల్స్ అన్నీ తెప్పించాను. ఈ Evacuation property files అన్నీ కూడా మీముందు పెడతాను, నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు, అందరూ చూడండి, చూసి నిర్ణయం తీసుకోండి. మీరు హౌస్ కమిటీ వేయమంటున్నారు, ఇది కరెక్ట్ కాదు. దీనిని కంట్రోల్ చేయకపోతే ప్రజలు మనలను అపార్థం చేసుకునే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ విషయంలో సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, హౌస్ కమిటీ ఏమి చేస్తుందని అనుమానం వెలిబుచ్చారు. ఈ శాసనసభ పైన, ఈ శాసన సభ్యులపైన, శాసనసభ కమిటీలపైన మీకు నమ్మకం లేదా? హౌస్ కమిటి ఏమి చేస్తుందని మాట్లాడడం ఏమి పద్ధతి అధ్యక్షా? చాలా గట్టిగా అవినీతిని కంట్రోల్ చేసే ప్రయత్నాలను చేస్తున్నామని అంటున్నారు. మీకు గుర్తుండే వుంటుంది. ముఖ్యమంత్రిగారు 2.12. 2000 సంవత్సరంలో he said that he would publish a white paper on corruption. He said that అదే చైనాలో అయితే ఉరి తీసే కార్యక్రమాలు చేస్తారన్నారు. ఈ వైట్ పేపర్ ఏమైంది? మీరు వార్తా పత్రికల ద్వారా 2.12.2000 సంవత్సరంలో వైట్ పేపర్ పబ్లిష్ చేస్తామని చెప్పిన మాట ఏమైంది? వైట్ పేపర్ రాదా? ముఖ్యమంత్రిగారు ఏవిధంగా ప్రొజెక్షన్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారంటే, అర్జునరావు అనే కరప్ట్ ఆఫీసర్‌ను కాంగ్రెస్ పార్టీ, మజ్లిస్‌పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ, బిజెపి తో సహా మేమందరమూ ప్రొటెక్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నామనే మాట అంటున్నారు. No, it is absolutely not correct. We don't need to hold anybody.we do n't want to protect either Arjun Rao or Satish Chandra. మాకు ఎవ్వరినీ ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం లేదు. కాని ఇంత సీనియర్ లెవెల్ ఆఫీసర్స్ ఒకరిపైన ఒకరు ఇంత ఓపెన్‌గా అలిగేషన్స్ చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మీరు అనుసరిస్తున్న పద్ధతి గురించి చెప్పవలసివస్తే మీదగ్గర పని చేస్తున్న వారిని సపోర్టు చేస్తున్న పద్ధతి కనబడుతోంది, అది తప్పు అని అంటున్నాం . Yes, అర్జునరావు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి సతీష్ చంద్రకు వ్యతిరేకంగా మాట్లాడి వుండకూడదు.. It is absolutely not correct.

మ.1.10

Mr. Satish Chandra ought not to have gone to the press against Mr. Arjun Rao's allegations. మీరు ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరొక న్యాయం చేసే కార్యక్రమాన్ని చేయవద్దు . మీరు ఒకరిపైన ఎసిబి ఎంక్వైరీ వేసి మరొకరిపైన వేయకపోవడం తప్పు. ఆవిధంగా గాకుండా, మీకు నిజంగా పారదర్శకతంటూ వుంటే సతీష్‌చంద్ర పైన కూడా ఎసిబి ఎంక్వైరీ వేయండి. ఆయనపై ఎసిబి ఎంక్వైరీ వేస్తే తప్పులేదు కదా ! నాకైతే అర్థం కావడం లేదు, హౌస్ కమిటీ వేస్తే అవినీతిని పెంచే కార్యక్రమం జరుగుతుందా? లేక అవినీతిని తగ్గించే కార్యక్రమం జరుగుతుందా? మీరు పారదర్శకత పారదర్శకత అని నెత్తీ నోరూ బాదుకుంటున్నారే, నిజంగా మీ అడ్మినిస్ట్రేషన్‌లో పారదర్శకత వుందని నిరూపించుకోవాలంటే మేము అడిగినట్లుగా హౌస్ కమిటీ వేయండి. మీ పారదర్శకతను నిరూపించుకోవడానికి ఏవిధంగా హౌస్ కమిటి అడ్డు వస్తుందో నాకైతే

అర్థం కావడం లేదు. ఈ శాసనసభ మీద కనీసం నమ్మకమైతే వుండాలా లేదా? శాసనసభ కమిటీల మీద నమ్మకం వుండాలా లేదా? శాసనసభ కమిటీ ఏమి చేస్తుందని అంటారే , అంటే శాసనసభ కమిటీల మీద ఏమాత్రం నమ్మకం లేదనే ఉద్దేశ్యం మీకుంది కదా? ఇది తప్పండీ, దయచేసి తప్పకుండా మీరు హౌస్ కమిటీకి ఒప్పుకోండి. నిప్పులాగా వ్యవహారం చేస్తున్నామని అంటున్నారు. మీరు ఎంత నిప్పో దేశానికి తెలుసు . ఆవిషయంలో మాకెటువంటి అభ్యంతరం లేదు. నిప్పు అయిపోయింది, బూడిద అయిపోయింది. రాష్ట్ర మంతా బూడిద అయిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వ మొత్తం ఆస్తులన్నీ అయిపోయాయి. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి నిజాం కాలం నుంచి ఉన్న ఆస్తులన్నీ అయిపోయాయి. కాకినాడ పోర్టు అయిపోయింది, ఇంకా చాలాచాలా పోయే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అన్నీ ప్రజలు చూస్తున్నారు. మేమల్లా అడుగుతున్నది నిజంగా మీలో పారదర్శకత వుందని ప్రజలు ఏ కొంచెమైనా అనుకోవాలంటే హౌస్ కమిటీ వేయండి. భేషజాలకు పోవద్దండి, ప్రిస్టేజీకి పోవద్దండి. శాసనసభ గౌరవాన్ని కాపాడవలసిన అవసరం వుంది. మీరు పారదర్శకంగా పరిపాలిస్తున్నామని చెప్పుకోవాలంటే ఈ హౌస్ కమిటీని తప్పకుండా వేయవలసిన అవసరం వుంది. దయచేసి ముఖ్యమంత్రిగారు రెస్పాండ్ అయి సభా సంఘానికి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, అపోజిషన్ లీడర్ దీన్ని ఇంకొక విధంగా తీసుకపోతున్నారు. హౌస్ కమిటీ మీద నాకు నమ్మకం లేదని, ఈ అసెంబ్లీ మీద నాకు నమ్మకం లేదనే విధంగా మాట్లాడుతున్నారు. అజాజ్యాటు గౌ టుభౌటఫీ. అన్నీ రికార్డులలో వున్నాయి. నేను ఈ విషయంలో హౌస్ కమిటీ అవసరం లేదని చెప్పిన మాట వాస్తవం . ఎందుకంటే ఇది ఎసిబి కి వెళ్లింది. ఈవిషయంలో నేను ఏవిధంగా ప్రొసీడ్ అయ్యానో చెప్పాను. మా జిల్లా కలెక్టర్లు అన్ని రెఫర్ చేయడం, ఇన్ఫర్మేషన్ నాదగ్గరకు రావడం, జీ.ఓ. లు తెప్పించడం, తర్వాత స్టే చేయమని ఆదేశాలు ఇస్తూ ఫైళ్ళ్ తెప్పించడం, వాటిని ఎగ్జామిన్ చేసిన తర్వాత ఎసిబి కి రెఫర్ చేయడం, ఎసిబి కు రెఫర్ చేసే ముందు రెవెన్యూ మినిస్టర్, లీగల్ అడ్వయిజర్, చీఫ్ సెక్రటరీ ఈ ముగ్గురితో మాట్లాడిన తర్వాత నేను కన్విన్స్ అయి దీంట్లో వాస్తవాలున్నాయి, కొంత వరకు వాయిలేషన్ వుందనే ఉద్దేశ్యంతో నాకుండే అధికారాన్ని ఉపయోగించి ఎసిబి కు రెఫర్ చేశాను. ఎవరైతే అవతలివైపు వాళ్ల డిఫెన్స్ కోసం కౌంటర్ అలిగేషన్స్ పెట్టారో ఆ అలిగేషన్స్ ను పట్టుకుని దాన్ని కూడా ఎసిబి రెఫర్ చేయమంటే ఇక రాష్ట్రంలో ఎవ్వరూ పని చేయవలసిన అవసరం లేదు. ఎవరు పని చేయాలన్నా భయపెట్టి బ్లాక్‌మెయిల్ చేసే పరిస్థితి వస్తుంది, అది కరెక్ట్ కాదని అన్నాను. విశాఖపట్నం జైలు ల్యాండ్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అదే విధంగా జీరా మఠ్ విషయం కూడా చెప్పాం . అదే విధంగా ఎవాక్యూస్ ప్రాపర్టీస్ గురించి కూడా చెప్పాం . వీటన్నింటికీ సంబంధించిన ఫైళ్ళ్‌ను స్పీకర్‌గారి ముందు వారి ఛేంబర్‌లో పెడతాం, మీరు ఒకసారి చూడమని అన్ని పార్టీలకు చెందిన ఫ్లోర్ లీడర్స్‌కు చెప్పాము. ఏమి చూస్తారో ఏమో మాకు తెలియదు గాని దీన్ని కూడా ఎసిబి కు రెఫర్ చేయండని, హౌస్ కమిటీ వేయండని మీరు మాట్లాడుతుంటే, మీరు వాస్తవాలు మాట్లాడుతున్నారో, అవినీతి మీద పోరాటం చేస్తున్నారో, అవినీతికి సహకరిస్తున్నారో మీరే ఆలోచించుకోవాలి. రాష్ట్ర ప్రజానీకం కూడా ఆలోచించాలి. అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు తిడుతుంటారు, కోప్పడుతుంటారు, ప్రతిరోజూ ఆరోపణలు చేస్తుంటారు . నేను ఆ స్థాయికి దిగజారలేను. నేను ఒకటే తెలియజేస్తున్నాను, పద్ధతి ప్రకారం యాక్షన్ తీసుకున్నాం, వాస్తవాలను మీముందు పెట్టాం, మీరు ఫైళ్ళ్‌ను చూడండి, అలాగే ఎసిబి వాళ్లు కూడా విషయాలను ఇన్వెస్టిగేట్ చేస్తారు. తర్వాత నిర్ణయం చేస్తారు, అలా గాకుండా ముందే హౌస్ కమిటీ వేయమని అడగడం కరెక్ట్ కాదు. ఆ ఉద్దేశ్యంతోటే హౌస్ కమిటీ అవసరం లేదని చెప్పాను. ఆ ఫైళ్ళ్‌ను స్పీకర్‌గారి ఛేంబర్‌లో పెడతాం, మీరందరూ చూడండి. మేము ఏవిధంగా యాక్ట్ చేయాలో ఆవిధంగా యాక్ట్ చేశాం .

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్)ః ఈ హౌస్ మీద మీకు నమ్మకం ఉందో లేదో చెప్పండి సార్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మీమీద మీకే నమ్మకం లేదు. స్పీకర్ ఛేంబర్‌లో సంబంధిత ఫైళ్ళ్ అన్నీ పెడతాము, చూడండంటే – లేదు హౌస్ కమిటీయే కావాలంటే అది రాజకీయం చేయడం తప్ప మరొకటి కాదు. దయచేసి కరప్షన్ మీద

రాజకీయాలు చేయవద్దు. రాజకీయాలు చేస్తే ప్రజలు మనల్ని అపార్థం చేసుకునే పరిస్థితి వస్తుంది. దయచేసి అలాంటి పనులు చేయవద్దని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకోగలిగితే మచ్చలేని చంద్రుడని అనిపించుకుంటారు. మచ్చ ఉన్న చంద్రుడని అనిపించుకుంటారో లేక మచ్చ లేని చంద్రుడని అనిపించుకుంటారో వారిష్టం . మీరు(తెలుగుదేశం పార్టీ) గతంలో ప్రతిపక్షంలో వుండగా, ఎన్నోసార్లు, ఎన్నో రకాలైన ఎంక్వైరీలు అడిగారు. ఆరోజు కాంగ్రెస్ పార్టీ మీరు అడిగిన ప్రతిసారీ ఎంక్వైరీ వేసిందా? లేదా? ఈరోజు ఇంత పెద్ద ఎత్తున మీ గవర్నమెంటులో ఇంత సీనియర్ ఆఫీసర్స్ ఇంత పెద్ద ఎత్తున ఒకరి మీద ఒకరు బురద జల్లుకుంటుంటే హౌస్ కమిటీ వేయడానికి మీరెందుకు వెనక్కిపోతన్నారు? అర్జున్‌రావు ఆఫీసు నుంచి మీ పేషీకి ఫైల్స్ వచ్చాయా? లేక జిల్లా కలెక్టర్ల నుంచి ఫైళ్ళ మీ పేషీకి వచ్చాయా? రకరకాలైన అనుమానాలు, వార్తలు వస్తున్నాయి. కాబట్టి నిజాన్ని నిగ్గు తేల్చాలంటే హౌస్ కమిటీ వేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అర్జున్‌రావుగారు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి సతీష్ చంద్ర రంగారెడ్డి జిల్లాలో రియల్టర్స్‌కు చాలాచాలా రకాలుగా మేలు చేశారని రకరకాలులైన అరోపణలు చేశారు. ఈ విషయాలన్నింటినీ తేల్చడానికి మీరు హౌస్ కమిటీ వేసే విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? ఎవరినో షీల్డ్ చేయవలసిన అవసరం మీకేమి వచ్చింది? హౌస్ కమిటీ వేస్తే నిగ్గు తేల్చే అవకాశం వుంటుంది కదా! మీరు ప్రతిపక్షంలో వుండగా చాలాసార్లు చాలా అడిగారు, ఆరోజున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీరు అడిగిన ప్రతిసారీ, ప్రతి ఎంక్వైరీకి ఒప్పుకుంది. పారదర్శకతను ఎస్టాబ్లిష్ చేయాలంటే ఎంక్వైరీ వేయడం తప్పు కాదు. ఆవిధంగా చేయడానికి మేము అడిగిన మేరకు హౌస్ కమిటీ వేయండి. హౌస్ కమిటీ వేస్తే అవినీతి పెరగడానికి అవకాశం వుండదు కదా! ఎక్కడెక్కడ ఏఏ కోణాలలో అవినీతి జరుగుతోందో తెలిసి వస్తుంది కదా. ముఖ్యమంత్రిగారూ, మీరైతే చూశారు కదా, సతీష్‌చంద్ర ఏవిధమైన తప్పు చేయలేదని మీదృష్టిలో వుంది, ఆవిధంగా మీరు అనుకొంటుండవచ్చు. Probably, the House Committee in its wisdom నాలుగు డిఫరెంట్ యాంగిల్స్ నుంచి చూడడం చేస్తుందేమో. ఇంకా ఆ పర్టిక్యులర్ ఆఫీసర్ ఎక్కడైనా తప్పులు చేశారనే విషయాని కనుక్కోగలదేమో. ఎవరినో మీరు షీల్డ్ చేయవలసిన అవసరం ఏమిటి? కాబట్టి మరొకసారి I am requesting the Hon'ble Chief Minister to come forward for House Committee.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. నేను ఎప్పుడైతే ఫైళ్ళ్ తెప్పించి స్టే చేశానో అప్పుడు నా పేషీ మీద అవతలి వాళ్లు కొన్ని ఆరోపణలు చేశారు. దానికి సతీష్ చంద్ర సమాధానం చెప్పారే గాని కౌంటర్ అలిగేషన్స్ చేయడం గాని, ఎటాక్ చేయడం గాని జరుగలేదు. ఆరోపణలు చేసినటువంటి జీరా మఠ్, విశాఖపట్నం జైలు ల్యాండ్‌కు సంబంధించిన రెండు ఫైళ్ళ్‌ను స్పీకర్ ఛేంబర్‌లో పెడతామని చెప్పాను. ఇన్ని చెప్పినా ఇంకా హౌస్ కమిటి వేయాలని అడుగుతున్నారు. మీరు ప్రతిపక్షంలో వున్నపుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఎంక్వైరీలు వేశారన్నారు. ఈ విషయానికి సంబంధించి మీరు తీసుకున్న యాక్షన్ ఏమీ లేదు. రాష్ట్రంలో అవినీతికి సంబంధించి చర్యలు తీసుకోవడం జరిగిందంటే అది మేమే తీసుకుంటున్నాం, తర్వాత పేపర్లలో అవి వస్తున్నాయి. తర్వాత మీరు ఆ వార్తలను పట్టుకుని క్రెడిట్ సంపాదించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. దీంట్లో మీరు చేసిందేమీ లేదు. ఈ ఇష్యూకు సంబంధించి మేమే చేశాం, మేమే చర్యలు తీసుకుంటున్నాం . తర్వాత పేపర్లలో వచ్చిన దాన్ని చూసి మీరు మాట్లాడుతున్నారు. సంబంధిత ఫైళ్ళ్ ను స్పీకర్ ముందు పెడతామని చెప్పినా మళ్లీ హౌస్ కమిటీ వేయండని, ఎసిబి కు రెఫర్ చేయమని కోరితే, అవినీతిపరులను మీరు సపోర్టు చేస్తున్నారా, తప్పులు చేసే వారిని మీరు సపోర్టు చేస్తున్నారా, కావాలని ఆరోపణలు చేసే వారిని సపోర్టు చేస్తున్నారా మీరే ఆలోచించుకోవాలి. నేను చెప్పగలిగింది చెప్పాను. తప్పకుండా ఈ ప్రభుత్వం పారదర్శకతతో, ప్రజల అభిమానంతో ముందుకు పోతుంది. అవినీతి మీద కఠిన చర్యలు తీసుకుంటాం, ఎవ్వరినీ ఉపేక్షించే సమస్యే లేదని మరొక్కసారి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Chairman: Rajasekhar Reddy garu, there will be no House Committee. The Hon'ble Chief Minsiter has categorically said this. If you want to register your protest, that is a different matter.
మ.1.20

డా.వై.ఎస్ . రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ ఫైల్స్ , ఆ ఫైల్స్ అన్ని సభ ముందు పెడతామని అంటున్నారు. అర్జునరావుగారు, సతీష్ చంద్ర మీద ఆరోపణ చేసిన ప్రతి ఫైలు గురించి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన రియల్ ఎస్టేట్‌లో అర్జునరావుగారు సంతకం పెట్టిన ప్రతి ఫైలు సభ ముందు ఉంచాలి. కాకినాడ మెడికల్ కాలేజికి సంబంధించి టెండర్సు లేకుండా చేసిన ఫైల్ ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీకి సంబంధించిన ఫైల్స్ అన్నింటినీ సభ ముందు పెడతారా? అలాగే సిఎమ్ రిలీఫ్ ఫండ్‌కి సంబందించిన ఫైల్స్‌ని కూడా సభ ముందు ఉంచుతారా?

ఛైర్మన్ః ఈ సబ్జక్టుకు సంబంధించిన ఫైల్సన్నీ సభ ముందు పెడతామని అంటున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఎవాక్యుయేషన్ ప్రాపర్టీకి సంబంధించి క్లియర్‌గా చెప్పాను. అవతల ఏమి ఆరోపణలు చేశారో అవన్నీ పెడతానని అన్నాను. మిగిలినవన్నీ తెచ్చి పెట్టమనడం సబబు కాదు. ఆఫీసు ఫైల్సు అన్నీ పెట్టమనడం సబబు కాదు. ఆరోపణలు చేసిన ఫైల్సు సభ ముందు పెడతానని అన్నాను. నేను చెప్పవలసింది అంతా చెప్పాను. ఇన్ఫర్మేషన్ అంతా ఇచ్చాను. దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, బేసిక్‌గా అవినీతిని తగ్గించే కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు ఇంట్రస్టెడ్‌గా ఉన్నారు. మా అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో సి.ఎమ్. ఆఫీసుకు సంబంధించిన అవినీతి కూడా ఉంటే ఆ ఫైలు కూడా సభలో పెట్టించండి. అర్జునరాంవుగారు చేసిన ఆరోపణల విషయంలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించి రియల్ ఎస్టేట్‌లో తాను తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి ఆరోపణలు చాలా రకాలుగా చేశారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి రియల్ ఎస్టేట్‌లో ఈయన తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన ఫైల్సుని కూడా ఉంచమని కోరుతున్నాము.

ఛైర్మన్ః ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఏ ఫైల్సు పెడతామన్నారో ఆ ఫైల్సు మాత్రమే సభ ముందు పెడతారు. More than that I am not going to ask for any other thing to be placed on the Table of the House. ముఖ్యమంత్రిగారు చెప్పిన దానికి కట్టుబడి ఉండాలి. The Chief Minister has said several times. Otherwise, I will go to the next item.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రెండు మూడుసార్లు చెప్పారు. కాకినాడ మెడికల్ కాలే జికి సంబంధించిన దాని గురించి ఇంకా రెండు, మూడు ఇన్సిడెంట్సు గురించి చెప్పారు. అర్జునరావుగారు నిన్న చేసిన ఆరోపణలలో ఇంకొక ఇష్యూ కూడా ఉంది. పేపర్‌లో అన్నీ రాలేదు. టివిలో వచ్చింది. హైదరాబాదు రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన నిర్ణయాల గురించి చాలా చెప్పారు. వాటికి సంబంధించిన ఫైల్సును పెట్టడానికి సిద్ధంగా ఉన్నారా? అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో సి.ఎమ్. ఆఫీసుకు సంబంధించిన ఆరోపణలకు సంబంధించిన ఫైల్సు పెట్టమని కోరుతున్నాము. హౌస్ కమిటీ వేస్తే అవినీతి పెరుగుతుందో తరుగుతుందో అనే దానికి జవాబు చెప్పాలి. హౌస్ కమిటీ వేయము అని అంటే మేము ఒప్పుకుంటాము. కాని అర్జునరావుగారి ఆరోపణలకు సంబంధించిన అన్ని ఫైల్సును సభ ముందు పెట్టించమని చెప్పండి.

SRI Y. RAMAKRISHNUDU: There is a wide difference between the House Committee and files to be placed on the Table of the House to be looked after by all the Floor Leaders. ముఖ్యమంత్రిగారు చాలా క్యాటగారికల్‌గా చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఇంకొక కేసుకు సంబంధించిన మూడు ఫైల్సును స్పీకర్‌గారి దగ్గర పెడతామని

అన్నారు. ఆ ఫైల్సు చూసేది ఎవరు? ఫ్లోర్ లీడర్సు అందరూ వెళ్లి చూస్తారు. కమిటీ వేస్తే ఫ్లోర్ లీడర్స్ ఎవరూ కమిటీలో ఉండరు. స్పీకర్‌గారి దగ్గర పెడితే దానిలో నిజానిజాలు తెలుస్తాయి. అప్పుడు దాని మీద రియాక్ట్ అవడానికి బాగుంటుంది. మా మీద మీకు నమ్మకం లేదు. ఇంకొక కమిటీ వేయమనడం సబబుగా లేదు. అందుచేత ముఖ్యమంత్రిగారు చెప్పవలసింది క్యాటగారికల్‌గా చెప్పారు. ఇంతకంటే చెప్పేది లేదు. హౌస్ కమిటీ వేసేది లేదు. ఫైల్సు చూడండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః హౌస్ కమిటీ వేయక పోయినందుకు నిరసనగా మా ప్రొటెస్ట్ తెలుపుతున్నాము. అర్జున రావుగారికి సంబంధించిన అన్ని ఫైల్సు సభ ముందు పెట్టాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: What the Hon'ble Minister for Finance and Legislative Affairs and what the Hon'ble Chief Minister are stated is correct. But, how can this Government exepct that the Floor Leaders will come to a conclusion that some "X person " is "Yes" and that some "Y person" is "No". We are not planning to protect or support either Sri Arjun Rao or Sri Satish Chandra who are the senior most IAS officers, against whom certain allegations were published in the news papers. All this is required a thorough enquiry. Therefore, let the Government refer the case of Sri Satish Chandra also to the ACB. As the Government is not in favour of refering his case to the ACB, as a mark of protest, I am walking out.

(Then Sri Asaduddin Owaisi and his party other Legislators staged a walk out)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఊరికే ఫైల్సు చూస్తే ఎలా? వారు ఫైలు చూసిన తరువాత రియాక్ట్ అవ్వమని ఫైనాన్సు మినిస్టరుగారు అంటున్నారు. మరల పాత కథ అంతా ఎందుకు? మేము అవినీతికి అడ్డం పడుతున్నట్టు, వారంతా ముందుకు వస్తున్నట్టుగా చెబితే ఎలా? ఇవి రాజకీయాలు ఎలా అవుతాయి? ఈ రకంగా ఫైల్సు చూడడం వల్ల వాస్తవాలు రావు. థరో ఎంక్వైరీ జరగవలసిన అవసరం ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయడం అన్యాయం . దీనికి సంబంధించి మా పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తు వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ.- ఎం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు నా మీద ఈ హౌస్‌లో ఎలిగేషన్సు చేయకపోయినప్పటికీ, కొన్ని అనుమానాలు పత్రికలలో చూశాను. దీనికి సంబంధించి సభ ద్వారా చెప్పవలసిన నైతిక బాధ్యత నా మీద ఉంది. మా తండ్రిగారు మండవ వెంకట రామయ్యగారు జీవించి ఉన్నప్పుడు బాలానగర్ మండలంలోని కూకట్‌పల్లిలో సర్వేనెం .115లో రెండు ప్లాట్స్ కొన్నారు. ఒకటి అతని పేరు మీద, రెండవది ఆయన మనుమరాలైన నా కుమార్తె మృదుల పేరు మీద రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్- జిపిఏ, డాక్యుమెంట్ నెం . 1273/97, 1667/97 ద్వారా 24-4-97 మరియు 13-5-97 నాడు కొనుగోలు చేశారు. ఈ ప్లాట్సు యజమానులు , పట్టాదార్లు అయిన మేజర్ రాము సుందర్‌రావు, జయశీల్ రావు కుటుంబ సభ్యులు ఈ భూమి ఎటువంటి లిటిగేషన్ లేకుండా సంక్రమించిందని, ఎటువంటి లిటిగేషన్ అయినా ఉంటే వాటికి తామే బాధ్యులమని తెలియ చేసి అమ్మి ఉన్నారు.
మ 1.30

ఆ భూమి ఎప్పుడు కూడా ప్రభుత్వ స్వాధీనంలో లేదు. ఈ భూమిని విక్రయించిన యజమానులు, పట్టాదారులపై అర్బీ యు.యల్.సి. అప్పీలులో ఎలౌ అయి ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పరిధిలో వున్నది. ఈ భూమి విషయంలో 23.4.1998 నాడు వార్త దినపత్రికలో సీలింగ్ మిగులుభూములపై పక్రీకరించి వార్త ప్రచురించడమైనది. ఈ వార్తను ఆ రోజే నేను ఖండిస్తూ, ఈ భూమి కబ్జా కాదని, న్యాయప్రకారంగా కొనుగోలు చేసానని, దీనిపై యు.యల్.సి.లో ఏ నిర్ణయం చేసినా, అగ్రిమెంటును కాన్సిల్ చేసుకొని

అయినా దానిని గౌరవిస్తానని ఆ రోజున స్పష్టంగా చెప్పడమైనది. అంతకు ముందు ప్లానింగ్ బోర్డులో వుండి, మళ్లీ మంత్రి అయిన తరువాత 26.11.1998 నాడు ఇదే వార్త దినపత్రికలో తిరిగి అదే విధంగా వక్రీకరించి రాయడం జరిగింది. అప్పుడు కూడా దీనిని నిర్ద్వంద్వంగా ప్రకటన చేయడం జరిగింది. ఎలక్షన్ కూడా అయింది. తిరిగి నిన్న అంటే 26.3.2003 నాడు ఇదే వార్త దిన పత్రికలో ప్రముఖంగా ఇదే విషయాన్ని ప్రచురించడం ఆశ్చర్యజనకంగా వుంది. ఆ రోజు నేను ప్రకటించిన మాటకు ఇప్పుడు కూడా నేను కట్టుబడి వున్నాను. పై ప్లాటులు సేల్ కమ్ జి.పి.ఎ. ద్వారా క్రయం చేసినామనియు, ఈ ప్లాట్లకు సంబంధించి ఇంటి నెంబర్లు తీసుకోలేదని, వాటి కోసం ప్రయత్నం చేయలేదని, హక్కుల కోసం అందరు చేసుకునే టెలిఫోన్ గాని, వాటర్ గాని, గుడిసె గాని, హౌస్ నెంబరు కోసం గాని అప్లయ్ కూడా చేయలేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అటువంటి దానిని మిగతా ఎవరో, ఎక్కడో చేస్తే, అన్నీ నేను చేసినట్లుగా, మొదలుపెట్టాననేటటువంటి మాట నిరాధారమైన ప్రకటన కూడా నిన్న వారు చేయడం జరిగింది. దానిని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే వార్త ప్రచురించినట్లుగా 13.2.2002 నాడు కుదుర్చుకున్న అగ్రిమెంట్‌లతో గాని, సదరు అగ్రిమెంటులో పార్టీలు అయినటువంటి ఆర్ . లీలా కుమారి, యన్. లక్ష్మి, ఆర్. లక్ష్మీగార్లతో, ఈ వ్యవహారాలతో నాకు ఎవరితో బంధుత్వం ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని సంబంధం లేదని మీకు స్పష్టం చేయడమైనది. ఈ ప్లాటు కొనుగోలు చేసినప్పటి నుండి ఈ రోజు వరకు సేల్ అగ్రిమెంటు తప్ప ఇప్పటివరకు ఆ ప్లాట్లలో పని చేయలేదని, భవనములు గాని, ఆఖరుకి సింగిల్ పిల్లరు కూడా కట్టలేదని తెలియజేస్తున్నాను. ఈ రోజుకు కూడా అక్కడ వున్నటువంటి ఓపెన్ ప్లాటు దానికి నిదర్శనం . కాని పక్కన సర్వే నెంబరులో వున్నటువంటి మల్టీ స్టోరీడ్ బిల్డింగులను జూమ్‌లో చూపించి, అందులో నేను కడుతున్నట్లుగా లేదా రాష్ట్రంలో అందరికీ కనిపించే విధంగా అక్కడ బొమ్మలు వేసి, నా పేరు ఎక్కడా రాయకుండా నాఫోటో వేసి, ఇటువంటి కార్యక్రమాలు చేయడంలో ఎంతవరకు న్యాయం వుందని మీ ద్వారా రాష్ట్రంలో వున్నటువంటి పత్రికల వారిని కూడా నేను కోరుతున్నాను. ఈ సర్వే ప్లాట్లలో కొనుగోలు చేసిన కొనుగోలుదారులందరూ నా బంధువులు అని, ఆఖరికి ఎం . వుంటే మండవ అని, ఎం . కుటుంబరావు అని వుంటే, మండవ కుటుంబరావు అనేటట్లుగా, మండవ శైలజ అనే అమ్మాయి వుంటే నా కూతురు అనేటట్లుగా వుంది. మండవ మృదుల, మండవ మమత నా కూతుళ్లని, మండవ మృదుల పేరు మీద చేసిన విషయాన్ని కూడా నేను ఇందాకే చెప్పాను. మా నాన్నగారు చేసినా, ఆస్తి సంక్రమించేటప్పుడు దానిలో కూడా బాధ్యత వుంది కాబట్టి నేను చేస్తున్నాను. ఇందాక రఘువీరారెడ్డి గారు ఒక మాట చెప్పారు. వారు చెప్పిన సందర్భములో దామోదరం సంజీవయ్య గారి గురించి, పుచ్చలపల్లి సుందరయ్య గారి గురించి మాట్లాడారు. ఆ రోజు వున్నటువంటి రాజకీయాలు, రాజకీయ వ్యవస్థ ఆ స్థాయిలో వుంది. ఈ రోజున ఏ స్థాయిలో వుందో నేను చెప్పవలసిన అవసరం లేదు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఆ భవనాలలో ఒక పిల్లరుగాని, రూముగాని లేదు . ఒకవేళ కట్టినట్లుగా వుంటే మీరు తీసుకోవచ్చు. అక్కడ కూడా నేను కట్టిన వాటిని రెగ్యులరైజ్ చేయమనలేదు. భవంతులను నేను కట్టించమని అనలేదు. సేల్ డీడ్‌గా వున్నదానిని, ట్రిబ్యునల్ ఏ తీర్పు చేస్తే దానిని అమలు చేయడానికి నేను సిద్ధంగా వున్నాను. మిగతా వాళ్లు కూడా అప్పీలుకు వెళ్లే కార్యక్రమం లేదు. నేనుగా చేయనని ఆ రోజు స్పష్టంగా చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. ఆ పెద్ద మనుషుల పేరు తీసుకున్న సందర్భములో వాళ్లతో పోల్చుకునే స్థాయి నాకు లేదు.ఈ రోజు రాజకీయాలలో మనం వున్నాం . ఇవి గొంగళిలాగే వుందని వారికి తెలుసు. ఈ రోజు గొంగళిగా వున్న వ్యవస్థలో, అన్నం తినే సందర్భంలో ఎక్కడ బొచ్చు లోపలికి వెళితే చస్తాం అనే భయంతో నైతికంగా బతుకుతూ వున్నటువంటి వ్యక్తిని నేను అని చెబుతున్నాను. మీరు హౌస్ కమిటీ చెప్పారు. హౌస్ కమిటీలో పెద్దలు ఎక్కువగా మీ వాళ్లే వుంటారు అనే మాట కూడా చెప్పారు. హౌస్ కమిటీ కూడా అక్కర లేదు. ఆ పత్రిక కాని, ఈ ఫ్లోర్‌లో వున్నటువంటి లీడర్లు గాని ఈ క్షణంలో అక్కడికి వెళ్లి కట్టినట్లుగా గాని,నేను తప్పు చేసినట్లుగా గాని మీరు చెబితే, ఇంకా కూడా నేను కోర్టులకు వెళ్లి తెచ్చుకోను. అధ్యక్షా, ఈ క్షణంలో మీరు, వెంకటేశ్వరరావు ఇది తప్పు అని చెప్పిన క్షణంలో ఈ మంత్రి పదవికి, శాసన సభకు రాజీనామా చేస్తాను. ఈ వ్యవస్థలో నిలబడలేనటువంటి మనిషినని చెప్పుకునే ధైర్యం నాకు వుంది. ఆ స్వేచ్ఛ మీకు యిచ్చానని, యింతకన్నా రాజకీయాలు అవసరం లేదని, ఈ పవిత్రమైన హౌస్‌లో చెబుతున్నాను. వార్తా పత్రికలను మంచిగా ఉపయోగించండి. కనీసం ఉపయోగపడండి లేకుంటే వూరుకోండి కాని రాజకీయంగా బురద చల్లే కార్యక్రమం సమంజసం కాదని, ఇటువంటిది రాకూడదని కోరుకునే వ్యక్తిగా వాస్తవాలను మీముందు తెలియజేస్తున్నాను.